మన సమగ్ర ప్రజావాణి తెలుగు డైలీ
RNI NO:TGTEL/25/A5443
MANA SAMAGRA PRAJAVANI TELUGU DAILY

| రాజన్న సిరిసిల్ల | బుధవారం | 19.08.2026 | సంపుటి : 01 | సంచిక : 230 | పేజీలు : 12 | వెల : 2/- |
|---|---|---|---|---|---|---|
| RAJANNA SIRICILLA | WEDNESDAY | 19.08.2026 | Volume : 01 | Issue :230 | Pages : 12 | Cost : 2/- |



Wanted Reporters
తెలుగు రాష్ట్రాలలో దిగ్విజయంగా నడుపబడుతున్న ప్రజావాణి దిన పత్రిక మరియు మన ప్రజావాణి NEWS TV చానల్ నందు పనిచేయుటకు జిల్లాలు మరియు మండలాల వారీగా
విలేఖరులు కావలెను
( కొత్తవారికి అవకాశం, అనుభవం కల వారికి ప్రాధాన్యత )
Ph: 9440032006


# ఆత్మగౌరవం, సామాజిక న్యాయం కోసం పోరాటం

● సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ గొప్ప యోధుడు ● హైదరాబాద్ ట్యాంక్‌బండ్‌పై విగ్రహావిష్కరణ ● 2029లో మళ్లీ కాంగ్రెస్‌కే అధికారం ఖాయం ● బిఆర్ఎస్‌లా సొంతవాళ్లకు పదవులు ఇవ్వలేదు ● ఉద్యమకారులను గుర్తించి ఆదుకుంటున్నాం ● విగ్రహావిష్కరణ సభలో సిఎం రేవంత్ రెడ్డి



హైదరాబాద్,ఆగస్టు 18 : సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ పోరాటం అద్భుతం అని తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి అభివర్ణించారు. అమరవీరుల స్తూపానికి ఉన్న ప్రాధాన్యతే పాపన్న విగ్రహానికి ఉండాలని స్పష్టం చేశారు. మంగళవారం హైదరాబాద్‌లో సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 376వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. హైదరాబాద్ ట్యాంక్‌బండ్‌పై ఆయన విగ్రహాన్ని మంగళవారం ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, పీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్ గౌడ్, పలువురు మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎంపీలు, బీసీ సంఘాల నాయకులు పాల్గొన్నారు.

మిగతా2లో...



# వెంకయ్యనాయుడిని ఆదర్శంగా తీసుకోండి

● సామాన్యుడిగా వచ్చి..అసామాన్యుడిగా ఎదిగారు

● కార్యకర్తలకు బిజెపి అధ్యక్షుడు నబీన్ హితోక్తి

విశాఖపట్నం,ఆగస్టు 18 : కార్యకర్త నుంచి జాతీయ నాయకుడిగా ఎదిగిన భారత మాజీ ఉపరాష్ట్రపతి ఎం. వెంకయ్య నాయుడు పోరాటాల స్ఫూర్తితో ముందుకు వెళ్లాలని బీజేపీ శ్రేణులకు ఆ పార్టీ జాతీయ అధ్యక్షుడు నితిన్ నబీన్ స్పష్టం చేశారు. మంగళవారం విశాఖపట్నంలో పార్టీ శ్రేణులతో ఆయన సమావేశమయ్యారు. ఈ సందర్భంగా బీజేపీ చీఫ్ నితిన్ నబిన్ మాట్లాడుతూ.. ప్రపంచంలోనే బీజేపీ

మిగతా2లో...

## బిఆర్ఎస్‌తో పోలిస్తే రెండింతలుగా భూ ఆక్రమణలు

22ఎ నిషేధిత జాబితా పేరుతో దోపిడీకి స్కెచ్

రేవంత్ సర్కార్ తీరుపై మండిపడ్డ ఎంపి ఈటెల రాజేందర్



హైదరాబాద్,ఆగస్టు 18 : గత బీఆర్ఎస్ పాలనలో జరిగిన భూ అక్రమాల కంటే ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో భూ దోపిడీ రెండింతలు పెరిగిందని బీజేపీ ఎంపీ ఈటల రాజేందర్ ఆరోపించారు.

మిగతా2లో...

# నిషేధిత జాబితా భూ సమస్యలు పరిష్కారం

- ప్రక్రియను వేగవంతం చేస్తున్నాం
- 24 గంటల్లోనే 34 రిజిస్ట్రేషన్లు పూర్తి తప్పును సరిదిద్దుకుంటున్నాం
- మీడియాతో మంత్రి పొంగులేటి వివరణ



2లో



2లో

## ఎల్‌నినో వేళ ప్రతి నీటి చుక్కకూ లెక్క ఉండాలి

● తాగునీటికే తొలి ప్రాధాన్యం... పంటలకూ భరోసా కల్పించాలి ● అందుబాటులో ఉన్న నిల్వల ఆధారంగానే నిర్ణయాలు ● కృష్ణా బేసిన్‌లో 76.63 శాతం.. గోదావరి బేసిన్‌లో 68.1 శాతం నిల్వలు ● నాగార్జునసాగర్‌లో 164 టీఎంసీల నీరు.. ఇంకా 47 శాతం వరద జలాలకు అవకాశం ● సింగూరు మరమ్మతులకు అత్యధిక ప్రాధాన్యం ● అంతర్రాష్ట్ర జల వివాదాలపై పటిష్ట వాదనకు సమగ్ర కార్యాచరణ ● నీటిపారుదల, పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి

# పెట్టుబడిదారులకు స్వర్గధామం తెలంగాణ

క్లీన్ ఎనర్జీ మ్యానుఫాక్చరింగ్ హబ్‌గా రాష్ట్రం

పెట్టుబడిదారులు, ఆవిష్కర్తలు, శాస్త్రవేత్తలకు ఆహ్వానం

2035 నాటికి 26,000 మెగావాట్ల సోలార్, 8,000 మెగావాట్ల విద్యుత్ లక్ష్యం

హైటెక్స్‌లో 'ఇండియా ఎనర్జీ సమ్మిట్ ప్రారంభించిన డిప్యూటీ సీఎం భట్టి



హైదరాబాద్,ఆగస్టు 18: తెలంగాణ రాష్ట్రం అన్ని రకాల పెట్టుబడి దారులను ప్రోత్సహించే స్వర్గధామమని, క్లీన్ ఎనర్జీ రంగానికి నిలయంగా రాష్టాన్ని తీర్చిది ద్దడమే తమ ప్రభుత్వ ధ్యేయమని ఉప ముఖ్య మంత్రి మల్లు భట్టి విక్రమార్క ప్రకటించారు. హైదరాబాద్‌లోని హైటెక్స్, నోవాటెల్ లో రెండు రోజుల పాటు జరగనున్న 'ఇండియా ఎనర్జీ సమ్మిట్ / ఎక్స్ పో 2026'ను మంగళ వారం ఆయన ప్రారంభించారు. ఈ సమ్మిట్ కు విచ్చేసిన పారిశ్రామికవేత్తలు, పెట్టుబడిదారులు, ఆవిష్కర్తలు మరియు సాంకేతిక నిపుణులను ఉద్దేశించి డిప్యూటీ సీఎం ప్రసంగించారు. పెట్టుబడిదారులు, ఆవిష్కర్తలు, శాస్త్రవేత్తలు, సీఈఓలు... మీ అందరినీ ఆహ్వానిస్తున్నాను, రండి. తెలంగాణ అన్ని రకాల పెట్టుబడి దారులను ప్రోత్సహించే రాష్ట్రం, ఇది పెట్టుబడిదారులకు ఒక స్వర్గధామం. మన సమృద్ధిని పంచుకోవ డానికి మరియు కలిసి ఎదగడానికి మిమ్మల్ని పూర్ణహృదయంతో ఆహ్వానించడానికి ఈ రాష్ట్రం సిద్ధంగా ఉంది' అని భట్టి విక్రమార్క పిలుపునిచ్చారు. ఇంధన రంగంలో మార్పు అనేది కేవలం విద్యుత్ ఉత్పత్తి మూలాన్ని మార్చడం మాత్రమే కాదని, అది సమగ్ర ఆర్థిక వ్యవస్థ నిర్మాణాన్నే మార్చే

మిగతా2లో...



## బిజెపి జేబుసంస్థగా కేంద్ర ఎన్నికల సంఘం

ఇష్టం వచ్చినట్లుగా ఓట్లు తొలగించడం అన్యాయం

22శాతం ఓట్ల తొలగింపు దుర్మార్గపు చర్య

తెలంగాణలో సర్ ప్రక్రియను పొడిగించాలి

పిసిసి చీఫ్ మహేశ్ గౌడ్ డిమాండ్

హైదరాబాద్,ఆగస్టు 18 : 2014లో కొలువుదీరిన నాటి నుంచి రాజ్యాంగ సంస్థలను నిర్వీర్యం చేస్తుందంటూ కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వంపై తెలంగాణ పీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ మండిపడ్డారు. ఎన్నికల కమిషన్ కూడా బీజేపీకి అనుబంధ సంస్థగా మారిందని విమర్శించారు. కేంద్ర ప్రభుత్వం సీబీఐ, ఈడీ తరహాలో ఎన్నికల సంఘాన్ని కూడా తనకు అనుకూలంగా మార్చుకుందని ఆయన తీవ్ర ఆరోపణలు చేశారు.తెలంగాణలో ఎస్ఐఆర్‌కు ఇంకా సమయం ఇవ్వాలని ఈసీని డిమాండ్ చేశారు. అర్హులైన అందరికీ ఓటు హక్కు కల్పించాలని ఈసీని

మిగతా2లో...

# 22ఏ నిషేధిత జాబితాను వెంటనే ఎత్తేయాలి

● మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి రాజీనామా చేయాలి

● పనిచేయని టోల్ ఫ్రీ నెంబర్ : ఎమ్మెల్యే తన్నీరు హరీశ్‌రావు



ఉప్పల్,ఆగస్టు 18 : భూము లు, ఆస్తులను 22ఏ నిషేధిత జాబితా నుంచి వెంటనే తొలగించాలని బీఆర్ఎస్ అసెంబ్లీ ఫ్లోర్ లీడర్ తన్నీరు హరీశ్‌రావు అన్నారు. ప్రజలను ఇబ్బం దులకు గురిచేస్తున్న రెవెన్యూమంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా మల్కాజిగిరి వాజపేయినగర్ సబ్ రిజిస్ట్రార్ కార్యాలయ ఆవరణలో మంగళవారం స్థానిక ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్‌రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన సభలో హరీశ్‌రావు మాట్లాడారు. మల్కాజిగిరిలో 60 ఏండ్ల నివాసిత ఇండ్లను కూడా 22ఏ నిషేధిత జాబితాలో చేర్చి ప్రజలను ఆందోళనకు గురిచేయడం సమంజసం కాదన్నారు. న్యాయబద్ధంగా, కష్టార్జితంతో సంపాదించిన భూములు నిషేధిత జాబితాలో ఉంటే ఫోన్ చేయాలంటూ ప్రభుత్వం టోల్ ఫ్రీ నెంబర్ ఇచ్చిందని, అయితే ఆ టోల్ ఫ్రీ నెంబర్ పనిచేయడం లేదని చెప్పారు. నిషేధిత జాబితాను వెంటనే తొలగించకపోతే రాష్ట్ర ప్రభుత్వాన్ని స్తంభింపజేసేలా ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు. రంగారెడ్డి జిల్లాలో 7,500 జీవోల ద్వారా మినహాయింపు పొందిన భూములు, మేడ్చల్‌లో

మిగతా2లో...

# వెంకయ్యనాయుడిని ఆదర్శంగా తీసుకోండి

(మొదటి పేజీ తరువాయి)

అతి పెద్ద పార్టీగా ఉందని అన్నారు. దేశాన్ని మరింత శక్తిమంతంగా చేయడానికి సంకల్పం తీసుకోవాలని ప్రతి కార్యకర్తకు సూచించారు. ప్రధాని నరేంద్ర మోదీ నేతృత్వంలో దేశంలో మంచి పాలన అందుతుందని పేర్కొన్నారు. రాష్ట్రంలో కూటమికి మంచి విజయాన్ని అందించిన ప్రజలకు ఈ సందర్భంగా ఆయన ధన్యవాదాలు తెలిపారు. సీఎం చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఆధ్వర్యంలో రాష్ట్రం అభివృద్ధి పథంలో ముందుకు వెళ్తుందని చెప్పారు. రాష్ట్ర ప్రజలకు అభివృద్ధి ఫలాలను అందించడానికి కూటమి ఏర్పాటైందని వివరించారు. ప్రధాని మోదీ నాయకత్వంలో అనేక ప్రాజెక్టులకు శంకుస్థాపనలు జరుగుతున్నాయని అన్నారు. ఆంధ్రప్రదేశ్‌పై ప్రధాన మోదీ ప్రత్యేక దృష్టి పెట్టారని గుర్తు చేశారు. తమ కలలను సాకారం చేసే పార్టీని ప్రజలు గుర్తిస్తున్నారని పేర్కొన్నారు. అనేక ప్రాజెక్టులు ద్వారా ఆంధ్రప్రదేశ్ అభివృద్ధికి డబల్ ఇంజిన్ సర్కార్ పని చేస్తుందని అన్నారు. దీనిని ప్రజల్లోకి తీసుకెళ్లాలని ఈ సందర్భంగా పార్టీ శ్రేణులకు ఆయన పిలుపునిచ్చారు. విపక్షం కాంగ్రెస్ పార్టీ అసాంఘిక శక్తులను ప్రోత్సహిస్తుందని మండిపడ్డారు. దీనిని తిప్పి కొట్టాలని బీజేపీ శ్రేణులకు సూచించారు. లోక్‌సభలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ బాధ్యతారహిత్యంగా ప్రధాని మోదీపై వ్యాఖ్యలు చేస్తున్నారని గుర్తు చేశారు. వాటిని ఖండించాలని పార్టీ శ్రేణులకు బీజేపీ చీఫ్ స్పష్టం చేశారు. రాహుల్ గాంధీ వ్యాఖ్యల్లో నిరాశ కనపడుతోందని వ్యాఖ్యానించారు. విపక్షం వాడే భాష.. దేశాన్ని అస్థిర పరిచేలా ఉందన్నారు. దేశం ముందుకెళ్తుంటే సహించలేక పోతున్నారని కాంగ్రెస్ పార్టీ అగ్రనేతల వైఖరిని ఈ సందర్భంగా ఆయన ఎండగట్టారు.ప్రస్తుత రాజకీయాల్లో విపక్షాలు, పార్ట్ టైం నాయకుల్లా తయారయ్యారని వ్యంగ్యంగా అన్నారు. యువతను ప్రభుత్వం మీద రాళ్లు విసిరేందుకు వాడితే.. మనం దేశ నిర్మాణానికి వాడుతున్నామని చెప్పారు. దేశంలోని యువతతో మమైకం కావాలని ఈ సందర్భంగా పార్టీ కేడర్‌కు సూచించారు. బీజేపీ జాతీయ వాదంతో ముందుకెళ్లాల్సి ఉందన్నారు. అన్ని వర్గాల వద్దకు వెళ్లి పార్టీని ముందుకు తీసుకెళ్లి.. బలోపేతం చేయ్యాలని పార్టీ శ్రేణులను ఆయన దిశానిర్దేశర చేశారు. వికసిత్ భారత్, వికసిత్ ఆంధ్రాప్రదేశ్ దిశగా పనిచేయాలని శ్రేణులకు స్పష్టం చేశారు. ఈ సమావేశంలో ఏపీలో ఈ ఏడాదిలో జరిగిన అభివృద్ధిపై పుస్తకాన్ని జాతీయ బీజేపీ చీఫ్ నితిన్ నబిన్ ఆవిష్కరించారు. అలాగే ఆంధ్రప్రదేశ్ నుంచి బీజేపీ జాతీయ కమిటీలో పదవులు పొందిన దగ్గుబాటి పురందేశ్వరి, విష్ణువర్ధన్ రెడ్డిని ఈ సందర్భంగా నితిన్ నబిన్ సన్మానించారు.

# ఆత్మగౌరవం, సామాజిక న్యాయం కోసం పోరాటం

(మొదటి పేజీ తరువాయి)

ఈ సందర్భంగా సీఎం రేవంత్‌రెడ్డి మాట్లాడుతూ.. సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ ఆత్మగౌరవం, సామాజిక న్యాయం కోసం పోరాడిన గొప్ప యోధుడని కొనియాడారు. అమరవీరుల స్థూపానికి ఎంత ప్రాధాన్యం ఉంటుందో పాపన్న విగ్రహానికి కూడా అంతే ప్రాధాన్యం ఉండాలని అన్నారు. బీసీ నేతల విజ్ఞప్తి మేరకు నెక్లెస్ రోడ్డుపై పాపన్న విగ్రహాన్ని ఏర్పాటు చేయాలని నిర్ణయించినట్లు తెలిపారు. చరిత్రను చెప్పుకోవడంలో మనం వెనుకబడ్డా మని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వంపై బీఆర్ఎస్ దుష్ప్రచారం చేస్తోందని మండిపడ్డారు. అక్రమ సంపాదనతో సోషల్ మీడియాలో దుష్ప్రచారం చేస్తున్నారంటూ బీఆర్ఎస్ పార్టీపై విరుచుకుపడ్డారు. 2029లో అధికారంలోకి వచ్చేది కాంగ్రెస్ ప్రభుత్వమే అని సీఎం రేవంత్ జోస్యం చెప్పారు. తలరాతలు మారాలంటే చదువు ఒక్కటే మార్గమని సీఎం రేవంత్ స్పష్టం చేశారు. డీలిమిటేషన్ జరిగితే 117 సీట్లతో అధికారంలోకి వస్తామని విశ్వాసం వ్యక్తం చేశారు. కేసీఆర్ సీఎం అయితే.. ఆయన కుమారుడు వర్కింగ్ ప్రెసిడెంట్ అయ్యారని గుర్తు చేశారు. కానీ రేవంత్ ముఖ్యమంత్రి అయితే.. మహేష్ కుమార్ గౌడ్ పీసీసీ చీఫ్ అయ్యారని.. అలాగే కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే సీతక్క, వాకిటి శ్రీహరి మంత్రులయ్యారని సోదాహరణంగా వివరించారు. కాంగ్రెస్ ప్రభుత్వం కొలువుదీరిన తర్వాత ఉద్యమకారులకు కీలక పదవులు ఇచ్చామని గుర్తు చేశారు. శ్రీకాంతచారి తల్లి శంకరమ్మ, చాకలి ఐలమ్మ మనవరాలికి పదవులిచ్చామని పేర్కొన్నారు. అయితే కేసీఆర్ మాత్రం ఎర్రబెల్లి, వినోద్‌రావుకు పదవులిచ్చారని వ్యంగ్యంగా అన్నారు. కేసీఆర్ సీఎం అయితే.. వారి కుటుంబ సభ్యులకు ఫామ్‌హౌజ్‌లు వచ్చాయని ఎద్దేవా చేశారు. అదే కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక పేదలకు ఇందిరమ్మ ఇళ్లు వస్తున్నాయని వివరించారు. దిశ బాగుంటుందని కేసీఆర్ కొత్త సచివాలయం కట్టుకున్నారని తెలిపారు. కానీ కేసీఆర్ దిశ, దశ బాగా లేదు.. అందుకే తాను, భట్టి సచివాలయంలో ఉన్నామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చెప్పారు. బీసీల లెక్కలు తేల్చిన తొలి ప్రభుత్వం మాదేనని అన్నారు. కేసీఆర్ చేసిన రూ.8 లక్షల కోట్ల అప్పు తెలంగాణ పాలిట ముప్పుగా మారిందని ఆందోళన వ్యక్తం చేశారు. వడ్డీలు కట్టగా మిగిలిన డబ్బుతోనే సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నామని సీఎం రేవంత్ రెడ్డి వివరించారు. గీత కార్మికుల వృత్తిని కాపాడే బాధ్యత తమ ప్రభుత్వానిదేనని రేవంత్‌రెడ్డి తెలిపారు. అర్హత ఉన్న గీత కార్మికులకు పెన్షన్లు అందించేలా ఆదేశాలు ఇచ్చామని చెప్పారు. ఇరిగేషన్ కాల్వలపై ఈత, తాటి చెట్లను పెంచే చర్యలు చేపడతామని వెల్లడించారు. అలాగే గౌడ సామాజికవర్గం సహకారంతో వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్ మరోసారి అధికారంలోకి వస్తుందని సీఎం ధీమా వ్యక్తం చేశారు. పీసీసీ అధ్యక్షుడిగా మహేశ్‌కుమార్ గౌడ్‌తో కలిసి పనిచేస్తున్నామని, తమ కాంబినేషన్‌లో 2029లోనూ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేస్తామని అన్నారు. ఇందిరమ్మ పాలనలో తెలంగాణ బహుజనుల తెలంగాణగా మారుతుందని సీఎం అన్నారు. సామాజిక న్యాయం, సమాన అవకాశాలు కల్పించడమే తమ ప్రభుత్వ లక్ష్యమని చెప్పారు. సర్వాయి పాపన్న ఆలోచనలకు అనుగుణంగా పేదలు ఆత్మగౌరవంతో జీవించేలా ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందన్నారు .పేదలకు ఇందిరమ్మ ఇళ్లు, విద్యార్థులకు ఫీజు రీయింబర్స్‌మెంట్, సన్నబియ్యం వంటి కార్యక్రమాలను ప్రస్తావించారు. గత పదేళ్ల పాలనపై సీఎం తీవ్ర విమర్శలు చేశారు. గత పాలకులు కులవృత్తులు చేసుకోవాలని చెప్పారని, తమ ప్రభుత్వం మాత్రం సామాజిక న్యాయానికి ప్రాధాన్యం ఇస్తోందన్నారు. 'కేసీఆర్‌ది ఫ్యామిలీ జస్టిస్ అయితే.. మాది సోషల్ జస్టిస్' అని వ్యాఖ్యానించారు. వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్‌కు 117 సీట్లు వస్తాయని రేవంత్‌రెడ్డి ధీమా వ్యక్తం చేశారు. ప్రభుత్వం ప్రజలదేనని, మరోసారి పాత పాలనకు వెళ్లకుండా ప్రజలు ఆలోచించి నిర్ణయం తీసుకోవాలని కోరారు. ప్రభుత్వం కుటుంబంలా పనిచేస్తోందని, ఏ సమస్య ఉన్నా చర్చించి పరిష్కరించుకునే విధానాన్ని అనుసరిస్తున్నామని చెప్పారు. కార్యక్రమంలో మంత్రులు పొన్నం ప్రభాకర్, తుమ్మల నాగేశ్వరరావు, పొంగులేటి శ్రీనివాసరెడ్డి, శ్రీధర్‌బాబు, సీతక్క తదితరులు పాల్గొన్నారు. ఎమ్మెల్యేలు, ఎంపీలు, కాంగ్రెస్ నాయకులతో పాటు బీసీ సంఘాల ప్రతినిధులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు.

# నిషేధిత జాబితా భూ సమస్యలు పరిష్కారం

**హైదరాబాద్,ఆగస్టు 18 :** 22ఏ నిషేధిత భూముల జాబితాలోకి పొరపాటున చేరిన ప్రైవేట్ భూముల సమస్యను పరిష్కరించే పక్రియను వేగవంతం చేశామని రాష్ట్ర రెవెన్యూ, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తెలిపారు. 24 గంటల్లోనే మేడ్చల్-మల్కాజ్‌గిరి జిల్లాలో 30, రంగారెడ్డి జిల్లాలో 4.. మొత్తం 34 రిజిస్ట్రేషన్లు పూర్తయ్యాయని వెల్లడించారు. ప్రజలు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, నిజమైన ప్రైవేట్ ఆస్తులకు పూర్తి రక్షణ కల్పిస్తామని స్పష్టం చేశారు.మంగళవారం సచివాలయంలోని తన కార్యాలయంలో మీడియాతో మాట్లాడిన మంత్రి.. 22ఏ జాబితా విషయంలో జరిగిన పొరపాట్లను ప్రభుత్వం గుర్తించిందని చెప్పారు. హైకోర్టు ఆదేశాల మేరకు నిషేధిత భూముల వివరాలను ఆన్‌లైన్‌లో నమోదు చేసే సమయంలో క్షేత్రస్థాయిలో కొన్ని తప్పులు జరిగాయని, వాటిని సరిదిద్దే పక్రియను ప్రభుత్వం వేగంగా చేపట్టిందని వివరించారు. ప్రభుత్వం బాధ్యత నుంచి తప్పించుకునే ప్రయత్నం చేయడం లేదని పొంగులేటి అన్నారు. పొరపాటు జరిగితే దాన్ని అంగీకరించడం తో పాటు.. దాని వల్ల ప్రజలకు ఇబ్బందులు కలగకుండా పరిష్కరించడం కూడా ప్రభుత్వ బాధ్యతేనని పేర్కొన్నారు. గత ప్రభుత్వాల హయాంలో వివిధ జీవోలు, మెమోల ద్వారా క్రమబద్ధీకరించిన కొన్ని ప్రైవేట్ భూములు, హైకోర్టు, జీహెచ్‌ఎంసీ, హెచ్‌ఎండీఏ అనుమతులు పొందిన స్థలాలు కూడా సాంకేతిక కారణాలతో 22ఏ జాబితాలోకి చేరినట్లు తెలిపారు. ఈ విషయం ప్రభుత్వం దృష్టికి వచ్చిన వెంటనే చర్యలు ప్రారంభించామని, అర్హత ఉన్న భూముల రిజిస్ట్రేషన్ల పక్రియను పునరుద్ధరించామని మంత్రి వెల్లడించారు. 22ఏ భూములకు సంబంధించిన సమస్యలను త్వరితగతిన పరిష్కరించేందుకు ప్రత్యేక చర్యలు చేపట్టినట్లు పొంగులేటి తెలిపారు. రెవెన్యూ శాఖ ముఖ్య కార్యదర్శి, స్టాంపులు-రిజిస్ట్రేషన్ల శాఖ ఐజీతో పాటు ఇతర ఉన్నతాధికారులతో ప్రత్యేక కమిటీని ఏర్పాటు చేసినట్లు చెప్పారు.రాబోయే 15 రోజుల పాటు ఈ కమిటీ ప్రతిరోజూ దరఖాస్తులను పరిశీలించనుందని, అర్హత ఉన్న నిజమైన ప్రైవేట్ ఆస్తులను వీలైనంత త్వరగా 22ఏ జాబితా నుంచి తొలగించేలా చర్యలు తీసుకుంటామని మంత్రి వివరించారు. పేదల హక్కులు, ఆస్తులకు ప్రభుత్వం పూర్తి రక్షణ కల్పిస్తుందని పొంగులేటి స్పష్టం చేశారు.

చట్టబద్ధంగా ఉన్న పేదల భూమిలో ఒక్క అంగుళాన్ని కూడా ప్రభుత్వం తీసుకోదని అన్నారు. ఇది పేదల సంక్షేమానికి కట్టుబడి ఉన్న ప్రభుత్వమని పేర్కొన్నారు. 22ఏ సమస్యను రాజకీయంగా ఉపయోగించుకోవద్దని మంత్రి కోరారు. ప్రజల్లో అనవసరమైన ఆందోళన సృష్టించేలా ఆరోపణలు, ప్రచారం చేయడం సరికాదన్నారు. 'మేం జరిగిన తప్పును అంగీకరించి సరిదిద్దుతున్నాం. ప్రజలను ఇబ్బందుల్లో వదిలేయడం మా ప్రభుత్వ విధానం కాదు' అని స్పష్టం చేశారు. అధికారులపై బాధ్యత నెట్టేసి ప్రభుత్వం చేతులు దులుపుకోదని, సమస్యకు పరిష్కారం చూపించడమే తమ లక్ష్యమని మంత్రి పేర్కొన్నారు. ప్రజల ఆస్తులు, హక్కులకు ఎలాంటి నష్టం జరగకుండా అవసరమైన అన్ని చర్యలు తీసుకుంటామని మంత్రి తెలిపారు.

# పెట్టుబడిదారులకు స్వర్గధామం తెలంగాణ

(మొదటి పేజీ తరువాయి)

విప్లవాత్మక పక్రియ అని ఆయన వ్యాఖ్యానించారు. తెలంగాణను కేవలం స్వచ్ఛమైన ఇంధనాన్ని వినియోగించే రాష్ట్రంగా మాత్రమే కాకుండా, ప్రపంచ క్లీన్ ఎనర్జీ రంగానికి అవసరమైన సాంకేతికతలను తయారు చేసే ప్రధాన కేంద్రంగా నిలపాలని ఆకాంక్షించారు. రాష్ట్రంలో వేగంగా పెరుగుతున్న విద్యుత్ డిమాండ్‌ను తట్టుకుంటూనే, పర్యావరణ పరిరక్షణను సాధించేలా ప్రణాళికలు రూపొందించామని డిప్యూటీ సీఎం వివరించారు. ఇందులో భాగంగా 2030 నాటికి 20,000 మెగావాట్లు, 2035 నాటికి 26,000 మెగావాట్లకు పైగా సోలార్ విద్యుత్ సామర్థ్యాన్ని పెంచనున్నట్లు తెలిపారు. అలాగే పునరుత్పాదక ఇంధనానికి అత్యంత కీలకమైన 'విద్యుత్ నిల్వ' సామర్థ్యాన్ని కూడా భారీగా విస్తరిస్తున్నామని చెప్పారు. బ్యాటరీ ఎనర్జీ స్టోరేజ్, పంప్డ్ స్టోరేజ్ ప్రాజెక్టుల ద్వారా 2030 నాటికి 3,800 మెగావాట్లు, 2035 నాటికి 8,000 మెగావాట్ల నిల్వ వ్యవస్థను అందుబాటులోకి తెస్తామన్నారు. హైదరాబాద్‌లోని ఐటీ, ఏఐ నైపుణ్యాలను ఉపయోగించి భవిష్యత్తు విద్యుత్ గ్రిడ్‌ను డిజిటల్ నెట్‌వర్క్‌గా మారుస్తున్నామని ఆయన పేర్కొన్నారు. 'భారత్ ఫ్యూచర్ సిటీ'లో ఏర్పాటు చేయబోయే ఏఐ డేటా సెంటర్ కోసం ప్రత్యేకంగా 100 మెగావాట్ల పునరుత్పాదక ఇంధన ప్లాంట్‌ను అనుసంధానిస్తున్నట్లు వెల్లడించారు. వీటితో పాటు 2030 నాటికి ఏటా 4 లక్షల టన్నుల గ్రీన్ హైడ్రోజన్ ఉత్పత్తి, 2035 నాటికి 12,000 ఇ÷ంఛార్జింగ్ స్టేషన్ల ఏర్పాటు లక్ష్యంగా పెట్టుకున్నామని తెలిపారు. సోలార్, విండ్, బ్యాటరీ ఉత్పత్తులను ఇక్కడే తయారు చేసే కంపెనీలకు మూలధన సాయం, రీయింబర్స్‌మెంట్, విద్యుత్ సుంకం మినహాయింపులతో పాటు వేగవంతమైన అనుమతులు ఇస్తున్నామని వివరించారు. ప్రభుత్వం, ప్రైవేట్ భాగస్వామ్యంతోనే ఈ ఇంధన విప్లవం సాధ్యమవుతుందని, తెలంగాణతో కలిసి నడవాలని పారిశ్రామికవేత్తలకు డిప్యూటీ సీఎం పిలుపునిచ్చారు. కార్యక్రమం అనంతరం ఏర్పాటుచేసిన వివిధ స్టాల్స్ ను ఆయన సందర్శించారు. డిప్యూటీ సీఎం వెంట స్పెషల్ చీఫ్ సెక్రటరీ నవీన్ మిట్టల్ తదితరులు ఉన్నారు.

# వందేమాతరమంటే కాంగ్రెస్‌కు భయం: బండి



**హైదరాబాద్,ఆగస్టు 18 :** కాంగ్రెస్ అగ్రనేతలు సోనియా గాంధీ, ఖర్గే తీరుపై ప్రతి భారతీయుడు ఆశ్చర్యానికి లోనవుతున్నారని కేంద్ర మంత్రి బండి సంజయ్ అన్నారు. స్వాతంత్ర్య వేడుకల్లో వందేమాతరం ఆలపించకుండా అడ్డుకోవడం దురదృష్టకరమన్నారు. వందేమాతరం ఆలపించడాన్ని చూసి ఒకప్పుడు బ్రిటీష్ వాళ్లు భయపడ్డారని, ఇప్పుడు కాంగ్రెస్ పార్టీ భయపడుతోందని ఎద్దేవా చేశారు. బ్రిటీష్ వాళ్లకు, కాంగ్రెస్ నాయకులకు మధ్య తేడా కనిపించడం లేదన్నారు. ఈ దేశంలో కాంగ్రెస్, ఎంఐఎం మాత్రమే వందేమాతరాన్ని వ్యతిరేకిస్తున్నాయని.. ఆ రెండు పార్టీలకు బుద్ధి చెప్పాలన్నారు.

# 22ఏ నిషేధిత జాబితాను వెంటనే ఎత్తేయాలి

(మొదటి పేజీ తరువాయి)

6 వేలకుపైగా భూములతో పాటు హెచ్‌ఎండీఏ, హుడా భూములను కూడా నిషేధిత జాబితాలో చేర్చారని ఆరోపించారు.ఎలాంటి దరఖాస్తులూ తీసుకోకుండా, ప్రజలను కార్యాలయాల చుట్టూ తిప్పకుండా నిషేధిత జాబితా నుంచి భూములను తొలగించాలని డిమాండ్ చేశారు.రాష్ట్రవ్యాప్తంగా జరిగిన ఈ వ్యవహారానికి బాధ్యత వహిస్తూ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సంబంధిత మంత్రిని వెంటనే పదవి నుంచి తొలగించాలని డిమాండ్ చేశారు. మంత్రి చేసిన తప్పులపై ముఖ్యమంత్రి చర్యలు తీసుకోకపోతే ఇద్దరూ కలిసి కుట్రపూరితంగా భూదందాకు పాల్పడ్డారనే అనుమానాలు ప్రజల్లో మరింత బలపడతాయన్నారు. ఈ అంశంపై అసెంబ్లీ వేదికగా బీఆర్ఎస్ పోరాటం కొనసాగిస్తుందని తెలిపారు. తెలంగాణ భవన్‌లోని జనతా గ్యారేజీ తలుపులు ఎల్లప్పుడూ తెరిచే ఉంటాయని, సమస్యలు ఎదుర్కొంటున్న ప్రజలు అక్కడికి రావాలని సూచించారు.ఎమ్మెల్సీ దాసోజు శ్రవణ్‌కుమార్ మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న ప్రజావ్యతిరేక విధానాలను నిలిపివేయాలని, 22ఏ నిషేధిత జాబితా నుంచి ఆస్తులను వెంటనే తొలగించాలని డిమాండ్ చేశారు. ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్‌రెడ్డి మాట్లాడుతూ.. 22ఏ నిషేధిత జాబితా విషయంలో ప్రభుత్వం రాత్రికి రాత్రే జీవోలు జారీ చేస్తూ ప్రజలను భయభ్రాంతులకు గురిచేస్తోందని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యేలు బండారి లక్ష్మారెడ్డి, కాలేరు వెంకటేష్, నాయకులు ఎర్రోళ్ల శ్రీనివాస్, బద్దం పరుశు రాంరెడ్డి, వీరేష్‌యాదవ్, వెంకన్న, నందికంటి శ్రీధర్, ఖలీల్, కార్పొరేటర్ విజయశాంతి, రాము, సునీత యాదవ్, శిరీషారెడ్డి, జగదీష్‌గౌడ్, రామచందర్ యాదవ్, కాలనీ సంక్షేమ సంఘాల నాయకులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# బిజెపి జేబుసంస్థగా కేంద్ర ఎన్నికల సంఘం

(మొదటి పేజీ తరువాయి)

తెలంగాణ పీసీసీ చీఫ్ డిమాండ్ చేశారు.ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ పేరుతో తెలంగాణలో ఎన్నికల సంఘం నిర్దాక్షిణ్యంగా ఓట్లను తొలగించిందని టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్ గౌడ్ ఆరోపించారు. ఓటర్ల ముసాయిదా జాబితాను రాష్ట్ర ఎన్నికల సంఘం విడుదల చేసిన నేపథ్యంలో గాంధీభవన్‌లో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. తాము ప్రతి ఓటు హక్కు కాపాడాలని చూస్తున్నామని అన్నారు. ఎన్నికల సంఘం గైడ్‌లైన్స్‌తో చాలా నష్టం జరుగుతుందని ఆందోళన వ్యక్తం చేశారు. ఈసీ ఉదాసీనంగా చూడటం కరెక్ట్ కాదని అభిప్రాయపడ్డారు. తెలంగాణ 3.38 కోట్ల ఓట్లు ఉన్నాయని గుర్తు చేశారు. ఏఎస్‌బీడీల పేరుతో 22 శాతం ఓట్లు తొలగించారని చెప్పారు. ఓట్ల తొలగింపునకు ప్రధాని మోదీతోపాటు కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా బాధ్యత వహించాలని అన్నారు. పేద ప్రజల ఓట్లు తొలగిపోతున్నాయని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. కాంగ్రెస్ పార్టీ బీఎల్‌ఏలను 35 వేల మందిని నియమించిందని తెలిపారు. కానీ ఈసీ మాత్రం13,100 మందిని ఇచ్చినట్లు చూపిస్తుందని చెప్పారు. సామాన్యుడి ఓటు తొలగించే ప్రయత్నం చేస్తున్నారంటూ ఈ సందర్భంగా ఈసీపై నిప్పులు చెరిగారు. 2002లో ఓటు వేసి ఉండాలని కండిషన్‌తో చాలా మంది ఎనుమరేషన్ ఫామ్స్ ఇవ్వలేక పోయారని చెప్పుకొచ్చారు. దీంతో వారిని కూడా ఓటర్ల జాబితా నుంచి తొలగిస్తున్నారని వివరించారు. అన్ మ్యాపుడ్ ఓట్లు 32,37000 ఉన్నాయని అన్నారు. అలాగే 60,50,000 ఓట్లు సందేహంగా ఉన్నాయని చూపిస్తున్నారని పేర్కొన్నారు. దాంతో 92 లక్షల ఓట్లు ప్రశ్నార్థకంగా మారాయని ఆవేదనతో అన్నారు. 1.60 కోట్ల ఓట్లు ఎందుకు క్వచ్చన్ మార్క్ పెట్టారో చెప్పాలంటూ ఈసీని తెలంగాణ పీసీసీ చీఫ్ డిమాండ్ చేశారు. దేశంలో ఓటు హక్కును తొలగించే అధికారం మీకు ఎవరు ఇచ్చారంటూ ఈసీని ఆయన సూటిగా ప్రశ్నించారు.

# బిఆర్ఎస్‌తో పోలిస్తే రెండింతలుగా భూ ఆక్రమణలు

(మొదటి పేజీ తరువాయి)

నాంపల్లిలోని బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన కేసీఆర్, రేవంత్‌రెడ్డి ప్రభుత్వాల తీరుపై తీవ్ర విమర్శలు చేశారు. ప్రభుత్వం ప్రజలకు కేటాయించిన భూములు, పరిశ్రమల కోసం ఇచ్చిన స్థలాలు, చివరకు ప్రభుత్వమే లేఅవుట్లు వేసి విక్రయించిన భూములను సైతం 22ఏ నిషేధిత జాబితాలో చేర్చడం దారుణమని ఈటల మండిపడ్డారు. దశాబ్దాలుగా రైతులు సాగు చేసుకుంటున్న భూములను లాక్కోవడం వెనుక భూమాఫియాకు అప్పగించే కుట్ర ఉందని ఆరోపించారు. ధరణి పోర్టల్‌ను రద్దు చేసినప్పటికీ భూములను లాక్కునే ప్రభుత్వాల విధానంలో ఎలాంటి మార్పు రాలేదని ఈటల విమర్శించారు. గతంలో కేసీఆర్ ప్రభుత్వం భూ దందాలకు పాల్పడితే.. ప్రస్తుతం రేవంత్‌రెడ్డి ప్రభుత్వం అదే భూములను సెటిల్‌మెంట్ చేసుకుంటోందని ఆరోపించారు. గతంలో జరిగిన హుజూరాబాద్ ఉప ఎన్నికల్లో బీఆర్ఎస్ అభ్యర్థులు ఖర్చు చేసిన డబ్బులు ఇలాంటి భూ దందాల ద్వారా వచ్చినవేనంటూ ఈటల సంచలన ఆరోపణలు చేశారు. గల్ఫ్ ఆయిల్ కంపెనీకి చెందిన భూములు ఫీనిక్స్ కంపెనీ ద్వారా ఎలా చేతులు మారాయో అందరికీ తెలుసని ఈటల పేర్కొన్నారు. ఈ వ్యవహారాల్లో పెద్దల హస్తం ఉందని ఆరోపించారు. పేదలు, రైతులకు అన్యాయం చేస్తూ రియల్ ఎస్టేట్ మాఫియాలకు కొమ్ముకాయడం మానుకోవాలని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. భూ అక్రమాలకు వ్యతిరేకంగా బీజేపీ పోరాటం కొనసాగుతుందని ఈటల రాజేందర్ స్పష్టం చేశారు. అయితే, ఈ సమావేశంలో ఈటల చేసిన ఆరోపణలపై ప్రభుత్వం లేదా సంబంధిత వర్గాల స్పందన వెలువడాల్సి ఉంది.

# ఎల్‌నినో వేళ ప్రతి నీటి చుక్కకూ లెక్క ఉండాలి

**హైదరాబాద్,ఆగస్టు 18 :** ఆకాశం వైపు ఆశగా చూడటం ఒక్కటే జల నిర్వహణ కాదు... ఆనకట్టలో ఎంత నీరుంది, అందులో నిజంగా వినియోగించగలిగేది ఎంత, తాగునీటికి ఎంత కాపాడాలి, నిలువునా ఉన్న పంటకు ఎంత అందించగలం అన్న ప్రతి లెక్కలో శాస్త్రీయత, వాస్తవికత ఉండాలని రాష్ట్ర నీటిపారుదల, పౌరసరఫరాల శాఖ మంత్రి కెప్టెన్ ఎన్. ఉత్తమ్ కుమార్ రెడ్డి స్పష్టం చేశారు. ఎల్‌నినో పరిస్థితుల నేపథ్యంలో మిగిలిన వర్షాకాలంపై అనిశ్చితి కొనసాగు తున్నందున 'తాగునీటి భద్రతకు తొలి ప్రాధాన్యం... అదే సమయంలో అందుబాటులో ఉన్న నీటితో ఖరీఫ్ పంటలకు గరిష్ఠ రక్షణ' అనే సూత్రంతో ముందుకు సాగాలని అధికార యంత్రాంగాన్ని ఆదేశించారు. మంగళవారం జలసౌధలో రాష్ట్రంలోని జలాశయాల నీటిమట్టాలు, ప్రవాహాలు, మిగిలిన ఖరీఫ్ సీజన్‌కు సాగునీటి అవకాశాలపై మంత్రి ఉన్నతస్థాయి సమీక్ష నిర్వహించారు. రాబోయే సెప్టెంబర్, అక్టోబర్ నెలల్లో భారీగా వర్షాలు కురుస్తాయని, ఎగువ నుంచి పెద్దఎత్తున వరదలు వస్తాయని ముందుగానే ఊహించుకొని నీటి నిర్వహణ ప్రణాళికలు రూపొందించడం సమంజసం కాదన్నారు. ప్రస్తుతం చేతిలో ఉన్న నీరే ప్రామాణికం కావాలి... నమ్మదగిన ప్రవాహాలే అంచనాలకు ఆధారం కావాలి... వర్షపాతంపై శాస్త్రీయ విశ్లేషణెళి నిర్ణయాలకు దిక్సూచి కావాలి అని స్పష్టం చేశారు. మన విధానం సమతుల్యంగా, వివేకవంతంగా ఉండాలి. ప్రజల తాగునీటి అవసరాలను ఎట్టి పరిస్థితుల్లోనూ ప్రమాదంలోకి నెట్టకూడదు. అదే సమయంలో తాగునీటి అవసరాలకు మించి అందుబాటులో ఉన్న నీరు జలాశయాల్లో ఉన్నప్పుడు పంటలు ఎండిపోతుంటే చూస్తూ ఉండకూడదు. ప్రతి నీటి విడుదల నిర్ణయం వాస్తవంగా వినియోగించగల నిల్వలు, నమ్మదగిన ప్రవాహాలు, వాస్తవిక వర్షపాత అంచనాల ఆధారంగానే జరగాలని ఉత్తమ్ కుమార్ రెడ్డి స్పష్టం చేశారు. ÷ృష్ణా పరీవాహక ప్రాంతంలోని ప్రధాన జలాశయాల్లో మొత్తం 973.68 టీఎంసీల సామర్థ్యానికి గాను 746.12 టీఎంసీల నీరు ఉండి, 76.63 శాతం నిల్వలు నమోదయ్యాయని సమీక్షలో వెల్లడైంది. గోదావరి బేసిన్‌లో 306.20 టీఎంసీల సామర్థ్యానికి 208.38 టీఎంసీలు, అంటే 68.1 శాతం నీరు అందుబాటులో ఉందని అధికారులు వివరించారు. కృష్ణా నదిపై తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలకు ఉమ్మడి ప్రాజెక్టుగా ఉన్న నాగార్జునసాగర్‌లో ప్రస్తుతం సుమారు 164 టీఎంసీల నీటి నిల్వ ఉందని అధికారులు మంత్రికి వివరించారు. ప్రాజెక్టు స్థూల సామర్థ్యం సుమారు 312 టీఎంసీలు కాగా, ఇంకా దాదాపు 47 శాతం మేర వరద జలాలను స్వీకరించే అవకాశం ఉందని తెలిపారు. నాగార్జునసాగర్ ఎడమ కాలువ కింద నల్లగొండ, సూర్యాపేట, ఖమ్మం జిల్లాల్లో 6.4 లక్షల ఎకరాలకు పైగా ఆయకట్టు ఉన్న నేపథ్యంలో సాగునీటి అవసరాలను అత్యంత జాగ్రత్తగా అంచనా వేయాలని మంత్రి సూచించారు.

## ఆత్మకూరు మండలం నీరుకుళ్లలో అంబేద్కర్ యువజన సంఘానికి నూతన కార్యవర్గం



ఆత్మకూరు: మండలంలోని నీరుకుళ్ల గ్రామంలో గత 30 ఏళ్లుగా గ్రామంలోని ప్రతి కార్యక్రమం లో ముందుండి నడిపిస్తున్న అంబేద్కర్ యువజన సంఘానికి నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. సంఘం గౌరవ అధ్యక్షులుగా అర్షం విజయలక్ష్మి (పేట ఉపాధ్యాయురాలు, పదవీ విరమణ), కవాటి భిక్షపతి (సైన్యం, పదవీ విరమణ), అర్షం దశరథం, అర్షం బాలరాం, అర్షం రాజుకర్‌లను ఎన్నుకున్నారు. గౌరవ సలహాదారులుగా అర్షం జనార్దన్ (ఉపాధ్యాయుడు), అర్షం రాజేంద్రప్రసాద్ (ఉపాధ్యాయుడు), అర్షం దశరథం (ఉపాధ్యాయుడు), అర్షం భిక్షపతి వ్యవహరించనున్నారు. అధ్యక్షులుగా అర్షం సునీల్, ఉపాధ్యక్షులుగా అర్షం ప్రశాంత్, ప్రధాన కార్యదర్శిగా కొంగర నరేష్, కార్యనిర్వహణ అధ్యక్షుడిగా ఆర్. శివరాజ్, కోశాధికారిగా అర్షం రాజు (కోళ్ల పెంపకం) ఎంపికయ్యారు. సహాయ కార్యదర్శులుగా నడ్డునూరి రాజు, అర్షం పవన్, సాంస్కృతిక కార్యదర్శులుగా కొమ్ముల శరత్, నగరపు మొగిలి బాధ్యతలు చేపట్టనున్నారు. కార్యవర్గ సభ్యులుగా అర్షం సుమన్, అర్షం సురేష్, నగరపు సాయిరాం, అర్షం జితేందర్, నగరపు రమేష్‌లను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా నూతన కార్యవర్గ సభ్యులు మాట్లాడుతూ అంబేద్కర్ యువజన సంఘం అభివృద్ధికి, గ్రామ ప్రజల సంక్షేమానికి సమష్టిగా కృషి చేస్తామని తెలిపారు. సంఘం ఆశయాలను ముందుకు తీసుకెళ్లడంతో పాటు గ్రామంలోని సామాజిక కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొంటామని పేర్కొన్నారు.

## బహుజన జాతుల ఐక్యతకి కృషి చేసిన మహనీయుడు సర్వాయి పాపన్న గౌడ్



**గరిడేపల్లి ఆగస్టు 18(ప్రజావాణి)**ఈరోజు గరీడేపల్లి మండలం పొనుగోడు గ్రామంలో శ్రీ సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 376 వ జయంతి సందర్భంగా పాపన్న గౌడ్ విగ్రహ నిర్మాణ కమిటీ ఆధ్వర్యంలో జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సంఘ నాయకులు మాట్లాడుతూ బడుగు బలహీనవర్గాలను రాజ్యాధికారం వైపు నడిపించిన మహనీయుడు పాపన్న గౌడ్ అన్నారు. తాడిత పీడిత కులాల ప్రజలను చైతన్యం చేస్తూ బానిస బ్రతుకులు నుంచి విముక్తి కోసం పోరాటం చేసిన గొప్ప ఘనుడన్నారు. అలనాటి కాలంలోనే మొఘలాయి అరాచకాన్ని ఎదిరించి పోరాడిన యోధుడని కొనియాడారు. సమాజంలో జరుగుతున్న అన్యాయాలను ప్రశ్నించే గొంతుకగా ఉండాలని నేటి యువతకు ఆదర్శప్రాయుడిగా నిలిచారన్నారు. ఈ కార్యక్రమంలో సంఘ నాయకులు నేలపట్ల వెంకటేశ్వర్లు గౌడ్ , బత్తిని సైదులు గౌడ్, బత్తిని మహేష్ గౌడ్, చామకూరి అంజి గౌడ్, పొలంపల్లి సైదులు గౌడ్, పొలంపల్లి అంజి గౌడ్, అనంతు కర్ణాకర్ గౌడ్, చామకూరి మహేష్ గౌడ్, కానుగు గురుస్వామి గౌడ్, నేలపట్ల సుదర్శన్ గౌడ్, అనంతు వెంకన్న గౌడ్,నేలపట్ల సైదులు గౌడ్, కానుగు శివ గౌడ్, చిత్తలూరి శ్రీను గౌడ్, అనంతు మల్లయ్య గౌడ్,విరమళ్ళ వెంకటేష్ గౌడ్, అనంతు సతీష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు...

## మల్కాజ్గిరి లో 22ఏ నిషేధిత జాబితా భూ బాధితుల సమావేశం

- **పాల్గొన్న మాజీ మంత్రి టి హరీష్ రావు**






**మేడ్చెల్ మల్కాజ్గిరి జిల్లా ఆగస్టు 18 గాడిపల్లి పరమేశ్వర్ జిల్లా ప్రతినిధి ( ప్రజావాణి )** 22ఏ నిషేధిత జాబితాలో ఉన్న భూముల సమస్యలతో ఇబ్బందులు ఎదుర్కొంటున్న భూ బాధితుల సమస్యల పరిష్కారం కోసం మల్కాజ్‌గిరిలో సమావేశం నిర్వహించారు. మల్కాజ్‌గిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీశ్ రావు పాల్గొని భూ బాధితులతో మాట్లాడారు. 22ఏ నిషేధిత జాబితాలో భూములు ఉండటంతో ఎదురవుతున్న సమస్యలు, భూ హక్కుల పరిరక్షణ, బాధితులకు న్యాయం జరిగేలా తీసుకోవాల్సిన చర్యలపై సమావేశంలో చర్చించారు. ఈ సమావేశంలో మాజీ మంత్రి హరీష్ రావు, మల్కాజ్గిరి ఎం ఎల్ ఏ మర్రి రాజశేఖర్ రెడ్డి ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి పాల్గొని భూ బాధితుల సమస్యలను తెలుసుకున్నారు. నిషేధిత జాబితా కారణంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్న బాధితులకు న్యాయం జరిగేలా ప్రభుత్వం దృష్టికి సమస్యలను తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేయాల్సిన అవసరం ఉందని నాయకులు పేర్కొన్నారు. భూ బాధితుల సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపే దిశగా సమన్వయంతో ముందుకు సాగాలని సమావేశంలో నిర్ణయించారు. ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## అవార్డు గ్రహీతకు ఘన సన్మానం.



**కమాన్ పూర్, మన సమగ్ర ప్రజావాణి ఆగస్టు 18.**కమాన్ పూర్ మండల కేంద్రంలోని కరెంట్ సబ్ స్టేషన్ లో పనిచేస్తున్న లైన్మెన్ కలవేణి ఓదెలును ఘనంగా సన్మానించారు. ఉత్తమ లైన్మెన్ అవార్డు జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా ప్రశంసా పత్రాన్ని అందుకోవడం జరిగింది. దీన్ని పురస్కరించుకొని వారికి సన్మానం చేసి దేవాది దేవుడు శ్రీకృష్ణ భగవానుడు చెప్పిన భగవద్గీతలోని తొమ్మిదవ అధ్యాయం రాజా విద్య పుస్తకాన్ని బహుకరించడం జరిగింది . సమాజం పట్ల ఎలాంటి బాధ్యతతో వ్యవహరించాలని విషయాలను శ్రీకృష్ణుడి బోధనల ద్వారా తెలియజేసే రాజ్య విద్య పుస్తకాన్ని లైన్మెన్ ఓదెలకు అందజేయడం జరిగింది. సమాజంలోని ప్రతి ఒక్కరికి ఆధ్యాత్మికతతో పాటు జీవన విధానంపై విలువైన సందేశాన్ని అందిస్తుందని యువత ప్రజా ప్రతినిధులు సామాజిక సేవలో ఉన్నవారు శ్రీకృష్ణుడి బోధనలను ఆచరించి సమాజాభివృద్ధికి కృషి చేయాలని విజ్ఞప్తి చేశారు. లైన్మెన్ ఓదెలు అందుబాటులో ఉంటూ ప్రజలకు అంతరాయం లేని విద్యుత్ అందించాలని మరి వారి సేవలను గుర్తించి ప్రభుత్వం వారిని ప్రోత్సహించి మరిన్ని అవార్డులు ఇవ్వాలని కోరుకుంటూ వారికి అభినందనలు తెలియజేస్తూ జిల్లా కలెక్టర్ కి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సన్మాన కార్యక్రమంలో కమాన్ పూర్ ఏఈ,సీనియర్ లైన్ ఇన్స్పెక్టర్,సబ్ స్టేషన్ ఆపరేటర్,సామాజిక సేవకులు ఇనగంటి మురళీ, మనోహర్ రావు పాల్గొన్నారు.

## గరిడేపల్లి మండల జానపద కళాకారుల నూతన కమిటీ ఎన్నిక

**గరిడేపల్లి , ఆగస్టు 18 (ప్రజావాణి):**సూర్యాపేట జిల్లా గరిడేపల్లి మండల కేంద్రంలోని పగిడిమర్రి రంగనాథ్ ప్రాంగణంలో తెలంగాణ రాష్ట్ర జానపద కళాకారుల సంఘం ఆధ్వర్యంలో గరిడేపల్లి మండల జానపద కళాకారుల నూతన కమిటీ ఎన్నిక ఏకగ్రీవంగా హుజూర్నగర్ జానపద కళాకారుల సంఘం అధ్యక్షులు దొంతగాని సత్యనారాయణ గౌడ్ , హుజూర్నగర్ నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి గోపిరెడ్డి జగన్మోహన్ రెడ్డి ఆధ్వర్యంలో నూతన కమిటీనీ నియమించడం జరిగినది

నూతన కమిటీ వివరాలు:

- గౌరవ సలహాదారులు: వెంకటరమణ
- గౌరవ అధ్యక్షులు : బాదే నర్సయ్య
- మండల అధ్యక్షులు: అమరవరపు సతీష్
- ప్రధాన కార్యదర్శి: గంగుల సైదులు



- ఉపాధ్యక్షులు: గోధుమల ఈశ్వరమ్మ
- ప్రచార కార్యదర్శి: చామకూరి వీరస్వామి
- మహిళా కార్యదర్శి : జలగం భువనేశ్వరి
- సహాయ కార్యదర్శి: తాళ్లూరి సైదాచారి
- కోశాధికారి: చామకూరి రామకృష్ణ
- సభ్యులు: కుసుమ సాయి కిరణ్ రెడ్డి , అమరారపు సుధాకర్, పల్లె నిర్మల,

ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సూర్యాపేట జిల్లా సంఘం మహిళా అధ్యక్షురాలు ఆకారపు జయ, జిల్లా మహిళా సంఘం సభ్యురాలు ఏసిరెడ్డి కామేశ్వరమ్మ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జానపద కళలను, కళాకారుల హక్కులను పరిరక్షిస్తూ కళాకారుల సంక్షేమం కోసం నూతన కమిటీ సమష్టిగా కృషి చేయాలని ముఖ్య అతిథులు ఆకాంక్షించారు. గరిడేపల్లి మండలంలోని జానపద కళాకారులను ఏకతాటిపైకి తీసుకువచ్చి, జానపద కళలకు మరింత గుర్తింపు తీసుకురావడంతో పాటు కళాకారుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని నూతన కమిటీ సభ్యులు తెలిపారు.

## నాలుగేళ్లుగా మూతపడ్డ వాటర్ ప్లాంట్.. తాగునీటి కోసం సుద్దాల ప్రజల అవస్థలు

**కొనరావుపేట, ఆగస్టు 18 (ప్రజావాణి):**కొనరావుపేట మండలం సుద్దాల గ్రామ ప్రజలకు స్వచ్ఛమైన మినరల్ వాటర్ అందించాలనే ఉద్దేశంతో సుమారు 15 సంవత్సరాల క్రితం బొంతు దామోదర్,బొంతు సూర్యకుమారీ జ్ఞాపకార్థం వాటర్ ప్లాంట్‌ను ఏర్పాటు చేశారు. నాటి సర్పంచ్ ఏనుగు సుజాత--వేణుగోపాల్ ఆధ్వర్యంలో ప్రారంభమైన ఈ వాటర్ ప్లాంట్‌ను అనంతరం గ్రామపంచాయతీ పరిధిలో నిర్వహిస్తూ కొంతకాలం పాటు గ్రామ ప్రజలకు తాగునీటిని అందించింది.

అయితే గత నాలుగేళ్లుగా వాటర్ ప్లాంట్ పనిచేయకపోవడంతో ప్రస్తుతం నిరుపయోగంగా మారింది. దీంతో గ్రామ ప్రజలు స్వచ్ఛమైన తాగునీటి కోసం ప్రైవేటు వాటర్ ప్లాంట్లపై ఆధారపడాల్సిన పరిస్థితి ఏర్పడింది. ఈ పరిస్థితిని ఆసరాగా చేసుకుని ప్రైవేటు వ్యక్తులు వాటర్‌ను రూ.10 నుంచి రూ.30 వరకు విక్రయిస్తున్నారని గ్రామస్తులు చెబుతున్నారు. దీంతో ముఖ్యంగా పేద, మధ్యతరగతి కుటుంబాలపై అదనపు ఆర్థిక భారం పడుతోంది. ప్రజల అవసరాలను దృష్టిలో పెట్టుకుని గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వాటర్ ప్లాంట్‌ను ఇంతకాలం నిరుపయోగంగా ఉంచడంపై గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్లాంట్‌కు అవసరమైన మరమ్మతులు చేపట్టి, యంత్రాలను పరిశీలించి, వీలైనంత త్వరగా తిరిగి వినియోగంలోకి తీసుకురావాలని వారు కోరుతున్నారు. అదేవిధంగా గతంలో వాటర్ ప్లాంట్ నిర్వహణకు ఏమైనా నిధులు కేటాయించారా? ప్రస్తుతం ప్లాంట్ ఎందుకు పనిచేయడం లేదు? మరమ్మతులకు ఎంత వ్యయం అవసరం? అనే వివరాలను గ్రామపంచాయతీ పాలకవర్గం, సంబంధిత అధికారులు ప్రజలకు వెల్లడించాలని గ్రామస్తులు కోరుతున్నారు. ప్రజలకు స్వచ్ఛమైన





తాగునీరు అందుబాటులో ఉండేలా అధికారులు,ప్రజాప్రతినిధులు తక్షణమే స్పందించి సుద్దాల గ్రామంలోని మినరల్ వాటర్ ప్లాంట్‌ను పునరుద్ధరించి, తక్కువ ఖర్చుతో సురక్షితమైన తాగునీటిని ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని గ్రామస్తులు విజ్ఞప్తి చేస్తున్నారు.

"వాటర్ ప్లాంట్‌ను పునఃప్రారంభించాలి"

గ్రామ ప్రజల కోసం ఏర్పాటు చేసిన వాటర్ ప్లాంట్‌ను



నిరుపయోగంగా వదిలేయకుండా, ప్రజలకు పూర్తిస్థాయిలో ఉపయోగపడేలా చేయాలని గ్రామ పాలకవర్గాన్ని విజ్ఞప్తి చేస్తున్నాం. ప్రజలకు స్వచ్ఛమైన తాగునీరు అందించడం గ్రామపంచాయతీ ప్రాథమిక బాధ్యతల్లో ఒకటి. కాబట్టి సంబంధిత అధికారులు, ప్రజాప్రతినిధులు వెంటనే స్పందించి వాటర్ ప్లాంట్‌కు అవసరమైన మరమ్మతులు చేపట్టి పునఃప్రారంభించాలని కోరుతున్నాం.-- ఉప్పల అంజయ్యజేఏసీ నేత, సుద్దాల

## సేవా కార్యక్రమాలతో జన్మదిన వేడుకలు

**రామగిరి,మన సమగ్ర ప్రజావాణి ఆగస్టు 18** రామగిరి మండలం లయన్స్ క్లబ్ ఆఫ్ సెంటినరీకాలనీ ఆధ్వర్యంలో క్లబ్ సి.ఓ.ఈ చైర్‌పర్సన్ లయన్ పట్నం వసుంధర జన్మదిన వేడుకలను సేవా కార్యక్రమాలతో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా క్లబ్ సభ్యులు కేక్ కట్ చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం రాంనగర్‌కు చెందిన నిరుపేద మహిళ కుటుంబానికి నిత్యావసర సరుకులను పంపిణీ చేశారు. అవసర సమయంలో ఆ కుటుంబానికి అండగా నిలిచి మానవత్వాన్ని చాటుకున్నారు. అలాగే సెంటినరీకాలనీ మార్కెట్‌లో మొక్కలు నాటి,వాటి సంరక్షణకు ట్రీగార్డులను ఏర్పాటు చేశారు. పర్యావరణ ప్రేమికుడు గౌడ సత్తన్న కార్యక్రమానికి సహకరించారు. ఈ సందర్భంగా క్లబ్ అధ్యక్షురాలు డా. శరణ్య యాదవ్ మాట్లాడుతూ.. జన్మదిన వేడుకలను వ్యక్తిగత ఆనందానికే పరిమితం చేయకుండా సేవా కార్యక్రమాల ద్వారా సమాజానికి ఉపయోగపడేలా నిర్వహించడం అభినందనీయమన్నారు. సమాజ సేవ పట్ల లయన్ పట్నం వసుంధర చూపుతున్న నిబద్ధత ఎంతో




ప్రేరణనిస్తోందని పేర్కొన్నారు. ఆమె సేవా స్ఫూర్తి మరెందరికో ఆదర్శంగా నిలవాలని ఆకాంక్షించారు. అనంతరం పట్నం వసుంధరను శాలువాతో ఘనంగా సన్మానించి,క్లబ్ సభ్యులు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో క్లబ్ జిల్లా చైర్మన్ మేకల మారుతి యాదవ్,కార్యదర్శి కాటం




సత్యం,కోశాధికారి టీవీ సురేష్‌బాబు,క్లబ్ చైర్మన్లు మొల్మూరి శ్రీనివాస్, గంట వెంకటరమణరెడ్డి,మర్రి శరణ్య,తీగల శ్రీధర్, గుండం రవి,గౌడ సత్యం, బత్తుల రమేష్,బుడిగే క్రాంతి, కోరుకొప్పుల తులసీరాం,పీవీ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## సీపీఎం నుంచి సీపీఐ లోకి భారీగా చేరికలు

- **హన్మకొండ లో సీపీఎం పార్టీకి తీవ్ర షాక్ తగిలింది**

**హన్మకొండ,** సీపీఎం పార్టీకి చెందిన పలువురు నాయకులు మరియు కార్యకర్తలు పెద్ద ఎత్తున సీపీఐ పార్టీలో చేరారు. మంగళవారం సీపీఐ హన్మకొండ పార్టీ కార్యాలయంలో సీపీఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి తక్కెళ్లపల్లి శ్రీనివాసరావు సమక్షంలో దాదాపు 100 కుటుంబాలు సీపీఐ తీర్థం పుచ్చుకున్నారు. చేరిన వారికి పార్టీ కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానించారు. ఆ సందర్భంగా వారు మాట్లాడుతూ... ప్రజల హక్కులు, సమస్యల సాధన కోసం సీపీఐ నిరంతరం పోరాడుతోందని, ఈ పోరాటాల పట్ల ఆకర్షితులై ఇతర పార్టీల నుంచి సీపీఐలోకి భారీగా చేరికలు జరుగుతున్నాయని తెలిపారు. రాబోయే రోజుల్లో పార్టీని మరిన్ని ప్రాంతాల్లో బలోపేతం చేయడానికి అందరూ కలసికట్టుగా కృషి చేయాలని పిలుపునిచ్చారు. అనంతరం సీపీఐ హన్మకొండ జిల్లా




కార్యదర్శి కర్రె భిక్షపతి గారు మాట్లాడుతూ ?సీపీఐ సిద్ధాంతాలు, ప్రజల పట్ల పార్టీకున్న కట్టుబాటు నచ్చి తాము ఈ పార్టీలో చేరామని, సీపీఐ బలోపేతానికి శక్తివంచన లేకుండా కృషి చేస్తామని చేరిన నాయకులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు తోట భిక్షపతి, నాయకులు




అలకుంటా యకయ్య, కంచర్ల కుమారస్వామి, నోముల కిషోర్, అలకుంటా మల్లయ్య, ఎన్నాం వెంకటేశ్వర్లు, పల్లకొండ శ్రీకాంత్, కావ్య శ్రీ, దుర్గ, ప్రేమలత, అనిత, తదితరులు పాల్గొన్నారు.

## కన్న ఊరు ప్రేమలో...బడికి కంప్యూటర్లు అందజేత...



**కమాన్ పూర్, మన సమగ్ర ప్రజావాణి ఆగస్టు 18.**కమాన్ పూర్ మండలం రొంపి కుంట గ్రామానికి చెందిన మంత్రి రమేష్ సుమారు 50 వేల విలువగల కంప్యూటర్లను ఇంటర్నెట్ జిల్లా పరిషత్ పాఠశాలకు అందజేశారు. కన్న గ్రామంపై మమకారంతో కంప్యూటర్లు అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా సర్పంచ్ గుమ్మడి శ్రీనివాస్ మాట్లాడుతూ... తన గ్రామమైన రొంపికుంటపై మమకారంతో ఈ కంప్యూటర్లు అందజేసిన మంత్రి రమేష్ కు ధన్యవాదాలు తెలిపారు. అలాగే ఎంపీపీఎస్ పాఠశాల లోని విద్యార్థులకు తన వంతుగా యూనిఫారాలు అందజేయడం జరుగుతుందని రమేష్ తెలిపారు. సర్పంచ్ గుమ్మడి శ్రీనివాస్,పేరా పల్లి సర్పంచ్ బొంగోని సదయ్య,మాజీ సర్పంచ్ లు కటకం రవీందర్,కుందారపు బాపు, మిడి వెల్లి రవితేజ,బుస సాయి,ప్రధానోపాధ్యాయురాలు నిర్మల జ్యోతి,శ్రీనివాస్ రెడ్డి,సీనియర్ ఉపాధ్యాయులు రఘు, సుధాకర్, ప్రవీణ్ అశోక్ కుమార్,కర్రె ప్రవీణ్, కుర్మ శ్రీనివాస్,వినోద్ ఉన్నిసా బేగంమరియు ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

# మన మడిపల్లి మన బాధ్యత ఆదర్శ గ్రామం కోసం మనమంతా కలిసి పాటుపడదాం

- ఆదర్శ గ్రామం కోసం పాటుపడదాం
- మడిపల్లి గ్రామసభకు ప్రతి ఒక్కరూ తరలిరావాలి




**జమ్మికుంట ఆగస్టు 18 (ప్రజావాణి)**పార్టీలకతీతంగా కులమతాల కతీతంగా గ్రామ ప్రజలంతా సంఘటితమై సమిష్టి కృషితో మడిపల్లి గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దేందుకు ఈ నెల 19న గ్రామసభ నిర్వహిస్తున్నట్లు సర్పంచ్ మ్యాకమల్ల తిరుమల-వెంకటేష్ తెలిపారుఈ గ్రామసభకు యువకులు మేధావులు కుల సంఘాల సభ్యులు మహిళా సంఘాల ప్రతినిధులు రైతులు కార్మికులురిటైర్డ్ ఉద్యోగులు పత్రికా విలేకరులు గ్రామాభివృద్ధిపై ఆసక్తి ఉన్న ప్రతి ఒక్కరూ పెద్ద సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని గ్రామపంచాయతీ పాలకవర్గం తరఫున ఆమె పిలుపునిచ్చారు ఉద్యోగ, వ్యాపారాల నిమిత్తం ఇతర ప్రాంతాల్లో నివసిస్తున్న మడిపల్లి వాసులు సైతం తమ విలువైన సమయాన్ని కేటాయించి గ్రామసభకు హాజరు కావాలని కోరారుబాలవికాస స్వచ్ఛంద సేవా సంస్థ సహకారంతో ఆరోగ్య కమిటీ విద్యా కమిటీగ్రామ అభివృద్ధి కమిటీ, పారిశుద్ధ్య కమిటీ తదితర 13 కమిటీలను ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. ప్రతి ఇంటి నుంచి కనీసం ఒకరు ఏదో ఒక కమిటీలో భాగస్వాములై గ్రామాభివృద్ధిలో తమ వంతు బాధ్యతను నిర్వర్తించేలా కార్యాచరణ రూపొందిస్తున్నట్లు పేర్కొన్నారుక్రమశిక్షణ ఐక్యత పరస్పర సహకారం బాధ్యతాయుతమైన భాగస్వామ్యంతో గాంధీజీ కలలుగన్న గ్రామ స్వరాజ్య స్ఫూర్తికి అనుగుణంగా మడిపల్లిని అభివృద్ధి చేసేందుకు ప్రతి ఒక్కరూ ముందుకు రావాలని సర్పంచ్ కోరారు చారిత్రక ప్రాధాన్యత కలిగిన మడిపల్లి గ్రామంలో వేల ఏళ్ల నాటి రాతియుగం అవశేషాలు ఇప్పటికీ ఉన్నాయని ఆమె తెలిపారు. ఈ ప్రాంతంపై పురావస్తు శాఖ సమగ్ర పరిశోధనలు నిర్వహించి రాతియుగం నాటి అవశేషాలను ప్రపంచానికి పరిచయం చేయాల్సిన అవసరం ఉందన్నారుగ్రామానికి లభించిన ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని అభివృద్ధి, పరిశుభ్రత ఐక్యతస్వయం సమృద్ధి సాధిస్తూ మడిపల్లిని ఇతర గ్రామాలకు ఆదర్శంగా నిలిపేందుకు ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని సర్పంచ్ మ్యాకమల్ల తిరుమల-వెంకటేష్ పిలుపునిచ్చారు.

# సుందిల్ల లక్ష్మీనరసింహస్వామి హుండీ లెక్కింపు.

- రూ.9.43 లక్షల ఆదాయం.



**రామగిరి,మన సమగ్ర ప్రజావాణి ఆగస్టు 18** :రామగిరి మండలం సుందిల్ల గ్రామంలోని ప్రముఖ పుణ్యక్షేత్రం శ్రీ లక్ష్మీనరసింహస్వామి దేవస్థానంలో హుండీ లెక్కింపు కార్యక్రమాన్ని మంగళవారం నిర్వహించారు. స్వామివారి సన్నిధిలో నిర్వహించిన లెక్కింపులో రూ. 9,43,621 నగదు ఆదాయం వచ్చినట్లు దేవస్థాన నిర్వాహక అధికారి ఎ.ఈ రాజ్ కుమార్ తెలిపారు. దేవాదాయశాఖ పెద్దపల్లి డివిజన్ పరిశీలకుడు ఆర్. ప్రవీణ్ ఆధ్వర్యంలో హుండీ ఆదాయాన్ని లెక్కించారు. దేవస్థాన చైర్మన్ కోర కొప్పుల సత్యనారాయణ గౌడ్,ధర్మకర్తల మండలి సభ్యులు రేకుంట్ల రవి, శ్రీనివాసరావు,సమ్మయ్య, జనగామ హేమలత, అర్చకులు రుద్రపట్ల జయంత్ శర్మ తదితరులు లెక్కింపు కార్యక్రమంలో పాల్గొన్నారు. స్వామివారి దర్శనానికి వచ్చే భక్తులు రోజురోజుకు పెరుగుతుండటంతో పాటు భక్తులు సమర్పించిన కానుకలతో ఈ ఆదాయం సమకూరినట్లు నిర్వాహకులు ఎ.ఈ రాజ్ కుమార్,చైర్మెన్ కోర కొప్పుల సత్యనారాయణ గౌడ్ తెలిపారు. వారు మాట్లాడుతూ...దేవస్థాన అభివృద్ధి,భక్తులకు మెరుగైన సౌకర్యాల కల్పనకు ఆలయ ఆదాయాన్ని వినియోగించనున్నట్లు పేర్కొన్నారు.

# మొబైల్ మాయలో యువత.. మసకబారుతున్న లక్ష్యాలు!

- స్మార్ట్‌ఫోన్ వినియెాగం అవసరమే.. కానీ హద్దు దాటితే భవిష్యత్‌పై ప్రభావం
- చదువు, క్రీడలకు దూ రమవుతున్న యువత.. తల్లిదండ్రుల్లో ఆందోళన
- యూవతకు డిజిటల్ వినియోగంపై అవగాహన అవసరం



**బూర్గంపాడు, ఆగస్టు 19,. (ప్రజావాణి): న్యూస్** సాంకేతికత మనిషి జీవితాన్ని సులభతరం చేసింది. ముఖ్యంగా స్మార్ట్‌ఫోన్ అందుబాటు లోకి వచ్చిన తర్వాత ప్రపంచం మొత్తం అరచేతిలోకి వచ్చింది. విద్య,ఉద్యోగం,వ్యాపారం,సమాచార సేకరణ ఇలా ప్రతి రంగం లోనూ మొబైల్ కీలక సాధనంగా మారింది. అయితే అవసరానికి మించి మొబైల్ వినియోగం యువత జీవితంలో మరో సమస్యకు కారణమవుతోంది. ముఖ్యంగా విద్యార్థులు, యువత గంటల తరబడి మొబైల్ తెరలకు పరిమితం కావడం ఆందోళన కలిగిస్తోంది. ఒకప్పుడు పాఠశాల, కళాశాల సమయం తర్వాత యువత మైదానాల్లో క్రీడలకు ప్రాధాన్యం ఇచ్చేవారు. స్నేహితులతో కలిసి సామాజిక కార్యక్రమాల్లో పాల్గొనేవారు. పుస్తకాలు చదవడం,పెద్దలతో మాట్లాడటం,తమ భవిష్యత్ లక్ష్యాల పై దృష్టి పెట్టడం చేసేవారు. ప్రస్తుతం పరిస్థితులు మారుతున్నాయి. ఖాళీ సమయం దొరికితే మొబైల్ ఫోన్ చేతిలోకి రావడం, సోషల్ మీడియా, వీడియోలు, ఆన్‌లైన్ గేమ్స్, ఇతర వినోద కార్యక్రమాల్లో ఎక్కువ సమయం గడపడం సాధారణంగా మారుతోంది.

చదువుపై ప్రభావం

విద్యార్థులకు ఆన్‌లైన్ తరగతులు,విద్యా వీడియోలు, పోటీ పరీక్షల సమాచారం, ఉద్యోగ అవకాశాలు, వివిధ విద్యా వనరులు మొబైల్ ద్వారా సులభంగా అందుబాటులోకి వస్తున్నాయి. ఇది సాంకేతిక తలోని సానుకూల కోణం. అయితే చదువు కోసం ఫోన్ తీసుకుని ఇతర వినోద కంటెంట్‌లోకి వెళ్లిపోవడం వల్ల విలువైన సమయం వృథా అయ్యే అవకాశం ఉంది. ఏకాగ్రత తగ్గడం, సమయపాలన లోపించడం, పుస్తక పఠనంపై ఆసక్తి తగ్గడం వంటి పరిణామాలు యువత భవిష్యత్ లక్ష్యాలపై ప్రభావం చూపవచ్చు.

# పేద ఆడబిడ్డల పెళ్లిళ్లకు భరోసా.. కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ కొనసాగాలి

- బీఆర్ఎస్వీ రాష్ట్ర యువ నాయకులు మొకిల్ల శ్రీకాంత్‌రెడ్డి డిమాండ్




**బెజ్జంకి,ఆగష్టు 18(ప్రజావాణి):**కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ పథకాలను ఎట్టి పరిస్థితుల్లోనూ రద్దు చేయకుండా కొనసాగించాలని బీఆర్ఎస్వీ రాష్ట్ర యువ నాయకులు మొకిల్ల శ్రీకాంత్‌రెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. పేదింటి ఆడబిడ్డ పెళ్లి తల్లిదండ్రులకు భారం కాకూడదనే ఉద్దేశంతో మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ తీసుకొచ్చిన ఈ పథకాలు ఎంతోమంది నిరుపేద కుటుంబాలకు ఆర్థిక భరోసాగా నిలిచాయని అన్నారు. పేదల సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకుని ప్రారంభించిన ఈ పథకాలను కొనసాగించాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందని పేర్కొన్నారు. పేద కుటుంబాల ప్రయోజనాలను దెబ్బతీసే నిర్ణయాలు తీసుకోవద్దని ప్రభుత్వాన్ని కోరారు. పేదల కన్నీళ్లు తుడిచే సంక్షేమ పథకాలు కొనసాగాలని, ఆడబిడ్డల పెళ్లిళ్లకు భరోసా కల్పించే కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ పథకాలు ఎప్పటికీ ఉండాలని అన్నారు. పథకాలను రద్దు చేసే ప్రయత్నాలు జరిగితే విద్యార్థి విభాగం తరఫున రాష్ట్రవ్యాప్తంగా పెద్ద ఎత్తున ఆందోళనలు చేపడతామని మొకిల్ల శ్రీకాంత్‌రెడ్డి హెచ్చరించారు.

# నిజామాబాద్ పోలీస్ కమిషనరేట్ ఆధ్వర్యంలో నిరుద్యోగ యువతకు ఉచిత పోలీస్ శిక్షణ

- కానిస్టేబుల్, సబ్-ఇన్‌స్పెక్టర్ ఉద్యోగాల కోసం శిక్షణకు అవకాశం




**ఆర్మూర్, ఆగస్టు 18(మన సమగ్ర ప్రజావాణి):**తెలంగాణ పోలీస్ శాఖలో కానిస్టేబుల్, సబ్-ఇన్స్పెక్టర్ (ఎస్ఐ) ఉద్యోగాల నియామకాలకు సిద్ధమవుతున్న నిరుద్యోగ యువతీ యువకులకు నిజామాబాద్ పోలీస్ కమిషనరేట్ ఆధ్వర్యంలో ఉచిత పోలీస్ శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు పోలీస్ కమిషనర్ పి. సాయి చైతన్య, ఐపీఎస్ తెలిపారు. నిజామాబాద్ పోలీస్ కమిషనరేట్ పరిధిలోని నిజామాబాద్, ఆర్మూర్, బోధన్ డివిజన్లకు చెందిన అర్హత కలిగిన అభ్యర్థులు ఈ శిక్షణ కార్యక్రమానికి దరఖాస్తు చేసుకోవచ్చని పేర్కొన్నారు. సంబంధిత పోలీస్ స్టేషన్ అధికారుల ద్వారా అందించే గూగుల్ ఫామ్ లింక్ లేదా క్యూఆర్ కోడ్ ద్వారా అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవాల్సి ఉంటుంది.

**స్క్రీనింగ్ పరీక్ష ఈ నెల 23న**

శిక్షణకు అభ్యర్థుల ఎంపిక కోసం ఆగస్టు 23, 2026న ఆదివారం ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు స్క్రీనింగ్ పరీక్ష నిర్వహించనున్నారు. నిజామాబాద్ డివిజన్ అభ్యర్థులకు మాక్లూర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని విజయ రూరల్ ఇంజనీరింగ్ కాలేజీలో, ఆర్మూర్ డివిజన్ అభ్యర్థులకు క్షత్రియ ఇంజనీరింగ్ కాలేజీలో, బోధన్ డివిజన్ అభ్యర్థులకు జూనియర్ ఇంటర్ డిగ్రీ కాలేజీలో పరీక్ష నిర్వహిస్తారు. స్క్రీనింగ్ పరీక్ష ఆబ్జెక్టివ్ విధానంలో మొత్తం 200 మార్కులకు నిర్వహించనున్నట్లు అధికారులు తెలిపారు.

**సెప్టెంబర్ 1 నుంచి రెండు నెలల శిక్షణ**

స్క్రీనింగ్ పరీక్షలో అర్హత సాధించిన అభ్యర్థులకు సెప్టెంబర్ 1 నుంచి అక్టోబర్ 31, 2026 వరకు రెండు నెలలపాటు శిక్షణ అందించనున్నారు. ప్రతిరోజూ ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 5.30 గంటల వరకు శిక్షణ కొనసాగుతుంది. శిక్షణ కాలంలో మొత్తం 10 గ్రాండ్ టెస్టులు నిర్వహించడంతో పాటు, అభ్యర్థులకు ఉచిత స్టడీ మెటీరియల్‌ను అందజేయనున్నారు. ఈ శిక్షణ కార్యక్రమం పూర్తిగా ఉచితంగా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించనున్నట్లు పోలీస్ కమిషనర్ తెలిపారు. అర్హత కలిగిన అభ్యర్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. మరిన్ని వివరాల కోసం క్రాంతి: 9951943656, 8712533273 నంబర్లలో సంప్రదించవచ్చని వారు తెలిపారు.

# ఘనంగా సర్దార్ సర్వాయి పాపన్న జయంతి





**కమాన్ పూర్, మన సమగ్ర ప్రజావాణి ఆగస్టు 18.**కమాన్ పూర్ మండలంలో సర్దార్ సర్వాయి పాపన్న జయంతి వేడుకలు బుధవారం ఘనంగా జరిగాయి. బహుజన పోరాట యోధుడు, సబ్బండ వర్గాలకు రాజకీయ,సామాజిక సమానత్వం కోసం పాటుపడిన వీరుడు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జయంతి సందర్భంగా. ఆ మహనీయునికి ఘన నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో మల్యాల రామ్ చందర్ గౌడ్,సర్పంచ్ రంగు సత్యనారాయణ గౌడ్,నగునూరి నర్సయ్య గౌడ్,పొన్నం వెంకన్న గౌడ్,మల్యాల మహేష్ గౌడ్,మేడగోని విజయ్ గౌడ్,రంగు సత్యనారాయణ గౌడ్,గర్రెపెల్లి వెంకన్న,బుర్ర రాజు గౌడ్,బుర్ర శ్రీనివాస్,బత్తిని శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు. అలాగే నాగారం గ్రామంలో సర్వాయి పాపన్న గౌడ్ జయంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సర్పంచ్ పొనగంటి కుమార్,ఉప సర్పంచ్ వోడ్నాల శ్రీనివాస్, పాలకవర్గ సభ్యులు, పంచాయతీ కార్యదర్శి, లింగాల గౌడ సంఘం అధ్యక్షులు,మల్యాల కుమార్ గౌడ్, ఉపాధ్యక్షులు వడ్లకొండ. లక్ష్మణ్ గౌడ్,,గౌడ కులస్తులు,గ్రామస్తులు పాల్గొన్నారు.

# కవితా ప్రభంజనం సృష్టిస్తున్న వడ్లూరి శ్రీనివాస్





**ప్రజావాణి జిల్లా ప్రతినిధి పెద్దపల్లి ఆగస్టు 18** సుల్తానాబాద్: సభా వేదికలపై కవితలు వినిపించడం అంటే అంతగా ఆసక్తి చూపని ప్రజలకు తన కవితా ప్రజ్ఞ, ప్రతిభను రుచి చూపిస్తూ.. పెద్దపల్లి జిల్లా వ్యాప్తంగా పలువురు ప్రముఖులు, ప్రజా నాయకుల జీవిత విశేషాలను కవితా రూపంలో ఆవిష్కరిస్తూ, సన్మాన పత్రాలతో ఆకట్టుకుంటున్నాడు సుల్తానాబాద్ పట్టణానికి చెందిన ప్రముఖ కళాకారుడు, కవి వడ్లూరి శ్రీనివాస్. 1985లోనే 'సప్తస్వర కళానిలయం' అనే సంస్థను స్థాపించిన శ్రీనివాస్.. స్థానిక కళాకారులతో అనేక నాటికలు, నాటకాలను రచించి, వివిధ ప్రాంతాల్లో ప్రదర్శింపజేసి ప్రశంసలు, బహుమతులు అందుకున్నారు. కనుమరుగవుతున్న నాటక కళకు తనవంతు సేవ చేస్తూనే, ఒకే అంశంపై పదాలను పేర్చి పదునైన వాక్యాలతో కవితలను అల్లుతూ ప్రజలను సమ్మోహితులను చేస్తున్నారు.

ప్రజా వేదికలు, వివిధ బహిరంగ సమావేశాలు, ఉద్యోగుల ప్రమోషన్లు, బదిలీలు, పదవీ విరమణ కార్యక్రమాలు, ప్రజాభిమాన నాయకుల సంతాప సభలు, ప్రముఖుల జన్మదిన వేడుకలు వంటి సందర్భాల్లో అప్పటికప్పుడు పదాలను పేర్చి 30 నుంచి 40 వాక్యాలతో అందమైన కవితలను రూపొందించడం శ్రీనివాస్ ప్రత్యేకత. వాటిని సన్మాన పత్రాలుగా రూపొందించి సంబంధిత వ్యక్తులకు అందించడంతో పాటు, అవసరమైతే అదే వేదికపై ప్రజల సమక్షంలో స్వయంగా చదివి వినిపిస్తూ తనదైన శైలిలో ఆకట్టుకుంటున్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి, ప్రస్తుత ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గతంలో సుల్తానాబాద్ పర్యటనకు వచ్చిన సందర్భంగా ఆయనపై కవిత రాసి చదివి వినిపించడంతో పాటు స్వయంగా సన్మాన పత్రాన్ని అందజేసి ప్రశంసలు అందుకున్నారు. మాజీ ఎమ్మెల్యే బిరుదు రాజమల్లు, మాజీ సర్పంచులు పారుపల్లి వైకుంఠపతి, మాటేటి గట్టయ్య తదితరుల మృతిచెందిన సందర్భాల్లో వారి జీవిత చరిత్రను కవితా రూపంలో వివరించి, అక్కడికి హాజరైన వేలాది మందిని కంటతడి పెట్టించారు.

తెలంగాణ ఉద్యమ సమయంలో సుదీర్ఘకాలం కొనసాగిన దీక్షా శిబిరాల్లో పలుమార్లు తెలంగాణ ఉద్యమం, పోరాట స్ఫూర్తిపై కవితలు వినిపిస్తూ ప్రజలను ఆకట్టుకున్నారు. తెలంగాణ ప్రజలకు అత్యంత ప్రీతిపాత్రమైన బతుకమ్మ పండుగ సందర్భంగా ప్రతి ఏడాది బతుకమ్మ విశిష్టతను వివరిస్తూ వేలాది మంది సమక్షంలో కవితలు వినిపించడం ఆయనకు ఆనవాయితీగా మారింది.

వడ్లూరి శ్రీనివాస్ రచించిన కవితా సన్మాన పత్రాలు ప్రస్తుతం ప్రభుత్వ విప్, పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణారావు నివాసంతో పాటు పలువురు ప్రముఖుల ఇళ్లలో గోడలను అలంకరిస్తున్నాయి. ఆయన అపారమైన కవితా వాగ్దాటికి ముగ్ధులైన పలువురు ప్రముఖులు, అధికారులు, కలెక్టర్లు వివిధ వేదికలపై శిల్డులు, బహుమతులు అందించి సత్కరించారు. ఆయన కవితా ప్రతిభను గుర్తించిన అప్పటి తెలంగాణ ప్రభుత్వం 2014లో మండల ఉత్తమ సాహితీవేత్త అవార్డుతో పాటు రూ. 10 వేల నగదు పురస్కారంతో సత్కరించింది. స్థానిక లయన్స్ క్లబ్, సమాజ సేవకుడు పడాల అజయ్‌గౌడ్ కూడా రూ. 10 వేల నగదు అందించి సన్మానించారు. తెలంగాణ ప్రభుత్వం కలెక్టరేట్‌లో నిర్వహించిన వివిధ కవితా పోటీల్లోనూ శ్రీనివాస్ నగదు పురస్కారాలు, బహుమతులు అందుకున్నారు. నిరుపేద కళాకారుడిగా ఉంటూనే కళా సాహిత్య రంగానికి విశేష సేవలందిస్తున్న వడ్లూరి శ్రీనివాస్‌ను ప్రభుత్వం గుర్తించి తగిన ప్రోత్సాహం, ఆర్థిక సహకారం అందించాలని కళాభిమానులు, సాహితీవేత్తలు కోరుతున్నారు.

# కోటగిరిలో సర్దార్ పాపన్న 376వ జయంతి.

- గోల్కొండ కోటపై జెండా ఎగరేసిన గొప్ప వీరుడు పాపన్న గౌడ్.
- ఏ.గంగా ప్రసాద్ గౌడ్.
- ట్యాంక్ బండ్ పై కాంస్య విగ్రహవిష్కరణకు భారీగా తరలి వెళ్లిన గౌడ సంఘం నాయకులు.





**కోటగిరి/ప్రజావాణి:** -గోల్కొండలోని జమీందారులు,జాగీర్దా రులు, పెత్తందారులను తరిమికొట్టి గోల్కొండ కోటపై జెండా ఎగరేసిన గొప్ప వీరుడు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ అని గౌడ సంఘం మండల ప్రధాన కార్యదర్శి ఏ.గంగా ప్రసాద్ గౌడ్ గుర్తు చేశారు. సోమవారం కోటగిరి మండల కేంద్రంలోని కల్లు సొసైటీ కార్యాలయంలో గీత పరిశ్రమ సహకారసంఘం ఆధ్వర్యంలో సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 376వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆ మహనీయుని చిత్రపటానికి సొసైటీ సభ్యులు,కోటగిరి,పోతంగల్ మండల గౌడ కులస్తులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం స్వీట్స్ పంచిపెట్టారు. ఈ సందర్భంగా గౌడ సంఘం మండల ప్రధాన కార్యదర్శి ఏ.గంగా ప్రసాద్ గౌడ్ మాట్లాడుతూ. సర్దార్ పాపన్న గౌడ్ గౌడ కులస్తుల పుట్టినప్పటికీ సామాన్యుల కోసం,బడుగు బలహీన వర్గాల కోసం పోరాడిన తెలంగాణ వీరుడని కొనియాడారు. నేడు హైదరాబాద్లోని ట్యాంక్ బండ్ పై గౌడ కులస్తుల ముద్దుబిడ్డ సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ కాంస్య విగ్రహాన్ని తెలంగాణ ప్రభుత్వం ఆవిష్కరిస్తుందని తెలిపా రు. ఇది గౌడ జాతికి దక్కిన గొప్ప గౌరవంగా భావిస్తున్నామని. ఈ చారిత్రాత్మక కార్యక్రమంలో పాల్గొనేందుకు కోటగిరి,పోతంగల్ మండలాల గౌడ కులస్తులు హైదరాబాద్కు తరలి వెళ్తున్నామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కోటగిరి టిసి ఎస్ అధ్యక్షులు డి. శంకర్ గౌడ్, సెక్రటరీ ఎస్. సాయిబాబా గౌడ్,మాజీ అధ్యక్షులు టి. భూమా గౌడ్,ఏ. విట్టల్ గౌడ్, తెలంగాణ రాష్ట్ర గీత పని వాళ్ల సంఘం మండల అధ్యక్షు లు బి. వెంక గౌడ్,శ్రీధర్ గౌడ్,రాజా గౌడ్,కల్లుగీత కార్మికులు సాయికృష్ణ గౌడ్,నరేష్ గౌడ్,యాదగిరి గౌడ్,తదితరులు పాల్గొన్నారు.

# ఒకరి సమాచారం.మరొకరి సేవ.మహిళా ప్రాణం నిలిచింది.

- సామాజిక సేవకర్త సీతలే రమేష్, విద్యుత్ ఉద్యోగి సాయి కిరణ్ ల మానవత్వం



**కోటగిరి/ప్రజావాణి:**–పోతంగల్ మండలంలోని జల్లపల్లి గ్రామానికి చెందిన సుమిత్రకు బాన్సువాడ ప్రభుత్వ ఆసుప త్రిలో బి–పాజిటివ్ రక్తం అత్యవసరంగా అవసరమైంది. ఈ విషయాన్ని బాధితురాలి కుటుంబ సభ్యుల ఫోన్ సమాచారం ద్వారా తెలుసుకున్న వెంటనే సీతలే రమేష్ సంబంధిత వారికి సమాచారం అందించారు. ఆయన పిలుపు మేరకు పోతంగల్ కు చెందిన విద్యుత్ శాఖ ఉద్యోగి సాయి కిరణ్ బాన్సువాడ ప్రభుత్వ ఆసుపత్రికి చేరుకుని వెంటనే రక్తదానం చేశారు. ఇరువురి చొరవతో పేషంట్ ప్రాణం నిలిచింది. సుమిత్ర కుటుంబ సభ్యులు రమేష్,సాయి కిరణ్ లకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.

# నిరుద్యోగ యువతకు గుడ్ న్యూస్ నిజామాబాద్లో ఉచిత పోలీస్ శిక్షణ

- పోలీస్ ఉద్యోగాలకు ఉచిత కోచింగ్. 23న స్క్రీనింగ్ టెస్ట్.
- సిపి సాయి చైతన్య ఐపీఎస్ చొరవ. సెప్టెంబర్ 1 నుంచి 2 నెలల ఉచిత శిక్షణ.
- ఫీజు లేదు,స్టడీ మెటీరియల్ ఉచితం. నిజామాబాద్ పోలీస్ శాఖ ప్రకటన.
- పోలీస్ కావాలనుకునే వారికి అవకాశం.దరఖాస్తులు ప్రారంభం.
- కోటగిరి పోతంగల్ మండల యువత ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలి.
- ఎస్సై.శ్రీనివాస్.





**కోటగిరి/ప్రజావాణి:**–నిజామాబాద్ పోలీస్ కమిషనరేట్ పరిధిలోని నిజామాబాద్, ఆర్మూర్, బోధన్ డివిజన్లలోని నిరుద్యోగ యువత, యువకులకు తెలంగాణ పోలీస్ శాఖ నియామకాలకు ఉపయోగపడే విధంగా ఉచిత పోలీస్ శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు నిజామాబాద్ పోలీస్ కమిషనర్ పి.సాయి చైతన్య ఐపీఎస్ తెలియజేసినట్లు ఉమ్మడి కోటగిరి మండల ఎస్సై శ్రీనివాస్ తెలియజేశారు. ఈ సందర్భంగా కోటగిరి ఎస్సై శ్రీనివాస్ మాట్లాడుతూ.అర్హత కలిగిన అభ్యర్థులు సంబంధిత పోలీస్ స్టేషన్ అధికారుల ద్వారా అందించబడే గూగుల్ ఫామ్, క్యూ ఆర్ కోడ్ ద్వారా దరఖాస్తు చేసుకోవాల్సి ఉంటుందని. ఈ నెల 23.08.2026 ఆదివారం ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 1 గం. వరకు స్క్రీనింగ్ టెస్ట్ నిర్వహిస్తారని. నిజామాబాద్ డివిజన్ వారికి విజయ రూరల్ ఇంజనీరింగ్ కాలేజ్,ఆర్మూర్ డివిజన్ వారికి క్షత్రియ ఇంజనీర్ కాలేజ్,బోధన్ డివిజన్ వారికి జూనియర్ ఇంటర్ డిగ్రీ కాలేజ్ లలో పరీక్ష జరుగుతుందని.పరీక్ష 200 మార్కుల ఆబ్జెక్టివ్ విధానంలో ఉంటుందన్నారు. స్క్రీనింగ్ పరీక్షలో అర్హత సాధించిన వారికి సెప్టెంబర్ 1 నుంచి అక్టోబర్ 31 వరకు రెండు నెలల పాటు ఉచిత శిక్షణ ఇస్తారని. ఈ శిక్షణ ఉదయం 9 గం.ల నుంచి సాయంత్రం 5:30 గం.ల వరకు ఉంటుందని. ఈ శిక్షణ కాలంలో 10 గ్రాండ్ టెస్టునిర్వహించడంతో పాటు అందరికీ ఉచిత స్టడీ మెటీరి యల్ కూడా అందిస్తారన్నారు. శిక్షణ కార్యక్రమం పూర్తిగా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో ఉచితంగా జరుగుతుందన్నారు. మరిన్ని వివరాలకు 99519 43656,87125 33273 నంబర్లను సంప్రదించాలని వారు ఈ సందర్భంగా సూచించారు.

# మార్షల్ ఆర్ట్స్‌లో కనకరపు రాజశేఖర్ ఘనత...!

- ప్రతిష్టాత్మక బ్లాక్ బెల్ట్ 3 డిగ్రీ సొంతం.



**//వేములవాడ నియోజకవర్గం// ఆగస్టు - 16 (ప్రజావాణి)**కరాటే గ్రేడింగ్ పరీక్షల్లో వేములవాడకు చెందిన యువకుడు అద్భుత ప్రతిభ కనబరిచి బ్లాక్ బెల్ట్ 3 డిగ్రీ సాధించాడు. కరీంనగర్ పట్టణంలోని ఇంగ్లీష్ యూనియన్ స్కూల్‌లో మంగళవారం ఒకినావా మార్షల్ ఆర్ట్స్ అకాడమీ ఆధ్వర్యంలో బ్లాక్ బెల్ట్ గ్రేడింగ్ టెస్ట్ పోటీలు నిర్వహించారు.వేములవాడ ఒకినావా స్పోర్ట్స్ కరాటే అకాడమీ మాస్టర్ అబ్దుల్ మన్నన్ పర్యవేక్షణలో 15 సంవత్సరాల నుండి శిక్షణ పొందుతున్న వేములవాడకు చెందిన యువకుడు, సీనియర్ కరాటే ఇన్స్పెక్టర్ కనికరపు రాజశేఖర్ ఈ పరీక్షల్లో తన సత్తా చాటాడు. కరాటేలో అత్యంత కఠినమైన కటాస్, కుమిటే విన్యాసాలను అద్భుతంగా ప్రదర్శించి ప్రతిష్టాత్మక 'బ్లాక్ బెల్ట్'3 డిగ్రీ కైవసం చేసుకున్నాడు. ఒకినావా మార్షల్ ఆర్ట్స్ చీఫ్ ఎగ్జామినర్ కే. వసంత్ కుమార్ చేతుల మీదుగా కనకరపు రాకేష్ బ్లాక్ బెల్ట్‌తో పాటు ప్రశంసా పత్రాన్ని అందుకున్నాడు.కరాటే గ్రేడింగ్‌లో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన రాజశేఖర్ ను ఒకినావా స్పోర్ట్స్ కరాటే అకాడమీ జిల్లా అధ్యక్షులు కొండ దేవయ్య, సీనియర్ కరాటే మాస్టర్ అబ్దుల్ మన్నాన్, పలువురు కరాటే ఇన్స్పెక్టర్లు, అభినందించారు. అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో కరాటే శిక్షకులు రాజశేఖర్, మోయిజ్ తదితరులు ఉన్నారు.

# వంగపల్లిలో సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 376 వ జయంతి వేడుకలు



**ప్రజావాణి ఆగస్టు 18** కమలాపూర్ మండల్ సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 376 వ జయంతి వేడుకలను వంగపల్లి గౌడ సంఘం ఆధ్వర్యం లో ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు ఈ కార్యక్రమంలో వంగపల్లి గ్రామ సర్పంచ్ నాకిర్త రాజు మూడో వార్డు సభ్యులు ఎల్కటి అనిల్ పాల్గొన్నారు గౌడ సంఘం అధ్యక్షులు ధోనికెల తిరుపతి గౌడ్ ఉపాధ్యక్షుడు మూలరాజు గౌడ్ కోశాధికారి కొండరాజు గౌడ్ మాజీ సర్పంచ్ పంజాల సారయ్య గౌడ్ తో పాటు గట్టు శంకరి గౌడు మాటూరి రాజు గౌడ్ మూల ఉపేందర్ గౌడ్ గట్టు సమ్మయ్య గౌడ్ దునికెళ్ల రవి గౌడ్ దునికెళ్ల భిక్షపతి గౌడ్ తదితరులు పాల్గొన్నారు ఈ సందర్భంగా సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ చేసిన పోరాటాలను ఆయన ఆశయాలను స్మరించుకున్నారు ఆయన స్ఫూర్తితో సమాజ అభివృద్ధికి ప్రతి ఒక్కరు కృషి చేయాలని గౌడ సంఘ నాయకులు పేర్కొన్నారు

# సర్దార్ సర్వాయి పాపన్న విగ్రహా ఆవిష్కరణ...

- ఆవిష్కరించిన ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య-మాజీ ఎంపీ బూర నర్సయ్య గౌడ్.

**ఆగస్టు 18 యాదాద్రి భువనగిరి జిల్లా మన ప్రజావాణి జిల్లా ప్రతినిధి**యాదాద్రి భువనగిరి జిల్లా రాజపేట మండల కేంద్రం లో సర్దార్ సర్వాయి పాపన్న జయంతి వేడు కలను ఘనంగా నిర్వహించారు. కార్య క్రమానికి ప్రభుత్వ విప్ , ఆలేరు శాసనసభ్యులు బీర్ల అయిలయ్య , మాజీ ఎంపీ బూర నర్సయ్య గౌడ్ లు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా రాజపేట మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన సర్దార్ సర్వాయి పాపన్న విగ్రహాన్ని బీర్ల అయిలయ్య , బూర నర్సయ్య గౌడ్ లతో కలిసి ఆవిష్కరించారు. అనంతరం విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.పాపన్న గౌడ్ చేసిన పోరాటాన్ని , ఆయన ధైర్య సాహసాలను , బడుగు బలహీన వర్గాల కోసం ఆయన చేసిన కృషిని ఈ సందర్భంగా స్మరించు కున్నారు. విగ్రహావిష్కరణ అనంతరం రాజపేట మండల కేంద్రంలో భారీ



బైక్ ర్యాలీ నిర్వహించారు. ప్రజలు , యువత , గౌడ సంఘం నాయకులు , కాంగ్రెస్ పార్టీ నాయకులు , కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని సర్దార్ సర్వాయి పాపన్నకు ఘన నివాళు లర్పించారు. అనంతరం నిర్వహించిన సమావేశంలో నాయకులు పాపన్న జీవిత చరిత్ర , ఆయన సామాజిక పోరాటం , సమాజంలో సమానత్వం కోసం చేసిన కృషిని వివరించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ మాట్లాడుతూ సర్దార్ పాపన్న గౌడ్ ఒక గొప్ప వీరుడు , ప్రజా నాయకుడు అని అన్నారు. అణగారిన వర్గాల హక్కుల కోసం , సామాజిక సమానత్వం కోసం పాపన్న చేసిన పోరాటం నేటి తరానికి స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు. పాపన్న గౌడ్ ఆశయాలను ముందుకు తీసుకెళ్లాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని బీర్ల అయిలయ్య అన్నారు.మాజీ ఎంపీ బూర నర్సయ్య గౌడ్ మాట్లాడుతూ బహు జనులంతా ఐక్యంగా ఉండి తమ హక్కుల సాధన కోసం ముందుకు సాగాలని పిలుపు నిచ్చారు. కుల , మత భేదాలకు అతీతంగా సమాజంలోని అన్ని వర్గాల అభివృద్ధి కోసం కృషి చేయాలని సూచించారు. సర్దార్ సర్వాయి పాపన్న చూపిన ధైర్యం , ఆత్మగౌరవం , సమానత్వ భావనలను ప్రతి ఒక్కరూ ఆదర్శంగా తీసుకోవాలని , ఆయన ఆశయాల సాధన కోసం ఐక్యంగా ముందుకు సాగాలని నేటి యువతకు దిశా నిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు , ప్రజా ప్రతినిధులు , గౌడ సంఘం నాయకులు , యువజన నాయకులు , కార్యకర్తలు , అభిమానులు , స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# పాలిటెక్నిక్ భవిష్యత్తుపై సర్కారు నిర్ణయాలేంటి?

- జీవో 97పై విద్యార్థుల గళం.. సమాధానం చెప్పాల్సింది ప్రభుత్వమే!
- మూడు సంవత్సరాల డిప్లొమా విద్యకు భరోసా ఏది?
- ఇంజినీరింగ్ విద్యకు మార్గం ఏమిటి?
- ఎస్ బి టి ఈ టి, స్వతంత్రతపై స్పష్టత ఎప్పుడు?

**మహబూబాబాద్ ( కేసముద్రం ) ఆగస్ట్ 18,ప్రజావాణి.**చదువుకునే వయసులో విద్యార్థులు రోడ్డెక్కాల్సిన పరిస్థితి ఎందుకు వచ్చింది? సాంకేతిక విద్యలో మార్పులు తీసుకొస్తున్నప్పుడు వాటి ప్రభావం విద్యార్థుల భవిష్యత్తుపై ఎలా ఉంటుందో ప్రభుత్వం తగినంతగా పరిశీలించిందా? పాలిటెక్నిక్ విద్యార్థులు లేవనెత్తుతున్న ప్రశ్నలకు ప్రభుత్వం స్పష్టమైన సమాధానం ఇవ్వాల్సిన సమయం ఆసన్నమైంది. జి ఓ నెం.97పై రాష్ట్రవ్యాప్తంగా పాలిటెక్నిక్ విద్యార్థుల్లో ఆందోళన వ్యక్తమవుతున్న నేపథ్యంలో మహబూబాబాద్‌లోనూ విద్యార్థులు నిరసన బాట పట్టారు. తమ సమస్యలను కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లేందుకు ప్రయత్నించిన విద్యార్థులను పోలీసులు అడ్డుకోవడాన్ని డీఎస్ఎఫ్ఐ తీవ్రంగా ఖండించింది. విద్యార్థుల న్యాయమైన డిమాండ్లకు సంపూర్ణ మద్దతు ప్రకటిస్తూ డీఎస్ఎఫ్ఐ రాష్ట్ర కార్యదర్శి కెలోత్ సాయికుమార్, కోశాధికారి గూగులోతు సూర్య ప్రకాష్ ఆధ్వర్యంలో కళాశాల ఎదుట నిరసన చేపట్టారు.

**డిప్లొమా చదివితే.. తర్వాత దారి ఏంటి?**

పాలిటెక్నిక్ విద్యను ఎంచుకునే విద్యార్థులకు డిప్లొమా తర్వాత ఉన్నత విద్య, ఉద్యోగ అవకాశాలపై స్పష్టత అత్యంత కీలకం. ప్రభుత్వం తీసుకొస్తున్న మార్పులు విద్యార్థుల విద్యా ప్రయాణాన్ని ప్రభావితం చేసే అవకాశం ఉన్నప్పుడు ముందుగానే సమగ్ర వివరణ ఇవ్వాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందని విద్యార్థులు



పేర్కొంటున్నారు. మూడు సంవత్సరాలు చదివిన తర్వాత మా భవిష్యత్తు ఏమిటి? అన్న ప్రశ్నకు ప్రభుత్వం స్పష్టమైన సమాధానం ఇవ్వాలని వారు కోరుతున్నారు.

**జీవో 97పై ఇంత ఆందోళన ఎందుకు?**

యంగ్ ఇండియా స్కిల్ యూనివర్సిటీ పేరుతో తీసుకొచ్చిన జీవో నెం.97 ద్వారా డిప్లొమా కోర్సులను ఐటీఐ, ఏటీసీలతో అనుసంధానం చేయడం వల్ల పాలిటెక్నిక్ డిప్లొమా విద్య ప్రత్యేకత, ప్రాధాన్యత తగ్గే అవకాశం ఉందని విద్యార్థులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇది కేవలం ఒక ప్రభుత్వ ఉత్తర్వుపై వివాదం కాదని.. తమ విద్యా భవిష్యత్తుకు సంబంధించిన అంశమని విద్యార్థులు చెబుతున్నారు.

**ఎస్ బి టి ఈ టి పై స్పష్టత ఇవ్వాల్సిందే!**

సాంకేతిక విద్యా మండలి స్వతంత్రత, పాలిటెక్నిక్ డిప్లొమా విద్య స్థాయి, ఉన్నత విద్యకు ఉన్న అవకాశాలపై ప్రభుత్వం స్పష్టమైన విధానాన్ని వెల్లడించాలని డీఎస్ఎఫ్ఐ డిమాండ్ చేస్తోంది. విద్యార్థుల్లో అనుమానాలు ఉన్నప్పుడు వాటిని నివృత్తి చేయడం ప్రభుత్వ బాధ్యత. నిర్ణయాలు విద్యార్థుల ప్రయోజనాలకు అనుగుణంగానే ఉన్నాయని ప్రభుత్వం భావిస్తే.. అదే విషయాన్ని వారితో చర్చించి వివరించడంలో అభ్యంతరం ఏమిటన్న ప్రశ్న కూడా ఇప్పుడు వినిపిస్తోంది.

**ప్రశ్నలు అడిగితే.. అడ్డుకోవడమే పరిష్కారమా?**

మహబూబాబాద్ జిల్లా కలెక్టరేట్‌కు తమ సమస్యను వినిపించేందుకు వెళ్తున్న విద్యార్థులను పోలీసులు అడ్డుకున్నారని డీఎస్ఎఫ్ఐ ఆరోపించింది. ప్రజాస్వామ్యంలో తమ సమస్యను అధికారుల దృష్టికి తీసుకెళ్లే అవకాశం విద్యార్థులకు కల్పించాలనే డిమాండ్ వ్యక్తమవుతోంది. విద్యార్థుల గళాన్ని వినాలా? లేక వారి గళాన్ని అడ్డుకోవాలా ప్రభుత్వం నిర్ణయించాల్సిన విషయం ఇదే.

**చర్చకు సిద్ధమైతే.. పరిష్కారం సాధ్యమే!**

విద్యార్థుల ఆందోళనను కేవలం నిరసనగా చూడకుండా, దాని వెనుక ఉన్న సందేహాలను ప్రభుత్వం పరిగణనలోకి తీసుకోవాల్సిన అవసరం ఉంది. పాలిటెక్నిక్ విద్యార్థులు,విద్యానిపుణులు, సాంకేతిక విద్యా రంగ ప్రతినిధులతో చర్చించి జీవో 97పై ఉన్న అనుమానాలను నివృత్తి చేస్తే సమస్యకు పరిష్కారం లభించే అవకాశం ఉంది. విద్యార్థుల భవిష్యత్తుపై నిర్ణయం తీసుకునే ముందు.. వారి మాట వినడం ప్రభుత్వానికి మరింత గౌరవాన్ని తెస్తుంది.

**రేపు కలెక్టరేట్ ముట్టడికి పిలుపు.**

జీవో నెం.97ను వెంటనే రద్దు చేయాలని, పాలిటెక్నిక్ డిప్లొమా విద్య ప్రత్యేకతను కాపాడాలని, ఎస్ బి టి ఈ టి స్వతంత్రతను పరిరక్షించాలని డీఎస్ఎఫ్ఐ డిమాండ్ చేసింది. సమస్య పరిష్కారం కాకపోతే ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని నాయకులు ప్రకటించారు. రేపు మహబూబాబాద్ జిల్లా కలెక్టరేట్ ముట్టడి కార్యక్రమానికి విద్యార్థులు, యువత పెద్ద సంఖ్యలో తరలిరావాలని డీఎస్ఎఫ్ఐ పిలుపునిచ్చింది. కార్యక్రమంలో డీఎస్ఎఫ్ఐ జిల్లా నాయకులు బానోత్ దేవేందర్, కేసముద్రం మండల నాయకులు అభిరామ్, షోయబ్, నవీన్, సంతోష్, తరుణ్, అజయ్, వినయ్‌తో పాటు పలువురు పాలిటెక్నిక్ విద్యార్థులు పాల్గొన్నారు. ఇది కేవలం ఓ జీవోపై వివాదం కాదు.. విద్యార్థుల భవిష్యత్తుపై స్పష్టత కోరుతున్న గళం. ప్రభుత్వం ఆ గళాన్ని వినాలి.సందేహాలకు సమాధానం చెప్పాలి. విద్యార్థుల భవిష్యత్తుకు భరోసా కల్పించాలి.

# 'నాకు రక్తాన్ని ఇవ్వండి.. స్వాతంత్ర్యాన్ని ఇస్తా!'

- కేసముద్రంలో మారుమోగిన నేతాజీ గర్జన.
- వివేకవర్ధిని పాఠశాలలో కనులపండువగా 'పాపన్న గౌడ్ జయంతి, బోస్ వర్ధంతి' వేడుకలు.
- బేడుగుల ఆశాజ్యోతి సర్వాయి పాపన్న, ఆజాద్ హింద్ ఫౌజ్ సింహం సుభాష్ చంద్రబోస్ చిత్రపటాలకు ఘన నివాళి.

**కేసముద్రం, ఆగస్టు 18, ప్రజావాణి.**

తెలంగాణ గడ్డపై అణగారిన వర్గాల స్వాభిమానం కోసం కత్తి పట్టిన వీరయోధుడు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్, దేశ విముక్తి కోసం ప్రాణాలనే పణంగా పెట్టిన అజేయ శక్తి నేతాజీ సుభాష్ చంద్రబోస్ నేటి తరం యువతకు దిక్సూచులని శ్రీ వివేకవర్ధిని హైస్కూల్ కరస్పాండెంట్ చిర్ర యాకాంతం గౌడ్ అన్నారు. కేసముద్రం మున్సిపాలిటీ పరిధిలోని శ్రీ వివేకవర్ధిని హైస్కూల్ ఆవరణలో మంగళవారం సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జయంతి, నేతాజీ సుభాష్ చంద్రబోస్ వర్ధంతి వేడుకలను పండుగ వాతావరణంలో, అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈ



సందర్భంగా మహానాయకుల చిత్రపటాలకు పూలమాలలు వేసి, విప్లవ జోహార్లు అర్పిస్తూ ఘన నివాళులర్పించారు.

**అన్యాయాన్ని ఎదిరించడమే పాపన్న గౌడ్ ఇచ్చిన సందేశం.!**

అనంతరం కరస్పాండెంట్ చిర్ర యాకాంతం గౌడ్ విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగిస్తూ.. సామాన్య ప్రజల హక్కుల కోసం రాజీలేని పోరాటం చేసిన ధీశాలి పాపన్న గౌడ్ అని కొనియాడారు. సమాజంలో అణచివేతకు గురవుతున్న వర్గాల అభ్యున్నతి కోసం ఆయన తన జీవితాన్ని ధారపోశారని గుర్తుచేశారు. అన్యాయాన్ని ఎదిరిస్తూ, ఆత్మగౌరవంతో ఎలా జీవించాలో ఆయన జీవిత చరిత్ర ద్వారా విద్యార్థులు నేర్చుకోవాలని పిలుపునిచ్చారు.



**ప్రతి గుండెలో దేశభక్తి రగిలించిన నేతాజీ.!**

భారత స్వాతంత్ర్య సమర చరిత్రలో నేతాజీ సుభాష్ చంద్రబోస్ ఒక అద్భుత అధ్యాయమని ఆయన కొనియాడారు. "నాకు రక్తాన్ని ఇవ్వండి.. నేను మీకు స్వాతంత్ర్యాన్ని తెచ్చిస్తాను" అంటూ ఆయన ఇచ్చిన సింహగర్జన దేశ యువతలో స్వాతంత్ర్య కాంక్షను రగిల్చిందని గుర్తుచేశారు. విద్యార్థులు కేవలం చదువుకే పరిమితం కాకుండా దేశభక్తి, క్రమశిక్షణ, మరియు సేవాభావాన్ని అలవర్చుకుని ఉన్నత లక్ష్యాలను సాధించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయ బృందం, విద్యార్థిని విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేశారు.

# పాపన్న గౌడ్ పోరాటం చిరస్మరణీయం పాపన్న ఆశయాలను కొనసాగించాలి

- బొమ్మలగుడి శివాలయం లో ప్రత్యేక పూజలు మహా అన్నదాన కార్యక్రమం
- మున్సిపల్ చైర్మన్ ములుగు ప్రశాంత్ కుమార్ కరీంనగర్ కేడిసిసి బ్యాంక్ వైస్ చైర్మన్ పింగిలి రమేష్
- సర్దార్ సర్వాయి పాపన్న మోకు దెబ్బ గౌడ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు గండి రంజిత్ కుమార్ గౌడ్ ఆధ్వర్యంలో

**జమ్మికుంట ఆగస్టు 18 (ప్రజావా ణి)**జమ్మికుంట పట్టణంలోని బొమ్మల గుడి శివాలయంలో ప్రత్యేక పూజలు చేసి మహా అన్నదాన కార్యక్రమం సర్దార్ సర్వాయి పాపన్న 376 జయంతి పురస్కరించు కొని సర్దార్ సర్వాయి పాపన్న మోకు దెబ్బ గౌడ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు గండి రంజిత్ కుమార్ గౌడ్ ఆధ్వర్యం లో జమ్మికుంట పట్టణంలో వేడుకలను ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ ప్రశాంత్ కుమార్, కేడీసీసీ బ్యాంకు వైస్ చైర్మన్ పింగిలి రమేష్, ప్రాథమిక సహకార సంఘం



అధ్యక్షులు పొన్నగంటి సంపత్ మాజీ మార్కెట్ చైర్మన్ పోలేని సత్యనారాయణ రావు మాట్లాడుతూ తెలంగాణ ప్రాంతంలో సామాజిక సమానత్వం అణగారినవర్గాల హక్కుల కోసం సర్వాయి పాపన్న గౌడ్ చేసిన పోరాటం చిరస్మరణీయమని పేర్కొన్నారు సర్వాయి పాపన్న ఆశయాలను కొనసాగిస్తూ భావితరాలకు బంగారు బాటలు వేసిన విధంగా ప్రతి ఒక్కరు ముందుకు సాగాలనిఅభివర్ణించారుపట్టణంలోని గాంధీ చౌరస్తా వద్ద సర్వాయి పాపన్న చిత్రపటానికి పూలమాల సమర్పించి ఘన నివాళు



లుఅర్పించారుఅనంతరం జమ్మికుంట పట్టణంలోని శివాలయం లో సర్దార్ సర్వాయి పాపన్న మోకు దెబ్బ గౌడ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు గండి రంజిత్ కుమార్ గౌడ్ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారుఈ కార్యక్రమంలోబిజెపి పట్టణ శాఖ అధ్యక్షులు కొలకాని రాజు కనుమల్ల గణపతి ఆకుల రాజేందర్ కోరపల్లి మాజీ ఎంపీటీసీ సభ్యులు తాళ్లపల్లి శ్రీనివాస్ గౌడ్ గండి యాదగిరి మొగిలిపాక లక్ష్మణ్ గౌడ్ పల్లె శ్రీనివాస్ గౌడ్ బండా వెంకన్న కారుపాకల వెంకన్న తోపాటు తదితరులు పాల్గొన్నారు.

# 210 కోట్ల మిషన్ భగీరథ పనులు పరిశీలన...

- పాల్గొన్న ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య, భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్.
- గ్యాస్ పైప్ లైన్ లా పనులపై ఆరా.
- నిర్దేశిత గడువులోపు పనులన్నీ పూర్తి చేయాలి.





**యాదాద్రి భువనగిరి ఆగస్టు 18 (ఆదాబ్ హైదరాబాద్):**మేడ్చల్–మల్కాజిగిరి జిల్లా శామీర్‌పేట మండలం ఘన్‌పూర్ శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయ సమీపంలో జరుగుతున్న రూ.210 కోట్ల మిషన్ భగీరథ ప్రాజెక్టు పనులను ప్రభుత్వ విప్ , ఆలేరు శాసనసభ్యులు బీర్ల అయిలయ్య , భువనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డిలు కలిసి మంగళవారం రోజు సందర్శించి పరిశీ లించారు. ఈ సందర్భంగా ముందుగా శ్రీ వెంకటేశ్వర స్వామి వారిని దర్శించు కుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.అనంతరం ఘన్‌పూర్ ట్యాపింగ్ ప్రాంతంలో జరుగుతున్న మిషన్ భగీరథ పైప్‌లైన్ పనులను పరిశీలించి , పనుల పురోగతి పై అధికారులు , ఇంజనీర్లు , కాంట్రాక్టర్‌ను అడిగి మరీ వివరాలు తెలుసు కున్నారు. పనులను మరింత వేగవంతం చేసి నిర్దేశిత గడువులోగా పూర్తి చేయాలని , ప్రజలకు త్వరితగతిన తాగునీరు అందేలా చర్యలు తీసుకోవాలని కాంట్రాక్టర్‌కు ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్య భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ సూచించారు. పనుల నాణ్యత విషయంలో ఎలాంటి రాజీ పడకుండా , సంబంధిత శాఖలతో సమన్వయం చేసుకుంటూ ముందుకు సాగాలని అధికారులను ఆదే శించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆలేరు, భువనగిరి , మేడ్చల్ నియోజకవర్గాల పరిధిలోని 574 గ్రామా లకు తాగునీరు అందించాలనే లక్ష్యంతో ప్రభుత్వం రూ.210 కోట్ల నిధులను మంజూరు చేసిందన్నారు. యాదగిరి గుట్టలో ఈ పనులకు శంకుస్థాపన కార్యక్రమం నిర్వహించామని,ప్రస్తుతం పనులు శరవేగంగా కొనసాగుతున్నాయని తెలిపారు. పైప్‌లైన్ పనుల్లో కొంత భాగం అటవీ ప్రాంతంలో ఉన్నందున అటవీ శాఖ నుంచి అవసరమైన అనుమతులను ఫేజ్--1, ఫేజ్--2లో పొందుతూ పనులను ముందుకు తీసుకెళ్తున్నామని చెప్పారు. మిగిలిన గ్యాప్ పనులను కూడా త్వరగా పూర్తి చేసి ప్రజలకు తాగు నీరు అందించడమే ప్రభుత్వ ప్రధాన లక్ష్య మన్నారు. అక్టోబర్ 2026 నాటికి గ్యాస్ పనులను పూర్తి చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నామని తెలి పారు. ఘన్‌పూర్ ట్యాపింగ్ వద్ద హెచ్ఎం డబ్ల్యూఎస్ఎస్బి నుంచి రోజుకు 80 ఎంఎల్డి నీటి సరఫరాను అనుసంధానం చేయడంతో పాటు , సుమారు 100 ఎంఎల్డి శుద్ధి చేసిన నీటిని అదనంగా సరఫరా చేసేలా చర్యలు చేపడు తున్నామని వెల్లడించారు.

**గత పాలనలో తాగునీటి ప్రాజెక్టుల పై నిర్లక్ష్యం**

ప్రజా ప్రభుత్వంలో ప్రతి ఇంటికీ సురక్షితమైన మంచినీరు అందించడమే లక్ష్యంగా పని చేస్తున్నామని అన్నారు. గత పదేళ్ల పాలనలో తెలంగాణలో సాగునీరు , తాగునీటి ప్రాజెక్టుల పేరు తో ప్రజాధనాన్ని భారీగా దుర్వినియోగం చేశారని వారు విమర్శించారు. కమీషన్లకు కక్కుర్తిపడి ప్రాజెక్టుల పేరుతో , మిషన్ భగీరథ పేరుతో కోట్లాది రూపాయలు దండు కున్నారని ఆరోపించారు.అప్పటి పాలకులు ప్రజలకు శాశ్వతంగా ఉపయోగపడేలా పనులను పూర్తి చేయడం పై దృష్టి పెట్టలేదని , భారీ గా నిధులు ఖర్చు చేసి నప్పటికీ అనేక ప్రాంతాల్లో ప్రజలకు పూర్తిస్థాయిలో తాగునీరు అందని పరిస్థితి నెలకొందన్నారు.

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో ప్రజలకు ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా అమలు చేయడమే లక్ష్యంగా ప్రభుత్వం ముందుకు సాగుతోందని తెలిపారు. ముఖ్యంగా తాగునీటి సమస్యను శాశ్వతంగా పరిష్కరించేందుకు మిషన్ భగీరథ పనులను వేగ వంతంగా చేస్తున్నామని చెప్పారు. మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి , మంత్రి సీతక్క , మంత్రి కోమటి రెడ్డి వెంకటరెడ్డి , ఉప ముఖ్యమంత్రి భట్టి విక్ర మార్క గార్ల సహకారంతో నిధులు మంజూరు చేయించుకుని , అటవీ ప్రాంతాల్లో అవసరమైన అనుమతులు సాధిస్తూ పెండింగ్‌లో ఉన్న మిషన్ భగీరథ పైప్‌లైన్ పనులను పూర్తి చేసేందుకు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. అటవీ ప్రాంతాల్లో అనుమతుల సమస్యల కారణంగా నిలిచిపోయిన పనులకు సంబంధిత శాఖలతో సమన్వయం చేసుకుంటూ అనుమతులు పొందు తున్నామని చెప్పారు. పైప్‌లైన్ పనులు పూర్త యిన వెంటనే ఆయా గ్రామాలు , ఆవాసాలు , ప్రతి ఇంటికీ సురక్షితమైన తాగునీటిని అందించేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు.

ప్రజలకు తాగునీరు అందించడం ప్రభుత్వ బాధ్యతగా భావిస్తూ ఎలాంటి రాజకీయ వివక్షకు తావులేకుండా అవసరమైన ప్రాంతాల్లో మిషన్ భగీరథ పనులను పూర్తి చేస్తామని స్పష్టం చేశారు. గత ప్రభుత్వంలో జరిగిన అవకతవకలకు భిన్నంగా ప్రజా ప్రభుత్వం లో ప్రతి రూపాయి ప్రజల సంక్షేమానికే వినియో గించేలా పారదర్శక పాలన సాగిస్తున్నామని తెలిపారు. సాగునీరు , తాగునీటి సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపడమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమన్నారు. తెలంగాణలో ప్రతి ఇంటికీ సురక్షితమైన తాగునీరు అందించాలనే లక్ష్యంతో ప్రభుత్వం పనిచేస్తోందని , ఈ ప్రాజెక్టు పూర్తయితే మూడు నియోజకవర్గాల పరిధిలోని వందలాది గ్రామాల ప్రజలకు తాగు నీటి సమస్యకు శాశ్వత పరిష్కారం లభిస్తుందని అన్నారు. ప్రజలకు ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా నెరవేర్చుతూ మౌలిక వసతుల అభివృద్ధికి ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని వారు తెలిపారు. ఈ కార్య క్రమంలో సంబంధిత అధికారులు , ఇంజనీర్లు , కాంగ్రెస్ పార్టీ నాయకులు , కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# మంథనిలో మంత్రి శ్రీధర్‌బాబు పర్యటన

- రూ.164.64 కోట్లతో రోడ్డు పనులకు శంకుస్థాపన



**మంథని నియోజకవర్గ ప్రతినిధి, ఆగస్టు 18, ప్రజావాణి:** రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు బుధవారం (ఆగస్టు 19) మంథని నియోజకవర్గంలో విస్తృతంగా పర్యటించనున్నారు. సుల్తానాబాద్ మండలం గర్రెపల్లిలో ఉదయం 10.30 గంటలకు అభివృద్ధి కార్యక్రమాలను ప్రారంభించి, మధ్యాహ్నం 12 గంటలకు జరిగే బహిరంగ సభలో మంత్రులు కోమటిరెడ్డి వెంకటరెడ్డి, తుమ్మల నాగేశ్వరరావు, అడ్లూరి లక్ష్మణ్‌కుమార్‌లతో కలిసి పాల్గొంటారు.మధ్యాహ్నం 2 గంటలకు మంథని గంగాపురి వద్ద రూ.20 కోట్లతో నిర్మించనున్న ఎన్ ఎ సి (న్యాక్) స్కిల్ డెవలప్‌మెంట్ సెంటర్ భవనానికి శంకుస్థాపన చేయనున్నారు. అనంతరం పెట్రోల్ బంక్ చౌరస్తా వద్ద తొమ్మిది గ్రామాలకు సి ఎస్ ఆర్ నిధులతో ఏర్పాటు చేసిన తొమ్మిది వైకుంఠ రథాలను ప్రారంభిస్తారు.మధ్యాహ్నం 2.30 గంటలకు మంథని బస్‌డిపో వద్ద రూ.164.64 కోట్ల విలువైన పలు రోడ్డు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేయనున్నారు. ఇందులో డిపో నుంచి డిగ్రీ కళాశాల వరకు రూ.21 కోట్లు, డిపో నుంచి గోదావరి వరకు నాలుగు లైన్ల రోడ్డుకు రూ.22 కోట్లు, సూరయ్యపల్లె--సీతంపేట రోడ్డు వెడల్పుకు రూ.29.94 కోట్లు, గుంజపడుగు--విలోచవరం రోడ్డుకు రూ.8.78 కోట్లు, కూనారం--ముత్తారం రోడ్డుకు రూ.36.28 కోట్లు కేటాయించారు. మధ్యాహ్నం 3 గంటలకు మంథని ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో జరిగే బహిరంగ సభలో నాలుగు మండలాల రేషన్ స్మార్ట్ కార్డులు, కళ్యాణలక్ష్మి, షాదీముబారక్, సీఎంఆర్ఎఫ్ చెక్కులు, మైనార్టీలకు కుట్టుమిషన్లు, మహిళా స్వశక్తి సంఘాలకు చెక్కులు పంపిణీ చేస్తారు. సాయంత్రం 4.30 గంటలకు రామగుండంలో పలు అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొంటారు.

# బడుగు బలహీన వర్గాల విద్యార్థులకు విద్యతో పాటు సాంకేతిక నైపుణ్యాలను కూడా నేర్పాలి

- మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా అదనపు కలెక్టర్ ఫైజాన్ అహమ్మద్





**మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా ఆగస్టు 18 గాడిపల్లి పరమేశ్వర్ జిల్లా ప్రతినిధి ( ప్రజావాణి )** ప్రభుత్వ కాలేజీలకు బడుగు బలహీన వర్గాల వారు అధిక సంఖ్యలో వస్తారని వారికి మంచి విద్యను బోధించడంతోపాటు మారుతున్న టెక్నాలజీని కూడా జోడించాలని జూనియర్ లెక్చరర్‌లకు జిల్లా అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్ తెలిపారు. మంగళవారం పూర్వపు రంగారెడ్డి జిల్లా లోని సరూర్నగర్ లో ప్రభుత్వ జూనియర్ కళాశాలలో జూనియర్ లెక్చరర్లకు జరుగుతున్న శిక్షణ కార్యక్రమానికి జిల్లా అదనపు కలెక్టర్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వ కాలేజీల లో చదువుతున్న విద్యార్థులకు ఉచితంగా నోటు పుస్తకాలు టెక్స్ట్ బుక్స్ అందించడంతోపాటు ఉచిత విద్యను ప్రభుత్వం అందిస్తుందని అన్నారు. కాలేజీలోని విద్యార్థుల భవిష్యత్తు లో లెక్చరర్ల పాత్ర చాలా ప్రధానమైనది అన్నారు. విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించేందుకు లెక్చరర్లు ఎంతగానో కృషి చేయాలని అందుకు ఈ శిక్షణా తరగతులు ఎంతగానో ఉపయోగపడతాయి అన్నారు.కాలేజీ దశలో విద్యార్థులకు జీవితం పట్ల వారి భవిష్యత్తు పట్ల సరైన మార్గ నిర్దేశం చేయాల్సిన బాధ్యత లెక్చరర్ల పైన ఉంటుందన్నారు.ఈ శిక్షణ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవడమే కాకుండా విద్యార్థుల భవిష్యత్తు తీర్చిదిద్దడానికి ఎంతో అవసరం అన్నారు. విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించేందుకు లెక్చరర్లకు ఈ శిక్షణ తరగతులు బాగా ఉపయోగపడతాయి అన్నారు.

# కళ్యాణలక్ష్మిపై కాంగ్రెస్ కుట్రలు చేస్తోంది

- 420 హామీలపై మంథని ఎమ్మెల్యే జవాబు చెప్పాలి
- మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్
- పథకాలు రద్దు చేసే ప్రభుత్వాన్ని బర్తరఫ్ చేయాలి:
- మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ పుట్ట శైలజ





**మంథని నియోజకవర్గ ప్రతినిధి, ఆగస్టు 18, ప్రజావాణి:** కళ్యాణలక్ష్మి వంటి సంక్షేమ పథకాలను నిర్వీర్యం చేసేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం కుట్రలు చేస్తోందని మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ ఆరోపించారు. మాజీ సీఎం కేసీఆర్, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపు మేరకు కళ్యాణలక్ష్మి పథకంపై కాంగ్రెస్ ప్రభుత్వ వైఖరికి నిరసనగా మంగళవారం మంథనిలో బీఆర్ఎస్ ఆధ్వర్యంలో ధర్నా, నిరసన చేపట్టారు.రాజగృహ నుంచి అంబేద్కర్ చౌరస్తా వరకు బీఆర్ఎస్ శ్రేణులు భారీ ర్యాలీ నిర్వహించారు. మహిళలు చౌరస్తాలో బతుకమ్మ ఆడి నిరసన తెలిపారు. అనంతరం ధర్నా నిర్వహించి ఆర్డీఓ కార్యాలయంలో వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా పుట్ట మధూకర్ మాట్లాడుతూ.. ప్రజాపాలన పేరుతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం కొత్త పథకాలను అమలు చేయకపోగా, గతంలో అమలులో ఉన్న సంక్షేమ పథకాలను నిలిపివేసేందుకు ప్రయత్నిస్తోందని ఆరోపించారు. పథకాలపై కోర్టుల్లో కేసులు జరుగుతున్నా ప్రభుత్వం సరైన రీతిలో కౌంటర్లు దాఖలు చేయడం లేదని విమర్శించారు. ప్రజలకు సంబంధించిన పథకాలను కొనసాగించేందుకు ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేయాలని డిమాండ్ చేశారు.మంథని ఎమ్మెల్యే దుద్దిళ్ల శ్రీధర్‌బాబు ఎన్నికల సమయంలో ఇచ్చిన 420 హామీలను అమలు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. కళ్యాణలక్ష్మితో పాటు తులం బంగారం ఇస్తామని హామీ ఇచ్చి, అధికారంలోకి వచ్చిన తర్వాత ఆ హామీని విస్మరించారని ఆరోపించారు. మూడేళ్లు సమీపిస్తున్నా హామీల అమలుపై ఎమ్మెల్యే సమాధానం చెప్పడం లేదన్నారు.ప్రభుత్వ విధానాలను ప్రశ్నించే ప్రతిపక్షాలపై కేసులు పెట్టి అణచివేయాలని చూస్తున్నారని పుట్ట మధూకర్ ఆరోపించారు. ప్రజల తరఫున పోరాడే వారిపై ఎన్ని కేసులు పెట్టినా భయపడేది లేదని స్పష్టం చేశారు. కళ్యాణలక్ష్మి, దళితబంధు వంటి పథకాలు పేదలకు అండగా నిలిచాయని, వాటిని కొనసాగించాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందన్నారు.ఆడబిడ్డల ఆత్మగౌరవానికి కళ్యాణలక్ష్మి పేదింటి ఆడబిడ్డల ఆత్మగౌరవం, ఆర్థిక భరోసాకు కళ్యాణలక్ష్మి పథకం నిలువెత్తు నిదర్శనమని భూపాలపల్లి జిల్లా పరిషత్ మాజీ చైర్‌పర్సన్ జక్కు శ్రీహర్షిణి రాకేష్ అన్నారు. కేసీఆర్ ఆలోచనతో ప్రారంభమైన ఈ పథకం ద్వారా తొలుత రూ.51 వేల ఆర్థిక సాయం అందించి, అనంతరం రూ.1 లక్షకు పెంచారని తెలిపారు.కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత కళ్యాణలక్ష్మి చెక్కుల మంజూరులో జాప్యం జరుగుతోందని ఆమె ఆరోపించారు. పథకంపై కోర్టులో కేసు వచ్చినప్పుడు ప్రభుత్వం కౌంటర్ దాఖలు చేయకపోవడం అనుమానాలకు తావిస్తోందన్నారు. కళ్యాణలక్ష్మి పథకాన్ని కొనసాగిస్తూ నిధులు విడుదల చేసే వరకు మహిళా లోకం తరఫున పోరాటం కొనసాగిస్తామని స్పష్టం చేశారు.

పథకాలు రద్దు చేసే ప్రభుత్వాన్ని బర్తరఫ్ చేయాలి

మాజీ సీఎం కేసీఆర్ హయాంలో పేద ప్రజల సంక్షేమం కోసం అనేక పథకాలు అమలు చేశారని మాజీ మున్సిపల్ చైర్‌పర్సన్ పుట్ట శైలజ అన్నారు. అలాంటి పథకాలను రద్దు చేసేందుకు ప్రయత్నిస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వాన్ని బర్తరఫ్ చేయాలని డిమాండ్ చేశారు.కళ్యాణలక్ష్మి పథకాన్ని కొనసాగించే బాధ్యత ఎన్నికల సమయంలో హామీలు ఇచ్చిన మంథని ఎమ్మెల్యే దుద్దిళ్ల శ్రీధర్ బాబుపై ఉందన్నారు. పేదింటి ఆడబిడ్డల కోసం మహిళలంతా ఏకమై పథకం కొనసాగింపు కోసం పోరాడాలని పిలుపునిచ్చారు.

# చిన్ననాగారంలో ఘనంగా పాపన్న జయంతి వేడుక



**ప్రజావాణి,ఇనుగుర్తి:**మొఘల్ నవాబుల రాజ్యాన్ని భూస్థాపితం చేసి తెలంగాణలోని గోల్కొండ ప్రాంతానికి తొలి రాజుగా ప్రజా రంజక పాలన అందించిన సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జయంతి వేడుకలు ఇనుగుర్తి మండలం చిన్ననాగారంలో గౌడ యువజన సంఘం మండల అధ్యక్షులు మద్దెల సుధాకర్ గౌడ్ ఆధ్వర్యంలో మంగళవారం ఘనంగా నిర్వహించారు. ముందుగా సర్దార్ సర్వాయి పాపన్న చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం పలువురు నాయకులు మాట్లాడుతూ తురక నవాబురాజులు నాడు తెలంగాణ ప్రాంతంలోని ప్రజలను హింసిస్తూ పన్నులు దౌర్జన్య పూరితమైన పాలన కొనసాగించడం పాపన్న చిన్ననాటి నుంచే వ్యతిరేకించేవారన్నారు. ఈ క్రమంలోనే స్థానికులతో కలిసి వారిని ఎదిరిస్తూ సొంతంగా సైన్యాన్ని తయారు చేసుకుని గోల్కొండ కోటపై దండెత్తి స్వాధీనం చేసుకొని రాజ్యపాలపాలన చేసిన బాహుబలి పాపన్న అన్నారు. అన్ని వర్గాల ప్రజలకు సంక్షేమాన్ని అందిస్తూ ప్రజాపాలన చేశాడన్నారు.కార్యక్రమంలో సర్పంచి చెడపాక సుజాత యాకయ్య, ఉప సర్పంచ్ సతీష్, వార్డు సభ్యులు బైరు వెంకన్న,వినయ్ గౌడ్, అలివేలు వెంకన్న, గౌడ నాయకులతోపాటు వివిధ సామాజిక వర్గాల నాయకులు బైరు అశోక్ గౌడ్,శ్రీరాములు గౌడ్, బైరు శ్రీనివాస్ గౌడ్,మద్దెల కరుణాకర్,గుర్రం వెంకన్న,కొయ్యడి యాకాంతం,యాదగిరి,బైరు నాగన్న,వేణు,వినయ్, వడపల్లి సందీప్,మోనిగౌడ్,యాకయ్య,బైరు వెంకన్న, యాదగిరి,కొత్తపల్లి మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# సర్దార్ పాపన్న గౌడ్ స్ఫూర్తిదాయకం...

- జయంతి కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి.





**ఆగస్టు 18 యాదాద్రి భువనగిరి జిల్లా మన ప్రజావాణి జిల్లా ప్రతినిధి**బడుగు , బలహీన వర్గాల హక్కుల కోసం అహర్ని శలు పోరాడిన మహా వీరుడు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ నేటి తరానికి స్ఫూర్తిదాయకంగా నిలుస్తారని జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి అన్నారు. మంగళవారం రోజు కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా వెనుక బడిన తరగతుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జయంతి కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ భాస్కర్ రావు , రెవెన్యూ అదనపు కలెక్టర్ వెంకా రెడ్డి లతో కలిసి పాపన్న గౌడ్ చిత్రపటానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ సర్దార్ సర్వాయి పాపన్న సామాజిక న్యాయం కోసం అహర్నిశలు పోరాడిన సంఘ సంస్కర్త అని పేర్కొన్నారు. సర్వాయి పాపన్న జయంతిని ప్రభుత్వం రాష్ట్ర వ్యాప్తంగా అధికారికంగా నిర్వహించడం గర్వ కారణమన్నారు. పేదల కోసం ఆయన చేసిన త్యాగం , దోపిడీ వ్యవస్థకు వ్యతిరేకంగా నడిపిన ఉద్యమం నేటి తరానికి స్ఫూర్తిదాయకమని కలెక్టర్ తెలిపారు. ఈ కార్య క్రమంలో జిల్లా బి.సి సంక్షేమ అధికారి బి. సుబ్బారెడ్డి , ఈడివిస్సి కార్పొరేషన్ శ్యాంసుందర్ , కలెక్టరేట్ అంజిరెడ్డి , జిల్లా అధికారులు , కలెక్టరేట్ కార్యాలయ సిబ్బంది , కల్లుగీత కార్మిక సంఘ జిల్లా అధ్యక్షుడు రాంపల్లి సోములు , జిల్లా కార్య దర్శి బొమ్మకంటి బాల రాజు , బొల్లేపల్లి మాజీ సర్పంచ్ గోదా శ్రీనివాస్ గౌడ్ , బి.సి సంఘం అధక్షుడు కె.బాలరాజు , సామాజిక కార్యకర్త కొడారి వెంకటేష్ , జి. సోములు , కె.అశోక్ , ఆర్. కొండల్ , ఆర్. చంద్రయ్య , పి.మైసయ్య , యన్. ఆంజ నేయులు , బి.సత్తయ్య , కె.మధు , వెంకటేష్ , బి.శంకర్ , కె.భూపాల్ , బి.చంద్రయ్యలు పాల్గొనడం జరిగింది.

# సర్దార్ సర్వాయి పాపన్న ఆశయాలను కొనసాగించాలి

- ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి



**మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా ఆగస్టు 18 గాడిపల్లి పరమేశ్వర్ జిల్లా ప్రతినిధి ( ప్రజావాణి )** చిల్కానగర్ డివిజన్లోని నోవా ఫంక్షన్ హాల్ ప్రాంగణంలో నేర్ధం భాస్కర్ గౌడ్ సత్యరాజ్ గౌడ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఏర్పాటు చేసిన సర్దార్ సర్వాయి పాపన్న జయంతి ఉత్సవాలకు ముఖ్య అతిథులుగా ఉప్పల్ శాసనసభ్యులు బండారి లక్ష్మారెడ్డి పాపన్న విగ్రహానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు.సర్దార్ సర్వాయి పాపన్న జయంతి ని పురస్కరించుకొని ఉప్పల్ శాసనసభ్యులు బండారి లక్ష్మారెడ్డి రాష్ట్ర నాయకులు బన్నాల ప్రవీణ్ ముదిరాజ్ తో కలిసి వారి విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు.అనంతరం బండారి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ బహుజన విప్లవ వీరుడు, ధీరోదాత్తుడు అయిన సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా పోరాడిన తీరును, ఆయన సాగించిన ఉద్యమ స్ఫూర్తిని ఈ సందర్భంగా కొనియాడారు. బహుజనుల హక్కుల కోసం, ఆత్మగౌరవం కోసం ఆయన చేసిన త్యాగాలు ఎప్పటికీ మార్గదర్శకమని పేర్కొన్నారు. వేడుకల్లో భాగంగా జై సర్వాయి పాపన్న నినాదాలతో హోరెత్తింది.ఈ కార్యక్రమంలో స్థానిక వివిధ పార్టీల నాయకులు, గౌడ సంఘాల నాయకులు, మహిళలు, ఉప్పల్ చిల్కానగర్ డివిజన్ ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# శ్రీ శ్రీ శ్రీ బంగారు మైసమ్మ బోనాల ఏర్పాట్లపై సమీక్ష





**మేడిపల్లి ఆగస్టు 18( మన ప్రజావాణి)**ఈ నెల 23న జరగనున్న శ్రీ శ్రీ శ్రీ బంగారు మైసమ్మ అమ్మవారి బోనాల ఉత్సవాల సందర్భంగా ఆలయంలో ఏర్పాట్లను మాజీ మేయర్ తోటకూర అజయ్ యాదవ్, బోడుప్పల్ సర్కిల్ డిప్యూటీ కమిషనర్ శైలజ, మేడిపల్లి ఇన్స్పెక్టర్ జితేందర్ రెడ్డి,ఆలయ చైర్మన్ బొబ్బల లక్ష్మారెడ్డితో కలిసి పరిశీలించారు.భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా పారిశుద్ధ్యం, తాగునీరు,విద్యుత్, భద్రత,ట్రాఫిక్ నియంత్రణకు సంబంధించిన అన్ని ఏర్పాట్లను ముందస్తుగా పూర్తి చేయాలని అధికారులను కోరారు.ఈ కార్యక్రమంలో మాజీ డివిజన్ అధ్యక్షుడు పాగుల నర్సింహారెడ్డి, డివిజన్ అధ్యక్షుడు బొమ్మక్ కళ్యాణ్ కుమార్, మేడ్చల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ బి బ్లాక్ ప్రధాన కార్యదర్శి కొత్త కిషోర్ గౌడ్,చెంగిచెర్ల డివిజన్ అధ్యక్షుడు పాగుల దిలీప్ రెడ్డి,మాజీ కార్పొరేటర్లు రసాల వెంకటేష్ యాదవ్,చీరాల నర్సింహ్మ,నాయకులు దానగాళ్ళ యాదగిరి, సబ్ ఇన్స్ పెక్టర్లు నర్సింగ్ రావు,యాకన్న,ఆలయ నిర్వాహకులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## మల్లమ్మ కుటుంబానికి వార్డు సభ్యుడు ఎలుకటి అనిల్ పరామర్శ



ప్రజావాణి ఆగస్టు 18 కమలాపూర్ మండల్ ఇటీవల వంగపల్లి గ్రామంలో మృతి చెందిన మంద మల్లమ్మ కుటుంబానికి స్థానిక మూడో వార్డు సభ్యుడు ఎలుకటి అనిల్ పరామర్శించారు కుటుంబ సభ్యులను ఓదార్చి తన వంతు సహాయం 50 కిలోల బియ్యాన్ని అందించాడుఈ సందర్భంగా కుటుంబానికి అండగా ఉంటామని తెలిపారు కష్ట సమయంలో పేద కుటుంబాల సహాయం చేయడం ప్రతి ఒక్కరి బాధ్యత అని పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో అధ్యక్షులు ధోనికెలా తిరుపతి పంజాల సారయ్య గట్టు సమ్మయ్య గట్టు శంకర్ మూలా ఉపేందర్ మాటూరి రాజు తదితరులు పాల్గొన్నారు

## పాపన్న గౌడ్ ఆశయాలు స్ఫూర్తిదాయకం -- ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు





రేగొండ మండల రిపోర్టర్ ఆగస్టు 18 (మన ప్రజావాణి):- భూపాలపల్లి నియోజకవర్గం లోని రేగొండ మండలం దమ్మన్నపేట గ్రామంలో సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జయంతి సందర్భంగా ఆయన విగ్రహానికి భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ కేవలం ఒక సామాజిక వర్గానికి మాత్రమే చెందిన నాయకుడు కాదని, తెలంగాణలో సామాజిక న్యాయం, సమానత్వం, అణగారిన ప్రజల ఆత్మగౌరవం కోసం పోరాడిన మహోన్నత యోధుడని పేర్కొన్నారు. నిజాం పాలకులకు వ్యతిరేకంగా తిరుగుబాటు చేసి, ప్రజల హక్కుల కోసం ధైర్యంగా పోరాడిన వీరుడు పాపన్న గౌడ్ అని కొనియాడారు. అణగారిన వర్గాలకు ధైర్యం, ఆత్మవిశ్వాసం కల్పించి, సామాజిక సమానత్వం కోసం పాపన్న గౌడ్ చేసిన పోరాటం నేటి తరానికి స్ఫూర్తిదాయకమని ఎమ్మెల్యే గారు అన్నారు. ఆయన ఆశయాలను ముందుకు తీసుకెళ్లడమే నిజమైన నివాళి అని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, గౌడ సంఘం నేతలు,పాక్స్ చైర్మన్ ,నాయకులు, కార్యకర్తలు, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

## గ్రామ పంచాయతీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలి: ముదిగొండలో సీఐటీయూ ఆధ్వర్యంలో ధర్నా






ముదిగొండ ఆగస్ట్ 18 ప్రజావాణి ప్రతినిధిప్రభుత్వం గ్రామ పంచాయతీ కార్మికుల న్యాయమైన సమస్యలను తక్షణమే పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ ముదిగొండ మండల పరిషత్ కార్యాలయం ఎదుట సీఐటీయూ ఆధ్వర్యంలో గ్రామ పంచాయతీ కార్మికులు ధర్నా నిర్వహించారు. అనంతరం తమ సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని జిల్లా పంచాయతీ అధికారి (డీపీఓ) వినోద్, డిప్యూటీ కమిషనర్ విద్యాలత, డీఎల్‌పీఓ విజయలక్ష్మిలకు అందజేశారు. ఈ సందర్భంగా కార్మిక సంఘం నాయకులు మాట్లాడుతూ, ప్రభుత్వం వెంటనే స్పందించి ఈ క్రింది డిమాండ్లను నెరవేర్చాలని కోరారు:

వేతనాల పెంపు: ప్రభుత్వం రెండవ పీఆర్సీలో గుర్తించి గ్రామ పంచాయతీ కార్మికులకు వేతనాలు పెంచాలి.

మల్టీపర్పస్ విధానం రద్దు: కార్మికులను తీవ్ర ఇబ్బందులకు గురిచేస్తున్న మల్టీపర్పస్ విధానాన్ని రద్దు చేయాలి.

జీవో నెం. 51 సవరణ: జీవో నెం. 51ని సవరించి, ప్రతి నెలా వేతనాలను నేరుగా కార్మికుల బ్యాంక్ ఖాతాల్లోనే జమ చేయాలి.

ఉద్యోగ భద్రత: సర్పంచులు కార్మికులను అకారణంగా తొలగించకుండా ఉన్నతాధికారులు చర్యలు తీసుకోవాలి.

కారుణ్య నియామకాలు: విధి నిర్వహణలో మరణించిన లేదా అనారోగ్యానికి గురైన కార్మికుల కుటుంబ సభ్యులకు ఉద్యోగ అవకాశం కల్పించాలి.

ఈ కార్యక్రమంలో యూనియన్ అధ్యక్షుడు ఇరుకు వెంకటేశ్వర్లు, సెక్రటరీ హుస్సేన్, నాయకులు పల్లె పొంగు రవి, కృష్ణ, ఉపేందర్, నాగేష్, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

## బహుజన రాజ్యస్థాపన కోసం సర్వాయి పాపన్న గౌడ్ చేసిన పోరాటం చిరస్మరణీయం

- ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు



బిజయశంకర్ జిల్లా ఆగస్ట్ 18 (మన ప్రజావాణి):-బహుజన రాజ్య స్థాపన, సామాజిక న్యాయం కోసం సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ చేసిన పోరాటం చిరస్మరణీయమని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అన్నారు.సోమవారం జిల్లా కేంద్రంలోని ఐడీఓసీ కార్యాలయంలో జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 376వ జయంతి వేడుకలకు ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు, జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ హాజరయ్యారు.ఈ సందర్భంగా సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావుమాట్లాడుతూ ఆయన పోరాట స్ఫూర్తి, ధైర్యసాహసాలు, నాయకత్వ లక్షణాలు నేటి తరానికి ఆదర్శప్రాయమని పేర్కొన్నారు. 17వ శతాబ్దంలోనే సామాజిక అసమానతలు, దోపిడీ, భూస్వామ్య, పెత్తందారీ వ్యవస్థలకు వ్యతిరేకంగా సర్వాయి పాపన్న గౌడ్ ధైర్యంగా పోరాడారని కొనియాడారు.బి

## పెద్దపల్లి మండల అభివృద్ధికి రూ.16 కోట్లతో పనులు

- మండల సర్వసభ్య సమావేశంలో
- ప్రభుత్వ విప్ విజయరమణారావు



ప్రజావాణి జిల్లా ప్రతినిధి పెద్దపల్లి: ఆగస్టు 18పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని ఆర్.కె. గార్డెన్స్‌లో ఎంపీడీవో అధ్యక్షతన నిర్వహించిన పెద్దపల్లి మండల పరిషత్ సర్వసభ్య సమావేశానికి ప్రభుత్వ విప్, పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణారావు ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మండలంలోని 30 గ్రామాలకు సంబంధించిన పలు అభివృద్ధి, ప్రజా సమస్యలపై అధికారులు, సర్పంచులతో సమగ్రంగా చర్చించారు.సమావేశంలో గ్రామాల్లో నెలకొన్న సమస్యలను సర్పంచులు ప్రభుత్వ విప్ విజయరమణారావు, సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లారు. విద్య, వైద్యం, తాగునీరు, విద్యుత్, పంచాయతీరాజ్, ఆర్అండ్‌బీ, వ్యవసాయం, మిషన్ భగీరథ తదితర శాఖలకు సంబంధించిన అంశాలపై సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా విజయరమణారావు మాట్లాడుతూ అధికారులు గ్రామాల్లో విస్తృతంగా పర్యటించి క్షేత్రస్థాయిలో సమస్యలను గుర్తించాలని సూచించారు. సర్పంచులతో సమన్వయం చేసుకుంటూ ప్రజా సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. గ్రామాల అభివృద్ధిలో సర్పంచులు కీలక పాత్ర పోషించాలని, ప్రజలకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటూ వారి సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని కోరారు.

**విద్యాభివృద్ధికి రూ.16 కోట్లు**

పెద్దపల్లి మండలంలో విద్యాభివృద్ధికి ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తోందని విజయరమణారావు తెలిపారు. మండలంలోని విద్యా రంగానికి సుమారు రూ.16 కోట్ల నిధులు ఖర్చు చేయనున్నట్లు వెల్లడించారు. నూతన పాఠశాల భవనాల నిర్మాణం, పాత భవనాల మరమ్మతులు, కాంపౌండ్ వాల్స్, మరుగుదొడ్లు, ఇతర మౌలిక వసతుల కల్పనకు ఇప్పటికే పలు అభివృద్ధి పనులు చేపట్టినట్లు తెలిపారు.

ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్యను పెంచేందుకు సర్పంచులు ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. గ్రామాల్లోని ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి అధికారులు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో పనిచేయాలని కోరారు.

అలాగే గ్రామాల్లో నెలకొన్న విద్యుత్ సమస్యలను వెంటనే పరిష్కరించాలని విద్యుత్ శాఖ అధికారులకు సూచించారు. రాబోయే మండల సర్వసభ్య సమావేశానికి అన్ని శాఖల అధికారులు పూర్తిస్థాయి సమాచారంతో హాజరుకావాలని ఆదేశించారు.ఈ సమావేశంలో ఎంపీవో, మండల ప్రత్యేక అధికారి, తహసీల్దార్, మార్కెట్ కమిటీ చైర్మన్, సింగిల్ విండో చైర్మన్, ఆయా గ్రామాల సర్పంచులు, పంచాయతీ కార్యదర్శులు, వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఉప్పల్ నియోజకవర్గానికి బ్లడ్ బ్యాంక్, డయాగ్నస్టిక్ సెంటర్ మంజూరు చేయాలి

- ఆరోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహ కు ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి విజ్ఞప్తి





మేడ్చెల్ మల్కాజ్గిరి జిల్లా ఆగస్టు 18 గాడిపల్లి పరమేశ్వర్ జిల్లా ప్రతినిధి ( ప్రజావాణి ) ఉప్పల్ అసెంబ్లీ నియోజకవర్గ ప్రజల ఆరోగ్య అవసరాలను దృష్టిలో ఉంచుకుని ప్రభుత్వ బ్లడ్ బ్యాంక్‌తో పాటు సమగ్ర దయాగ్నస్టిక్ సెంటర్‌ను ఏర్పాటు చేయాలని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి రాష్ట్ర వైద్య ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ మంత్రి సి. దామోదర రాజనర్సింహను కోరారు.ఈ మేరకు ఎమ్మెల్యే మంత్రి దామోదర రాజనర్సింహకు వినతిపత్రం సమర్పించారు.ఉప్పల్ నియోజకవర్గ జనాభా వేగంగా పెరుగుతున్నప్పటికీ, ప్రస్తుతం ఈ ప్రాంతంలో ప్రభుత్వ బ్లడ్ బ్యాంక్ పూర్తి స్థాయి ప్రభుత్వ దయాగ్నస్టిక్ సెంటర్ అందుబాటులో లేవని ఆయన పేర్కొన్నారు.అదేవిధంగా పేద, మధ్యతరగతి కుటుంబాలకు సి బి సి బ్లడ్ షుగర్, ఎల్ ఎఫ్ టి కె ఎఫ్ టి యు ఎస్ జి తదితర ప్రాథమిక వైద్య పరీక్షలు చేయించుకోవడానికి ప్రైవేట్ దయాగ్నస్టిక్ కేంద్రాలను ఆశ్రయించడం ఆర్థిక భారంగా మారుతోందన్నారు. నియోజకవర్గంలోని ప్రభుత్వ ఆసుపత్రులు, సి ఎచ్ సి లు, పి ఎచ్ సి ల్లో సకాలంలో వైద్య సేవలు అందించేందుకు అవసరమైన దయాగ్నస్టిక్ సదుపాయాలు మరింత బలోపేతం చేయాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు.

ఉప్పల్ నియోజకవర్గంలో కాంపోనెంట్ సెపరేషన్ సదుపాయంతో కూడిన ప్రభుత్వ బ్లడ్ బ్యాంక్ పాథాలజీ, రేడియాలజీ, యు ఎస్ జి వంటి అవసరమైన సేవలతో కూడిన ప్రభుత్వ దయాగ్నస్టిక్ సెంటర్ ఏర్పాటు చేయాలని ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి విజ్ఞప్తి చేశారు.ఈ రెండు సదుపాయాలు అందుబాటులోకి వస్తే ఉప్పల్ నియోజకవర్గంతో పాటు మేడ్చల్--మల్కాజ్‌గిరి జిల్లాలోని ప్రజలకు ఎంతో ప్రయోజనం చేకూరుతుందని, అత్యవసర వైద్య సేవలు మరింత అందుబాటులోకి వస్తాయని ఎమ్మెల్యే తెలిపారు.

ప్రజారోగ్యాన్ని దృష్టిలో ఉంచుకుని సంబంధిత అధికారులను ఆదేశించి బ్లడ్ బ్యాంక్, దయాగ్నస్టిక్ సెంటర్ ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని మంత్రి దామోదర రాజనర్సింహను ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి కోరారు.ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు సాయి జెన్ శేఖర్ ,గంధం నాగేశ్వర్ రావు ,జెట్ట కిషోర్ కుమార్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఉప్పల్ లో ఘనంగా సర్దార్ సర్వాయి పాపన్న 376వ జయంతి వేడుకలు





మేడ్చెల్ మల్కాజ్గిరి జిల్లా ఆగస్టు 18 గాడిపల్లి పరమేశ్వర్ జిల్లా ప్రతినిధి ( ప్రజావాణి ) ఉప్పల్ లో సర్దార్ సర్వాయి పాపన్న సేన ఆధ్వర్యంలో ఉప్పల్ నియోజకవర్గంలోని ఉప్పల్ లో సర్దార్ సర్వాయి పాపన్న 376వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి సర్దార్ సర్వాయి పాపన్న సేన ఫౌండర్ నిర్దమ్ భాస్కర్ గౌడ్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు.ఈ కార్యక్రమంలో స్థానిక ఎమ్మెల్యే బండారు లక్ష్మారెడ్డి బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు జాజుల శ్రీనివాస్ గౌడ్ మల్కాజిగిరి పార్లమెంట్ నియోజకవర్గ ఇన్చార్జ్ రాగిడి లక్ష్మారెడ్డి , మాజీ ఓబీసీ చైర్మన్ బిజెపి రాష్ట్ర అధికార ప్రతినిధి తాడు శ్రీనివాస్ స్థానిక కుల సంఘాల నాయకులు, మాజీ కార్పొరేటర్లు ఉప్పల్ అసెంబ్లీ బీసీ జేఏసీ సభ్యులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా నిర్దమ్ భాస్కర్ గౌడ్ మాట్లాడుతూ స్వాతంత్ర్యం వచ్చి 80 సంవత్సరాలు గడిచినా కూడా దేశంలో సామాజికంగా, రాజకీయంగా, అధికారంలో బీసీలకు తగిన ప్రాతినిధ్యం దక్కలేదు.తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమంలో 'మా నిధులు, మా నీళ్లు, మా ఉద్యోగాలు' అనే ఆత్మగౌరవ నినాదంతో ముందు వరుసలో నిలిచి ప్రాణ త్యాగాలు చేసింది బీసీ బిడ్డలే. 29వ రాష్ట్రంగా తెలంగాణ ఏర్పడి 13 సంవత్సరాలు గడిచినా, రాష్ట్రంలో 60 శాతం ఉన్న బీసీలకు అగ్రకులాల ఆధిపత్యంలో ఉన్న ప్రభుత్వాలు, రాజకీయ పార్టీలు తగిన న్యాయం చేయడంలో విఫలమయ్యాయి.ఈ నేపథ్యంలో తెలంగాణ రాష్ట్ర బీసీ సంఘ నాయకులు ఆర్. కృష్ణయ్య జాజుల శ్రీనివాస్ గౌడ్ తీన్మార్ మల్లన్న విశాలాంధ్ర మహారాజ్ బాలరాజు తదితరులందరూ కలిసి బీసీ బిడ్డల రాజకీయ ప్రాతినిధ్యం కోసం స్వయం ప్రతిపత్తి గల రాజకీయ పార్టీని ఏర్పాటు చేయాలి. మేము ఇకపై అగ్రకుల పార్టీల దగ్గర టికెట్లు అడిగే పరిస్థితి ఉండదు. మహాజాతి బీసీ బిడ్డలకే మేమే టికెట్లు ఇస్తాం. వారిని ఎమ్మెల్యేలుగా, ఎమ్మెల్సీలుగా, ఎంపీలుగా, మేయర్లుగా ఎన్నుకుంటాం. తెలంగాణ రాష్ట్రానికి బీసీ ముఖ్యమంత్రిని చేస్తాం. రాష్ట్రంలో అధిక సంఖ్యాకులుగా ఉన్న ప్రజల చేతిలోనే పరిపాలన ఉండాలి. బీసీల ప్రభుత్వాన్ని, బీసీల మంత్రివర్గాన్ని ఏర్పాటు చేస్తాం.సర్దార్ సర్వాయి పాపన్న, సక్కిలి ఐలమ్మ, పండుగ సాయన్న, డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ చూపిన స్ఫూర్తిని ముందుకు తీసుకెళ్తాం. రాష్ట్రంలోని అన్ని బీసీ సంఘాలు ఏకతాటిపైకి వచ్చి రాజకీయ శక్తిగా ఎదిగి, తెలంగాణను బీసీల రాష్ట్రంగా, బీసీల ప్రభుత్వంగా ఏర్పాటు చేయడానికి కృషి చేయాలి అని పిలుపునిచ్చారు.

## హుజూర్నగర్ లో ఈనెల 23న గంగమ్మ--పెద్దమ్మ జాతర

- వానలు సమృద్ధిగా కురవాలి.
- పంటలు పుష్కలంగా పండాలి.
- ప్రజలంతా సుఖసంతోషాలతో ఉండాలి.



హుజూర్‌నగర్ ఆగస్టు 18 (ప్రజావాణి)సూర్యాపేట జిల్లా హుజూర్‌నగర్ పట్టణంలో శ్రావణమాసాన్ని పురస్కరించుకుని ప్రతి ఏటా భక్తిశ్రద్ధలతో నిర్వహించే గంగమ్మ--పెద్దమ్మ జాతర ఈనెల 23వ తేదీన ఆదివారం ఘనంగా నిర్వహించేందుకు యాదవ పెద్దలు, యాదవ బంధుమిత్రులు కలిసి నిర్ణయించారు.

శ్రావణమాసంలో వర్షాలు సమృద్ధిగా కురిసి, చెరువులు, కుంటలు నీటితో నిండి, రైతులకు మంచి పంటలు పండాలని, ప్రజలందరూ ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో ఉండాలని కోరుకుంటూ గంగమ్మ--పెద్దమ్మ అమ్మవార్లను భక్తిశ్రద్ధలతో కొలిచే ఈ జాతరకు ప్రత్యేక ప్రాధాన్యత ఉంది.

**గంగమ్మ గుడిలో యాదవ పెద్దల సమావేశం**

జాతర ఏర్పాట్లపై చర్చించేందుకు యాదవ పెద్దలందరూ ముందుగా గంగమ్మ ఆలయంలో సమావేశమయ్యారు. జాతరను సంప్రదాయబద్ధంగా, భక్తిశ్రద్ధలతో నిర్వహించేందుకు అవసరమైన ఏర్పాట్లపై చర్చించారు. యాదవ బంధుమిత్రులు, మహిళలు, యువత పెద్ద సంఖ్యలో పాల్గొని జాతరను విజయవంతం చేయాలని పెద్దలు పిలుపునిచ్చారు.

**మహిళలు గంపలతో ఊరేగింపుగా రావాలి**

ఈనెల 23న జాతర సందర్భంగా మహిళలు ఉదయం 10 గంటల లోపు పూజించిన గంపలతో ఊరేగింపుగా గంగమ్మ--పెద్దమ్మ ఆలయానికి చేరుకోవాలని యాదవ పెద్దలు కోరారు. అమ్మవార్లకు మొక్కులు చెల్లించి, కుటుంబ సభ్యులతో కలిసి భక్తిశ్రద్ధలతో పూజలు నిర్వహించి మొక్కులు తీర్చుకోవాలని సూచించారు.

గంగమ్మ--పెద్దమ్మ అమ్మవార్ల ఆశీస్సులతో హుజూర్‌నగర్ పట్టణంలో వర్షాలు సమృద్ధిగా కురిసి, రైతుల పొలాల్లో పంటలు పుష్కలంగా పండి, ప్రతి కుటుంబంలో ఆనందం వెల్లివిరియాలని యాదవ పెద్దలు ఆకాంక్షించారు.

**జాతర వివరాలు**

- తేదీ: ఈనెల 23 ఆదివారం.
- ప్రధాన కార్యక్రమం: గంగమ్మ--పెద్దమ్మ జాతర.
- మహిళల గంపల ఊరేగింపు: ఉదయం 10 గంటల లోపు.
- స్థలం: గంగమ్మ--పెద్దమ్మ ఆలయ ప్రాంగణం, హుజూర్‌నగర్.
- పిలుపు: యాదవ బంధుమిత్రులు, మహిళలు, యువత పెద్ద సంఖ్యలో పాల్గొని జాతరను విజయవంతం చేయాలి.

## వంగపల్లి గ్రామంలో ముసాయిదా ఓటర్ జాబితా విడుదల



ప్రజావాణి ఆగస్టు 18 కమలాపూర్ మండల్ వంగపల్లి గ్రామపంచాయతీ ఆవరణలో ముసాయిదా ఓటర్ జాబితాలో గ్రామపంచాయతీ అధికారి కుమారస్వామి సర్పంచ్ నాకిర్త రాజు కార్యదర్శి నరసింగం విడుదల చేశారు ఈ కార్యక్రమంలో గ్రామ బూతు స్థాయి అధికారులు గ్రామ నాయకులు పాల్గొన్నారు 257వ పోలింగ్ కేంద్రం బూత్ స్థాయి అధికారి అంగన్వాడి టీచర్ ప్రభావతి 258వ పోలింగ్ కేంద్రం బూత్ స్థాయి అధికారిక కారోబార్ రవీందర్ 259వ పోలింగ్ కేంద్ర బూతు స్థాయి అధికారిగా అంగన్వాడీ టీచర్ లలిత విహరిస్తున్నారు ఈ సందర్భంగా గ్రామపంచాయతీ అధికారి కుమారస్వామి మాట్లాడుతూ గ్రామపంచాయతీ ఆవరణంలో ముసాయిదా ఓటర్ జాబితా అందుబాటులో ఉంటుంది అని తెలిపారు గ్రామ ప్రజలు జాబితాను పరిశీలించి తమ పేర్ల ఉన్నాయో లేవో చూసుకోవాలని సూచించారు పేర్లు లేకపోతే సంబంధిత బూత్ స్థాయి అధికారులను సంప్రదించాలని కోరారు

# బోర్లకు బలం.. రైతుకు కరెంట్ భరోసా!

- దేవరకద్రకు 800 ట్రాన్స్‌ఫార్మర్లు...
- జీఎంఆర్ చొరవతో మంజూరు....
- తొలి విడతగా 40 పంపిణీ.. మరో పది రోజుల్లో 60...





**దేవరకద్ర:** వర్షాలు ఆశించిన స్థాయిలో లేకపోవడంతో బోర్లపైనే ఆధారపడి సాగు చేస్తున్న రైతులకు విద్యుత్ సమస్యలు తలెత్తకుండా దేవరకద్ర ఎమ్మెల్యే జి.మధుసూదన్‌రెడ్డి (జీఎంఆర్) ప్రత్యేక చొరవ తీసుకున్నారు. నియోజకవర్గానికి 800 వ్యవసాయ ట్రాన్స్‌ఫార్మర్లు మంజూరు చేయించడంలో కృషి చేసిన ఆయన.. తొలి విడతగా దేవరకద్ర మండలం, మున్సిపాలిటీ పరిధిలోని రైతులకు 40 ట్రాన్స్‌ఫార్మర్లను మంగళవారం పంపిణీ చేశారు. వీటితోపాటు ఏబీ స్విచ్‌లు, వైర్లు, పోల్స్ తదితర విద్యుత్ సామగ్రిని అందజేశారు. ప్రస్తుతం వర్షాలు అంతంత మాత్రంగానే ఉండటంతో పలువురు రైతులు బోర్లపై ఆధారపడి వ్యవసాయం కొనసాగిస్తున్నారని జీఎంఆర్ తెలిపారు. ఈ నేపథ్యంలో విద్యుత్ సమస్యలతో రైతులు ఇబ్బందులు పడకుండా నియోజకవర్గానికి సుమారు 800 ట్రాన్స్‌ఫార్మర్లు మంజూరు చేయాలని ప్రభుత్వాన్ని కోరగా.. వెంటనే స్పందించి మంజూరు చేసిందన్నారు. ఇందులో భాగంగా దేవరకద్ర మండలానికి తొలి విడతగా 40 ట్రాన్స్‌ఫార్మర్లు అందిస్తున్నామని, మరో పది రోజుల్లో మరో 60 ట్రాన్స్‌ఫార్మర్లు అందజేస్తామని చెప్పారు. నియోజకవర్గంలోని ప్రతి మండలంలో దశలవారీగా ట్రాన్స్‌ఫార్మర్ల పంపిణీ చేపట్టి రైతుల అవసరాలను ఎప్పటికప్పుడు తీర్చేలా చర్యలు తీసుకుంటామని జీఎంఆర్ తెలిపారు. ట్రాన్స్‌ఫార్మర్లతోపాటు రైతులకు అవసరమైన వైర్లు, ఏబీ స్విచ్‌లు, పోల్స్ వంటి విద్యుత్ సామగ్రిని కూడా అందిస్తున్నామన్నారు. ప్రజాప్రభుత్వం ఏర్పడిన తర్వాత దేవరకద్ర నియోజకవర్గంలో రైతుల అవసరాలకు అనుగుణంగా అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టామని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ముఖ్యంగా విద్యుత్ వ్యవస్థను మరింత బలోపేతం చేసేందుకు 13 సబ్‌స్టేషన్లకు శంకుస్థాపన చేశామని, వాటి పనులు శరవేగంగా కొనసాగుతున్నాయని తెలిపారు. ప్రజాప్రభుత్వం ఏర్పడిన తొలి ఏడాదిలోనే నియోజకవర్గ రైతులకు 500 ట్రాన్స్‌ఫార్మర్లు అందజేశామని గుర్తుచేశారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, విద్యుత్‌శాఖ అధికారులు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, రైతులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## 22 A నిషేధిత భూములు కు గాను పెండింగ్ లో ఉన్న దరఖాస్తు లను క్లియర్ చేయాలి

- మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా కలెక్టర్ మను చౌదరి





**మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా ఆగస్టు 18 గాడిపల్లి పరమేశ్వర్ జిల్లా ప్రతినిధి ( ప్రజావాణి )** 22A నిషేధిత భూముల జాబితాలో చేర్చిన ప్రైవేట్ భూముల ఆస్తుల క్లియరెన్స్ కు గాను 335 జీవోలను ఆన్లైన్లో అప్లోడ్ చేయడం జరిగిందని, ఆ జీవోలను అనుసరించి పెండింగ్లో ఉన్న దరఖాస్తులను వెంటనే క్లియర్ చేయాలని మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టర్ మను చౌదరి ఆదేశించారు.మంగళవారం అల్వాల్ సబ్ రిజిస్ట్రవల్లభ నగర్ కార్యాలయంలో 22ఏ లో పెండింగ్ లో ఉన్న దరఖాస్తుల క్లియరెన్స్ ను జిల్లా కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఆన్లైన్ లో ఉన్న జీవోలతో వెరిఫై చేసి పెండింగ్ దరఖాస్తులను త్వరితగతిన క్లియర్ చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. సాధ్యమైనంత త్వరగా ఈ ప్రక్రియను పూర్తి చేయాలన్నారు. లింక్ డాక్యుమెంట్స్ తో వెరిఫికేషన్ చేసుకొని యూ ఎల్ సి కేసుల్లో ప్రత్యేక శ్రద్ధ వహించి వెంటనే జాబితా నుండి క్లియరెన్స్ చేయాలని కలెక్టర్ సూచించారు. యు ఎల్ సి లో పెండింగ్లో ఉన్న దరఖాస్తులను త్వరితగతిన తొలగించేలా ఆదేశాలు జారీ చేయడం అయినదని కలెక్టర్ తెలిపారు. ఆన్లైన్లో ఏ విధంగా దరఖాస్తులను క్లియర్ చేస్తున్న ప్రక్రియను కలెక్టర్ ప్రత్యక్షంగా పరిశీలించారు. ఎన్ని దరఖాస్తులు వచ్చాయి, ఎన్ని క్లియర్ అయ్యాయి, ఎంత పెండింగ్ ఉంది, అనే వివరాలను సంబంధిత అధికారులను అడిగి తెలుసుకున్నారు.ఈ కార్యక్రమంలో మల్కాజ్గిరి ఆర్డీవో శ్యాంప్రకాష్, అల్వాల్ తహసిల్దారు రాములు, సంబంధిత అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.ం

# బోనాలకు రాజకీయ రంగెందుకు?

- భక్తి ఉత్సవాన్ని రాజకీయ వి వాదంగా మార్చొద్దు.
- 5, 6వ వార్డుల బోనాల నిర్వహణలో మున్సిపాలిటీ పాలకవర్గం పాత్ర లేదు.
- సొంత నిధులతోనే ఉత్సవం నిర్వహించాం.. కౌన్సిలర్లు పాయిరాల శరత్ యాదవ్, పురం రాజమణి రమేష్.



**కేసముద్రం, ఆగస్టు 18, ప్రజావాణి.**భక్తి భావంతో నిర్వహించుకునే బోనాల పండుగకు రాజకీయ రంగు పులమడం తగదని 5, 6వ వార్డుల కౌన్సిలర్లు పాయిరాల శరత్ యాదవ్, పురం రాజమణి రమేష్ అన్నారు. ఈ నెల 16న 5, 6వ వార్డుల్లో నిర్వహించిన ముత్యాలమ్మ తల్లి బోనాల ఉత్సవానికి మున్సిపాలిటీ పాలకవర్గాని కి ఎలాంటి సంబంధం లేదని వారు స్పష్టం చేశారు.ముత్యాలమ్మ తల్లి బోనాల పండుగను ప్రజలంతా కలిసికట్టుగా భక్తిశ్రద్ధలతో నిర్వహించుకున్నామని కౌన్సిలర్లు తెలిపారు.ఈ ఉత్సవాన్ని తమ సొంత నిధులతో నిర్వహించామని పేర్కొన్నారు.ప్రజాప్రతినిధులు, గ్రామ పెద్దలు, ఆలయ కమిటీ సభ్యులు, స్థానిక ప్రజలు భాగస్వాములై పండుగను విజయవంతం చేశారని చెప్పారు.5, 6వ వార్డుల్లో జరిగిన బోనాల కార్యక్రమాన్ని మున్సిపాలిటీ పాలకవర్గం ఆధ్వర్యంలో నిర్వహించినట్లు జరుగుతున్న ప్రచారాన్ని కౌన్సిలర్లు ఖండించారు. ఉత్సవ నిర్వహణకు మున్సిపాలిటీ పాలకవర్గానికి ఎలాంటి సంబంధం లేదని స్పష్టం చేశారు. తమ సొంత నిధులతోనే కార్యక్రమాన్ని చేపట్టామని తెలిపారు.చైర్మన్ బోనాల పండుగను రాజకీయ ప్రయోజనాలకు ఉపయోగించుకునే ప్రయత్నం చేస్తున్నారని కౌన్సిలర్లు ఆరోపించారు. ప్రజల ఆధ్యాత్మిక విశ్వాసాలకు సంబంధించిన పండుగలపై అనవసర రాజకీయ చర్చలు చేయడం వల్ల అసలు ఉత్సవ స్ఫూర్తి దెబ్బతింటుందని అన్నారు. అయితే ఈ ఆరోపణలపై చైర్మన్ వైపు నుంచి స్పందన వెలువడాల్సి ఉంది.బోనాలు తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలతో ముడిపడిన పండుగ అని కౌన్సిలర్లు పేర్కొన్నారు. ఇలాంటి వేడుకలను రాజకీయాలకు అతీతంగా నిర్వహించుకోవాల్సిన అవసరం ఉందన్నారు. ప్రజల విశ్వాసాలను గౌరవిస్తూ పండుగను ప్రశాంత వాతావరణంలో జరుపుకోవడమే అందరి బాధ్యత అని తెలిపారు.

## రేగొండ పోలీస్ స్టేషన్‌ను సందర్శించిన జిల్లా ఎస్పీసిరిశెట్టి సంకీర్త్...





**రేగొండ మండల రిపోర్టర్ ఆగస్టు 18 (మన ప్రజావాణి)** జయశంకర్ భూపాలపల్లి జిల్లా రేగొండ మండలం పోలీస్ స్టేషన్ ను సందర్శించిన జిల్లా ఎస్పీసిరిశెట్టి సంకీర్త్,పెండింగ్ కేసులు, CCTNS, బ్లూ కోల్ట్ ం సీసీ కెమెరాల పనితీరుపై సమీక్ష ప్రజలకు ఎల్లవేళలా అందుబాటులో ఉండి నిస్పాక్షికంగా సేవలు అందించాలి జిల్లా ఎస్పీ సిరిశెట్టి సంకీర్త్, ఐపీఎస్ పోలీస్ స్టేషన్‌కు చేరుకున్న ఎస్పీ కి సిబ్బంది గౌరవ వందనం సమర్పించగా, అనంతరం వన మహోత్సవంలో భాగంగా స్టేషన్ ప్రాంగణంలో మొక్క నాటారు.స్టేషన్ పరిశుభ్రత, రికార్డుల నిర్వహణ, సిబ్బంది విధి నిర్వహణతో పాటు పెండింగ్ కేసులు, CCTNS నమోదు, బ్లూ కోల్ట్ వాహనాల స్పందన, సీసీ కెమెరాల పనితీరును ఎస్పీ సమీక్షించారు. స్టేషన్ పరిధిలోని సీసీ కెమెరాలు నిరంతరం పనిచేసేలా పర్యవేక్షించాలని, లోపాలు ఉన్న కెమెరాలను వెంటనే మరమ్మతు చేయించాలని అధికారులను ఆదేశించారు.రిసెప్షన్‌కు వచ్చే ప్రతి ఫిర్యాదును వెంటనే ఆన్‌లైన్‌లో నమోదు చేసి, దర్యాప్తు పురోగతిని ఎప్పటికప్పుడు జజుచీలో నవీకరించాలని సూచించారు. రౌడీ షీటర్లపై నిరంతర నిఘా కొనసాగిస్తూ, ప్రజలకు స్నేహపూర్వకంగా, పారదర్శకంగా సేవలు అందించాలని ఎస్పీ ఆదేశించారు.ఈ కార్యక్రమంలో డీఎస్పీ సంపత్ రావు, ఘనపూర్ సీఐ కర్ణాకర్ రావు తదితర అధికారులు పాల్గొన్నారు.

# సమస్యలుంటే నిర్భయంగా అధికారులకు చెప్పండి

- బాగా చదివి ఉన్నత శిఖరాలకు చేరుకోవాలి..
- కలెక్టర్ స్నేహ శబరీష్
- ఇనుగుర్తి బాలికల గురుకులం ఆకస్మికతనిఖీ



**ప్రజావాణి,ఇనుగుర్తి:** మండల కేంద్రం ఇనుగుర్తి లోని సాంఘిక సంక్షేమ గురుకుల బాలికల విద్యాలయాన్ని మంగళవారం జిల్లా కలెక్టర్ స్నేహ శబరిష్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ పాఠశాలలోని తరగతి గదులు, డైనింగ్ హాల్, వంటశాల మరియు విద్యార్థుల వసతి గదులను స్వయంగా పరిశీలించారు.తరగతి గదులకు వెళ్లి విద్యార్థులతో కాసేపు ముచ్చటించారు. పాఠ్యాంశాలపై ప్రశ్నలు అడిగి వారి విద్యా ప్రమాణాలను, అభ్యాసన స్థాయిలను పరిశీలించారు. విద్యార్థులు క్రమశిక్షణతో చదువుకొని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని సూచించారు.మెనూ ప్రకారం విద్యార్థులకు సమయానికి నాణ్యమైన, రుచికరమైన పౌష్టికాహారాన్ని అందించాలని ఆదేశించారు. తాగునీటి శుద్ధి ప్లాంట్, పరిసరాల పరిశుభ్రతను నిరంతరం పర్యవేక్షించాలని, విద్యార్థుల ఆరోగ్య విషయంలో ఎలాంటి అలసత్వం వహించవద్దని స్పష్టం చేశారు.ప్రతి విద్యార్థిపై ప్రత్యేక శ్రద్ధ వహించి వంద శాతం ఉత్తీర్ణత సాధించేలా ప్రణాళికలు రూపొందించాలని, విద్యార్థులకు ఏవైనా ఆరోగ్య సమస్యలు వస్తే వెంటనే స్థానిక వైద్యాధికారుల దృష్టికి తీసుకెళ్లి వైద్యం అందించాలని అన్నారు. ఉపాధ్యాయులు, సిబ్బంది సమయపాలన పాటిస్తూ బాధ్యతాయుతంగా విధులు నిర్వర్తించాలని అన్నారు.

**విద్యార్థులతో కలిసి భోజనం చేసిన కలెక్టర్**

ఇనుగుర్తి సాంఘిక సంక్షేమ గురుకుల బాలికల పాఠశాల తనిఖీ సందర్భంగా జిల్లా కలెక్టర్ విద్యార్థులతో కలిసి మధ్యాహ్న భోజనం చేశారు.భోజనం చేస్తూ విద్యార్థులతో కలెక్టర్ ఆత్మీయంగా ముచ్చటించారు. నిత్యం అందుతున్న ఆహార నాణ్యత, పాఠశాలలో అందుతున్న సౌకర్యాలు, హాస్టల్ వసతులపై అడిగి తెలుసుకున్నారు. ఎలాంటి సమస్యలు ఎదురైనా నిర్భయంగా అధికారుల దృష్టికి తీసుకురావాలని సూచించారు.మెనూ ప్రకారం నిర్ణీత సమయానికి వేడివేడిగా, నాణ్యమైన భోజనాన్ని వడ్డించాలని వంటశాల, డైనింగ్ హాల్, తాగునీటి ప్రదేశాలను ఎప్పటికప్పుడు శుభ్రంగా ఉంచుకోవాలని ఆహార తయారీలో తాజా కూరగాయలు, నాణ్యమైన దినుసులు మాత్రమే ఉపయోగించాలని అన్నారు.విద్యార్థులు పౌష్టికాహారం తీసుకుంటూ శారీరక, మానసిక దృఢత్వాన్ని పెంపొందించుకోవాలని, ప్రభుత్వం కల్పిస్తున్న సదుపాయాలను సద్వినియోగం చేసుకొని ఉన్నత లక్ష్యాలను సాధించాలని కలెక్టర్ ఆకాంక్షించారు.

ఈ కార్యక్రమంలో ఇంచార్జ్ జిల్లా సంక్షేమ శాఖ అధికారి శిరీష, ప్రిన్సిపాల్ జయశ్రీ, వైస్ ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు, ఇతర సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## డోకూర్‌కు ఆరు ట్రాన్స్‌ఫార్మర్లు మంజూరు



**దేవరకద్ర:** డోకూర్ గ్రామ రైతులు ఎదుర్కొంటున్న విద్యుత్ సమస్యలను సర్పంచ్ మాలేల శ్రీనివాసులు ఎమ్మెల్యే జి.మధుసూదన్‌రెడ్డి దృష్టికి తీసుకెళ్లారు. బోర్లపై ఆధారపడి వ్యవసాయం చేస్తున్న రైతులకు విద్యుత్ సరఫరాలో ఇబ్బందులు ఎదురవుతున్నాయని, ట్రాన్స్‌ఫార్మర్లు అవసరమని ఎమ్మెల్యేకు వివరించారు. స్పందించిన జీఎంఆర్ మంగళవారం మిగతా గ్రామలతో పాటు డోకూర్ గ్రామానికి ఆరు ట్రాన్స్‌ఫార్మర్లు మంజూరు చేయించారు. దీంతో రైతులకు విద్యుత్ సమస్యలు పరిష్కారమై సాగుకు ఇబ్బందులు తగ్గనున్నాయి. రైతుల సమస్యలపై స్పందించి వెంటనే మంజూరు చేయించినందుకు ఎమ్మెల్యేకు సర్పంచ్ శ్రీనివాసులు రైతుల తరుపున ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో రైతులు, ప్రజాప్రతినిధులు, విద్యుత్‌శాఖ అధికారులు, కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# సర్వాయి పాపన్న గౌడ్ జీవితం ప్రతి ఒక్కరికీ ఆదర్శం -ఎమ్మెల్యే జారె





**అశ్వారావుపేట, ప్రజావాణి న్యూస్, ఆగస్టు 18:**అణగారిన వర్గాల కోసం నిలబడి ప్రజల గౌరవం కోసం ధైర్యంగా పోరాడిన సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జీవితం ప్రతి ఒక్కరికీ ఆదర్శమని అశ్వారావుపేట నియోజకవర్గ ఎమ్మెల్యే జారె ఆదినారాయణ అన్నారు.ఆయన చూపిన ధైర్యం పట్టుదల ప్రజల పట్ల ఆయనకున్న నిబద్ధత నేటి సమాజానికి ఎంతో అవసరమని పేర్కొన్నారు.అశ్వారావుపేట నియోజకవర్గ కేంద్రంలోని రింగ్ రోడ్డు సెంటర్‌లో మండల గౌడ సంఘం వారి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ విగ్రహాన్ని ఎమ్మెల్యే జారె ఆదినారాయణ ముఖ్య అతిథిగా హాజరై ఆవిష్కరించారు.ఈ కార్యక్రమానికి సినీ హీరో సుమన్ గౌడ్ ప్రత్యేక అతిథిగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ సామాన్య కుటుంబం నుంచి ఎదిగి ప్రజల కోసం గొంతెత్తిన గొప్ప నాయకుడని అప్పటి పరిస్థితుల్లో పేదలు బడుగు బలహీన వర్గాల ప్రజలు ఎదుర్కొన్న ఇబ్బందులను చూసి వాటికి వ్యతిరేకంగా నిలబడిన ఆయన పోరాట స్ఫూర్తిని కొనియాడారు.ప్రజలకు అన్యాయం జరిగినప్పుడు మౌనంగా ఉండకుండా ధైర్యంగా ముందుకు వచ్చి పోరాడిన పాపన్న గౌడ్ చరిత్రను ప్రతి ఒక్కరూ తెలుసుకోవాలని సూచించారు ఆయన పేరు కేవలం ఒక వర్గానికే పరిమితం కాదని ప్రజల కోసం పోరాడిన ప్రతి మహనీయుడి చరిత్రను మన పిల్లలకు తెలియజేయాల్సిన అవసరం ఉందన్నారు ప్రస్తుత యువత సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జీవితాన్ని ఆదర్శంగా తీసుకొని సమాజంలో మంచి మార్పు కోసం పనిచేయాలని పిలుపునిచ్చారు కష్టాలు వచ్చినప్పుడు వెనుకడుగు వేయకుండా ధైర్యంగా ముందుకు సాగడం ఇతరులకు అండగా నిలవడం వంటి మంచి లక్షణాలను మహనీయుల జీవితాల నుంచి నేర్చుకోవాలని అన్నారు.అశ్వారావుపేటలో సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ విగ్రహాన్ని ఏర్పాటు చేయడం ఎంతో ఆనందంగా ఉందన్నారు నియోజకవర్గ కేంద్రానికి వచ్చే ప్రజలకు ముఖ్యంగా యువతకు ఈ విగ్రహం పాపన్న గౌడ్ చేసిన పోరాటాలను గుర్తుచేస్తూ ఆయన చరిత్రను తెలుసుకునే అవకాశం కల్పిస్తుందని పేర్కొన్నారు

విగ్రహ ఏర్పాటుకు చొరవ తీసుకొని అందరి సహకారంతో కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించిన మండల గౌడ సంఘం ప్రతినిధులను అభినందించారు భవిష్యత్ తరాలు కూడా సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ సేవలను పోరాట స్ఫూర్తిని గుర్తుంచుకునేలా ఇలాంటి కార్యక్రమాలను కొనసాగించాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో గౌడ్ సంఘం జిల్లా,మండల నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జయంతి వేడుకలకు భారీగా తరలిన ఎల్కతుర్తి గౌడ కులస్థులు



**ఎల్కతుర్తి ప్రజావాణి న్యూస్:-**సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 376 జయంతి సందర్భంగా ఎల్కతుర్తి మండల కేంద్రంలోని బస్టాండ్ సర్కిల్ వద్ద జయంతి వేడుకలను గౌడ సంఘం నాయకులు ఘనంగా నిర్వహించారు. అనంతరం హైదరాబాద్ ట్యాంక్‌బండ్‌పై నిర్వహించే జయంతి కార్యక్రమంలో పాల్గొనేందుకు మండలంలోని గీతా కార్మికులు,గౌడ కులస్థులు పెద్ద ఎత్తున హైదరాబాద్‌కు తరలివెళ్లారు.ఈ కార్యక్రమంలో ఎల్కతుర్తి మండల గీతా కార్మికుల సహకార సంఘం అధ్యక్షులు గొడిశాల కుమారస్వామి, మండల అధ్యక్షులు జనగాని లక్ష్మీనారాయణ,సూరారం గ్రామానికి చెందిన కుర్ర రాజేందర్ గౌడ్, శ్రీపతి సదానందం గౌడ్,గొడిశాల రాజయ్య,జనగాని సురేష్ గౌడ్ మండలంలోని అన్ని గ్రామాల గీతా కార్మికుల సహకార సంఘాల అధ్యక్షులు,ఉపాధ్యక్షులు, డైరెక్టర్లు,కోశాధికారులు, కార్యవర్గ సభ్యులు,గీతా కార్మికులు పెద్ద సంఖ్యలో హాజరై జయంతి వేడుకల్లో పాల్గొన్నారు. అనంతరం ప్రత్యేక వాహనాల్లో హైదరాబాద్ ట్యాంక్‌బండ్‌కు బయలుదేరారు.సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ ఆశయాలను స్ఫూర్తిగా తీసుకొని గౌడ కులస్థుల హక్కులు,గీతా కార్మికుల సంక్షేమం కోసం ఐక్యంగా ముందుకు సాగాలని ఈ సందర్భంగా నాయకులు పిలుపునిచ్చారు.ఎల్కతుర్తి మండలం నుంచి భారీ సంఖ్యలో గౌడ కులస్థులు,గీతా కార్మికులు హైదరాబాద్‌కు తరలివెళ్లడంతో మండల కేంద్రంలో సందడి నెలకొంది.

Printed, Published and Owned by RAYINIPATLA KUMARASWAMY, Printed at RAMANI WEB OFFSET PRINTERS, Auto Nagar, Bommakal, Karimnagar, Editor : RAYINIPATLA KUMARASWAMY, MANAPRAJAVAANI BROAD CASTING AND PUBLICATIONS, Ankireddypally, Thanggellapally, Rajanna Sircilla, TELANGANA-505405. RNI NO:TGTEL/25/A5443 Contact No : 9440032006. MAIL ID : Kumaraswamyrayinipatla@gmail.com

# మచ్చ బొల్లారం అంగన్వాడీ కేంద్రాన్ని ఆకస్మిక తనిఖీ చేసిన వైద్యాధికారి

- మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా వైద్యాధికారి డా ఆనంద్





**మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా ఆగస్టు 18 గాడిపల్లి పరమేశ్వర్ జిల్లా ప్రతినిధి ( ప్రజావాణి )** మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా డీఎంహెచ్ఓ డా. కె. ఆనంద్ మచ్చబొల్లారం అంగన్‌వాడీ కేంద్రాన్ని ఆకస్మికంగా సందర్శించి, కేంద్రంలో అందుతున్న సేవలను పరిశీలించారు. ఈ సందర్భంగా కేంద్రంలోని మౌలిక వసతులు, పరిశుభ్రత, పిల్లల హాజరు, పోషకాహార పంపిణీ, ఆరోగ్య సేవలు, రికార్డుల నిర్వహణ తదితర అంశాలను పరిశీలించారు. చిన్నారులకు అందిస్తున్న భోజనం నాణ్యత–పరిమాణంతో పాటు, కేంద్రంలో సరిపడా ఆహార నిల్వలు ఉన్నాయా లేదా అని తనిఖీ చేశారు. బియ్యం, పప్పులు, కూరగాయలు తదితర నిర్దేశిత ఆహార పదార్థాల నిల్వలను పరిశీలించడంతో పాటు, గుడ్లు, ఇతర పోషకాహార పదార్థాలు నిర్ణీత షెడ్యూల్ ప్రకారం అందుతున్నాయా అని అడిగి తెలుసుకున్నారు. స్టాక్ రిజిస్టర్‌ను పరిశీలించి, ఆహార పదార్థాల నాణ్యత, గడువు తేదీలను కూడా తనిఖీ చేశారు. అదేవిధంగా, పిల్లల ఆరోగ్య పరిస్థితి, ఎదుగుదల, పోషకాహార స్థితిపై ప్రత్యేకంగా ఆరా తీశారు. ముఖ్యంగా సామ్–మామ్ పిల్లలు ఎంతమంది ఉన్నారు, వారికి అందుతున్న చికిత్స, పోషకాహారం మరియు ఫాలోఅప్ ఎలా జరుగుతోంది అనే వివరాలను అంగన్‌వాడీ సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. పిల్లలకు నిరంతర పర్యవేక్షణ, వైద్య సేవలు అందేలా చూడాలని సూచించారు. పిల్లల ఆరోగ్య సేవలకు సంబంధించిన రికార్డులు, పోషణ్ కార్యక్రమాల అమలు, ఆరోగ్య పరీక్షలు, టీకాలు తదితర వివరాలను కూడా డా. కె. ఆనంద్ పరిశీలించారు. ప్రతి చిన్నారి ఆరోగ్యం, పోషకాహారం ఎదుగుదలపై ప్రత్యేక శ్రద్ధ వహిస్తూ, అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా అందుతున్న సేవలు నాణ్యతతో ఉండేలా చూడాలని డా. కె. ఆనంద్ సిబ్బందికి సూచించారు.

# దళిత జర్నలిస్టుపై దాడి చేసిన వారిని కఠినంగా శిక్షించాలి

- ఎమ్మార్పీఎస్ రాష్ట్ర కార్యదర్శి మైస రమేష్ మాదిగ



**రేగొండ మండల రిపోర్టర్ఆగస్టు 18 (మన ప్రజావాణి ):** దళిత జర్నలిస్టుపై దాడి చేసిన వ్యక్తులను వెంటనే అరెస్టు చేసి కఠినంగా శిక్షించాలని ఎమ్మార్పీఎస్ రాష్ట్ర కార్యదర్శి మైస రమేష్ మాదిగ మంగళవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. వృత్తిలో భాగంగా వార్తలు రాసినందుకు చిట్యాల మండల కేంద్రానికి చెందిన ఆర్.బి న్యూస్ రిపోర్టర్ పుల్ల రవితేజ పై కొందరు గుండాలు దాడి చేయడం హేయమైన చర్య అని ఆయన అన్నారు. రిపోర్టర్ పై దాడి చేసిన వ్యక్తులను తక్షణమే గుర్తించి ఎస్సీ ఎస్టీ కేసు నమోదు చేయాలని రమేష్ డిమాండ్ చేశారు. రిపోర్టర్ రవితేజకు ప్రభుత్వం వెంటనే నాణ్యమైన చికిత్స అందించాలని ఆయన కోరారు. దాడి చేసిన వ్యక్తులను కఠినంగా శిక్షించకపోతే ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో ఆందోళన చేస్తామని రమేష్ హెచ్చరించారు.

# ప్రమాదాలకు నిలయంగా మారిన ప్రధాన రహదారి



**రాయికల్, ఆగస్టు 18(ప్రజావాణి):** రాయికల్ మండలం వీరాపూర్ గ్రామంలోని అవ్వ చెరువు వద్ద ఉన్న మిషన్ భగీరథ వాటర్ ట్యాంక్ నుండి అధికంగా నీరు రోడ్డుపైకి పారుతుండటంతో ప్రధాన రహదారి పూర్తిగా దెబ్బతింది. ప్రతిరోజు వస్తున్న భగీరథ నీరు ట్యాంక్ నిండా నిండి ఎక్కువైన నీరు రోడ్డుపైకి పారడంతో రోడ్డుపై నీరు నిలిచి బురదగా మారింది. దీనిపై వాహనాలు నిరంతరం తిరగడంతో రోడ్డుపై పెద్ద పెద్ద గుంతలు ఏర్పడ్డాయి. కాగా రాయికల్ మండల కేంద్రానికి చుట్టుపక్కల గ్రామాలు, మండలాల ప్రజలకు ఈ రహదారి గుండా వెళితే దూరం తగ్గుతుందని, రోజూ అధిక సంఖ్యలో ప్రజలు వివిధ పనులకై ఇదే దారిన ప్రయాణిస్తుంటారు. అయితే రోడ్డు ఇలా పెద్ద గుంతలతో బురదమయం కావడంతో ప్రధాన రహదారిపై రాకపోకలకు తీవ్ర అంతరాయం ఏర్పడింది. పాదాచారులు సైతం ఆ బురద గుండానే వెళ్లాల్సిన దుస్థితి నెలకొంది. ఆటోలు, ద్విచక్ర వాహనాలు, స్కూల్ వ్యాన్లు కూడా వెళ్లలేని పరిస్థితి ఏర్పడింది. రోడ్డు మధ్యలో నీరు నిలవడంతో విద్యార్థులు, రైతులు, ఉద్యోగులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. వర్షం పడితే పరిస్థితి మరింత దిగజారుతుందని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. బురద, నీరు గుంతల కారణంగా వాహనదారులు తరచూ కిందపడి గాయపడుతున్న ఘటనలు చోటుచేసుకుంటున్నాయి. అత్యవసర సమయంలో 108 అంబులెన్స్‌లు కూడా గ్రామంలోకి రాలేని పరిస్థితి ఉందని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. సంబంధిత పంచాయతీ, మిషన్ భగీరథ, ఆర్ అండ్ బి అధికారులు వెంటనే స్పందించి ట్యాంక్ నుండి అదనపు నీరు అవ్వ చెరువులోకి వెళ్లడానికి సిమెంట్ పైపు ఏర్పాటు చేయించి, తాత్కాలిక మరమ్మతులు చేసి రాకపోకలకు అవకాశం కల్పించాలని గ్రామస్తులు, వివిధ గ్రామాల, మండలాల ప్రజలు కోరుతున్నారు. లేనిపక్షంలో ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేస్తామని వారు హెచ్చరిస్తున్నారు.

# చిన్నారి శ్రీయాన్స్ యాదవ్ పుట్టినరోజు వేడుకల్లో పాల్గొని ఆశీర్వదించిన రవి పటేల్



**జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఆగస్టు 18 (మన ప్రజావాణి):-**జయశంకర్ భూపాలపల్లి జిల్లా రూరల్ మండలం నేరేడుపల్లి గ్రామంలో తెలంగాణ రాజ్యాధికార పార్టీ యువజన విభాగం అధ్యక్షుడు బండి సునీల్ కుమార్తె శ్రీయాన్స్ యాదవ్ పుట్టినరోజు వేడుకలు ఘనంగా నిర్వహించారు.

ఈ కార్యక్రమానికి తెలంగాణ రాజ్యాధికార పార్టీ భూపాలపల్లి జిల్లా అధ్యక్షుడు రవి పటేల్ హాజరై చిన్నారి శ్రీయాన్స్ యాదవ్‌ను ఆప్యాయంగా ఆశీర్వదించి, నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో సంతోషంగా జీవించాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా రవి పటేల్ మాట్లాడుతూ చిన్నారుల పుట్టినరోజు వేడుకలు కుటుంబ సభ్యులతో పాటు ఆత్మీయులు, పార్టీ నాయకులు, కార్యకర్తల సమక్షంలో జరుపుకోవడం ఆనందంగా ఉందన్నారు. శ్రీయాన్స్ యాదవ్ భవిష్యత్తులో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాజ్యాధికార పార్టీ జిల్లా నాయకులు, గునికంటి విష్ణు ప్రణీత్ యువజన విభాగం నాయకులు, కార్యకర్తలు, బండి సునీల్ కుటుంబ సభ్యులు, గ్రామస్తులు పాల్గొని చిన్నారికి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు.

# నార్లాపూర్ పోలీస్ స్టేషన్‌ను ఆకస్మికంగా తనిఖీ చేసిన డీఎస్పీ రవీందర్

- నేను సైతం" కార్యక్రమంలో సీసీ కెమెరాల ప్రారంభం.





**ములుగు జిల్లా ప్రతినిధి/ప్రజావాణి:-**ములుగు డీఎస్పీ ఎన్ రవీందర్ మంగళవారం తేదీ 18-08-2026న నార్లాపూర్ పోలీస్ స్టేషన్‌ను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పోలీస్ స్టేషన్‌లోని రికార్డులను క్షుణ్ణంగా పరిశీలించారు. రౌడీ కేడీ ఉన్న వ్యక్తులను ఎప్పటికప్పుడు తనిఖీ చేసి వారి ప్రవర్తనను గమనిస్తూ ఉండాలని సిబ్బందికి ఆదేశించారు. దర్యాప్తులను త్వరితగతిన పూర్తి చేసి బాధితులకు న్యాయం అందేలా చూడాలని సూచించారు. గంజాయి వంటి మత్తు పదార్థాలకు యువత, విద్యార్థులు దూరంగా ఉండేలా అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని తెలిపారు. పోలీస్ స్టేషన్ పరిసర ప్రాంతాల్లో పరిశుభ్రత పాటించి 5ఎస్ విధానాన్ని అమలు చేయాలని సిబ్బందికి సూచించారు. అదే సమయంలో "నేను సైతం" కార్యక్రమంలో భాగంగా నార్లాపూర్‌లో ఏర్పాటు చేసిన సీసీ కెమెరాలను డీఎస్పీ ప్రారంభించారు. ప్రజలు కూడా తమ వంతు బాధ్యతగా తమ గ్రామాల్లో సీసీ కెమెరాలను ఏర్పాటు చేసుకోవాలని ఈ సందర్భంగా పిలుపునిచ్చారు. నేరాల నివారణకు సీసీ కెమెరాలు ఎంతో ఉపయోగపడతాయని, ప్రజలు పోలీసులకు సహకరించాలని కోరారు. పోలీసులు అందుబాటులో ఉండి ప్రజా సమస్యలను తక్షణం పరిష్కరించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో పసర సీఐ దయాకర్ నార్లాపూర్ ఎస్.హెచ్.ఓ ఎస్. కమలాకర్ పాల్గొన్నారు. పోలీస్ స్టేషన్ సిబ్బంది డీఎస్పీ సూచనలను అమలు చేస్తామని హామీ ఇచ్చారు.

# రోడ్డు భద్రత ప్రతి ఒక్కరి బాధ్యత

- జిల్లా రవాణా శాఖ అధికారి శంకర్ నాయక్
- విద్యార్థులకు ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన




**మహబూబాబాద్ జిల్లా బ్యూరో ప్రతినిధి,ఆగస్టు18(ప్రజా వాణి )** మహబూబాబాద్ జిల్లా కలెక్టర్ స్నేహ శబరిష్ ఆదేశాల మేరకు జిల్లా కేంద్రంలోని జేఎన్టీయూ హెచ్ ఇంజినీరింగ్ కళాశాలలో మంగళవారం జిల్లా రవాణా శాఖ ఆధ్వర్యంలో రోడ్డు భద్రత కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఇంజినీరింగ్ విద్యార్థులకు రోడ్డు ప్రమాదాల నివారణ, ట్రాఫిక్ నిబంధనలు, సురక్షిత ప్రయాణంపై అవగాహన కల్పించారు. అనంతరం జిల్లా రవాణా శాఖ అధికారి శంకర్ నాయక్ మాట్లాడుతూ, రోడ్డు భద్రత ప్రతి ఒక్కరి బాధ్యత అని, వాహనదారులు తప్పనిసరిగా ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని సూచించారు. ద్విచక్ర వాహనాలు నడిపేటప్పుడు హెల్మెట్ ధరించాలని, కారులో ప్రయాణించేటప్పుడు సీట్ బెల్ట్ పెట్టుకోవాలని తెలిపారు. మద్యం సేవించి వాహనం నడపకూడదని, డ్రైవింగ్ సమయంలో సెల్‌ఫోన్ మాట్లాడుతూ వాహనం నడపకూడదని సూచించారు. అతివేగం, నిర్లక్ష్యపు డ్రైవింగ్ వంటి కారణాలతో రోడ్డు ప్రమాదాలు జరిగే అవకాశం ఉందని, ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. సరైన డ్రైవింగ్ లైసెన్స్ లేకుండా వాహనం నడపకూడదని స్పష్టం చేశారు. మైనర్లకు వాహనాలు నడపడానికి ఇస్తే క్రిమినల్ కేసులు నమోదు చేయడంతో పాటు సంబంధిత వాహనం రిజిస్ట్రేషన్ రద్దు చేసే అవకాశం ఉందని హెచ్చరించారు. తల్లిదండ్రులు, వాహన యజమానులు మైనర్లకు వాహనాలు ఇవ్వకుండా బాధ్యతగా వ్యవహరించాలని సూచించారు. విద్యార్థులు రోడ్డు భద్రతపై అవగాహన పెంపొందించుకుని, తమ కుటుంబ సభ్యులు, స్నేహితులకు కూడా ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన కల్పించాలని కోరారు. రోడ్డు నిబంధనలు పాటించడం ద్వారా ప్రమాదాలను నివారించి విలువైన ప్రాణాలను కాపాడుకోవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో వెంకట్ రెడ్డి, జేఎన్టీయూ హెచ్ కళాశాల ప్రిన్సిపాల్ బలరాం నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# కాల్వలకు నీళ్లొస్తున్నాయ్.. తుకాలు వేయొద్దు!

- కోయిల్‌సాగర్ ఆయకట్టుకు నేటి నుంచి 7 రోజులపాటు నీటి విడుదల...
- రైతులకు ఎమ్మెల్యే జి.మధుసూదన్‌రెడ్డి సూచన...







**దేవరకద్ర :** కోయిల్‌సాగర్ ఆయకట్టు రైతులకు సాగునీటి విషయంలో ఎమ్మెల్యే జి.మధుసూదన్‌రెడ్డి కీలక నిర్ణయం తీసుకున్నారు. నేడు ఉదయం 9 గంటల నుంచి కోయిల్‌సాగర్ కాల్వల ద్వారా ఏడు రోజులపాటు నీటిని విడుదల చేయనున్నట్లు తెలిపారు. ఆయకట్టు పరిధిలోని చెరువులను నింపడంతో పాటు బోర్లు రీచార్జ్ అయ్యేలా నీటిని విడుదల చేస్తున్నట్లు పేర్కొన్నారు. మంగళవారం దేవరకద్ర ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో కోయిల్‌సాగర్ నీటి విడుదలపై ఇరిగేషన్ అధికారులు, ఆయకట్టు పరిధిలోని సంబంధిత గ్రామాల రైతులతో ఎమ్మెల్యే సమావేశం నిర్వహించారు. రిజర్వాయర్‌లో ప్రస్తుతం 0.9 టీఎంసీల నీరు అందుబాటులో ఉందని, ఇందులో 0.6 టీఎంసీలను తాగునీటి అవసరాలకు కేటాయించాల్సి ఉందని తెలిపారు. సాధారణంగా కాల్వలకు నీటిని విడుదల చేయాలంటే 1.5 టీఎంసీల నీరు ఉండాల్సి ఉన్నప్పటికీ.. ప్రస్తుత పరిస్థితులను దృష్టిలో పెట్టుకుని రైతులకు మేలు జరిగేలా నీటిని విడుదల చేస్తున్నామని చెప్పారు. నీళ్లు వస్తున్నాయనే ఉద్దేశంతో రైతులు కొత్తగా తుకాలు వేయవద్దని ఎమ్మెల్యే మధుసూదన్‌రెడ్డి సూచించారు. ప్రస్తుతం ఉన్న నీటి లభ్యతను దృష్టిలో పెట్టుకుని ఆరుతడి పంటల వైపు మొగ్గు చూపాలని కోరారు. ఇదిలా ఉండగా ఉంద్యాల పంప్‌హౌస్ నుంచి రెండు మోటార్ల ద్వారా కోయిల్‌సాగర్‌కు నీటిని తరలిస్తున్నట్లు ఎమ్మెల్యే తెలిపారు. వారం రోజుల తర్వాత రిజర్వాయర్‌లో నీటిమట్టం పెరుగుదలను పరిశీలించి, అందుబాటులో ఉన్న నీటి ఆధారంగా సాధ్యమైనంత మేర ఆయకట్టుకు సాగునీరు అందించేందుకు చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ సమావేశంలో ఇరిగేషన్ అధికారులు, కోయిల్‌సాగర్ ఆయకట్టు పరిధిలోని సంబంధిత గ్రామాల రైతులు పాల్గొన్నారు.

# లక్డారం దళితుల భూముల్లో ఎస్టీపీ వద్దు

- రైతులకు అన్యాయం చేస్తే ఆందోళన ఉధృతం చేస్తాం: ఎమ్మార్పీఎస్ మహిళా సమైక్య రాష్ట్ర అధ్యక్షురాలు పెద్ద గీత
- లగ్డారం రైతుల తరపున హైకోర్టులో లంచ్ మోషన్ దాఖలు చేసిన ఐలాపూర్ మాణిక్ యాదవ్



**పటాన్‌చెరు, ఆగస్టు 18 (ప్రజావాణి):** ఇస్నాపూర్ మున్సిపాలిటీ పరిధిలోని లక్డారం గ్రామంలోని దళిత రైతుల భూముల్లో సీవరేజ్ ట్రీట్‌మెంట్ ప్లాంట్ (ఎస్టీపీ) ఏర్పాటు చేయడం సరికాదని ఎమ్మార్పీఎస్ మహిళా సమైక్య రాష్ట్ర అధ్యక్షురాలు పెద్ద గీత అన్నారు. దళిత రైతుల జీవనాధారమైన భూములను కాపాడేందుకు ఎమ్మార్పీఎస్ అండగా ఉంటుందని స్పష్టం చేశారు. మంగళవారం లక్డారం గ్రామంలోని దళిత రైతుల భూములను ఆమె సందర్శించి రైతులతో మాట్లాడారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ.. అభివృద్ధి పేరుతో రైతుల హక్కులను కాలరాయడం సరికాదన్నారు. రైతులతో ముందుగా చర్చించి, చట్టబద్ధమైన పరిష్కారం చూపిన తర్వాతే ప్రాజెక్టు విషయంలో ముందుకు వెళ్లాలని డిమాండ్ చేశారు. రైతులకు అన్యాయం జరిగితే ఎమ్మార్వో, కలెక్టర్ కార్యాలయాలను ముట్టడిస్తామని హెచ్చరించారు. త్వరలో భవిష్యత్ కార్యాచరణ ప్రకటిస్తామని తెలిపారు. లక్డారం భూముల వ్యవహారంపై ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మంద కృష్ణ మాదిగ కూడా ఆరా తీస్తున్నారని వెల్లడించారు.




**రైతుల తరపున హైకోర్టును ఆశ్రయించిన న్యాయవాది మాణిక్ యాదవ్**

లక్డారం రైతుల భూములకు చట్టపరమైన రక్షణ కల్పించాలని కోరుతూ హైకోర్టు న్యాయవాది ఐలాపూర్ మాణిక్ యాదవ్ మంగళవారం రైతుల తరఫున లంచ్ మోషన్ దాఖలు చేశారు. సోమవారం రెవెన్యూ, పోలీసు అధికారులు రైతుల పొలాల వద్దకు వచ్చి పంటలను నాశనం చేశారనే అంశాన్ని కోర్టు దృష్టికి తీసుకెళ్లినట్లు తెలిపారు. రైతుల హక్కులకు రక్షణ కల్పించేలా చర్యలు తీసుకోవాలని కోర్టును కోరినట్లు పేర్కొన్నారు.

**భూముల స్వాధీనంపై ఉద్రిక్తత**

లక్డారం గ్రామంలోని సర్వే నంబర్ 498లో సుమారు 21 ఎకరాల 31 గుంటల భూముల్లో ఎస్టీపీ ఏర్పాటు ప్రతిపాదనపై వివాదం కొనసాగుతోంది. కలెక్టర్ ఆదేశాల మేరకు భూములను స్వాధీనం చేసుకుంటామని అధికారులు చెప్పినప్పటికీ, సంబంధిత ఆదేశాలను తమకు చూపలేదని రైతులు ఆరోపిస్తున్నారు. పెద్ద సంఖ్యలో పోలీసులు, అధికారులు గ్రామానికి రావడంతో ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి.

ఇప్పటికే ఈ భూముల వ్యవహారంపై హైకోర్టును ఆశ్రయించా మని, ఆగస్టు 20న విచారణ ఉన్న నేపథ్యంలో ముందుగానే భూములను స్వాధీనం చేసుకునేందుకు ప్రయత్నించడం ఏమిటని రైతులు ప్రశ్నిస్తున్నారు. దశాబ్దాలుగా సాగు చేసుకుంటున్న భూములను ఎస్టీపీ కోసం తీసుకుంటే తమ జీవనాధారం దెబ్బతింటుందని ఆవేదన వ్యక్తం చేశారు. గ్రామసభ నిర్వహించి ప్రజాభిప్రాయం తీసుకున్న అనంతరం ప్రాజెక్టుపై నిర్ణయం తీసుకోవాలని డిమాండ్ చేశారు. రైతులతో చర్చించి న్యాయబద్ధమైన పరిష్కారం చూపాలని స్థానికులు కోరుతున్నారు.

# విద్యార్థులు క్రమశిక్షణతో చదువుకొని ఉన్నత శిఖరాలకు అధిరోహించాలి

- మెనూ ప్రకారం విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలి
- జిల్లా కలెక్టర్ స్నేహ శబరిష్
- ఇనుగుర్తి సాంఘిక సంక్షేమ గురుకుల బాలికల పాఠశాల ఆకస్మిక తనిఖీ







**మహబూబాబాద్ జిల్లా బ్యూరో ప్రతినిధి, ఆగష్టు 18(ప్రజా వాణి )** ప్రభుత్వం నిర్దేశించిన మెనూ ప్రకారం విద్యార్థులకు వసతి గృహాలలో నాణ్యమైన, రుచికరమైన భోజనం అందించాలని మహబూబాబాద్ జిల్లా కలెక్టర్ స్నేహ శబరిష్ సూచించారు. మంగళవారం జిల్లాలోని ఇనుగుర్తి మండల కేంద్రంలోని సాంఘిక సంక్షేమ గురుకుల బాలికల పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ పాఠశాలలోని తరగతి గదులు, డైనింగ్ హాల్, వంటశాల,విద్యార్థుల వసతి గదులను స్వయంగా పరిశీలించారు. తరగతి గదులకు వెళ్లి విద్యార్థులతో ముచ్చటించారు. పాఠ్యాంశాలపై ప్రశ్నలు అడిగి వారి విద్యా ప్రమాణాలను, అభ్యాసన స్థాయిలను పరిశీలించారు. విద్యార్థులు క్రమశిక్షణతో చదువుకొని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని సూచించారు. మెనూ ప్రకారం విద్యార్థులకు సమయానికి నాణ్యమైన, రుచికరమైన పౌష్టికాహారాన్ని అందించాలని ఆదేశించారు. తాగునీటి శుద్ధి ప్లాంట్, పరిసరాల పరిశుభ్రతను నిరంతరం పర్యవేక్షించాలని, విద్యార్థుల ఆరోగ్య విషయంలో ఎలాంటి అలసత్వం వహించవద్దని స్పష్టం చేశారు. ప్రతి విద్యార్థిపై ప్రత్యేక శ్రద్ధ వహించి వంద శాతం ఉత్తీర్ణత సాధించేలా ప్రణాళికలు రూపొందించాలని, విద్యార్థులకు ఏవైనా ఆరోగ్య సమస్యలు వస్తే వెంటనే స్థానిక వైద్యాధికారుల దృష్టికి తీసుకెళ్లి వైద్యం అందించాలని అన్నారు. ఉపాధ్యాయులు, సిబ్బంది సమయపాలన పాటిస్తూ బాధ్యతాయుతంగా విధులు నిర్వర్తించాలని అన్నారు.

**విద్యార్థులతో కలిసి మధ్యాహ్న భోజనం చేసిన జిల్లా కలెక్టర్**

ఇనుగుర్తి సాంఘిక సంక్షేమ గురుకుల బాలికల పాఠశాల తనిఖీ సందర్భంగా జిల్లా కలెక్టర్ విద్యార్థులతో కలిసి మధ్యాహ్న భోజనం చేశారు. భోజనం చేస్తూ విద్యార్థులతో కలెక్టర్ ఆత్మీయంగా ముచ్చటించారు. నిత్యం అందుతున్న ఆహార నాణ్యత, పాఠశాలలో అందుతున్న సౌకర్యాలు, హాస్టల్ వసతులపై అడిగి తెలుసుకున్నారు. ఎలాంటి సమస్యలు ఎదురైనా నిర్భయంగా అధికారుల దృష్టికి తీసుకురావాలని సూచించారు. మెనూ ప్రకారం నిర్ణీత సమయానికి వేడివేడిగా, నాణ్యమైన భోజనాన్ని వడ్డించాలని వంటశాల, డైనింగ్ హాల్, తాగునీటి ప్రదేశాలను ఎప్పటికప్పుడు శుభ్రంగా ఉంచుకోవాలని ఆహార తయారీలో తాజా కూరగాయలు, నాణ్యమైన దినుసులు మాత్రమే ఉపయోగించాలని అన్నారు. విద్యార్థులు పౌష్టికాహారం తీసుకుంటూ శారీరక, మానసిక దృఢత్వాన్ని పెంపొందించుకోవాలని, ప్రభుత్వం కల్పిస్తున్న సదుపాయాలను సద్వినియోగం చేసుకొని ఉన్నత లక్ష్యాలను సాధించాలని కలెక్టర్ ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జ్ జిల్లా సంక్షేమ శాఖ అధికారి శిరీష, ప్రిన్సిపాల్ జయశ్రీ,ఉపాధ్యాయులు,సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# అర్ధరాత్రి పోలీసు బలగాలతో పెద్ది సుదర్శన్ రెడ్డి విగ్రహం తొలగింపు బాధాకరం

- తెలంగాణ రాష్ట్ర ఉద్యమ సమితి రాష్ట్ర కార్యదర్శి అమ్మ అశోక్



**ప్రజావాణి శాయంపేట** ఉమ్మడి వరంగల్ జిల్లా తెలంగాణ ఉద్యమ రథసారథి, దివంగత నేత పెద్ది సుదర్శన్ రెడ్డి విగ్రహాన్ని అర్ధరాత్రి పోలీసు బలగాలతో అధికారులు తొలగించడం అత్యంత బాధాకరమైన విషయం అని తెలంగాణ రాష్ట్ర ఉద్యమ సమితి రాష్ట్ర కార్యదర్శి అమ్మ అశోక్ ఆగ్రహం వ్యక్తం చేశారు. నర్సంపేటలో ప్రభుత్వ మెడికల్ కాలేజీని తీసుకురావడంలో పెద్ది సుదర్శన్ రెడ్డి పాత్రను ప్రజలు ఎప్పటికీ మరచిపోలేరని అన్నారు. అలాంటి ఉద్యమ నాయకుడి విగ్రహాన్ని మెడికల్ కాలేజీ ఎదురుగా ఉన్న ప్రైవేట్ స్థలంలో ఏర్పాటు చేస్తే, దానిని అర్ధరాత్రి తొలగించాల్సిన పరిస్థితి ఎందుకు వచ్చిందని ప్రశ్నించారు. ప్రైవేట్ స్థలంలో ఏర్పాటు చేసిన విగ్రహాన్ని తొలగించే అధికారం ఎవరికుంది? ఏ కారణాలతో విగ్రహాన్ని తొలగించారు? దీనిపై అధికారులు, ప్రజాప్రతినిధులు ప్రజలకు స్పష్టమైన సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. దివంగత పెద్ది సుదర్శన్ రెడ్డి విగ్రహాన్ని తొలగించడం ఆయనను అభిమానించే వేలాది మంది ప్రజల మనోభావాలను దెబ్బతీయడమేనని అన్నారు. తెలంగాణ ఉద్యమంలో ఆయన చేసిన సేవలను,నర్సంపేట అభివృద్ధికి ఆయన చేసిన కృషిని ప్రజలు ఎన్నటికీ మరిచిపోరని పేర్కొన్నారు ఈ చర్యను తెలంగాణ రాష్ట్ర ఉద్యమ సమితి తీవ్రంగా ఖండిస్తోందని, ప్రజాస్వామ్య పద్ధతిలో దీనిపై పోరాటం చేస్తామని అమ్మ అశోక్ తెలిపారు. బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, పెద్ది సుదర్శన్ రెడ్డి అభిమానులు పెద్ద ఎత్తున నర్సంపేటకు చేరుకుని, విగ్రహాన్ని తిరిగి అదే ప్రదేశంలో లేదా సముచితమైన ప్రదేశంలో పునఃప్రతిష్ఠించే వరకు శాంతియుతంగా, ప్రజాస్వామ్య పద్ధతిలో ఆందోళన చేపట్టాలని తెలంగాణ రాష్ట్ర ఉద్యమ సమితి తరఫున పిలుపునిస్తున్నామని తెలిపారు.

# వాహనాల తనిఖీలో మోటర్ల కేబుల్ దొంగల పట్టివేత



**చిలుకూరు ఆగస్టు 18(ప్రజావాణి):** చిలుకూరు మండల కేంద్రంలో పోలీస్ సిబ్బంది మంగళవారం వాహనాల తనిఖీ చేస్తుండగా అటుగా వచ్చిన ఆటోను ఆపి తనిఖీ చేయగా అనుమానస్పదంగా కనిపించడం తో ఆటోలో ప్రయాణిస్తున్న ముగ్గురు దండగల సురేష్, చింతల గోపమ్మ, సంపంగి గోపి లను విచారణ చేయగా 20 మోటార్ల కేబుల్ దొంగతనం చేసినట్లు నేరాన్ని ఒప్పుకున్నారని వారిపై కేసు నమోదు చేసి ఆటో సీజ్ చేసి రిమాండ్ కు తరలించినట్లు ఎస్ ఐ బండి మోహన్ బాబు విలేకరులకు ఓ ప్రకటలో తెలిపారు.

# 8వ తరగతి విద్యార్థి సృష్టిసాయి వినూత్న ఆవిష్కరణ వైఫైతో జాతీయ జెండా ఎగరవేసిన బాల మేధావి

- గొప్ప శాస్త్రవేత్తగా ఎదిగి దేశానికి సేవ చేయాలనేదే నా లక్ష్యంఅని
- విద్యార్థి సృష్టి సాయిని అభినందించిన మాజీ స్పీకర్ ఎమ్మెల్సీ మధుసూదనాచారి





**జమ్మికుంట ఆగస్టు 18 ప్రజావాణి**చిన్న వయస్సులోనే గొప్ప ఆలోచనతో అందరి ప్రశంసలు అందుకుంటున్నాడు జమ్మికుంట పట్టణంలోని కాకతీయ విద్యాలయంలో 8వ తరగతి చదువుతున్న విద్యార్థి కాటిపెల్లి సృష్టి సాయి. సాధారణంగా తాడుతో జాతీయ జెండాను ఎగరవేయడం ఆనవాయితీ కాగా సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించి వైఫై ద్వారా జెండాను ఎగరవేసే విధానాన్ని రూపొందించాడుచిన్న వయసులోనే సాంకేతికతపై ఆసక్తిని పెంచుకుని తన ఆలోచనను ఆచరణలో పెట్టడం విశేషంగా నిలిచిందివైఫై సిగ్నల్ ఆధారంగా పనిచేసే పరికరాన్ని రూపొందించి దాని ద్వారా జెండా ఎగరవేత వ్యవస్థను నియంత్రించేలా విద్యార్థి ప్రయోగం చేశాడు. మొబైల్ లేదా ఇతర నియంత్రణ పరికరం నుంచి వైఫై ద్వారా సంకేతం పంపగానే మోటార్ పనిచేసి జాతీయ జెండా పైకి ఎగిరేలా వ్యవస్థను రూపొందించినట్లు సృష్టి సాయి తెలిపారువిద్యార్థి సృష్టి సాయిని అభినందించిన మాజీ స్పీకర్ ఎమ్మెల్సీ మధుసూదనాచారిసృష్టి సాయి చిన్నతనంలోనే వినూత్న ఆలోచనలతో ఆవిష్కరణలు చేస్తున్న విషయాన్ని స్థానికుల ద్వారా తెలుసుకున్న మాజీ స్పీకర్ ఎమ్మెల్సీ మధుసూదనాచారి సోమవారం రాత్రి జమ్మికుంట లోని సృష్టి సాయి ఇంటికి వెళ్లి సృష్టి సాయి వినూత్న ఆవిష్కరణలను క్షేత్రస్థాయిలో పరిశీలించారుఈ సందర్భంగా ఎమ్మెల్సీ మధుసూదనాచారి మాట్లాడుతూజమ్మికుంట పట్టణానికి చెందిన కాటిపెల్లి రాజు తనకు గత కొన్ని ఏళ్లుగా సుపరిచితుడని, రాజు కుమారుడు సృష్టిసాయి చిన్న వయస్సులోనే సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించి వైఫైతో జాతీయ జెండా ఎగరవేయడం గర్వించదగిన విషయమని అన్నారుసృష్టి సాయి వంటి విద్యార్థులు ఇతరులకు ఆదర్శంగా నిలుస్తారని చిన్న ఆలోచనలే పెద్ద ఆవిష్కరణలకు నాంది పలుకుతాయని, శాస్త్రవేత్తల వినూత్న ఆలోచనా విధానాన్ని ఆదర్శంగా తీసుకుని ముందుకు సాగే విద్యార్థులే దేశ భవిష్యత్తుకు బలమైన పునాదులుగా నిలుస్తారని అన్నారు. విద్యార్థుల్లో ఉన్న సృజనాత్మకతకు సరైన ప్రోత్సాహం లభిస్తే భవిష్యత్తులో మరెన్నో గొప్ప ఆవిష్కరణలు వెలుగులోకి వచ్చే అవకాశం ఉంటుందన్నారువిద్యార్థి సృష్టిసాయి ప్రతిభను కొనియాడుతూ భవిష్యత్తులో మరిన్ని వినూత్న ఆవిష్కరణలు చేసి ఉన్నత స్థాయికి చేరుకోవాలని ఆకాంక్షించారు సృష్టి సాయి వినూత్న ఆవిష్కరణలకు తన వంతు ఆర్థిక సహకారం అందిస్తానని హామీ ఇచ్చారుఈ సందర్భంగా వినూత్న ఆవిష్కరణలు చేస్తున్న సృష్టి సాయి మాట్లాడుతూ శాస్త్రవేత్తలు కొత్త ఆవిష్కరణలు చేయడానికి సమస్యలను గుర్తించి వాటికి పరిష్కారాలు వెతుకుతారు. నేను కూడా రైతులకు సమాజానికి, దేశానికి ఉపయోగపడే ఆలోచనలు చేయాలని కోరుకుంటున్నాను ప్రయోగాలు చేయడం అంటే నాకు చాలా ఇష్టం. అందుకోసమే నేను ఏఐని నేర్చుకున్నాను ముఖ్యంగా కోడింగ్ పై పూర్తిస్థాయి అవగాహన పెంచుకొని వినూత్న ఆవిష్కరణలకు శ్రీకారం చుట్టాను నా తల్లిదండ్రులు కుటుంబ సభ్యులుఏఐ నిర్వాహకులు గంప నాగేశ్వరరావు, ఉదయ్ కుమార్ అంజిరెడ్డి, కిరణ్ సహకారంతో భవిష్యత్తులో గొప్ప శాస్త్రవేత్తగా ఎదిగి దేశానికి సేవ చేయాలనేదే నా లక్ష్యంఅని తెలిపాడు.

# వేసవి రాకముందే నీటి ఎద్దడా?

- గార్లలో తాగునీటి కష్టాలు తీర్చాలి
- మాజీ వైస్ ఎంపీపీ కట్టేబోయిన శ్రీనివాస్



**మహబూబాబాద్ జిల్లా బ్యూరో ప్రతినిధి, ఆగష్టు 18(ప్రజా వాణి )** గార్ల గ్రామ పంచాయతీ పరిధిలో ఏళ్ల తరబడి పట్టిపీడిస్తున్న మంచినీటి ఎద్దడి సమస్యకు అధికారులు, ప్రజాప్రతినిధులు శాశ్వత పరిష్కార మార్గం చూపాలని గార్ల మండల మాజీ వైస్ ఎంపీపీ కట్టేబోయిన శ్రీనివాస్ డిమాండ్ చేశారు. సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో స్థానిక ఫిల్టర్ బెడ్‌ను నాయకులు మంగళవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, గార్ల గ్రామంలో గత రెండు రోజులుగా నల్లాల ద్వారా తాగునీరు రాకపోవడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. వేసవి రాకముందే నీటి ఎద్దడి ప్రారంభం కావడం అధికారుల అలసత్వానికి నిదర్శనమన్నారు. కొన్ని సాంకేతిక, నిర్వహణ లోపాల వల్ల తరచూ మంచినీటి సరఫరా నిలిచిపోతోందని, ప్రతిసారీ తాత్కాలిక మరమ్మతులు చేసి చేతులు దులుపుకోవడం సరైంది కాదన్నారు. ఫిల్టర్ బెడ్ వద్ద నిలిచిపోయిన నీటి శుద్ధి ప్రక్రియను వెంటనే పునరుద్ధరించి, గ్రామానికి నిరంతరం తాగునీరు అందేలా ప్రత్యామ్నాయ, శాశ్వత ఏర్పాట్లు చేయాలని కోరారు. సమస్య తీవ్రతను దృష్టిలో ఉంచుకొని సంబంధిత అధికారులు తక్షణమే స్పందించి తాగునీటి సరఫరాను పునరుద్ధరించాలని, లేనిపక్షంలో ప్రజలను సమీకరించి సిపిఐ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి జంపాల వెంకన్న,భూక్యా హరినాయక్,ధరావత్ వీరన్న, మాజీ ఉపసర్పంచ్ లావుడ్య భీముడు,మాగం లోకేష్ తదితరులు పాల్గొన్నారు.

# భువనగిరిలో సర్దార్ పాపన్న గౌడ్ జయంతి వేడుకలు...

- హాజరైన పాపన్న గౌడ్ ఉత్సవ అధ్యక్షులు పంజాల జైహింద్ గౌడ్.
- పాల్గొన్న రాష్ట్ర ప్రభుత్వ బీసీ సంక్షేమ సలహాదారు వి.హనుమంతరావు.





**ఆగస్టు 18 యాదాద్రి భువనగిరి జిల్లా మన ప్రజావాణి జిల్లా ప్రతినిధి** సర్దార్ సర్వాయి పాపన్న 376వ జయంతి సందర్భంగా భువనగిరి ఖిల్లా వద్ద గల విగ్రహానికి నివాళులు అర్పించారు. కార్య క్రమానికి రాష్ట్ర ప్రభుత్వ బీసీ సంక్షేమ సలహాదారు వి. హనుమంతరావు , సర్వాయి పాపన్న ఉత్సవ అధ్యక్షులు పంజాల జైహింద్ గౌడ్ , మున్సిపల్ చైర్మన్ తంగళ్ల పల్లి శ్రీవాణి , ఎమ్మార్వో జగన్ , పిట్టల బాలరాజ్ , రాష్ట్ర గౌడ సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా విచ్చేసిన ముఖ్య అతిథులు పాపన్న గౌడ్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా బీసీ సంక్షేమ ప్రభుత్వ సలహాదారు వి. హనుమంతరావు మాట్లాడుతూ సర్దార్ సర్వాయి పాపన్న బీసీ లకు మాత్రమే కాదు , తెలంగాణ ప్రజలందరి ఆత్మ గౌరవానికి ప్రతీక. స్వాతంత్ర్యానికి ముందే రాజ్యం ఏలిన గొప్ప యోధుడు. ఆయన ఆశ యాలను ప్రతి ఒక్కరం కొనసాగించాలన్నారు. పాపన్న గౌడ్ ఉత్సవ అధ్యక్షులు పంజాల జైహింద్ గౌడ్ మాట్లాడుతూ సర్దార్ సర్వాయి పాపన్న కేవలం ఒక యోధుడు మాత్రమే కాదు. ఆయన బీసీ , గిరిజన , బడుగు బలహీన వర్గాల ఆత్మగౌరవానికి చిహ్నం. మొఘలులను ఎదిరించి స్వయం పాలన సాధించిన మొట్టమొదటి తెలుగు వీరుడు. ఆయన త్యాగం , ధైర్యం నేటి యువతకు స్ఫూర్తి దాయకం. పాపన్న కలలు కన్న సమాజ స్థాపనకు మనమందరం కృషి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు , కార్య కర్తలు , కౌన్సిలర్లు , గౌడ సంఘం సభ్యులు , వివిధ సంఘాల ప్రతినిధులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# 11వ వసంతంలోకి వేములవాడ మహాలక్ష్మి దంత వైద్యశాల... వారం రోజుల పాటు ఉచిత ఓపి...!

- డాక్టర్ కోయినేని రాజేందర్ ఆధ్వర్యంలో హైదరాబాద్ స్థాయి అత్యాధునిక దంత వైద్యం ఇప్పుడు వేములవాడలో






**//వేములవాడ నియోజకవర్గం// ఆగస్టు - 18 (ప్రజావాణి)**వేములవాడ పట్టణంలోని ప్రముఖ మహాలక్ష్మి దంత వైద్యశాల పది సంవత్సరాల సుదీర్ఘ సేవా ప్రస్థానాన్ని విజయవంతంగా పూర్తి చేసుకుని 11వ వసంతంలోకి అడుగుపెట్టింది. ఈ శుభ సందర్భాన్ని పురస్కరించుకుని వైద్యశాల అధినేత డాక్టర్ కోయినేని రాజేందర్ ప్రజలకు ఉచిత వైద్య సేవలు ప్రకటించారు. ఆగస్టు 17 నుంచి 22 వరకు వారం రోజుల పాటు ఉచిత ఓపి దంత వైద్య సేవలు అందించనున్నట్లు తెలిపారు. గత దశాబ్ద కాలంగా తమ వైద్యశాల అభివృద్ధిలో భాగస్వాములై, నమ్మకంతో ఆదరించిన పట్టణ ప్రముఖులకు, ప్రజాప్రతినిధులకు మరియు వేములవాడ పరిసర ప్రాంత ప్రజలందరికీ ఆయన ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. “ప్రజలకు మరింత మెరుగైన సేవలందించాలనే ఉద్దేశంతోనే ఈ ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహిస్తున్నాం. రాబోయే రోజుల్లోనూ ఇదే సహకారం అందించాలని కోరుతున్నాను” అని డాక్టర్ రాజేందర్ అన్నారు. ప్రారంభమైన అతి తక్కువ సమయంలోనే హైదరాబాద్‌లో లభించే అత్యాధునిక సాంకేతికతతో కూడిన దంత వైద్య సేవలను సామాన్యులకు అందుబాటులోకి తీసుకురావడం ఈ వైద్యశాల ప్రత్యేకత. వేములవాడతో పాటు చుట్టుపక్కల గ్రామాల ప్రజలకు నాణ్యమైన వైద్యం అందిస్తూ అందరి నమ్మకాన్ని సొంతం చేసుకుంది. 11వ వసంతంలోకి అడుగుపెట్టిన ఈ శుభ సందర్భంగా డాక్టర్ రాజేందర్‌తో పాటు హాస్పిటల్ సిబ్బందికి పలువురు ప్రముఖులు, స్థానికులు శుభాకాంక్షలు తెలియజేశారు.

# అంగన్వాడీ కేంద్రానికి ఫ్యాన్ అందజేత, పాఠశాలకు ఆర్థిక సహాయం



**రాయికల్, ఆగస్టు 18(ప్రజావాణి):** రాయికల్ మండలంలోని ఒడ్డెర కాలనీ అంగన్వాడీ కేంద్రానికి ఫ్యాన్ సౌకర్యం లేదని తెలుసుకున్న గ్రామానికి చెందిన వార్డు సభ్యురాలు సూర మాధురి-మురళి దంపతులు స్వచ్ఛందంగా ఫ్యాన్ అందజేశారు. చిన్నారుల ఇబ్బందులను గమనించి వారు ఫ్యాన్ కొని ఇవ్వడంతో అంగన్వాడీ టీచర్లు, గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు. వారు చేసిన సేవకు గుర్తుగా చిన్న సన్మాన కార్యక్రమాన్ని నిర్వహించి శాలువాతో ఘనంగా సత్కరించారు. అదేవిధంగా ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల అభివృద్ధి కొరకు రోజా-గణేష్ దంపతులు 10 వేల రూపాయల ఆర్థిక సహాయం చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ బోదాసు చంద్రశేఖర్ మాట్లాడుతూ సమాజంలో ఇలాంటి సహాయ సహకారాలు ఆదర్శంగా నిలుస్తాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ బోదాసు రాజేష్, పంచాయతీ కార్యదర్శి అమీర్,అంగన్వాడీ టీచర్ బియ్యని సుజాత, ప్రధానోపాధ్యాయులు మోహన్ రెడ్డి, ఉపాధ్యాయులు నవ్యశ్రీ స్కూల్ చైర్మన్ నర్సమ్మ, వార్డు సభ్యులు వెంకటి, లక్ష్మీనారాయణ, వెంకమ్మ, ఆయా తదితరులు పాల్గొన్నారు.

# ప్రత్యామ్నాయ పంటల సాగుపై రైతులకు అవగాహన కల్పించాలి...

- సంబంధిత అధికారు లను ఆదేశించిన జిల్లా కలెక్టర్.



**ఆగస్టు 18 యాదాద్రి భువనగిరి జిల్లా మన ప్రజావాణి జిల్లా ప్రతినిధి**ఎల్‌నినో ప్రభావం నేపథ్యంలో జిల్లాలో సాగునీటి లభ్యతను దృష్టిలో ఉంచుకుని తక్కువ నీటి అవసరం గల ప్రత్యామ్నాయ పంట లను సాగు చేసేలా రైతులకు అవగాహన కల్పించాలని జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి అధికారులను ఆదేశించారు. మంగళ వారం రోజు మినీ మీటింగ్ హాల్‌లో జిల్లా ఇరిగేషన్ అడ్వైజరీ బోర్డు సమావేశాన్ని ఇరిగేషన్ , వ్యవసాయ , భూగర్భ జలాలు , ఇతర సంబంధిత శాఖల అధికారులతో కలిసి జిల్లా కలెక్టర్ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఎల్‌నినో ప్రభావం కారణంగా జిల్లా లోని చెరువుల్లో నీటి నిల్వలు గణనీయంగా తగ్గాయని , ప్రస్తుతం చెరువులలో సుమారు 80 శాతం మేర నీటి కొరత ఉన్న నేపథ్యంలో రైతులు అధిక నీటి అవసరం ఉన్న పంటలపై ఆధార పడ కుండా ప్రత్యామ్నాయ పంటల సాగువైపు మొగ్గు చూపేలా చర్యలు తీసు కోవాలని సూచించారు. మండలాల వారీగా చెరువుల్లోని నీటి నిల్వలు , భూగర్భ జలాల లభ్యత పై సమగ్ర వివరాలను సేకరించి , వాటి ఆధారంగా రైతులకు పంటల ఎంపికపై సూచనలు అందించాలని అన్నారు. తక్కువ నీటితో సాగు చేయగల పంటల పై రైతులకు విస్తృతంగా అవగాహన కల్పించడం తో పాటు , గ్రామాల వారీగా నీటి లభ్యతను వివరించి , పరిస్థితులకు అనుగుణంగా పంటల ప్రణాళిక రూపొందించు కునేలా వ్యవసాయ శాఖ అధికారులు చూడాలని అన్నారు.ఈ సమావేశంలో ఇరిగేషన్ ఎస్ఈ రవీందర్ , వ్యవసాయ , భూగర్భ జలాలు , ఇరి గేషన్ శాఖలకు చెందిన సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# రాంనగర్‌లో ప్రజల నీటి దాహం తీర్చిన ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు





**హసన్‌పర్తి, 66వ డివిజన్:** హసన్‌పర్తి రాంనగర్‌లో గత కొన్ని రోజులుగా నీటి సరఫరా నిలిచిపోవడంతో కాలనీవాసులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. ఈ విషయాన్ని కాంగ్రెస్ పార్టీ డివిజన్ అధ్యక్షులు గొర్రె కిరణ్ కుమార్ దృష్టికి తీసుకెళ్లగా, ఆయన వెంటనే సమస్యను వర్ధన్నపేట ఎమ్మెల్యే కే.ఆర్. నాగరాజు దృష్టికి తీసుకెళ్లారు.ప్రజల నీటి సమస్యపై ఎమ్మెల్యే కే.ఆర్. నాగరాజు తక్షణమే స్పందించి, పాత మోటార్ స్థానంలో కొత్త మోటార్‌ను ఏర్పాటు చేయడంతో పాటు అవసరమైన సదుపాయాలను కల్పించి నీటి సరఫరా పునరుద్ధరించేలా చర్యలు చేపట్టారు.దీంతో రాంనగర్ కాలనీవాసులకు నీటి కష్టాలు తొలగి, తిరిగి నీటి సరఫరా అందుబాటులోకి వచ్చింది. ప్రజల సమస్యను వెంటనే పరిష్కరించిన ఎమ్మెల్యే కే.ఆర్. నాగరాజుకు, అలాగే సమస్యను ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లిన కాంగ్రెస్ పార్టీ డివిజన్ అధ్యక్షులు గొర్రె కిరణ్ కుమార్‌కు రాంనగర్ కాలనీవాసులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు

# మేడారంలో నార్కోటిక్స్ డాగ్ తో సడెన్ చెక్స్

- కిరాణా షాపుల్లో నార్లాపూర్ ఎస్.ఐ కమాలకర్ తనిఖీలు.
- గంజాయిపై ఉక్కుపాదం - మేడారంలో షాపుల తనిఖీలు.



**ములుగు జిల్లా ప్రతినిధి (ప్రజావాణి):-**ఎస్ఎస్ తాడ్వాయి మండలం,మేడారం నార్లాపూర్ ఎస్.ఐ మంగళవారం మేడారం ప్రాంతంలోని సందేహాస్పద కిరాణా షాపుల్లో తనిఖీలు నిర్వహించారు.ఈ తనిఖీల్లో నార్కోటిక్స్ డాగ్ సహాయంతో షాపులను క్షుణ్ణంగా పరిశీలించారు. గంజాయి, ఇతర మత్తు పదార్థాల అక్రమ నిల్వలు, అమ్మకాలపై ప్రత్యేక నిఘా ఉంచారు. యువతను మత్తుకు బానిసలుగా చేస్తున్న వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. షాపు యజమానులకు నిబంధనలు పాటించాలని,అనుమానాస్పద వ్యక్తుల సమాచారం వెంటనే పోలీసులకు అందించాలని సూచించారు.భవిష్యత్తులోనూ ఇలాంటి తనిఖీలు కొనసాగుతాయని ఎస్.ఐ తెలిపారు.

# విద్యుత్ వైర్ తెగి షార్ట్ సర్క్యూట్

- రూ.3 లక్షల ఆస్తి నష్టం





**జైపూర్, ఆగస్టు 18, ప్రజావాణి:** విద్యుత్ వైర్లు తెగిపడి షార్ట్ సర్క్యూట్ సంభవించడంతో ఇళ్లలోని గృహోపకరణాలు కాలిపోయి రూ.3 లక్షలకు పైగా ఆస్తి నష్టం వాటిల్లిన సంఘటన ఇందారంలో చోటుచేసుకుంది. గ్రామస్థులు తెలిపిన వివరాల ప్రకారం.. గ్రామంలోని మొదటి వార్డు పరిధిలో మంగళవారం 11 కేవీ విద్యుత్ వైరు తెగి పక్కనే ఉన్న సర్వీస్ వైర్‌పై పడింది. దీంతో ఒక్కసారిగా గృహాల్లోకి అధిక సామర్థ్యంతో విద్యుత్ ప్రవహించి షార్ట్ సర్క్యూట్ ఏర్పడింది.ఈ ప్రమాదంలో సుమారు 10 మీటర్ల మేర వైర్లు కాలిపోవడంతో పాటు ఇళ్లలోని టీవీలు, ఫ్రిజ్‌లు, ఇతర విలువైన గృహోపకరణాలు, సామాగ్రి దెబ్బతిన్నాయి. దీంతో బాధిత కుటుంబాలకు దాదాపు రూ.3 లక్షలకు పైగా నష్టం వాటిల్లింది.విషయం తెలుసుకున్న గ్రామ సర్పంచ్ ఫయాజ్, వార్డు సభ్యులు ముక్త సంతోష్ కుమార్, నదీం, నాయకులు జైనొద్దీన్, నల్లి శ్రీకాంత్ తదితరులు సంఘటనా స్థలాన్ని పరిశీలించారు. అనంతరం విద్యుత్ శాఖ ఉన్నతాధికారులతో మాట్లాడి తెగిపడిన లైన్లను వెంటనే పునరుద్ధరించాలని, భవిష్యత్తులో ఇలాంటి ప్రమాదాలు జరగకుండా శాశ్వత చర్యలు చేపట్టాలని కోరారు. అలాగే అధికారులు బాధితుల నష్టాన్ని అంచనా వేసి, ప్రభుత్వ పరంగా తగిన సహాయం అందించాలని విజ్ఞప్తి చేశారు.

# సామాన్య ప్రజల ఆత్మగౌరవం కోసం పోరాడిన సర్వాయి సర్దార్ పాపన్న

- కె.అనిల్ కుమార్ జిల్లా రెవెన్యూ అదనపు కలెక్టర్
- ఘనంగా సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 376వ జయంతి వేడుకలు





**మహబూబాబాద్ జిల్లా బ్యూరో ప్రతినిధి, ఆగష్టు 18(ప్రజా వాణి**)మహబూబాబాద్ జిల్లా సమీకృత కలెక్టర్ కార్యాలయంలోని ప్రధాన సమావేశ మందిరంలో మంగళవారం సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 376వ జయంతి సందర్భంగా జిల్లా వెనుకబడిన తరగతుల శాఖ ఆధ్వర్యంలో జిల్లా రెవెన్యు అదనపు కలెక్టర్ కె. అనిల్ కుమార్ సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ చిత్రపటానికి పూలమాలలు సమర్పించి,ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ,సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ సామాజిక, ఆర్థిక అసమానతలకు వ్యతిరేకంగా నిలిచి, సామాన్య ప్రజల ఆత్మగౌరవం కోసం పోరాడారని పేర్కొన్నారు.వెనుకబడిన, అణగారిన వర్గాలకు సమాజంలో సమాన గౌరవం,హక్కులు కల్పించాలనే పాపన్న గౌడ్ ఆలోచనలు నేటికీ స్ఫూర్తిదాయకమన్నారు. సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ చరిత్ర కేవలం ఒక వ్యక్తి జీవిత చరిత్ర మాత్రమే కాదని,సామాజిక న్యాయం, ఆత్మగౌరవం, సమానత్వం కోసం సాగిన పోరాటానికి ప్రతీక అని తెలిపారు.అనంతరం కుల సంఘాల ప్రతినిధులు, సభ్యులు, అధికారులు అందరూ పాల్గొని, పాపన్న గౌడ్ చిత్రపటానికి పూలమాలలు వేసి, ఘనంగా నివాళులు సమర్పించారు.ఈ కార్యక్రమంలో డిఆర్ఓ నాగావాణి, బి.సి వెల్ఫేర్ అధికారి సాయి శ్రీజ,ఎక్సైజ్ అధికారి కరంచంద్, కలెక్టరేట్ పరిపాలన అధికారి పవన్ కుమార్, గౌడ సంఘాల నాయకులు, ఐడిఓసి సిబ్బంది, జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# పెట్టుబడి పెట్టే ముందు ఆలోచించండి.. రైతన్నా.. అప్పుల ఊబిలోకి వెళ్లొద్దు!

- మార్కెట్ డిమాండ్.. నీటి లభ్యత.. నేల స్వభావం తెలుసుకున్నాకే పంట ఎంపిక.
- ఒక్కరి మాట విని భా రీ పెట్టుబడి పెట్టొద్దు.. అధికారుల సలహాతోనే ముందడుగు.
- పంట మార్పిడితో నష్టభయాన్ని తగ్గించుకోవాలి.. 'మిషన్ వైవిధ్యం'పై రైతులకు అవగాహన.





**కేసముద్రం ఆగస్టు 18, ప్రజావాణి.**రైతన్నా.. అధిక ఆదాయం వస్తుందని ఆశపడి, పూర్తి అవగాహన లేకుండా భారీ పెట్టుబడి పెట్టి చివరకు అప్పుల పాలుకావద్దు. పంట వేసే ముందు ఒక్కసారి ఆలోచించు.. మార్కెట్ పరిస్థితులను తెలుసుకో.. నీటి లభ్యతను పరిశీలించు.. నేల స్వభావాన్ని తెలుసుకో.. సంబంధిత శాఖల అధికారుల సలహా తీసుకో.. ఆ తర్వాతే నిర్ణయం తీసుకో అని ఉద్యాన, వ్యవసాయ శాఖల అధికారులు రైతులకు సూచించారు.రైతు కష్టపడి సంపాదించిన ప్రతి రూపాయి విలువైనదేనని, వ్యవసాయంలో పెట్టుబడి నిర్ణయం తొందరపాటుతో తీసుకోకూడదని అధికారులు స్పష్టం చేశారు. అధిక ఆదాయం వస్తుందనే ప్రచారాన్ని మాత్రమే నమ్మి ఒకేసారి పెద్ద మొత్తంలో పెట్టుబడి పెట్టడం కంటే, తమ భూమికి, నీటి వనరులకు, మార్కెట్‌కు సరిపోయే పంటను ఎంపిక చేసుకోవడం ముఖ్యమని తెలిపారు.

**పంట మార్పిడే.. నష్టానికి రక్షణ కవచం!**

ఎల్‌నినో ప్రభావం, వర్షాభావ పరిస్థితులు, మార్కెట్‌లో ధరల హెచ్చుతగ్గులను దృష్టిలో ఉంచుకుని రైతులు ఒకే పంటపై పూర్తిగా ఆధారపడకుండా పంట వైవిధ్యాన్ని పెంచుకోవాలని అధికారులు సూచించారు.జిల్లాలో వరి, పత్తి, మొక్కజొన్న, మిరప వంటి పంటలను విస్తారంగా సాగు చేస్తున్న నేపథ్యంలో కూరగాయలు, ఆయిల్‌పామ్, మల్బరీ, పండ్ల తోటలు, మునగ, పూలు, ఉల్లి తదితర మార్కెట్ డిమాండ్ ఉన్న పంటలను పరిస్థితులకు అనుగుణంగా ఎంపిక చేసుకునేలా 'మిషన్ వైవిధ్యం' ద్వారా గ్రామస్థాయిలో అవగాహన కల్పిస్తున్నారు.

**ఆదాయం కోసం పరుగులు కాదు.. ముందుచూపుతో సాగు!**

ఆయిల్‌పామ్, మల్బరీ, కూరగాయలు, బొప్పాయి, జామ, నిమ్మ, పూల సాగు వంటి పంటల్లో ఆదాయ అవకాశాలు ఉన్నప్పటికీ ప్రతి పంట ప్రతి రైతుకు అనుకూలం కాదని అధికారులు చెబుతున్నారు.పక్క రైతుకు లాభం వచ్చింది కదా అని అదే పంటను మన భూమిలో కూడా వేయాలనుకోవద్దు. ముందుగా నేల, నీరు, వాతావరణం, మార్కెట్, పెట్టుబడి, నిర్వహణ ఖర్చులను తెలుసుకోవాలి. శాఖల అధికారులను సంప్రదించి నిర్ణయం తీసుకోవాలి అని సూచించారు.

**అప్పు చేసి సాగు చేయడం కాదు.. ప్రణాళికతో పెట్టుబడి!**

రైతులు తమ ఆర్థిక స్థోమతకు మించి అప్పులు చేసి సాగులో పెట్టుబడి పెట్టకుండా, అందుబాటులో ఉన్న ప్రభుత్వ ప్రోత్సాహకాలు, సబ్సిడీలు, సాంకేతిక సహాయాన్ని ముందుగా తెలుసుకోవాలని అధికారులు సూచించారు.ప్రభుత్వం ఉద్యాన, మల్బరీ పంటల సాగుకు అందిస్తున్న సహాయాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని, పథకాలు ఏవి? అర్హత ఏమిటి? పెట్టుబడి ఎంత? మార్కెట్ ఎలా ఉంటుంది? పంటకు నిర్వహణ ఖర్చు ఎంత? వంటి అంశాలను పూర్తిగా తెలుసుకున్న తర్వాతే సాగు చేపట్టాలని తెలిపారు.

**ఆయిల్‌పామ్ సాగులోనూ జాగ్రత్తలు అవసరం.**

కోరమాండల్ సంస్థ సౌజన్యంతో నిర్వహించిన శిక్షణలో ఆయిల్ పామ్ సాగులో విజయవంతమైన రైతులు తమ అనుభవాలను పంచుకున్నారు. డ్రిప్ ద్వారా ఎరువుల వినియోగం, బోరాన్, మెగ్నీషియం వంటి సూక్ష్మపోషకాల వినియోగం, ముదురు తోటల్లో కోకో, వక్క, జాజికాయ, మిరియాలు వంటి అంతర పంటల సాగుపై అవగాహన కల్పించారు.అయితే ఆయిల్‌పామ్ వంటి దీర్ఘకాలిక పంటలను చేపట్టే ముందు భూమి అనుకూలత, నీటి లభ్యత, నిర్వహణ సామర్థ్యం, మార్కెటింగ్ అవకాశాలను తప్పనిసరిగా పరిశీలించాలని అధికారులు సూచించారు.

**రైతు నష్టపోతే.. కుటుంబమే నష్టపోతుంది!**

వ్యవసాయంలో తప్పు నిర్ణయం కేవలం ఒక సీజన్ నష్టంతో ఆగిపోదని, కుటుంబ ఆర్థిక పరిస్థితిపై ప్రభావం చూపే అవకాశం ఉందని అధికారులు పేర్కొన్నారు. అందుకే రైతుల శ్రేయస్సును దృష్టిలో ఉంచుకుని ముందు అవగాహన.. తర్వాత పెట్టుబడి.. ఆపై సాగు అనే విధానాన్ని పాటించాలని సూచించారు. రైతులు ఎవరైనా కొత్త పంట సాగు చేయాలనుకుంటే సంబంధిత ఉద్యాన, వ్యవసాయ, పట్టు పరిశ్రమ శాఖల అధికారులను సంప్రదించి సాంకేతిక సలహాలు తీసుకోవాలని కోరారు.రైతుకు అందుబాటులో ఉన్న ప్రభుత్వ పథకాలు, శిక్షణ, సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించుకోవడం ద్వారా పెట్టుబడి ప్రమాదాన్ని తగ్గించుకోవచ్చని తెలిపారు.

**రైతన్నా.. నీ కష్టం నీ కుటుంబానికి భరోసా కావాలి!**

రైతు చెమట చిందించి పెట్టిన పెట్టుబడి వృథా కాకుండా చూడటమే ప్రభుత్వ శాఖల లక్ష్యమని అధికారులు తెలిపారు. అధిక లాభాల ఆశ చూపే మాటలకంటే అధికారిక సమాచారం, శాస్త్రీయ సలహాలు,మార్కెట్ పరిస్థితులపై అవగాహనకు ప్రాధాన్యం ఇవ్వాలని రైతులకు విజ్ఞప్తి చేశారు."పంట వేసే ముందు ఆలోచిద్దాం..పెట్టుబడి పెట్టే ముందు లెక్కిద్దాం.. అధికారుల సలహా తీసుకుందాం..నష్టభయాన్ని తగ్గించు కుందాం.. రైతు కుటుంబాన్ని అప్పుల ఊబి నుంచి కాపాడుకుం దాం" అనే సందేశంతో 'మిషన్ వైవిధ్యం' కార్యక్రమాన్ని గ్రామ గ్రామాన విస్తరించాలని అధికారులు పిలుపునిచ్చారు.

# ఘనంగా సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 376 వ జయంతి వేడుకలు

- పాల్గొన్న మున్సిపల్ చైర్మన్ ములుగు ప్రశాంత్ కుమార్
- దేశిని కోటి గౌడ్ ఆధ్వర్యంలో
- మార్కెట్ కమిటీ చైర్మన్ పుల్లూరి స్వప్న సదానందం వైస్ చైర్మన్ ఎర్రం సతీష్ రెడ్డి దుబ్బ మల్లన్న చైర్మన్ రవీందర్





**జమ్మికుంట ఆగస్టు 18 (ప్రజావాణి)**జమ్మికుంట పట్టణంలో మడిపల్లి క్రాస్ రోడ్డు వద్ద దేశిని కోటి గౌడ్ ఆధ్వర్యంలో సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 376 వ జయంతి ఘనంగా నిర్వహించడం జరిగింది సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ విగ్రహానికి పూలమాలలు వేసి కేక్ కట్ చేయించి ఘనంగా నిర్వహించడం జరిగిందిఈ కార్యక్రమానికి పాల్గొన్న మున్సిపల్ చైర్మన్ ములుగు ప్రశాంత్ కుమార్ మార్కెట్ కమిటీ చైర్మన్ పుల్లూరి స్వప్న సదానందం వైస్ చైర్మన్ ఎర్రం సతీష్ రెడ్డి దుబ్బ మల్లన్న చైర్మన్ రవీందర్ ఆకుల రాజేందర్ కనుమల్ల గణపతి కార్మిక నాయకులు సామ్రాజ్యం కోలాగాని రాజు కౌన్సిలర్లు శ్రీపతి నరేష్ మాచర్ల రాజు గుర్రం కావ్య పరశురాం కుదాడి తిరుపతి బత్తుల లక్ష్మణ్ పాల్గొనడం జరిగిందిములుగురి ప్రశాంత్ కుమార్ దేశిని కోటి మరెల్లి మల్ల గౌడ్ మాట్లాడుతూ సర్దార్ సర్వాయి పాపన్న భూస్వాముల పెత్తందారుల అరాచకాలు చూడలేక వాళ్ళు వసూలు చేస్తున్న పన్నులతో ఇబ్బంది పడుతున్న ప్రజల కోసం తిరుగుబాటు చేసి మొఘల్ సామ్రాజ్య సైనికులను తరిమికొట్టి ఇక్కడే కాదు ఈ ప్రాంతం మొత్తం ఇలాగే ఉందని తెలుసుకొని 12 మంది మిత్రులను మొదలైన సైన్యం 12 వేల మందితో గెరిల్లా సైన్యాన్ని తయారుచేసి గోల్కొండ కిలపై యుద్ధం చేసి మొగల్ సామ్రాజ్య చక్రవర్తులను మట్టికరిపించి కొన్ని సంవత్సరాలు రాజుగా సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ పరిపాలించి భూస్వాములనుపెత్తందారుల మొఘల్ సామ్రాజ్యాన్ని అక్రమ పన్ను వసూలు లేకుండా ప్రజల స్వతంత్రంగా సమాన హక్కులు కల్పిస్తూ పరిపాలన సాగించాడు తన స్ఫూర్తితో ఈనాడు దేశం మొత్తం తనను ఆదర్శంగా తీసుకున్నారు మన రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ఆధ్వర్యంలో ఈరోజు హైదరాబాద్ నడి ఒడ్డులో ట్యాంక్ బండ్ వద్ద తన విగ్రహావిష్కరణ కూడా చేస్తున్నారు వారికి ప్రత్యేకమైన ధన్యవాదాలు తెలుపుతూ మనందరం కులమతాలకు అతీతంగా తన ఆశయ సాధన కోసం తన స్ఫూర్తితో ముందుకెళ్లాలని చెప్పారు ఈ కార్యక్రమంలో మార్కెట్ డైరెక్టర్స్ గడ్డం దీక్షిత్ రాజేశ్వరరావు గౌడ నాయకులు నాగపురి రాజు ప్రభాకర్ రాజు . నాయకులు పూదరి రేణుక శివ బొంగోని వీరన్న మరపల్లి బిక్షపతి శ్రీహరి పంజాల అజయ్ దేశిని శ్రీనివాస్ పున్నం శీను పాత ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు

## ఘనంగా సర్దార్ సర్వాయి పాపన్న 376వ జయంతి



**మంత్రి నియోజక వర్గ ప్రతినిధి, ఆగస్టు 18, ప్రజావాణి:** మంథని పట్టణంలో సర్దార్ సర్వాయి పాపన్న 376వ జయంతిని గీతా పారిశ్రామిక సహకార సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. రేణుక ఎల్లమ్మ దేవాలయం వద్ద ఉన్న పాపన్న విగ్రహానికి గౌడ సంఘం నాయకులు పూలమాలలు వేసి నివాళు లర్పించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ బహుజన రాజ్యం కోసం 376 ఏళ్ల క్రితమే పోరాడిన మహాయోధుడు సర్వాయి పాపన్న అని కొనియాడారు. ఆయన ఆశయాలను భావితరాలకు అందించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు.కార్యక్రమంలో గౌడ సంఘం అధ్యక్షుడు మాచిడి వీరశంకర్ గౌడ్, కౌన్సిలర్ మాచిడి రాజు గౌడ్, గౌరవ అధ్యక్షుడు మాచిడి రవితేజ గౌడ్‌తో పాటు పూదరి సమ్మయ్య గౌడ్, మాచిడి మోహన్ గౌడ్, మేడగోని రాజమౌళి గౌడ్, ఎగోలపు చిన్నశంకర్ గౌడ్, కమ్మగోని శంకర్ గౌడ్, మాచిడి సత్యనారాయణ గౌడ్, తాటి సమ్మయ్య గౌడ్, మాచిడి నరేష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# అంకోల్ తాండ ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు వాలీబాల్. చెస్ పంపిణీ.





**నస్రుల్లాబాద్ ఆగస్టు 18 (ప్రజావాణి)** నసురుల్లాబాద్ మండలంలోని అంకోల్ తండా ప్రభుత్వ గిరిజన ఉన్నత పాఠశాలలో మంగళవారము స్వచ్ఛతా పక్వాడా కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. మెరా యువ భారత్, సేవా సంఘ్ ఫ్రెండ్స్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో చేపట్టిన మై భారత్ వాలంటీర్లు ఉత్సాహంగా పాల్గొన్నారు. పాఠశాల ఆవరణలో పెరిగిన పిచ్చిమొక్కలను తొలగించి పరిసరాలను శుభ్రం చేశారు. దపాఠశాలలోని మరుగుదొడ్ల ను బ్లీచింగ్ పౌడర్, హార్పిక్ తో శుభ్రపరిచారు. అలాగే వాటర్ ట్యాంకులో కూడా బ్లీచింగ్ పౌడర్ వేసి పరిశుభ్రత చర్యలు చేపట్టారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్సీ ఎస్టీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ మెంబర్ సునీల్ రాథోడ్ మాట్లాడుతూ విద్యార్థులకు పరిశుభ్రతపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. పాఠశాల పరిసరాలను ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉంచుకోవాలని వాలంటీర్లు సూచించారు. స్వచ్ఛమైన వాతావరణంతోనే ఆరోగ్యకరమైన సమాజం సాధ్యమవుతుందని విద్యార్థులకు సూచించారు.. విద్యార్థులకు ఆట వస్తువులు వాలీబాల్, చెస్, స్కిప్పింగ్ లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు బాలరాజ్ ,అంకోల్ తండా నాయకు బాబు,పాఠశాల ఉపాధ్యాయులు సురేష్,శంరావ్ సేవా సంఘ్ ఫ్రెండ్స్ యూత్ సభ్యులు పాల్గొన్నారు.....

# ఉత్తమ సేవలకు తహసీల్దార్ భూపాల్, సీనియర్ అసిస్టెంట్ నరేష్‌కు ఘన సన్మానం



**మేడ్చల్ ఆగష్టు 18(ప్రజావాణి):-** స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల సందర్భంగా జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా ఉత్తమ తహసీల్దార్‌గా అవార్డు అందుకున్న మేడ్చల్ తహసీల్దార్ భూపాల్, ఉత్తమ సీనియర్ అసిస్టెంట్‌గా అవార్డు పొందిన నరేష్‌లను బీజేపీ మేడ్చల్ మున్సిపాలిటీ అధ్యక్షురాలు జల్లి శైలజ హరినాథ్, జిల్లా ఉపాధ్యక్షుడు జగన్ గౌడ్ ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజలకు అందిస్తున్న సేవలు, విధుల పట్ల చూపుతున్న అంకితభావం, సమర్థవంతమైన పనితీరును అభినందించారు. ప్రభుత్వ పరిపాలనలో అధికారులు, సిబ్బంది నిబద్ధతతో పనిచేస్తే ప్రజలకు మరింత మెరుగైన సేవలు అందుతాయని పేర్కొన్నారు. జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా ఉత్తమ సేవలకు అవార్డులు అందుకోవడం మేడ్చల్ ప్రాంతానికి గర్వకారణమని అన్నారు. భవిష్యత్తులోనూ ఇదే స్ఫూర్తితో ప్రజలకు మరింత మెరుగైన సేవలు అందించాలని ఆకాంక్షిస్తూ భూపాల్, నరేష్‌లకు అభినందనలు తెలిపారు. ఈ సన్మాన కార్యక్రమంలో బీజేపీ మేడ్చల్ మున్సిపాలిటీ అధ్యక్షురాలు జల్లి శైలజ హరినాథ్, బీజేపీ జిల్లా ఉపాధ్యక్షుడు జగన్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.ం

# ఘనంగా సర్వాయి పాపన్న జయంతి



**చెన్నారావుపేట ఆగస్టు 18 ప్రజావాణి** చెన్నారావుపేట మండలం పాపయ్యపేట గ్రామంలో మంగళవారం సర్వాయి పాపన్న జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. సర్పంచ్ బుర్ర సుదర్శన్ గౌడ్, గౌడ సంఘం అధ్యక్షుడు కత్తి స్వామి గౌడ్ల ఆధ్వర్యంలో పాపన్న విగ్రహానికి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. బహుజన రాజ్యాధికారం కోసం పోరాడిన ధీరుడు సర్వాయి పాపన్న అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో గౌడ సంఘ కార్యదర్శి రాజు, నాయకులు బండి రమేష్ గౌడ్, మేడి సుధాకర్ గౌడ్, బుడిగే నరేందర్ గౌడ్, సంతోష్, సాయిలు, యాకంబరం, దశరథం, బుచ్చిరాములు తదితరులు పాల్గొన్నారు.

# రెండో రోజుకు చేరిన మయూర ఇండియా కంపెనీ సమ్మె

- **చర్చలు జరిపి న్యాయమైన పరిష్కారం చూపాలి: బీఆర్‌టీయూ అధ్యక్షుడు శంభు ప్రభాకర్**



**మేడ్చల్ ఆగస్టు 18 (పీపుల్స్ డైరీ):-** మేడ్చల్ పరిధిలోని మయూర ఇండియా కంపెనీ ఎదుట ఉద్యోగులు చేపట్టిన సమ్మె రెండో రోజుకు చేరుకుంది. తమ న్యాయమైన డిమాండ్లను యాజమాన్యం వెంటనే పరిష్కరించాలని కార్మికులు డిమాండ్ చేశారు. ఉద్యోగులకు మద్దతుగా మేడ్చల్ జిల్లా బీఆర్‌టీయూ అధ్యక్షుడు శంభు ప్రభాకర్ సమ్మెలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఉద్యోగుల చార్టర్ ఆఫ్ డిమాండ్స్‌పై యాజమాన్యం తక్షణమే చర్చలు జరిపి న్యాయబద్ధమైన పరిష్కారం చూపాలని డిమాండ్ చేశారు. కార్మికులకు ఉద్యోగ భద్రత కల్పించడంతో పాటు కక్షసాధింపు చర్యలు, వేధింపులు నిలిపివేయాలని కోరారు. 2022లో కోత విధించిన టిడిపి ఇన్సెంటివ్‌లను వెంటనే చెల్లించాలని,కాంట్రాక్ట్ కార్మికులను క్రమబద్ధీకరించాలని ఉద్యోగులు డిమాండ్ చేశారు. తమ సమస్యలను పరిష్కరించే వరకు పోరాటాన్ని కొనసాగిస్తామని కార్మికులు స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో యూనియన్ జనరల్ సెక్రటరీ సంతోష్ కుమార్, వర్కింగ్ ప్రెసిడెంట్ రాజయ్యతో పాటు పలువురు ఉద్యోగులు పాల్గొన్నారు.

# పీఎం సురక్ష భీమా ద్వారా రూ.2 లక్షల సహాయం



**రాయికల్, ఆగస్టు 18(ప్రజావాణి):** కేవలం రూ.20 ప్రీమియంతో రూ.2 లక్షల భీమా సౌకర్యం కల్పించే ప్రధానమంత్రి సురక్ష భీమా యోజన పథకం ద్వారా బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేశారు. రాయికల్ పట్టణానికి చెందిన చొప్పదండి నర్సయ్య ప్రమాదంలో మృతి చెందారు. ఆయన పట్టణంలోని యూనియన్ బ్యాంకులో ఈ భీమా పథకాన్ని తీసుకున్నారు. దీంతో పథకం కింద మంజూరైన రూ.2 లక్షల భీమా మొత్తాన్ని మంగళవారం యూనియన్ బ్యాంకు శాఖ మేనేజర్ ఎస్.నరేష్ మృతుడి కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ సందర్భంగా బ్యాంక్ మేనేజర్ మాట్లాడుతూ తక్కువ ప్రీమియంతో అధిక భద్రత కల్పించే ఇలాంటి ప్రభుత్వ పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. రూ.20 లాంటి చిన్న మొత్తంతో కుటుంబానికి ఆర్థిక భరోసా లభిస్తుందని తెలిపారు.

# రాజీవ్ యువ వికాస్ పథకం ఎక్కడ? : బీఆర్ఎస్ యువ నాయకుడు నవీన్‌రెడ్డి

- **తంగళ్లపల్లిలో రాజీవ్‌గాంధీ విగ్రహానికి వినూత్న రీతిలో వినతిపత్రం**



**తంగళ్లపల్లి ప్రజావాణి ఆగస్టు 18** రాజీవ్‌గాంధీ జయంతిని పురస్కరించుకుని కాంగ్రెస్ ప్రభుత్వం రాజీవ్ యువ వికాస్ పథకాన్ని అమలు చేసిన తర్వాతే ఆయనకు నివాళులు అర్పించాలని, లేదంటే తెలంగాణ యువతకు క్షమాపణ చెప్పాలని బీఆర్ఎస్ యువ నాయకుడు నవీన్‌రెడ్డి డిమాండ్ చేశారు. మంగళవారం తంగళ్లపల్లి మండల కేంద్రంలోని మాజీ ప్రధాని రాజీవ్‌గాంధీ విగ్రహానికి బీఆర్ఎస్ యువ నాయకులు వినూత్న రీతిలో వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా నవీన్‌రెడ్డి మాట్లాడుతూ.. రాజీవ్ యువ వికాస్ పథకం కోసం సుమారు 16 లక్షల దరఖాస్తులు రాగా, వాటిలో సుమారు 10 లక్షల మంది అర్హులుగా ప్రభుత్వం గుర్తించినప్పటికీ ఇప్పటివరకు ఒక్కరికీ కూడా ఆర్థిక సహాయం అందించకపోవడం సిగ్గుచేటని విమర్శించారు. క్యాస్ట్, ఇన్‌కమ్, రెసిడెన్సీ తదితర ధ్రువపత్రాల జిరాక్స్‌ల కోసం దరఖాస్తుదారులే సుమారు రూ.50 కోట్ల వరకు ఖర్చు చేశారని, యువతపై ఆర్థిక భారం మోపారని ఆరోపించారు. 2025 మార్చిలో దరఖాస్తుల స్వీకరణ ప్రారంభించి నెల రోజుల పాటు దరఖాస్తులు తీసుకున్న ప్రభుత్వం.. ఎంపీడీవోలు, బ్యాంకు అధికారుల సమయాన్ని కూడా వృథా చేసిందని మండిపడ్డారు. 2026--27 బడ్జెట్‌లో రాజీవ్ యువ వికాస్ పథకానికి రూ.5,800 కోట్లు కేటాయించినట్లు ప్రకటించిన ప్రభుత్వం, ఇప్పటివరకు ఒక్క రూపాయి కూడా లబ్ధిదారులకు అందించలేదని ఆరోపించారు. ఎస్టీ యువత కోసం రూ.1,300 కోట్లు, ఎస్సీ యువత కోసం రూ.2,000 కోట్లు కేటాయించినప్పటికీ నిధులు విడుదల చేయకుండా వారిని మోసం చేస్తున్నారని విమర్శించారు. 'జెన్‌జీ యువతను కేంద్ర విద్యాశాఖ మంత్రిని చేస్తా' అని చెప్పిన ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి.. మాటలు చెప్పడం మానుకుని తెలంగాణ యువతకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని నవీన్‌రెడ్డి డిమాండ్ చేశారు. సద్భావన దినోత్సవం అంటే నిజాయితీకి ప్రతీక అని, ఆ రోజైనా ప్రభుత్వం నిజాయితీగా వ్యవహరించి రాజీవ్‌గాంధీ ఆశయాలకు అనుగుణంగా పనిచేయాలని సూచించారు. రాజీవ్ యువ వికాస్ పథకాన్ని అమలు చేయకుండా రాజీవ్‌గాంధీ విగ్రహాలకు నివాళులు అర్పిస్తే అది కాంగ్రెస్ పార్టీ నిస్సిగ్గుతనానికి నిదర్శనమని ఆయన వ్యాఖ్యానించారు. కాంగ్రెస్ నాయకులు, ప్రభుత్వ పెద్దలు ముందుగా యువ వికాస్ పథకాన్ని అమలు చేసి, అనంతరం రాజీవ్‌గాంధీకి నివాళులు అర్పించాలని డిమాండ్ చేశారు. రానున్న రోజుల్లో తెలంగాణ యువతకు కాంగ్రెస్ ప్రభుత్వం చేసిన అన్యాయాలను, ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన హామీలను ప్రజలకు వివరిస్తూ ప్రతి ఇంటికీ వెళ్లి యువతను చైతన్యపరుస్తామని బీఆర్ఎస్ యువ నాయకులు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు నేరెళ్ల అనిల్‌గౌడ్, ఎగుర్ల కనకరాజు, అంకారపు మహేందర్, నమిలికొండ అనిల్, గోడిసెల బాబు, మామిడాల విజయ్, మామిడాల ఉమాశంకర్, గుర్రం శ్రీకాంత్, రడం అనిల్ తదితరులు పాల్గొన్నారు.

# మేడ్చల్ రైల్వే స్టేషన్‌లో మరిన్ని రైళ్లకు హాల్ట్ కల్పించాలి

- **ఎంపీ ఈటల రాజేందర్‌కు జల్లి శైలజ హరినాథ్ ఆధ్వర్యంలో వినతిపత్రం**

**మేడ్చల్ ఆగస్టు 18 (ప్రజావాణి):–** మేడ్చల్ రైల్వే స్టేషన్‌లో ప్రయాణికుల సౌకర్యార్థం మరిన్ని ముఖ్యమైన రైళ్లకు హాల్ట్ కల్పించాలని కోరుతూ మేడ్చల్ మున్సిపాలిటీ బీజేపీ అధ్యక్షురాలు జల్లి శైలజ హరినాథ్ ఆధ్వర్యంలో మల్కాజిగిరి ఎంపీ ఈటల రాజేందర్‌కు, రైల్వే అధికారులకు వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ఎంపీ ఈటల రాజేందర్ మాట్లాడుతూ మేడ్చల్ పట్టణం వేగంగా అభివృద్ధి చెందుతున్న నేపథ్యంలో రైల్వే ప్రయాణికుల సంఖ్య కూడా పెరుగుతోందన్నారు. మేడ్చల్ మీదుగా అనేక రైళ్ల రాకపోకలు సాగిస్తున్నప్పటికీ, ముఖ్యమైన రైళ్లకు హాల్ట్ లేకపోవడంతో ప్రయాణికులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. ప్రజల అవసరాలను దృష్టిలో ఉంచుకుని మేడ్చల్ రైల్వే స్టేషన్‌లో మరిన్ని రైళ్లకు హాల్ట్‌లు కల్పించే అంశాన్ని రైల్వే ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి, అవసరమైన చర్యలు తీసుకునేందుకు కృషి చేస్తానని ఈటల రాజేందర్ హామీ ఇచ్చారు.

**వేలాది మంది ప్రయాణికులకు ప్రయోజనం**



జల్లి శైలజ హరినాథ్ మాట్లాడుతూ మేడ్చల్‌తో పాటు పరిసర ప్రాంతాల నుంచి ప్రతిరోజూ వందలాది మంది ఉద్యోగులు, విద్యార్థులు, వ్యాపారులు రైళ్లలో ప్రయాణిస్తున్నారని తెలిపారు. ముఖ్యమైన రైళ్లకు మేడ్చల్‌లో హాల్ట్ లేకపోవడంతో ప్రయాణికులు సికింద్రాబాద్, కాచిగూడ వంటి ప్రాంతాలకు వెళ్లాల్సి వస్తోందన్నారు. మేడ్చల్ స్టేషన్‌లో మరిన్ని రైళ్లను నిలిపితే వేలాది మంది ప్రయాణికులకు సమయం, రవాణా ఖర్చు ఆదా అవుతుందని పేర్కొన్నారు. పట్టణం విస్తరిస్తున్న నేపథ్యంలో భవిష్యత్ అవసరాలను దృష్టిలో ఉంచుకుని మేడ్చల్ రైల్వే స్టేషన్‌కు మరింత ప్రాధాన్యత కల్పించాలని రైల్వే శాఖను కోరారు.
ప్రజల దీర్ఘకాలిక రవాణా అవసరాలను పరిష్కరించేందుకు ఎంపీ ఈటల రాజేందర్ చొరవ తీసుకోవాలని నాయకులు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్ డివిజన్ ఇన్‌చార్జి పట్లోళ్ల విక్రమ్ రెడ్డి, జిల్లా బీజేపీ ప్రధాన కార్యదర్శి అమరం మోహన్ రెడ్డి, ఉపాధ్యక్షులు పాతూరి ప్రభాకర్ రెడ్డి, జగన్ గౌడ్, కోశాధికారి లవంగ శ్రీకాంత్, మాజీ సర్పంచ్ తాళ్లపల్లి మురళీ గుప్త, బీజేవైఎం అధ్యక్షులు రాగం అర్జున్, మేడ్చల్ మున్సిపాలిటీ బీజేపీ ప్రధాన కార్యదర్శులు కానుకంటి వంశీ విజయ్ వంజరి, జకట ప్రేమదాసు, ఉపాధ్యక్షులు మైసరి రాజు వంజరి, సర్వేశ్వర రెడ్డి, కార్యదర్శి విష్ణు గౌడ్, సీనియర్ నాయకులు ధాత్రిక లక్ష్మణ్ వంజరి, చెరువుకొమ్ము శ్రీనివాస్ గౌడ్, సత్యనారాయణ రెడ్డి, రాఘవ రెడ్డి, గోపు నాగరాజు, వంశీ రెడ్డి, పోతుల హరిబాబు రెడ్డి, మామిళ్ల నర్సింగ్, మహేష్ గౌలికర్, పురుషోత్తం, మహేందర్, మహిళా నాయకురాలు అనిత తదితరులు పాల్గొన్నారు.

# మొయినాబాద్‌లో ఘనంగా సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 376వ జయంతి

**మొయినాబాద్, ఆగస్టు 18:** మొయినాబాద్ మండల కేంద్రంలో సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 376వ జయంతి వేడుకలను మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాపన్న గౌడ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమానికి మొయినాబాద్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బొల్లిగిద సత్యనారాయణ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా చేవెళ్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ లేబర్ సెల్ (INTUC)ప్రధాన కార్యదర్శి భానూరి శివశంకర్ గౌడ్ మాట్లాడుతూ.. మొఘల్ సామ్రాజ్య ఆధిపత్యాన్ని, నిరంకుశ పాలనను ఎదిరించి సామాన్య ప్రజలను, బహుజన వర్గాలను ఏకం చేసి స్వయం పాలన కోసం పోరాడిన గొప్ప ప్రజాపోరాట యోధుడు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ అని అన్నారు. సామాన్య కుటుంబం నుంచి ఎదిగిన పాపన్న గౌడ్ మొఘల్ పాలకుల అణచివేతకు



వ్యతిరేకంగా పోరాటం సాగించి షాపూర్, తారకొండ తదితర ప్రాంతాల్లో తన సైనిక స్థావరాలను ఏర్పాటు చేసుకున్నారని తెలిపారు. మొఘల్ సైన్యాలను ఎదుర్కొంటూ వ్యూహాత్మకంగా పోరాడి ప్రజల్లో ఆత్మవిశ్వాసాన్ని నింపారని పేర్కొన్నారు. పాపన్న గౌడ్ కేవలం ఒక వర్గానికి పరిమితమైన నాయకుడు కాదని, అణగారిన,బడుగు, బలహీన వర్గాల ఆత్మగౌరవం కోసం పోరాడిన ప్రజా వీరుడని శివశంకర్ గౌడ్ అన్నారు. ఆయన ధైర్య సాహసాలు,పోరాట స్ఫూర్తి నేటి తరానికి ఆదర్శమని పేర్కొన్నారు. పాపన్న గౌడ్ ఆశయాలను కొనసాగిస్తూ సామాజిక న్యాయం, సమానత్వం కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో మొయినాబాద్ గౌడ సంఘాల నాయకులు, వివిధ రాజకీయ పార్టీల నాయకులు, కుల సంఘాల ప్రతినిధులు, ప్రజలు పాల్గొని జయంతి వేడుకలను విజయవంతం చేశారు.

# కోటగిరిలో సర్దార్ పాపన్న 376వ జయంతి.

- **గోల్కొండ కోటపై జెండా ఎగరేసిన గొప్ప వీరుడు పాపన్న గౌడ్.**
- **ఏ.గంగా ప్రసాద్ గౌడ్.**
- **ట్యాంక్ బండ్ పై కాంస్య విగ్రహావిష్కరణకు భారీగా తరలి వెళ్లిన గౌడ సంఘం నాయకులు.**

**కోటగిరి/ప్రజావాణి:–** గోల్కొండలోని జమీందారులు,జాగీర్దారులు,పెత్తందారులను తరిమికొట్టి గోల్కొండ కోటపై జెండా ఎగరేసిన గొప్ప వీరుడు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ అని గౌడ సంఘం మండల ప్రధాన కార్యదర్శి ఏ.గంగా ప్రసాద్ గౌడ్ గుర్తు చేశారు. మంగళవారం కోటగిరి మండల కేంద్రంలోని కల్లు సొసైటీ కార్యాలయంలో గీత పరిశ్రమ సహకారసంఘం ఆధ్వర్యంలో సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 376వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆ మహనీయుని చిత్రపటానికి సొసైటీ సభ్యులు,కోటగిరి,పో తంగల్ మండల గౌడ కులస్తులు పూలమాలలు వేసి నివాళు



లర్పించారు. అనంతరం స్వీట్స్ పంచిపెట్టారు. ఈ సందర్భంగా గౌడ సంఘం మండల ప్రధాన కార్యదర్శి ఏ.గంగా ప్రసాద్ గౌడ్ మాట్లాడుతూ. సర్దార్ పాపన్న గౌడ్ గౌడ కులస్తుల పుట్టినప్పటికీ సామాన్యుల కోసం,బడుగు బలహీన వర్గాల కోసం పోరాడిన తెలంగాణ వీరుడని కొనియాడారు. నేడు హైదరాబాద్లోని ట్యాంక్ బండ్ పై గౌడ కులస్తుల ముద్దుబిడ్డ సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ కాంస్య విగ్రహాన్ని తెలంగాణ ప్రభుత్వం ఆవిష్కరిస్తుందని తెలిపారు. ఇది గౌడ జాతికి దక్కిన గొప్ప గౌరవంగా భావిస్తున్నామ ని. ఈ



చారిత్రాత్మక కార్యక్రమంలో పాల్గొనేందుకు కోటగిరి, పోతంగల్ మండలాల గౌడ కులస్తులు హైదరాబాద్కు తరలి వెళ్తున్నామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కోటగిరి టిసి ఎస్ అధ్యక్షులు డి.శంకర్ గౌడ్,సెక్రటరీ ఎస్.సాయిబాబా గౌడ్,మాజీ అధ్యక్షులు టి.భూమా గౌడ్,ఏ.విట్టల్ గౌడ్, తెలంగాణ రాష్ట్ర గీత పని వాళ్ల సంఘం మండల అధ్యక్షు లు బి.వెంక గౌడ్,శ్రీధర్ గౌడ్,రాజా గౌడ్,కల్లుగీత కార్మికులు సాయికృష్ణ గౌడ్,నరేష్ గౌడ్,యాదగిరి గౌడ్,తదితరులు పాల్గొన్నారు.

# విగ్రహాలు తొలగించినా.. ప్రజల గుండెల్లోంచి పెద్ది అభిమానాన్ని తుడిచేయలేరు!

- అక్రమ అరెస్టులతో ఉద్యమాన్ని ఆపలేరు: బిఆర్ఎస్ కన్వీనర్ జక్కా అశోక్ అగ్రహం.
- రాత్రికి రాత్రే విగ్రహ ధ్వంసం కాంగ్రెస్ దిగజారుడు రాజకీయాలకు పరాకాష్ట.
- పెద్ది విగ్రహం అక్రమ తొలిగింపు పై బుధవారం మండల కేంద్రంలోని అన్ని షాపులు స్వచ్ఛందంగా బంద్ చేయాలని జక్కా అశోక్ పిలుపునిచ్చారు.





**చెన్నారావుపేట ఆగస్టు 18 ప్రజావాణి** నర్సంపేట మెడికల్ కాలేజ్ వద్ద ఏర్పాటుచేసిన దివంగత మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి విగ్రహాన్ని అర్ధరాత్రి దొంగల్ల తొలగించినంత మాత్రాన.. ఆ ప్రజానాయకుడిపై ప్రజల గుండెల్లో ఉన్న చెరగని అభిమానాన్ని ఎవరూ తుడిచేయలేరు అని చెన్నారావుపేట బిఆర్ఎస్ మండల ఎన్నికల కన్వీనర్ జక్కా అశోక్ స్పష్టం చేశారు. ఈ కనీస సత్యాన్ని స్థానిక ఎమ్మెల్యే కాంగ్రెస్ ప్రభుత్వం ఎందుకు గ్రహించలేక పోతున్నారని తీవ్ర స్థాయిలో మండిపడ్డారు. మంగళవారం చెన్నారావుపేట మండల కేంద్రంలో అక్రమ అరెస్టులపై తీవ్ర ఉద్రిక్తత వాతావరణం నెలకొంది. ఈ సందర్భంగా జక్కా అశోక్ మాట్లాడుతూ... అక్రమంగా విగ్రహాన్ని తొలగించడాన్నీ ప్రశ్నించిన తమతో పాటు బిఆర్ఎస్ సర్పంచ్ల పై నాయకుల పై మహిళలపై పోలీసులు అక్రమ కేసులు బనాయించి సంగెం పోలీస్ స్టేషన్ కి తరలించడాన్ని ఆయన తీవ్రంగా ఖండించారు. నర్సంపేటకు మెడికల్ కాలేజ్ తెచ్చిన ఘనత పెద్దిదేనని, ఆయన విగ్రహాన్ని చూస్తే ఎక్కడ ఆ పేరు ఆయనకే దక్కుతుతోందనన్న కడుపు మంటతో తన ఉనికి చెరిగిపోతుందనే భయంతో స్థానిక ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి కుట్రపూరితంగా అధికారులతో పెద్ది విగ్రహాన్ని గద్దెతో సహా ఆనవాళ్లు లేకుండా చేశారని ఆరోపించారు. ప్రత్యేక తెలంగాణ మలిదశ ఉద్యమంలో లాఠీ దెబ్బలు తిని చూపు కోల్పోయిన వెనకడుగు వేయకుండా పోరాడిన నేత విగ్రహాన్ని ఒక అభిమాని తన సొంత స్థలంలో పెడితే సహించలేకపోవడం నీతిమాలిన రాజకీయాలకు పరాకాష్ట అని విమర్శించారు. పెద్ది సుదర్శన్ రెడ్డి అంతక్రియలను ప్రభుత్వ లాంఛనాలతో నిర్వహించాం అని చెప్పుకుంటూ ప్రగడ్బలు పలుకుతున్న ఈ ప్రభుత్వం. గౌరవ వందనాలు పొందిన పెద్ది విగ్రహాన్ని ఎందుకు తొలగిస్తుంది అంటూ విరుచుకుపడ్డారు. చట్టం అందరికి సమానమని మర్చిపోయిన పోలీసులు, అధికార పార్టీకి తొత్తులుగా మారి నాయకులపై మహిళలపై అక్రమ కేసులు పెట్టడం దారుణం అన్నారు. ప్రభుత్వం వెంటనే స్పందించి సమగ్ర విచారణ చేసి పెద్ది విగ్రహాన్ని ధ్వంసం చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. పెద్ది విగ్రహ తొలిగింపు చర్యలపై బుధవారం మండల కేంద్రంలోని అన్ని షాపులు స్వచ్ఛందంగా బంద్ చేయాలని జక్కా అశోక్ పిలుపునిచ్చారు. పెద్ది సుదర్శన్ రెడ్డిని కేవలం మాజీ ఎమ్మెల్యే గానే కాకుండా ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం సాధించిన ఉద్యమ నేతగా గుర్తించి తొలగించిన విగ్రహాన్ని తక్షణమే యధావిధిగా పున: ప్రతిష్టించాలని,ఎన్ని అక్రమ కేసులు బనాయించిన భయపడే ప్రసక్తే లేదని పెద్ది విగ్రహాన్ని తిరిగి పెట్టేవరకు తమ పోరాటాన్ని ఆపేదే లేదని ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు.

# గార్లలో ఘనంగా సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జయంతి వేడుకలు



**మహబూబాబాద్ జిల్లా బ్యూరో ప్రతినిధి, ఆగస్టు 18(ప్రజా వాణి )** గౌడ జాతి ముద్దుబిడ్డ,బడుగుల బాటసారి,తెలంగాణ చక్రవర్తి శ్రీ సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 376వ జయంతి వేడుకలను మంగళవారం గార్లలో కల్లు గీత కార్మికులు స్థానిక నెహ్రూ విగ్రహ కూడలిలోని స్థానిక అమరవీరుల స్థూపం వద్ద ఘనంగా నిర్వహించారు. ఈసందర్బంగా కల్లు గీత కార్మికుల సంఘం అధ్యక్షులు తోడేటి శ్రీనివాస్ గౌడ్ ను సన్మానించారు. అనంతరం కల్లు గీత కార్మికుల సంఘం అధ్యక్షులు తోడేటి శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ,తెలంగాణ స్థానిక స్వపరిపాలనను ఏర్పాటు చేసి దక్కన్ రాజ్యంపై ఢిల్లీ పెత్తనాలను ధిక్కరించి గోల్కొండ ఖిల్లా పై స్వతంత్రబావుటా ఎగురవేసిన బహుజన విప్లవ వీరుడు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ అని కొనియాడారు. జనన, మరణాలు తెలియని వారు చాలామంది ఉంటారు కానీ సార్ధక నామం కలిగిన వారు అరుదుగా ఉంటారు, అలాంటి కోవకు చెందిన వారే సర్దార్ సర్వాయి పాపన్న అన్నారు. గౌడ పుట్టుక సాధారణమైన, ఆయన జీవించిన కాలం అసాధారణమైనది, వ్యక్తిగా కాకుండా బహుజన శక్తిగా ఎదిగిన దేశాలి,సర్వాయి పాపన్న గౌడ్ 16వ శతాబ్దం చివరి నుండి 17వ శతాబ్దంలో ప్రజాస్వామ్య సౌరభాలను వెదజల్లారన్నారు. ఈ కార్యక్రమంలో గాజుల కృష్ణ గౌడ్,తాళ్లపల్లి కృష్ణ గౌడ్, తోడేటి విజయ రాముడు గౌడ్,మంద రవి గౌడ్, కందునూరి శ్రీనివాస్ గౌడ్, కోలా కుమార్ గౌడ్, మోత్కూరి వెంకట్రాజ్యం గౌడ్,తోడేటి నాగరాజు గౌడ్, కత్తి వెంకన్న గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ ఆశయాలు కొనసాగించాలి: జవ్వాజి నర్సాగౌడ్



**రాయికల్, ఆగస్టు 18(ప్రజావాణి):** అణిచివేతకు వ్యతిరేకంగా పోరాడిన సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ ఆశయాల ను ప్రతి ఒక్కరూ కొనసాగించాలని గౌడ సంఘం అధ్యక్షులు జవ్వాజి నర్సాగౌడ్ పిలుపునిచ్చారు. మంగళవారం రాయికల్ మండలం ఇటిక్యాల గ్రామంలో గౌడ సంఘం ఆధ్వర్యంలో సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 376వ జయంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. గౌడ సంఘ సభ్యులు పాపన్న గౌడ్ చిత్రపటానికి పూలమాలలు వేసి, కొబ్బరికాయలు కొట్టి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా జవ్వాజి నర్సాగౌడ్ మాట్లాడుతూ 1649లో జన్మించిన పాపన్న గౌడ్ గోల్కొండ నవాబుల అక్రమ దోపిడీని ఎదిరించి బహుజన రాజ్య స్థాపనకు పునాదులు వేసిన యుగపురుషుడని కొనియాడారు. పేదలకు భూములు పంచి సామాజిక సమానత్వానికి బాటలు వేసిన మహోన్నత వ్యక్తి అని తెలిపారు. ఆయన త్యాగం, పోరాట పటిమ నేటి యువతకు స్ఫూర్తిదాయకమని, ఆయన ఆదర్శాలను ఆచరించాలని కోరారు. అనంతరం భక్తులకు స్వీట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ నీరటి శ్రీనివాస్, ఉపసర్పంచ్ నాగిరెడ్డి సాయిరెడ్డి, ఆత్మ చైర్మన్ కాటిపెల్లి గంగారెడ్డి,గ్రామ సేవా సమితి అధ్యక్షులు అనుపురం చిన్న లింబాద్రిగౌడ్,మండల గౌడ సంఘం అధ్యక్షులు ఉత్కం సాయిగౌడ్, నాయకులు మహిపతి రెడ్డి, కంటె విష్ణు,కొల్లూరి వేణు,కోడిపెల్లి స్వామిరెడ్డి,గౌడ సంఘం ఉపాధ్యక్షులు అనుపురం సత్తయ్యగౌడ్,కోశాధికారి నేరెళ్ల గంగాధర్,గౌడ సంఘం కార్యవర్గ సభ్యులు,సీనియర్ నాయకులు,యువకులు తదితరులు పాల్గొన్నారు.

# నేతాజీ ఆశయాలే నేటి విద్యార్థులకు స్ఫూర్తి

- యుఎస్ఎఫ్ఐ రాష్ట్ర ఉపాధ్యక్షులు మాళోత్ శాంతికుమార్






**మహబూబాబాద్ జిల్లా బ్యూరో ప్రతినిధి, ఆగస్టు 18(ప్రజా వాణి )** దేశ స్వాతంత్ర్య ఉద్యమంలో కీలక పాత్ర పోషించిన నేతాజీ సుభాష్ చంద్రబోస్ వర్ధంతిని పురస్కరించుకుని యుఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో గార్లలో ఘనంగా నివాళులర్పించారు. అనంతరం నేతాజీ సుభాష్ చంద్రబోస్ చిత్రపటానికి నాయకులు, కార్యకర్తలు పూలమాలలు వేసి ఆయన సేవలను స్మరించుకున్నారు. ఈ సందర్భంగా యుఎస్ఎఫ్ఐ రాష్ట్ర ఉపాధ్యక్షులు మాళోత్ శాంతికుమార్ మాట్లాడుతూ,నేతాజీ సుభాష్ చంద్రబోస్ భారత స్వాతంత్ర్య పోరాటంలో తనదైన ముద్ర వేసిన మహోన్నత నాయకుడని అన్నారు. దేశానికి సంపూర్ణ స్వాతంత్ర్యం సాధించాలనే లక్ష్యంతో ఆయన చూపిన ధైర్యం, పట్టుదల, త్యాగం భారత చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోయాయని పేర్కొన్నారు. దేశ స్వాతంత్ర్యం కోసం నేతాజీ చేసిన పోరాటం నేటి తరానికి ఎంతో స్ఫూర్తిదాయకమని అన్నారు. ముఖ్యంగా యువత, విద్యార్థులు నేతాజీ జీవితాన్ని, ఆయన పోరాట స్ఫూర్తిని అధ్యయనం చేయాల్సిన అవసరం ఉందన్నారు. దేశం కోసం తన జీవితాన్ని అంకితం చేసిన నేతాజీ ఆశయాలను ముందుకు తీసుకెళ్లాల్సిన బాధ్యత విద్యార్థులు, యువతపై ఉందని తెలిపారు. నేటి సమాజంలో విద్య, ఉపాధి, సామాజిక న్యాయం, సమాన అవకాశాలు వంటి అంశాలపై విద్యార్థులు అవగాహన పెంచుకోవాలని సూచించారు. సమాజంలో ఎక్కడైనా అన్యాయం, అసమానతలు చోటుచేసుకున్నప్పుడు వాటిపై ప్రజాస్వామ్య పద్ధతిలో ప్రశ్నించే ధైర్యాన్ని విద్యార్థులు అలవర్చుకోవాలని పిలుపునిచ్చారు. విద్యార్థుల హక్కుల పరిరక్షణ, ప్రభుత్వ విద్యా వ్యవస్థ బలోపేతం కోసం యుఎస్ఎఫ్ఐ నిరంతరం పోరాటాలు కొనసాగిస్తుందని ఆయన తెలిపారు. విద్య అందరికీ సమానంగా అందేలా ప్రభుత్వాలు చర్యలు తీసుకోవాలని, పేద, మధ్యతరగతి విద్యార్థులకు మెరుగైన విద్యా అవకాశాలు కల్పించాలని డిమాండ్ చేశారు. నేతాజీ సుభాష్ చంద్రబోస్ దేశభక్తి, క్రమశిక్షణ, ధైర్యం, త్యాగం వంటి విలువలను విద్యార్థులు తమ జీవితంలో ఆదర్శంగా తీసుకోవాలని అన్నారు. కేవలం జయంతి, వర్ధంతి కార్యక్రమాలకు పరిమితం కాకుండా ఆయన ఆశయాలను ఆచరణలో పెట్టడమే నిజమైన నివాళి అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో యుఎస్ఎఫ్ఐ జిల్లా నాయకులు పవన్,అశోక్, గార్ల మండల నాయకులు తిరుమలేష్,నాగేష్, కళ్యాణ్ వీరన్న,రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# విద్యుత్ అధికారుల నిర్లక్ష్యం.. ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలకు ఆటంకం



**మంథని నియోజకవర్గ ప్రతినిధి, ఆగస్టు 18, ప్రజావాణి:** మంథని మున్సిపాలిటీ పరిధిలో విద్యుత్ అధికారుల నిర్లక్ష్యం వల్ల ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పనులకు ఆటంకం ఏర్పడుతోంది. ఇళ్లు మంజూరైన లబ్ధిదారుల నిర్మాణ స్థలాల మీదుగా విద్యుత్ తీగలు ఉండటంతో పనులు ముందుకు సాగడం లేదని వారు వాపోతున్నారు. ఈ సమస్యపై ఏప్రిల్‌లోనే విద్యుత్ అధికారులకు లిఖితపూర్వకంగా ఫిర్యాదు చేసినా ఇప్పటివరకు స్తంభాలు, తీగలను తొలగించలేదని తెలిపారు. అడిగితే అధికారులు వివిధ కారణాలు చెబుతూ కాలయాపన చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇళ్ల పథకం లక్ష్యం అధికారుల అలసత్వంతో నీరుగారుతోందని పేర్కొన్నారు. ఉన్నతాధికారులు స్పందించి సమస్యను పరిష్కరించాలని లబ్ధిదారులు కోరుతున్నారు.

# కళామతల్లి ముద్దుబిడ్డలకు అరుదైన గౌరవం: కేసముద్రంలో చిందు యక్షగాన కుల సంఘం నూతన కార్యవర్గం ఎన్నిక!

- ముఖ్య అతిథిగా విచ్చేసిన పద్మశ్రీ గడ్డం సమ్మయ్య.
- సాంస్కృతిక వారసత్వాన్ని కాపాడుతామన్న నూతన కమిటీ.



**కేసముద్రం, ఆగస్టు 18, ప్రజావాణి.** తెలుగు నేల సాంస్కృతిక వైభవానికి, జానపద కళల జీవన శైలికి నిలువెత్తు రూపాలైన చిందు యక్షగాన కళాకారులకు కేసముద్రం వేదికగా అరుదైన గౌరవం దక్కింది. కేసముద్రం వ్యవసాయ మార్కెట్ ఆవరణలో అత్యంత ఉత్సాహభరితమైన, మంగళకరమైన వాతావరణంలో మహబూబాబాద్ చిందు యక్షగాన కుల సంఘం నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. తరతరాల కళా వారసత్వాన్ని గుండెల్లో మోస్తూ, సమాజానికి నీతిని బోధించే ఈ కళాకారుల ఐక్యతను చాటుతూ జరిగిన ఈ ఎన్నిక అందరిలోనూ ఎనలేని సంతోషాన్ని నింపింది. ఈ అద్భుత కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన పద్మశ్రీ అవార్డు గ్రహీత, చిందు యక్షగాన చక్రవర్తి గడ్డం సమ్మయ్య నూతన కమిటీకి తన ఆశీస్సులు అందజేశారు. ఆయనతో పాటు ప్రముఖ నాయకులు గడ్డం జలంధర్, రాసాల ప్రభాకర్ తదితరులు విచ్చేసి నూతన కార్యవర్గానికి శాలువాలు కప్పి, పుష్పగుచ్ఛాలతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, సమాజంలో చిందు యక్షగాన కళాకారుల పాత్ర ఎనలేనిదని, ఈ నూతన కమిటీ కళాకారుల సంక్షేమానికి సరికొత్త బాటలు వేస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. సగర్వంగా నూతన కార్యవర్గం:కళాకారుల సంక్షేమమే ధ్యేయంగా, సంఘ ప్రగతి కోసం అహర్నిశలూ శ్రమించేందుకు కింది ప్రజాదరణ పొందిన నాయకులు బాధ్యతలు స్వీకరించారు:కుల పెద్ద మనిషి: గడ్డం గోవర్ధన్, అధ్యక్షులు: గడ్డం యాకయ్య,సలహాదారులు: గడ్డం సమ్మయ్యసర్పంచ్: మేడిపల్లి భాస్కర్ (ఇంటికన్నె),ఉప సర్పంచ్: గడ్డం గోవర్ధన్, కార్యదర్శి: గడ్డం యాకయ్య,సంయుక్త కార్యదర్శి: గడ్డం క్రిష్ణ,కోశాధికారి: గడ్డం నరహరి,సభ్యులు: గడ్డం విష్ణు, గడ్డం వెంకన్నకుల జవాన్: గడ్డం ప్రవీణ్,తమ నూతన నాయకత్వంపై కళాకారులు పూర్తి నమ్మకాన్ని వ్యక్తం చేశారు. నూతనంగా ఎన్నికైన ప్రతినిధులు మాట్లాడుతూ.. పద్మశ్రీ గడ్డం సమ్మయ్య గారి స్ఫూర్తితో, పెద్దల మార్గదర్శకత్వంలో చిందు యక్షగాన కళాకారుల హక్కుల కోసం, వారి ఉపాధి అవకాశాల కోసం నిరంతరం శ్రమిస్తామని సగర్వంగా ప్రకటించారు. ఈ ఎన్నికతో కేసముద్రం పరిసర ప్రాంతాల్లోని కళాకారుల కుటుంబాల్లో సరికొత్త వెలుగులు నిండాయి.

# శ్రీ సత్య సాయి సదన్ ఆశ్రమానికి టెలివిజన్ వితరణ

- జడల భాస్కర రావు అమెరికాలో ఉన్న తన సహోదరుడు జడల రవికుమార్ రేఖ పుణ్య దంపతుల ఆర్థిక సహకారంతో
- సాయి సదన్ ఆశ్రమానికి 75 వేల రూపాయల విలువగల టెలివిజన్ ను వితరణ చేశారు







**జమ్మికుంట ఆగస్టు 18 (ప్రజావాణి)** జమ్మికుంట పట్టణములోని మారుతి నగర్ లో గల శ్రీ సత్య సాయి సదన్ ఆశ్రమానికి దివ్యాంగ విద్యార్థుల అభివృద్ధి క్రమంలో భాగంగాఎన్నో వస్తువులను వితరణ చేస్తూ,చేయిస్తూ వస్తున్న జడల భాస్కర రావు అమెరికాలో ఉన్న తన సహోదరుడు జడల రవికుమార్ రేఖ పుణ్య దంపతుల ఆర్థిక సహకారంతో సాయి సదన్ ఆశ్రమానికి 75 వేల రూపాయల విలువగల టెలివిజన్ ను వితరణ చేశారు దివ్యాంగ విద్యార్థుల మనోవికాసానికి వారి ఆనందానికివారి సంతోషానికి ఈ టెలివిజన్ ఎంతగానో ఉపయోగపడుతుందని జడల వారి సహకారం మరువలేనిదని ఎన్నో సహాయసహకారాలు అందిస్తూ వస్తున్నజడల వారి కుటుంబ సభ్యులందరికీ పేరు,పేరునా మా మానసిక దివ్యంగ విద్యార్థుల తల్లితండ్రుల సంఘం తరఫున,హృదయపూర్వక ధన్యవాదాలు తెలుపుతున్నామని ఆశ్రమ వ్యవస్థాపకులు సూత్రపు బుచ్చి రాములుతెలిపారుఈ సందర్భంగా ఆశ్రమ సిబ్బంది జల భాస్కర్ రావు ని సన్మానించినారుఆశ్రమంలో కొత్తగా నిర్మాణం అవుతున్న శ్రీ రామలింగేశ్వర ఆలయాన్ని పరిశీలించి పరమశివుని వద్ద నందీశ్వరుని వద్ద జడల భాస్కరరావు గారు పూజ నిర్వహించారు

# రైల్వే అభివృద్ధి పనులు వేగవంతం చేయాలి ఎంపీ ఈటల రాజేందర్

- మేడ్చల్, గౌడవెల్లి, గుండ్లపోచంపల్లి స్టేషన్లు, పనులను నాయకులతో కలిసి పరిశీలించిన ఎంపీ ఈటల రాజేందర్



**మేడ్చల్ ఆగస్టు 18 (ప్రజావాణి):-** మేడ్చల్ నియోజకవర్గ పరిధిలో రైల్వే మౌలిక వసతుల అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తోందని మల్కాజిగిరి ఎంపీ ఈటల రాజేందర్ అన్నారు. పెండింగ్‌లో ఉన్న రైల్వే స్టేషన్ల అభివృద్ధి, రైల్వే అండర్ బ్రిడ్జిలు (RUB) పనులను వేగవంతం చేసి ప్రజలకు త్వరితగతిన అందుబాటులోకి తీసుకురావాలని అధికారులను ఆదేశించారు. మంగళవారం మేడ్చల్, గౌడవెల్లి, గుండ్లపోచంపల్లి రైల్వే స్టేషన్లతో పాటు ఆయా ప్రాంతాల్లోని RUBలను ఈటల రాజేందర్ పరిశీలించారు. రైల్వే అధికారులతో కలిసి పనుల పురోగతిని సమీక్షించి, నిర్మాణ పనుల్లో జాప్యానికి గల కారణాలను అడిగి తెలుసుకున్నారు. మిగిలిన పనులను సమన్వయంతో త్వరగా పూర్తి చేయాలని సూచించారు. అమృత్ భారత్ స్టేషన్ పథకం ద్వారా దేశవ్యాప్తంగా రైల్వే స్టేషన్లను ఆధునికీకరిస్తూ ప్రయాణికులకు మెరుగైన సౌకర్యాలు కల్పించేందుకు కేంద్ర ప్రభుత్వం చర్యలు చేపడుతోందని ఈటల తెలిపారు. మేడ్చల్ ప్రాంతంలోనూ రైల్వే మౌలిక వసతులను మరింత బలోపేతం చేసేందుకు అవసరమైన చర్యలు తీసుకుంటామని చెప్పారు.
స్టేషన్లలో ప్రయాణికులకు అవసరమైన మౌలిక సదుపాయాలు, రహదారి అనుసంధానం, పార్కింగ్, ప్లాట్‌ఫారాలు, పరిశుభ్రత తదితర అంశాలపై ప్రత్యేక దృష్టి పెట్టాలని అధికారులకు సూచించారు. RUBల వద్ద రాకపోకలకు ఇబ్బందులు లేకుండా రహదారులు, డ్రైనేజీ వ్యవస్థలను మెరుగుపరచాలని ఆదేశించారు. మేడ్చల్, గౌడవెల్లి, గుండ్లపోచంపల్లి ప్రాంతాలు వేగంగా అభివృద్ధి చెందుతున్నందున అందుకు అనుగుణంగా రైల్వే రవాణా వ్యవస్థను కూడా అభివృద్ధి చేయాల్సిన అవసరం ఉందన్నారు. ట్రాఫిక్ సమస్యలను తగ్గిస్తూ ప్రజల రాకపోకలకు ఇబ్బందులు కలగకుండా రైల్వే శాఖతో సమన్వయం చేసుకుంటూ అభివృద్ధి పనులను పూర్తి చేస్తామని తెలిపారు. స్థానిక నాయకులు, ప్రజలు ఎంపీ దృష్టికి తీసుకువచ్చిన రైల్వే సమస్యలను కూడా ఈటల రాజేందర్ పరిశీలించారు. ప్రజల నుంచి వచ్చిన విజ్ఞప్తులను సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్ డివిజన్ ఇన్‌చార్జి పట్లోళ్ల విక్రమ్ రెడ్డి, మేడ్చల్ జిల్లా బీజేపీ ప్రధాన కార్యదర్శి అమరం మోహన్ రెడ్డి, ఉపాధ్యక్షులు పాతూరి ప్రభాకర్ రెడ్డి, జగన్ గౌడ్, కోశాధికారి లవంగ శ్రీకాంత్, మాజీ సర్పంచ్ తాళ్లపల్లి మురళీ గుప్త, బీజేవైఎం అధ్యక్షులు రాగం అర్జున్ తదితర బీజేపీ నాయకులు పాల్గొన్నారు.

# ఈసారి బ్రతకడానికే పంటలు వేసుకుందాం..

- కాలం కరుణిస్తే వేసంగి వరి సాగు బాగా చేసుకుందాం.
- సమీక్షకు హాజరుకాని సర్పంచులు ఎలాపనులడుగుతారు.
- ఎమ్మెల్యే డా.మురళీనాయక్







ప్రజావాణి,నెల్లికుదురు:ఎల్ నినో ప్రభావం మూలంగా ఈ సారి బ్రతకడానికే ఆరుతడి పంటలు వేసుకుందామని సర్పంచులు గ్రామాలలోని రైతులకు వివరించాలని ఎమ్మెల్యే డా.భూక్య మురళీ నాయక్ నాయక్ అన్నారు. మండల కేంద్రంలోని రైతు వేదికలో మంగళవారం సర్పంచులు,వివిధ శాఖల అధికారులతో ఎమ్మెల్యే సమీక్ష సమావేశం నిర్వహించారు. దీనికి ట్రైనీ డిప్యూటీ కలెక్టర్ నితీష్ హాజరయ్యారు. సమీక్షలో పలువురు సర్పంచులు తమ గ్రామాలలోని సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చారు. మునిగల వీడు సర్పంచి బొల్లికొండ చైతన్య నాగరాజు,శ్రీరామగిరి మాదరి ప్రశాంత్, బంజర బాలకృష్ణ, సౌల్ల తండా సుజాత వాసు,రాజుల కొత్తపల్లి కొండ జనార్ధన్ రెడ్డి,రామన్నగూడెం బండి శ్రీనివాస్, ఆలేరు నాయిని పద్మ సత్యపాల్ రెడ్డి తదితరులు త్రాగునీరు,విద్యుత్ సమస్యలపై ఎమ్మెల్యే దృష్టికి తీసుకు రాగా సమస్యలు వెంటనే పరిష్కరించాలని ఎమ్మెల్యే అధికారులకు సూచించారు. ఎస్సారెస్పీ కాలువల పూడికలు,చెట్లు తొలగించడానికి మండలానికి రూ.55 లక్షల కేటాయించినట్లు తెలిపారు. ఇందిరమ్మ ఇండ్లు వేగంగా పూర్తి చేయాలని, నిర్మించుకోని వారి ఇండ్లను వేరే లబ్ధిదారులకు కేటాయించాలని సర్పంచులకు సూచించారు. రెండు నెలల అనంతరం నీటి కష్టాలు తీవ్రంగా ఉంటాయని హెచ్చరిస్తున్న దృష్ట్యా తాగునీటి కోసం ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేసుకోవాలని సూచించారు.

**ఫోన్ లిఫ్ట్ చేయకుంటే సహించేది లేదు..**

సర్పంచుల ఫోన్లు విద్యుత్ శాఖ తో పాటు ఇతర అధికారులు వెంటనే లిఫ్ట్ చేసి సమస్య తెలుసుకొని పరిష్కరించడానికి కృషి చేయాలని లేని పక్షంలో సహించేది లేదని సస్పెండ్ చేయాల్సి వస్తుందని ఎమ్మెల్యే అధికారులను హెచ్చరించారు. సర్పంచులు ప్రజలచే ఎన్నుకోబడిన గ్రామ ప్రథమ పౌరులని వారికి ప్రత్యేకమైన విలువ ఇవ్వాలని సూచించారు. అంతకముందు సమీక్ష సమావేశానికి హాజరుకాని సర్పంచుల పట్ల ఎమ్మెల్యే అసహనం వ్యక్తం చేశారు. మండలంలో 31 సర్పంచ్లకు 11 మంది గైర్హాజరయ్యారని సమీక్ష సమావేశాలకు,జనరల్ బాడీ మీటింగ్ లకు హాజరు కాని సర్పంచ్లకు పనులు అడిగే అర్హత లేదని కటువుగా చెప్పారు. సమావేశాలకు ఆలస్యం చేయకుండా సమయపాలన పాటించాలని సూచించారు.

**సమస్యలపై వినతి పత్రం అందజేసిన సర్పంచులు**

మండలంలోని వివిధ గ్రామాల సర్పంచులు తమ సమస్యలపై ఎమ్మెల్యేకు వినతి పత్రం అందజేశారు. సర్పంచులు చేసిన అభివృద్ధి పనులకు బిల్లులు డ్రాలో ఉపసర్పంచ్ లు సంతకాలు చేయకుండా ఇబ్బందులకు గురి చేస్తున్నారని , ఎంపీడీవోలతో సమన్వయపరచి బిల్లులు ఇప్పించాలని, గ్రామాలలోని పంచాయతీ కార్యదర్శులు,జిపి సిబ్బంది కి సమన్వయ లోపం తో శానిటేషన్ తదితర పనులు వెనుకబడుతున్నాయని. విద్యుత్ సమస్యలు పరిష్కరించాలని వినతిలో పేర్కొన్నారు. కార్యక్రమంలో స్థానిక సర్పంచి పులి వెంకన్న,స్పెషలాఫీసర్ మరియన్న,ఎంపీడీవో సింగారపు కుమార్, వివిధ గ్రామాల సర్పంచులు, పంచాయతీ కార్యదర్శులు,పలు శాఖల అధికారులు పాల్గొన్నారు.

# పూడూర్--కిష్టాపూర్ వార్డులో డిప్యూటీ కమిషనర్ క్షేత్రస్థాయి పర్యటన

- రోడ్లు, వీధి దీపాలు, పార్కులు, శ్మశానవాటిక తదితర ప్రాంతాల పరిశీలన



మేడ్చల్ ఆగస్టు 18:-(ప్రజావాణి):- పూడూర్--కిష్టాపూర్ వార్డు పరిధిలో మున్సిపల్ డిప్యూటీ కమిషనర్ సుధాంష్ మంగళవారం ఉదయం క్షేత్రస్థాయి పర్యటన నిర్వహించారు. టీచర్స్ కాలనీ, రాఘవేంద్ర కాలనీ, బ్రాడ్వే కాలనీ, హైటెక్ స్కూల్ రోడ్, అత్వెల్లి గ్రామం, శాంతా బయోటెక్ రోడ్ ప్రాంతాల్లో పర్యటించి స్థానిక పరిస్థితులను ప్రత్యక్షంగా పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయా ప్రాంతాల్లోని రోడ్లు, వీధి దీపాలు, పార్కులు, శ్మశానవాటిక, కమ్యూనిటీ హాల్, ఓపెన్ జిమ్ తదితర మౌలిక వసతుల పరిస్థితిని పరిశీలించారు. అభివృద్ధి అవసరాలు, ప్రజలకు ఎదురవుతున్న సమస్యలను గుర్తించారు.స్థానిక ప్రజలతో నేరుగా మాట్లాడిన డిప్యూటీ కమిషనర్ వారి సమస్యలు, అవసరాలు, సూచనలను అడిగి తెలుసుకున్నారు. ప్రజలు తెలియజేసిన సమస్యలను నమోదు చేసి, తక్షణ శ్రద్ధ అవసరమైన అంశాలకు ప్రాధాన్యత ఇవ్వాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.వార్డులో మౌలిక వసతుల అభివృద్ధికి అవసరమైన చర్యలను చేపట్టేందుకు క్షేత్రస్థాయి పరిస్థితుల ఆధారంగా తదుపరి చర్యలు తీసుకోనున్నట్లు అధికారులు తెలిపారు. ప్రజలకు మెరుగైన మౌలిక సదుపాయాలు అందించడమే లక్ష్యంగా సమస్యలను దశలవారీగా పరిష్కరించేందుకు చర్యలు కొనసాగుతాయని పేర్కొన్నారు.

# జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన సామాజిక కార్యకర్తలు



బాన్సువాడ: బాన్సువాడ ప్రభుత్వ ఏరియా ఆసుపత్రి సీనియర్ అకౌంట్స్ ఆఫీసర్ లక్ష్మణ్ సార్ జన్మదినం సందర్భంగా సామాజిక కార్యకర్తలు ఆయనకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా సామాజిక ఆశయ సాధన సేవా సంఘం వ్యవస్థాపక రాష్ట్ర అధ్యక్షులు ఎస్. గంగారం, ఆల్ ఇండియా అంబేద్కర్ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు బంగారు మైసయ్య ఆయన కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలుసుకుని శాలువాతో సన్మానించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆల్ ఇండియా అంబేద్కర్ సంఘం డివిజన్ ఉపాధ్యక్షులు మన్నే చిన్న సాయిలు, ఆసుపత్రి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# విద్యాసంస్థలల్లో చదువుకునే విద్యార్థులు యాంటీ ర్యాగింగ్ కు దూరంగా ఉండాలి

- యాంటీ ర్యాగింగ్ పాల్పడే విద్యార్థినీ విద్యార్థులు శిక్షార్హులు..
- డిగ్రీ కళాశాల ఇన్చార్జి ప్రిన్సిపాల్ హావిలా







భద్రాచలం/మన ప్రజావాణి (18 ఆగస్టు 26): కళాశాలలో గాని, ఇతర విద్యాసంస్థలలో చదువుకునే విద్యార్థిని విద్యార్థులు చదువుపై దృష్టి సారించాలే కానీ, యాంటీ ర్యాగింగ్ వంటి పనుల వలన ఇతర విద్యార్థిని విద్యార్థుల చదువుకు ఆటంకం కలిగి వారి జీవితాన్ని పాడు చేసినట్లు అవుతుందని భద్రాచలం డిగ్రీ కళాశాల ఇన్చార్జి ప్రిన్సిపాల్ హావీలా విద్యార్థినీ విద్యార్థులకు సూచించారు. మంగళవారం రోజు భద్రాచలం ప్రభుత్వ డిగ్రీ కళాశాల స్వయం ప్రతిపత్తిలో యాంటీ ర్యాగింగ్ వారోత్సవాల సందర్భంగా యాంటీ ర్యాగింగ్ పై విద్యార్థినీ విద్యార్థులకు నిర్వహించిన అవగాహన సదస్సులో ఆమె పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కళాశాలలో యాంటీ ర్యాగింగ్ కమిటీ ఉందని ఎవరైనా విద్యార్థులు ర్యాగింగ్ కు గురి అయినట్లయితే వచ్చి కంప్లైంట్ ఇవ్వొచ్చని, యాంటీ ర్యాగింగ్ సెల్ వారు విద్యార్థులకు కౌన్సిలింగ్ నిర్వహిస్తారని అన్నారు. సీనియర్ విద్యార్థులు కళాశాలకు వచ్చే జూనియర్ విద్యార్థుల పట్ల ప్రేమానురాగాలు మమతాను బంధాలతో మమేకమై కలిసి చదువుకోవాలని అన్నారు. సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ స్వప్న మాట్లాడుతూ విద్యార్థులు చదువులకే ఎక్కువ ప్రాధాన్యం ఇవ్వాలని, ఇతరులను ర్యాగింగ్ చేయొద్దని, అనవసరమైన విషయాలను జోక్యం చేసుకొని పోలీస్ స్టేషన్ వరకు పరిస్థితులను తెచ్చుకోవద్దని ఉద్భోదించారు. విద్యార్థినిలు ప్రతి విషయానికి భయపడద్దని కళాశాలలో ఉమెన్ ఎంపవర్మెంట్ సెల్ ఇచ్చేటువంటి సూచనలను తీసుకోవాలని ఆమె అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్సై రాంబాబు, డాక్టర్ రాగ సుమ, డాక్టర్ నాగ సమీరా, సుధాకర్, రమేష్, పూర్ణిమ, అధ్యాపక అధ్యాపకేతర సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

# కోటగిరిలో సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 376వ జయంతి వేడుకలు.

- ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో మహనీయుని చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు.



కోటగిరి:-నిజామాబాద్ జిల్లా బాన్సువాడ నియోజకవర్గం కోటగిరి మండల కేంద్రంలో ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో తెలంగాణ పోరాట యోధుడు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 376వ జయంతి వేడుకలను మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మార్పీఎస్ కార్యకర్తలు పాపన్న గౌడ్ చిత్ర పటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.తెలంగాణ స్వీయ పాలన కోసం పాపన్న గౌడ్ చేసిన త్యాగాలను ఈ సందర్భంగా వారు గుర్తు చేసుకున్నారు.ఈ కార్యక్రమంలో బాన్సువాడ నియోజకవర్గ ఎమ్మార్పీఎస్ ఇంచార్జ్ సోంపూర్ పోచిరాం మాదిగ,కోటగిరి మండల ఎమ్మార్పీఎస్ ఇంచార్జ్లు,కార్యకర్తలు లాలయ్య, శ్రీను,సుధాకర్,విజయ్,శంకర్,కిరణ్,పొశెట్టి,కన్నం సాయిలు, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 376 వ జయంతి వేడుకలు

- వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే :



ఇబ్రహీంపట్నం నియోజకవర్గం ఆగస్టు 18 (ప్రజావాణి న్యూస్) : ఇబ్రహీంపట్నం పట్టణ కేంద్రం లో సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జయంతి సందర్భంగా రంగారెడ్డి జిల్లా గీత కార్మిక సంఘం నాయకుడు తాళ్ల శ్రీశైలం గౌడ్ పాండాల నిరంజన్ గౌడ్ ఆధ్వర్యంలో సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి హాజరయి కట్టపైన ఉన్న సర్దార్ సర్వాయి పాపన్న విగ్రహానికి పూలమాలవేసి నివాళు లర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ తన జనం కోసం మొఘల్ చక్రవర్తులను సైతం ఎదురించిన యోధుడు సర్దార్ సర్వాయి పాపన్నగౌడ్ అని ఆయన స్ఫూర్తితో ముందుకు సాగాలని పోరాట యోధుడి ధైర్యసాహసాలు త్యాగాలను గుర్తుచేసుకున్నారు పాపన్న పోరాటం చరిత్ర మరువదన్నారు తెలంగాణ గడ్డ నుంచి మొఘల్ పాలకులపై పోరాడిన పాపన్న గౌడ్ ధీరత్వం ఎప్పటికీ నిలిచిపోయేలా కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తోందని చెప్పిన ఎమ్మెల్యే ఇందులో భాగంగానే సర్వాయి పాపన్న గౌడ్ విగ్రహాన్ని ట్యాంక్‌బండ్‌పై ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. కులవృత్తుల పరిరక్షించుకోవాల్సిన అవసరం ఉందన్న మల్‌రెడ్డి రంగా రెడ్డి తాటిచెట్లను నరికే వారిపాలిట మరో పాపన్న గౌడ్‌గా మారాలని పిలుపునిచ్చారు. ఇందుకు తన సహకారం ఉంటుందని స్పష్టం చేశారు. ప్రజానేత ధర్మభిక్షం విగ్రహాన్ని ఇబ్రహీంపట్నం చెరువు కట్టపై ఏర్పాటు చేసేందుకు కృషి చేస్తానని ఎమ్మెల్యే ఈసందర్భంగా హామీ ఇచ్చారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్రనాయకుడు ఈసీ శేఖర్ గౌడ్, తాళ్ళమహేష్ గౌడ్, కౌన్సిలర్ నీలా బాను గౌడ్, పోల్కంపల్లి గ్రామసర్పంచ్ గుండ్ల కొండల్ గౌడ్, న్యాయవాదులు రాములు గౌడ్, జగన్ గౌడ్, ఇబ్రహీంపట్నం మార్కెట్ కమిటీ చైర్మన్ కంబాలపల్లి గురునాథ్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీనాయకులు భూపతిగళ్ళ మహిపాల్, కొత్త కురుమమంగమ్మ, శివకుమార్, మంచాల మండలం వైయస్సార్ యువసేన నాయకుడు లొంగరి యాదగిరి గౌడ్, సంఘం నాయకులు వైయస్సార్ మాధగోని జంగయ్యగౌడ్, దూసరి బాలశివుడు గౌడ్, ఉడుతల సతీష్ గౌడ్, తాళ్ళ కృష్ణ గౌడ్, బోయపల్లి సుధాకర్ గౌడ్, పాండాల సుధాకర్ గౌడ్, భాను గౌడ్, వొల్లాల పరశురామ్ గౌడ్, వివిధ గ్రామాల గౌడసంఘం నాయకులు, గీతాకార్మికులు, వివిధ పార్టీల నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# ఆగ్రహించిన సూరిపల్లి: ఎమ్మెల్యే దొంతి దిష్టిబొమ్మ దహనం

- మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి విగ్రహం కూల్చివేతపై బీఆర్ఎస్ నిరసన శ్రేణులు.
- శవయాత్ర నిర్వహించి, దిష్టిబొమ్మ దహనం.



చెన్నారావుపేట ఆగస్టు 18 ప్రజావాణి మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి విగ్రహాన్ని రాత్రికి రాత్రే కక్షపూరితంగా కూల్చివేయడాన్ని నిరసిస్తూ సూరిపల్లి గ్రామం మంగళవారం నిరసన జ్వాలలతో హోరెత్తింది. స్థానిక ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి వైఖరిని నిరసిస్తూ బీఆర్ఎస్ పార్టీ శ్రేణులు గ్రామంలో భారీ నిరసన ప్రదర్శన చేపట్టాయి.?ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి దిష్టిబొమ్మతో ఊరేగింపుగా శవయాత్ర నిర్వహించి దహనం చేశారు. కాంగ్రెస్ నాయకుల కక్షసాధింపు రాజకీయాలపై తీవ్ర స్థాయిలో మండిపడ్డారు.ఈ సందర్భంగా బీఆర్ఎస్ నాయకులు మాట్లాడుతూ...తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమంలో ముందంజలో ఉండి, నర్సంపేట నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసిన నాయకుడు పెద్ది సుదర్శన్‌రెడ్డి. ఆయన సేవలను ప్రజల గుండెల్లోంచి చెరిపివేయడం ఎవరి తరమూ కాదు.అని స్పష్టం చేశారు.కుట్రపూరితంగా విగ్రహాలను తొలగించడం హేయమైన చర్య అని, ఇలాంటి బెదిరింపు రాజకీయాలను ప్రజలు గమనిస్తున్నారని హెచ్చరించారు. భవిష్యత్తులో ఈ తరహా చర్యలు పునరావృతమైతే ఆందోళనలను మరింత తీవ్రతరం చేస్తామని స్పష్టం చేశారు. ఈకార్యక్రమంలో బీఆర్ఎస్ ముఖ్య నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# బంజారా బిడ్డాకు నేషనల్ హ్యూమానిటేరియన్ ఎక్సలెన్స్ అవార్డు--2026




టేకులపల్లి/మన ప్రజావాణి (18 ఆగస్టు 26): భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, టేకులపల్లి మండలం, పాతతండా (రామ్‌నగర్), రాంపురం గ్రామపంచాయతీ, ఉమ్మడి పెగళ్లపాడుకు చెందిన భూక్య సాయిప్రశాంత్ రాథోడ్ సామాజిక, యువజన సేవల్లో చేస్తున్న విశేష కృషికి గుర్తింపుగా నేషనల్ హ్యూమానిటేరియన్ ఎక్సలెన్స్ అవార్డు--2026 అందుకున్నారు. న్యూఢిల్లీలోని ద్వారకా రాడిసన్ బ్లూలో నిర్వహించిన ప్రత్యేక కార్యక్రమంలో ఈ ప్రతిష్టాత్మక అవార్డును ఆయనకు అందజేశారు. ఢిల్లీ మాజీ విద్యాశాఖ మంత్రి రాజ్‌కుమార్ ఆనంద్, ఢిల్లీ పోలీస్ మాజీ డిప్యూటీ కమిషనర్ లక్ష్మీ నారాయణ్ రావు చేతుల మీదుగా సాయిప్రశాంత్ రాథోడ్ ఈ అవార్డును స్వీకరించారు. సాయిప్రశాంత్ రాథోడ్ విద్యార్థులు, యువతకు కెరీర్ గైడెన్స్ అందిస్తూ, పోటీ పరీక్షలు, కంప్యూటర్ ఆధారిత పరీక్షలకు సిద్ధమవుతున్న అభ్యర్థులకు తన వంతు సహాయాన్ని అందిస్తున్నారు. ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల విద్యార్థులు ఉన్నత లక్ష్యాలను ఏర్పరుచుకుని వాటిని సాధించేలా మార్గనిర్దేశం చేస్తున్నారు. అలాగే తన స్వగ్రామమైన పాతతండా (రామ్‌నగర్), రాంపురం, ఉమ్మడి పెగళ్లపాడులో విద్యార్థులు, యువతకు ఉపయోగపడేలా లైబ్రరీ ఏర్పాటుకు కృషి చేయడం ఆయన సామాజిక సేవల్లో మరో ముఖ్యమైన కార్యక్రమం. గ్రామీణ విద్యార్థులకు పుస్తకాలు, చదువుకునేందుకు అనుకూలమైన వాతావరణం అందుబాటులోకి తీసుకురావాలనే లక్ష్యంతో ఈ కార్యక్రమాన్ని ముందుకు తీసుకెళ్తున్నారు. సమాజ సేవ, యువతకు మార్గనిర్దేశం, విద్యకు ప్రోత్సాహం వంటి కార్యక్రమాలకు గుర్తింపుగా లభించిన ఈ జాతీయ పురస్కారం సాయి ప్రశాంత్ రాథోడ్‌కు మాత్రమే కాకుండా పాతతండా (రామ్‌నగర్), రాంపురం, ఉమ్మడి పెగళ్లపాడు, టేకులపల్లి మండలం, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రజలకు కూడా ప్రత్యేక గుర్తింపుగా నిలిచింది. ఈ అవార్డుకు సౌత్ ఈస్టర్న్ కోల్‌ఫీల్డ్స్ లిమిటెడ్ (ఎస్ఈసీఎల్) స్పాన్సర్‌గా, కొచ్చిన్ షిప్‌యార్డ్ లిమిటెడ్ - ఎ గవర్నమెంట్ ఆఫ్ ఇండియా ఎంటర్‌ప్రైజ్ అసోసియేట్ పార్ట్‌నర్‌గా, ఐ క్యాన్ ఫౌండేషన్ -- నర్చరింగ్ హ్యూమానిటీ ఆర్గనైజింగ్ పార్ట్‌నర్‌గా, హైప్‌ఎడ్జ్ మీడియా పార్ట్‌నర్‌గా సహకరించారు.

# చెన్నారావుపేటలో దొంతి జన్మదిన వేడుకలు





చెన్నారావుపేట ఆగస్టు 18 ప్రజావాణి చెన్నారావుపేట మండల కేంద్రంలో మంగళవారం నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి జన్మదిన వేడుకలను కాంగ్రెస్ మండల అధ్యక్షుడు సిద్ధన రమేష్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు, కార్యకర్తల మధ్య కేక్ కట్ చేసి ఎమ్మెల్యేకు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం సిద్ధన రమేష్, కంది కృష్ణ చైతన్య రెడ్డి ఆధ్వర్యంలో మండల కేంద్రంలో మహా అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ వేడుకల్లో సొసైటీ చైర్మన్లు, మాజీ ఎంపీపీ, ప్రజాప్రతినిధులు మరియు కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# జల్లి క్రాస్ రోడ్డు వద్ద విగ్రహా రగడ: ఉద్రిక్తంగా మారిన చెన్నారావుపేట

- మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి విగ్రహా తొలగింపుపై మండిపడ్డ బిఆర్ఎస్ శ్రేణులు
- ప్రధాన రహదారిపై భారీ రాస్తారోకో.. కాంగ్రెస్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు
- జక్కా అశోక్‌తో పాటు పలువురి అక్రమ అరెస్ట్.. రంగంలోకి దిగి పరిస్థితిని అదుపు చేసిన పోలీసులు





**చెన్నారావుపేట ఆగస్టు 18 ప్రజావాణి** మాజీ ఎమ్మెల్యే, తెలంగాణ ఉద్యమకారుడు పెద్ది సుదర్శన్ రెడ్డి విగ్రహాన్ని అకారణంగా తొలగించడం మంగళవారం చెన్నారావుపేట మండలంలో తీవ్ర ఉద్రిక్తతకు దారితీసింది. విగ్రహ తొలగింపును నిరసిస్తూ భారత రాష్ట్ర సమితి (బిఆర్ఎస్) శ్రేణులు జల్లి క్రాస్ రోడ్ వద్ద చెన్నారావుపేట ప్రధాన రహదారిపై చేరి రాస్తారోకో నిర్వహించాయి.తొలగించిన ప్రదేశంలోనే పెద్ది సుదర్శన్ రెడ్డి విగ్రహాన్ని పునఃప్రతిష్ఠించాలని డిమాండ్ చేస్తూ కార్యకర్తలు, నాయకులు ప్రభుత్వ వ్యతిరేక నినాదాలతో హోరెత్తించారు.వార్త అందుకున్న వెంటనే పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని, ఆందోళనకారులను చెదరగొట్టి పరిస్థితిని అదుపులోకి తీసుకొచ్చారు.బిఆర్ఎస్ మండల కన్వీనర్ జక్కా అశోక్‌తో పాటు పలువురు ముఖ్య నాయకులను పోలీసులు అక్రమంగా అరెస్టు చేయడాన్ని బిఆర్ఎస్ తీవ్రంగా ఖండించింది.విగ్రహాన్ని యథాస్థానంలో పునఃప్రతిష్ఠించే వరకు తమ పోరాటం ఆగదని బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు హెచ్చరించారు.

## సిపిఎస్ రద్దుకై "చలో హైదరాబాద్

- "మహా ధర్నా" వాల్ పోస్టర్ ఆవిష్కరణ చేసిన మండల తాసిల్దార్



**లక్ష్మీదేవిపల్లి/మన ప్రజావాణి (18 ఆగస్టు 26):** టిఎస్ సిపిఎస్ఈయు ఆధ్వర్యంలో జరగబోయే"చలో హైదరాబాద్ మహాధర్నా" కార్యక్రమ వాల్ పోస్టర్ ను లక్ష్మీదేవిపల్లి మండలంలో ఘనంగా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా లక్ష్మీదేవిపల్లి మండల తాసిల్దార్ శిరీష, పిఆర్టియు టిజి భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షుడు బి.రవి హాజరై పోస్టర్ ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా పిఆర్టియు జిల్లా అధ్యక్షుడు బి.రవి మాట్లాడుతూ టిఎస్ సిపిఎస్ఈయు ఆధ్వర్యంలో జరిగే మహా ధర్నాను విజయవంతం చేయాలని, సిపిఎస్ విధానాన్ని పూర్తిగా రద్దు చేయాలని పిఆర్టియు టిజి సంఘం సంపూర్ణ మద్దతు తెలుపుతూ విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా అసోసియేట్ అధ్యక్షుడు ప్రసాద్, ఐటిడిఏ ప్రతినిధి హీరాలాల్, ఆర్ఐ ప్రవీణ్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## జోగిపేట బాలుర ఎస్సీ-ఏ హాస్టల్‌లో విద్యార్థులకు స్కూల్ బ్యాగులు, షూస్ పంపిణీ




**మన సమగ్ర ప్రజావాణి ఆగస్టు 18 (జోగిపేట్)సంగారెడ్డి జిల్లా ప్రతినిధి** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పేద, బడుగు, బలహీన వర్గాల విద్యార్థుల సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకుని జోగిపేట బాలుర ఎస్సీ-ఏ హాస్టల్‌లో విద్యార్థులకు స్కూల్ బ్యాగులు, షూస్ పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ ఆకుల సత్యనారాయణ (చిట్టిబాబు )హాస్టల్ వార్డెన్ నర్సింహులు, రవికృష్ణ, ఆత్మ కమిటీ డైరెక్టర్ ఖాలేద్, కాంగ్రెస్ పార్టీ నాయకులు సోహెల్ తో పాటు హాస్టల్ సిబ్బంది పాల్గొన్నారు. విద్యార్థులకు అవసరమైన విద్యా సామగ్రిని అందించడం ద్వారా వారి చదువుకు ప్రోత్సాహం లభిస్తుందని నిర్వాహకులు తెలిపారు.పేద విద్యార్థుల విద్యాభివృద్ధికి ప్రభుత్వం అందిస్తున్న సహకారాన్ని ఈ సందర్భంగా వారు అభినందించారు.

## ప్రజావాణిలో పిర్యాదుకు స్పందన



**చిలుకూరు ఆగస్టు 18:(ప్రజావాణి):** చిలుకూరు మండలం నారాయపురం గ్రామపంచాయతీలో అవకతవకలు జరిగినవని మాజీ సర్పంచ్ తమ్మనబోయిన శంకర్ సోమవారం కలెక్టరెట్ ప్రజావాణి లో ఫిర్యాదు చేయగా అట్టి విషయం పై మంగళవారం మండల ప్రజా పరిషత్ అభివృద్ధి అధికారి ముక్కపాటి నర్సింహారావు నారాయణపురం గ్రామానికి వెళ్లి విచారణ చేపట్టగా పిర్యాదుదారుడు శంకర్ గ్రామ పంచాయతీ కార్యాలయానికి వచ్చి సంతకం చేసి సర్పంచ్ ఉంటే నేను విచారణకు సహకరించనని అక్కడి నుండి వెళ్ళిపోయాడని కాగా కార్యదర్శి కవిత, సర్పంచ్ మండవ జయమ్మను ఆరోపణలపై విచారణ చేసి సంబంధిత రికార్డ్ లను సేకరించి పరిశీలన చేసి నివేదికను పైఅధికారులకు నివేదిక అందజేస్తానని ఆయన తెలిపారు.

## కృత్రిమ మేధతో విద్యాబోధనకు శ్రీకారం




**రాయికల్; ఆగస్టు 18(ప్రజావాణి):** ప్రభుత్వ పాఠశాలల్లో కృత్రిమ మేధ ఆధారిత విద్యాబోధనకు ప్రభుత్వం శ్రీకారం చుట్టిందని జిల్లా విద్యాశాఖాధికారి రాము నాయక్ అన్నారు.మంగళవారం రాయికల్ మండలంలోని ఆలూరు ప్రాథమిక పాఠశాలలో 'ఏఎక్స్ఎల్ ప్రయోగశాల'ను జిల్లా విద్యాశాఖాధికారి రాము నాయక్,అదనపు విద్యాశాఖాధికారి చంద్రశేఖర్ రెడ్డి, గ్రామ సర్పంచ్ నల్లాల స్వామి, ఉప సర్పంచ్ మహేష్ రెడ్డి కలిసి రిబ్బన్ కట్ చేసి ప్రయోగశాలను ప్రారంభించారు.ఈ సందర్భంగా జిల్లా విద్యాశాఖాధికారి రాము మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో కృత్రిమ మేధ ద్వారా విద్యాబోధన అధికారికంగా ప్రారంభమైందని తెలిపారు. దీనివల్ల విద్యార్థులు ఎంతో ఆనందంగా,సులువుగా తెలుగు,ఆంగ్లం మరియు గణితాంశాలలో వేగంగా నైపుణ్యాలు సాధిస్తున్నారని కొనియాడారు.అనంతరం జిల్లా విద్యాశాఖాధికారి మరియు అదనపు విద్యాశాఖాధికారి చంద్రశేఖర్ రెడ్డి తరగతి గదులను సందర్శించి, విద్యార్థుల అభ్యసన పురోగతిని స్వయంగా పరిశీలించారు.ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి శ్రీపతి రాఘవులు,పాఠశాల ప్రధానోపాధ్యాయులు సతీష్,పాఠశాల సలహా మరియు పర్యవేక్షణ కమిటీ చైర్మన్ విజయ, పాఠశాల విద్యాభివృద్ధి కమిటీ చైర్మన్ చిలుక సంజీవ్,పాఠశాల అభివృద్ధి కమిటీ సభ్యులు నల్లాల శేఖర్, మాజీ సర్పంచ్ గంగాధర్, ఉపాధ్యాయులు సునీత, సాయికృష్ణ,రమేష్ రెడ్డి, రాజేశం,మానస తదితరులు గ్రామస్థులు పాల్గొన్నారు.

## సైబర్ సేవలలో ఉత్తమ ప్రతిభకు అవార్డు అందుకున్న సర్కిల్ ఇన్స్పెక్టర్ సముద్రాల జితేందర్: వెంకటాపురం ప్రజల అభినందనలు!



**వెంకటాపురం-నూగూరు/ఆగస్టు 18 (ప్రజావాణి):** సైబర్ నేరాల నిరోధం మరియు అంతర్జాల భద్రత రంగంలో ఉత్తమ ప్రతిభ కనబరిచినందుకు గాను సైబర్ నేరాల విభాగ సర్కిల్ ఇన్స్పెక్టర్ సముద్రాల జితేందర్ కీ ప్రతిష్టాత్మక పురస్కారం లభించింది. సైబరాబాద్ వేదికగా నిర్వహించిన కార్యక్రమంలో రాష్ట్ర రక్షక భట వర్గ సర్వాధ్యక్షులు (డీజీపీ) చేతుల మీదుగా, సినీ ప్రముఖుడు నాగార్జున సమక్షంలో ఆయన ఈ అవార్డును అందుకున్నారు. ఈ సందర్భంగా సముద్రాల జితేందర్ మాట్లాడుతూ... తమకు నిరంతరం మార్గదర్శనం చేస్తూ ప్రోత్సహిస్తున్న భద్రాద్రి కొత్తగూడెం జిల్లా రక్షక భట వర్గాధికారి (ఎస్పీ) ఇతర ఉన్నతాధికారులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. సైబర్ నేర రహిత సమాజ నిర్మాణం కోసం మరింత అంకితభావంతో పనిచేస్తామని పేర్కొన్నారు. గతంలో వెంకటాపురం మండలంలో సబ్ ఇన్స్పెక్టర్ గా సేవలందించిన సమయంలో జితేందర్ ప్రజా సంక్షేమమే ధ్యేయంగా పనిచేశారని, మిత్రపూర్వక రక్షణ విధానంతో ప్రతి ఒక్కరినీ ఆదరిస్తూ, వివిధ కార్యక్రమాల్లో పాల్గొని అందరికీ మంచి చేశారని స్థానికులు గుర్తుచేసుకున్నారు. ఆయన ఉన్నత స్థాయిలో ప్రతిష్టాత్మక అవార్డు అందుకోవడం పట్ల వెంకటాపురం మండల ప్రజలు హర్షం వ్యక్తం చేస్తూ, వృత్తిధర్మంలో ఆయన మరింత ఉన్నత స్థాయికి ఎదిగి సమాజానికి మరిన్ని గొప్ప సేవలు అందించాలని మనస్ఫూర్తిగా అభినందనలు తెలియజేశారు.

## కల్తీ ఖోవా అక్రమ రవాణా చేస్తున్న వ్యక్తి అరెస్ట్

- 174 కిలోల కల్తీ ఆహార పదార్థాలు స్వాధీనం




**ప్రజా వాణి,వికారాబాద్ జిల్లా,ఆగస్టు 18:** జిల్లా ఎస్పీ స్నేహ మెహ్రా,ఐపిఎస్ ఆదేశాల మేరకు జిల్లాలో కల్తీ ఆహార పదార్థాల అక్రమ రవాణాపై ప్రత్యేక నిఘా కొనసాగుతోంది.ఇందులో భాగంగా జిల్లా టాస్క్‌ఫోర్స్ ఇన్‌స్పెక్టర్ అన్వర్ పాషా మరియు టీమ్ ఆధ్వర్యంలో నిర్వహించిన దాడిలో కల్తీ ఖోవాను అక్రమంగా తరలిస్తున్న వ్యక్తిని అదుపులోకి తీసుకున్నారు.విశ్వసనీయ సమాచారం మేరకు నిర్వహించిన రైడ్‌లో రాజస్థాన్ రాష్ట్రం నాగౌర్ జిల్లా మక్రానా మండలం ఉంచెరియా గ్రామానికి చెందిన రుపారామ్ (36)ఉ భేరురామ్,ప్రస్తుతం జహీరాబాద్ పట్టణంలోని పాష్టాపూర్ కాలనీలో నివాసం ఉంటున్న వ్యక్తి తన అతను ఆటోలో కల్తీ ఖోవాను అక్రమంగా తరలిస్తున్నట్లు గుర్తించారు. అతని వద్ద నుంచి 160 కిలోల కల్తీ ఖోవా,14 కిలోల కలకన్, మొత్తం 174 కిలోల ఆహార పదార్థాలను, సుమారు రూ.34,800/- విలువైనవి స్వాధీనం చేసుకున్నారు.ప్రజల ఆరోగ్యానికి హానికరమైన కల్తీ ఆహార పదార్థాలను తయారు చేయడం,రవాణా చేయడం లేదా విక్రయించడం వంటి చర్యలకు పాల్పడే వారిపై కఠినమైన చట్టపరమైన చర్యలు తీసుకుంటాం.ప్రజలు కూడా అనుమానాస్పదంగా కల్తీ ఆహార పదార్థాల రవాణా లేదా విక్రయాలు జరుగుతున్నట్లు గుర్తిస్తే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలి" అని అని టాస్క్ ఫోర్స్ ఇన్స్పెక్టర్ తెలిపినారు.స్వాధీనం చేసుకున్న కల్తీ ఆహార పదార్థాలు, ఆటో మరియు నిందితుడిని తదుపరి చట్టపరమైన చర్యల నిమిత్తం తాండూర్ పోలీస్ స్టేషన్‌కు అప్పగించారు.

## జాతీయ కుష్ఠు వ్యాధి నిర్మూలనపై అవగాహన సదస్సు




**ప్రజావాణి ఆగస్టు :18 కామారెడ్డి జిల్లా ప్రతినిధి** కుష్ఠు వ్యాధి నిర్మూలన కోసం రాష్ట్ర బృందం చేపట్టిన పర్యటనలో భాగంగా మంగళవారం, కామారెడ్డి జిల్లాలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. హైదరాబాద్‌కు చెందిన State Leprosy Control/Eradication (SLC) బృందం జిల్లాకు విచ్చేసి, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ జె. వెంకటి సార్ ఆధ్వర్యంలో కుష్ఠు వ్యాధి నిర్మూలనపై వైద్య సిబ్బందికి, సమాజంలోని ప్రజలకు అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా రాష్ట్ర బృందం అధికారులు,రాజ బిక్కనూరు, PHC SSC నగర్, UPHC రాజీవ్ నగర్తో పాటు ఐవీడీనూ కార్యాలయంలో లెప్రసీ నోడల్ పర్సన్లు మరియు వైద్య సిబ్బందికి కుష్ఠు వ్యాధి నివారణ, ముందస్తు గుర్తింపు, చికిత్స తదితర అంశాలపై సమగ్ర అవగాహన కల్పించారు.జిల్లాలోని ప్రతి మండలంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల వైద్య సిబ్బంది, ఆశా కార్యకర్తలు, ఏఎన్ఎంలు తదితరులు కుష్ఠు వ్యాధి నిర్మూలన కోసం సమన్వయంతో పనిచేయాలని రాష్ట్ర బృందం అధికారులు సూచించారు. కుష్ఠు వ్యాధిని పూర్తిగా నిర్మూలించవచ్చని, వ్యాధిని తొలిదశలో గుర్తించి చికిత్స అందించడం ద్వారా అంగవైకల్యం రాకుండా నివారించవచ్చని తెలిపారు.అలాగే జిల్లాలో కుష్ఠు వ్యాధిపై నిర్వహిస్తున్న సర్వేలు, అవగాహన కార్యక్రమాలను పరిశీలించారు. సంబంధిత రికార్డులు, నివేదికలను పరిశీలించి, అవసరమైన సూచనలు చేశారు. జిల్లాను కుష్ఠు వ్యాధి రహిత జిల్లాగా తీర్చిదిద్దేందుకు ప్రతి ఒక్కరూ భాగస్వామ్యం కావాలని అధికారులు పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర స్థాయి అధికారులు SMO డాక్టర్ రాజు, డీపీఎంవోలు ,కల్పించారు వెంకటేశ్వర్లు, శ్రీనివాస్, ఇూూ సురేందర్, జిల్లా ప్రోగ్రామ్ ఆఫీసర్ డాక్టర్ జి. ప్రదీప్ కుమార్, డీపీఎం జీవన్ తదితరులతో పాటు జిల్లాలోని పీహెచ్‌సీ లెప్రసీ నోడల్ పర్సన్లు పాల్గొన్నారు.

## శీలంపల్లిలో ఎల్ నినో ప్రభావంపై అవగాహన సదస్స

- ఎం.ఎస్.ఓ నిత్యానంద్ అధ్యక్షత



**చిలిపిచెడ్.ఆగస్టు 18 ప్రజావాణి** చిలిపిచెడు మండలం, శీలంపల్లి గ్రామంలో ఎల్ – నినో (జూూ–చీ×చీూ) వలన ఏర్పడే వర్షాభావ పరిస్థితులపైన మండల స్పెషల్ ఆఫీసర్ నిత్యానంద్ అధ్యక్షతన అవగాహనా కార్యక్రమం నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమంలొ మండల వ్యవసాయ అధికారి డి వి రాజశేఖర్ గౌడ్ మరియు kvk సైంటిస్ట్ శ్రీనివాస్ గౌడ్ మరియుశ్రీకాంత్, మాట్లాడుతూ ఎల్ – నినో (జూూచీ×చీూ) వలన ఏర్పడే వర్షాభావ పరిస్థితుల వలన వర్షపాతం తక్కువగా నమోదు అయ్యే అవకాశం ఉంది కాబట్టి దీని ఫలితంగాభూగర్భజలమట్టం తగ్గే అవకాశం ఉంది. అధిక నీరు అవసరం ఉన్న వరి పంట ( నీటి అవసరం :1100- 1250 మిల్లీమీటర్ ) కి బదులుగా ప్రత్యామ్నాయ పంటలు అయిన అపరాలు, చిరుధాన్యలు,వేరుశనగజొన్న మరియు కూరగాయలు ( నీటి అవసరం :200-350 మిల్లీ మీటర్ ) మొదలగు పంటలుసాగుచేసుకోవాలని సూచించారు, ఒక ఎకరం వరి పండించేనీటితోమూడు ఎకరాల ఆరుతడి పంటలు సాగించవచ్చుఅనితెలిపారు .శ్రీ ఎం. శ్రీకాంత్, మరియు శ్రీనివాస్ గౌడ్ శాస్త్రవేత్తలు కేవీకే--మెదక్,సేంద్రియ వ్యవసాయం లో జీవ ఎరువుల ప్రాధాన్యత, వరి మరియు కూరగాయల పంటల్లో జీవ ఎరువులవినియోగవిధానాలను రైతులకు ప్రదర్శించి వివరించారు. జీవ ఎరువుల వినియోగం ద్వారా భూసారం, సూక్ష్మజీవులచురుకుదనం పెరిగిపంటల ఆరోగ్యం మెరుగుపడుతుందని తెలిపారు. అనంతరం కార్యక్రమంలో పాల్గొన్నరైతులకు ఖచీణూ–దీ×ూఖీ×చీ ప్రాజెక్ట్ ఆధ్వర్యంలో జీవ ఎరువులను పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో ఏవో రాజశేఖర్ గౌడ్, కెవికె సైంటిస్టులుశ్రీకాంత్ ,శ్రీనివాస్ గౌడ్,రాజు చైర్మన్ ధర్మ రెడ్డి,సర్పంచ్ రాజేందర్రెడ్డి ప్రజాప్రతినిధులువిశ్వంభర్స్వామి, శ్రీనివాస్ రెడ్డి మరియు ఏఈఓ వంశీ, కృష్ణవేణి మరియు గ్రామ రైతులు సంగారెడ్డి చంద్ర రెడ్డి రామ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు

## వ్యసనాలకు బానిసలు కావద్దు..

- సత్ప్రవర్తనతో గ్రామానికి మంచి పేరు తేవాలి
- ఎస్సై పి.నరేష్



**ప్రజావాణి,ఇనుగుర్తి:** మద్యపానం,గంజాయి డ్రగ్స్ వంటి మారక ద్రవ్యాలతోపాటు పేకాట తదితర వ్యసనాలకు బానిసలు కావద్దని ఎస్సై పి.నరేష్ గ్రామస్తులకు సూచించారు. ఇనుగుర్తి మండలం చిన్ననాగారంలో గంజాయి,డ్రగ్స్,మద్యపానం,ధూమపానం,పేకాట నివారణపై మంగళవారం ఎస్సై నరేష్ ఆధ్వర్యంలో సర్పంచి చెడుపాక సుజాత యాకయ్య అధ్యక్షతన అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్సై పలు కీలక విషయాలపై గ్రామస్తులకు,యువతకు అవగాహన కల్పించారు.గ్రామంలో బెల్ట్ షాపులు రాత్రి 9-0గంటలకు ఖచ్చితంగా మూసేయాల్సిందేనని లేనిపక్షంలో కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. గుడుంబా విక్రయించినా,తయారుచేసినా బైండోవర్ చేస్తామన్నారు. ఉపాధి పేరుతో ప్రజల ఆరోగ్యాన్ని పాడు చేస్తే ఊరుకోమన్నారు. ఉపాధి కోసం వేరే మార్గాలను చూసుకోవాలని చెప్పారు. గంజాయి,డ్రగ్స్,పేకాట వంటి చెడు వ్యసనాలకు పాల్పడే వారి సమాచారం తమ వద్ద ఉందని ప్రవర్తన మార్చుకోకుంటే చట్ట పరమైన కేసులు నమోదు చేసి జైలుకు పంపిస్తామన్నారు. ఈవ్ టీజింగ్ కు పాల్పడితే సహించమన్నారు.గతంలో గ్రామానికి మంచి పేరు ఉండేదని ఈ మధ్యన చెడు ప్రభావాలకు లోనై తలవంపులు తెచ్చే ప్రయత్నాలు చేస్తున్నారన్నారు.సైబర్ నే గాళ్ళ పట్ల అప్రమత్తంగా ఉండాలన్నారు. విద్యార్థులు, యువకులు బాగా చదువుకొని తల్లిదండ్రులకు గ్రామానికి మంచి పేరు తీసుకురావాలని హితవు పలికారు. చదువు పట్టని వారు ఇతర ఉపాధి అవకాశాలను ఎంచుకొని అభివృద్ధి చెందాలన్నారు. కార్యక్రమంలో ఉప సర్పంచ్ సతీష్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు బైరు అశోక్ గౌడ్, వార్డు సభ్యులు వి పీఓ సునీల్, వివిధ పార్టీల నాయకులు గ్రామస్తులు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# శాంతిభద్రతల అమలులో రాజీపడొద్దు: సీపీ అంబర్ కిశోర్ ఝా

- గోదావరిఖని ఏసీపీ కార్యాలయం వార్షిక తనిఖీ।
- రికార్డులు పరిశీలించి, అధికారులతో సమీక్ష





**గోదావరిఖని ఆగస్టు 18 ప్రజావాణి :** శాంతిభద్రతల పరిరక్షణతో పాటు చట్టాల అమలులో ఎట్టి పరిస్థితుల్లోనూ రాజీ పడేది లేదని రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిశోర్ ఝా స్పష్టం చేశారు. వార్షిక తనిఖీల్లో భాగంగా మంగళవారం గోదావరిఖని ఏసీపీ కార్యాలయాన్ని ఆయన క్షుణ్ణంగా పరిశీలించారు. ఈ సందర్భంగా సీపీకి పెద్దపల్లి డీసీపీ బి.రామ్ రెడ్డి, గోదావరిఖని ఏసీపీ ఎం.రమేష్ పుష్పగుచ్ఛం అందజేసి ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం సాయుధ పోలీసులు సీపీకి గౌరవ వందనం సమర్పించారు. తనిఖీల్లో భాగంగా ఏసీపీ కార్యాలయంలోని వివిధ విభాగాలు, రికార్డులను కమిషనర్ పరిశీలించారు. డివిజన్ వ్యాప్తంగా దర్యాప్తులో ఉన్న వివిధ కేసులు, వాటి ప్రస్తుత పురోగతి, నిందితుల అరెస్టుల వివరాలను అడిగి తెలుసుకున్నారు. ముఖ్యంగా ఎస్సీ/ఎస్టీ అట్రాసిటీ చట్టం కింద నమోదైన కేసులు, దీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉన్న కేసులపై ప్రత్యేక సమీక్ష నిర్వహించారు. కేసుల దర్యాప్తులో జాప్యానికి గల కారణాలను ఏసీపీ రమేష్‌ను అడిగి తెలుసుకుంటూ, దర్యాప్తును వేగవంతం చేయాలని సూచించారు. సమాజంలో శాంతిభద్రతలకు విఘాతం కలిగించే వారిపై ప్రత్యేక నిఘా ఉంచాలని సీపీ ఆదేశించారు. రౌడీషీటర్లు, హిస్టరీ షీటర్ల కదలికలను నిరంతరం పర్యవేక్షించాలని, చట్టవ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడే వారిపై చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు. అదేవిధంగా, సివిల్, భూసంబంధిత వివాదాల్లో పోలీసులు అనవసరంగా జోక్యం చేసుకోకూడదని, కేవలం చట్టపరిధికి లోబడి మాత్రమే వ్యవహరించాలని అధికారులకు తేల్చిచెప్పారు. ప్రజలకు మెరుగైన, జవాబుదారీతనంతో కూడిన పోలీసింగ్ అందించడమే లక్ష్యంగా పనిచేయాలని సీపీ పిలుపునిచ్చారు. ప్రతి కేసునూ నిష్పక్షపాతంగా దర్యాప్తు చేసి, బాధితులకు త్వరితగతిన న్యాయం జరిగేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. తనిఖీ కార్యక్రమం అనంతరం ఏసీపీ కార్యాలయ ఆవరణలో అధికారులతో కలిసి సీపీ మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో పెద్దపల్లి డీసీపీ బి.రామ్ రెడ్డితో పాటు గోదావరిఖని సబ్ డివిజన్ పరిధిలోని సీఐలు, ఎస్ఐలు, ఇతర పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

# కోనేరు బావిని సందర్శించిన జీడబ్ల్యూఎంసీ ఏఈ చంద్రకళ

**హనుమకొండ జిల్లా,** హసన్‌పర్తి: హసన్‌పర్తి మండలం భీమారం శివారులోని శ్రీ ఎర్రగట్టు వెంకటేశ్వర స్వామి దేవస్థానానికి చెందిన పురాతన కోనేరు బావి అభివృద్ధికి ముందడుగు పడింది. జీడబ్ల్యూఎంసీ ఏఈ చంద్రకళ మంగళవారం కోనేరు బావిని సందర్శించి, అక్కడి పరిస్థితులను పరిశీలించారు. శ్రీ ఎర్రగట్టు వెంకటేశ్వర స్వామి భక్తుడు జన్ను కిషన్ కుమార్ గత మార్చి 23న హనుమకొండ కలెక్టరేట్‌లో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా కలెక్టర్‌కు ఫిర్యాదు చేశారు. దేవస్థానానికి చెందిన పురాతన కోనేరు బావి శిథిలావస్థకు చేరుకుందని, బావిని పునరుద్ధరించి భక్తులకు అందుబాటులోకి తీసుకురావాలని ఆయన ఫిర్యాదులో కోరారు. ప్రజావాణిలో అందిన ఫిర్యాదుపై స్పందించిన అధికారులు క్షేత్రస్థాయిలో పరిస్థితులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఏఈ చంద్రకళ కోనేరు బావిని సందర్శించి వివరాలను పరిశీలించారు. బావి పునరుద్ధరణ, అభివృద్ధికి సంబంధించి తదుపరి చర్యలు చేపట్టే అవకాశం ఉందని తెలుస్తోంది. పురాతన కోనేరు బావి అభివృద్ధి జరిగితే ఆలయానికి వచ్చే భక్తులకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని స్థానికులు, భక్తులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు. ప్రజావాణి ద్వారా ఇచ్చిన ఫిర్యాదుపై అధికారులు స్పందించి పరిశీలన చేపట్టడంపై జన్ను కిషన్ కుమార్ కృతజ్ఞతలు తెలిపారు







శ్రీయుత గౌరవనీయులైన జిల్లా కలెక్టర్ గార్కి,
జిల్లా: హనుమకొండ.
తేది: 23-03-2026

// అత్యంత ప్రజానయోజన అభ్యర్థన. గ్రీవెన్స్ సెల్ ద్వారా //

విషయము:- హనుమకొండ జిల్లా - హసన్‌పర్తి - భీమారం శివారు శ్రీ ఎర్రగట్టు వెంకటేశ్వర స్వామి దేవస్థానానికి చెందిన కోనేరు (మెట్ల బావి) అభివృద్ధి కొరకు నిధులు మంజూరి చేయుటకు అభ్యర్థన.

అయ్యా!

[illegible]

GRIEVANCE CELL
HNK/2026/ 1782 WGUDC/E/2026
Forwarded to DE - Kazipet
for taking necessary action as per rule.
DISTRICT COLLECTOR, HANUMAKONDA

దేవస్థానం అభివృద్ధిని ఆశిస్తూ..
సమర్పణ.
( జన్ను కిషన్‌కుమార్ )
గ్రామం: హసన్‌పర్తి
జిల్లా: హనుమకొండ.
సెల్: 9494787800

# షాద్‌నగర్‌లో యాదవ భవన్ నిర్మాణానికి కీలక నిర్ణయం

- ప్రభుత్వం నుంచి 1,000 గజాల స్థలం కోసం కృషి.. స్థలం లభిస్తే భవన నిర్మాణానికి సహకరిస్తానన్న మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్







**షాద్‌నగర్ ప్రజావాణి, ఆగస్టు 18:** షాద్‌నగర్ తాలూకా పరిధిలో యాదవుల కోసం ప్రత్యేకంగా యాదవ భవన్ నిర్మించాలనే డిమాండ్‌కు కీలక ముందడుగు పడింది. మంగళవారం ఏక్లాస్‌ఖాన్‌పేట్ గ్రామంలో మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్, ఆయన కుమారుల పిలుపు మేరకు షాద్‌నగర్ తాలూకా యాదవ సంఘం నాయకులు, ప్రతినిధులు, యువత సమావేశమయ్యారు. ఈ సందర్భంగా షాద్‌నగర్ పట్టణంలో యాదవ భవన్ నిర్మాణానికి అవసరమైన స్థలం, నిధులు, నిర్మాణ అంశాలపై సుదీర్ఘంగా చర్చించారు. ప్రస్తుత ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ సహకారంతో ప్రభుత్వపరంగా 1,000 గజాల స్థలాన్ని సాధించేందుకు కృషి చేయాలని సమావేశంలో తీర్మానించారు.

స్థలం తీసుకురండి.. భవన నిర్మాణానికి సహకరిస్తా: అంజయ్య యాదవ్ యాదవ భవన్ కోసం ప్రభుత్వపరంగా 1,000 గజాల స్థలం మంజూరైతే భవన నిర్మాణానికి పూర్తి సహకారం అందిస్తానని మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్ హామీ ఇచ్చినట్లు యాదవ సంఘం సీనియర్ నాయకుడు దంగు శ్రీనివాస్ యాదవ్ తెలిపారు. ఒకవేళ ప్రభుత్వ స్థలం మంజూరులో ఆలస్యం జరిగినా, ఇతర కారణాలతో స్థలం అందుబాటులోకి రాకపోయినా షాద్‌నగర్ పట్టణంలో యాదవ భవన్ కోసం సొంతంగా స్థలం సమకూర్చి నిర్మాణానికి సహకరిస్తానని అంజయ్య యాదవ్ హామీ ఇచ్చినట్లు తెలిపారు. యాదవ సంఘం సీనియర్ నాయకులు గున్న భీమయ్య యాదవ్, బక్కన్న యాదవ్, దంగు శ్రీనివాస్ యాదవ్ మాట్లాడుతూ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ కృషితో ప్రభుత్వ స్థలాన్ని సాధించేందుకు ప్రయత్నిస్తామని తెలిపారు. స్థలం లభించిన వెంటనే భవన నిర్మాణ పనులను ప్రారంభించేలా ఐక్యంగా ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. నందిగామ యాదవ సంఘం సీనియర్ నాయకుడు జంగ నరసింహులు యాదవ్ మాట్లాడుతూ యాదవ భవన్ నిర్మాణానికి ముందుకు వచ్చిన ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్, మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్‌తో పాటు యాదవ సంఘం నాయకులకు అభినందనలు తెలిపారు. నర్సప్పగూడ మాజీ సర్పంచ్ కావలి కృష్ణ యాదవ్ మాట్లాడుతూ యాదవ భవన్ నిర్మాణానికి మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్ ప్రత్యేక చొరవ తీసుకుని స్థలం, నిర్మాణానికి సహకరించాలని కోరారు. బక్కన్న యాదవ్ మాట్లాడుతూ అంజయ్య యాదవ్ ఎమ్మెల్యేగా ఉన్న సమయంలో యాదవుల అభివృద్ధికి కృషి చేశారని, పలువురిని రాజకీయంగా ఉన్నత స్థాయికి తీసుకెళ్లారని గుర్తుచేశారు. యాదవ భవన్ నిర్మాణాన్ని అంజయ్య యాదవ్, ఆయన కుమారులు ముందుండి పూర్తి చేయాలని కోరారు.

యాదవుల ఐక్యతకు కేంద్రంగా భవన్

యాదవ భవన్ కేవలం భవనంగా కాకుండా యాదవ సమాజ ఐక్యతకు, సామాజిక సేవా కార్యక్రమాలకు, యువతకు మార్గదర్శకత్వం అందించేందుకు, సమావేశాలకు కేంద్రంగా నిలిచేలా నిర్మించాలని సమావేశంలో అభిప్రాయం వ్యక్తమైంది. తాలూకా పరిధిలోని యాదవ సంఘం నాయకులు, సర్పంచులు, మాజీ సర్పంచులు, మాజీ సింగిల్ విండో చైర్మన్లు, యువత సమన్వయంతో పనిచేసి భవన నిర్మాణాన్ని సాకారం చేయాలని నిర్ణయించారు. సమావేశంలో దేవేందర్ యాదవ్, మెండే కృష్ణ యాదవ్, ఆలుగడ్డ ప్రవీణ్ యాదవ్, చీపిరి రవి యాదవ్, చక్కటి వెంకటేష్ యాదవ్, కావలి కృష్ణ, రజనీకాంత్ యాదవ్, తుమ్మల జగన్, దండే లింగం యాదవ్, సాయిలు యాదవ్, మల్లేష్ యాదవ్, నడికుడ అశోక్ యాదవ్, అన్నారం మల్లేష్ యాదవ్, వట్టెల లింగం యాదవ్, దేశమోని రామచంద్ర యాదవ్, చింత గుంటపల్లి సర్పంచ్ పోచమోని రమేష్ యాదవ్, బైర్కాన్‌ఖాన్‌పల్లి వెంకటయ్య యాదవ్, శివ యాదవ్, గంట్లవెల్లి సర్పంచ్ శివకుమార్ యాదవ్, చీపిరి రమేష్ యాదవ్, మామిడిపల్లి సాయి యాదవ్, దూసకల్ అశోక్ యాదవ్, కొండన్నగూడ శ్రీనివాస్ యాదవ్, కొడిచర్ల మాజీ సర్పంచ్ జంగయ్య యాదవ్, కిషన్‌నగర్ మాజీ సర్పంచ్ శ్రీశైలం యాదవ్, ఏక్లాస్‌ఖాన్‌పేట్ సర్పంచ్ హరిశేఖర్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ అభివృద్ధి సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి

- కొందుర్గులో కాంగ్రెస్ విస్తృత స్థాయి సమీక్ష సమావేశం --- చల్లా నర్సింహా రెడ్డి



**షాద్ నగర్ ప్రజావాణి, ఆగస్టు 18:** కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి నాయకులు, కార్యకర్తలు సమన్వయంతో పనిచేయాలని రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు చల్లా నర్సింహా రెడ్డి పిలుపునిచ్చారు. కొందుర్గు మండల కేంద్రంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కోగురి పురుషోత్తం రెడ్డి ఆధ్వర్యంలో మంగళవారం విస్తృత స్థాయి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి చల్లా నర్సింహా రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాలని పార్టీ శ్రేణులకు సూచించారు. ప్రభుత్వ పథకాల ద్వారా ప్రజలకు అందుతున్న ప్రయోజనాలను వివరించి, వాటిపై ప్రజల్లో మరింత అవగాహన కల్పించాలని కోరారు. కాంగ్రెస్ పార్టీ కోసం కష్టపడుతున్న ప్రతి కార్యకర్తకు పార్టీ ఎల్లవేళలా అండగా ఉంటుందని చల్లా నర్సింహా రెడ్డి భరోసా ఇచ్చారు. రాబోయే రోజుల్లో పార్టీని మరింత బలోపేతం చేసేందుకు నాయకులు, కార్యకర్తలు ఐక్యంగా పనిచేయాలని సూచించారు. ఈ సమావేశంలో టీపీసీసీ అధికార ప్రతినిధి జహీర్ అక్తర్, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు కోగురి పురుషోత్తం రెడ్డి, మాజీ మండల అధ్యక్షుడు కృష్ణారెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ జితేందర్, దామోదర్ రెడ్డి, డీసీసీ కార్యదర్శులు గోవర్ధన్ గౌడ్, అంజి రెడ్డి, మల్లేష్ గౌడ్, మంగులాల్ నాయక్, జాకారం శేఖర్, సత్యం రెడ్డి, బ్యాటరీ కృష్ణారెడ్డి, రాములు గౌడ్ తదితరులు పాల్గొన్నారు. అలాగే సర్పంచులు అంజి, విక్రమ్ రెడ్డి, రాజకుమార్, రమేష్, గోపాల్ నాయక్, శ్రీకాంత్, యాదమ్మ, నర్సింలు, జీబీ కృష్ణ, మాజీ సర్పంచులు ఫయం, యాదయ్య, రాంరెడ్డి, కృష్ణయ్య, జంగయ్య, మాజీ ఎంపీటీసీ సభ్యులు, అనుబంధ సంఘాల నాయకులు బోరేగా నరేందర్, బోరేగా యాదయ్య, వజ్రమ్మ, శ్రీనివాస్ నాయక్, మంత్రి మల్లేష్, మల్లయ్య, రామస్వామి, మనయ్య, నర్సింలు, గోపాల్, అమర్‌నాథ్, ఎస్సీ సెల్ నాయకులు జలు హరీష్, నరేష్, శ్రీకాంత్, రామస్వామి తదితరులు పాల్గొన్నారు.

# చెన్నారావుపేటలో ఘనంగా సర్దార్ సర్వాయి పాపన్న జయంతి



**చెన్నారావుపేట ఆగస్టు 18 ప్రజావాణి** చెన్నారావుపేట గ్రామ బస్టాండ్ సెంటర్‌లో బహుజన వీరుడు సర్దార్ సర్వాయి పాపన్న జయంతి వేడుకలను మంగళవారం అత్యంత వైభవంగా నిర్వహించారు. పాపన్న చిత్రపటానికి పలువురు నాయకులు, అధికారులు పూలమాలలు వేసి శ్రద్ధాంజలి ఘటించారు. పాపన్న చూపిన పోరాట పటిమ, ఆశయాలను ప్రతి ఒక్కరూ ఆదర్శంగా తీసుకోవాలని ఈ సందర్భంగా నాయకులు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మండల ఎంపీఓ జగదీశ్వరగౌడ్, గ్రామ కార్యదర్శి సుప్రజగౌడ్, ఉపసర్పంచ్ దొంతి శ్రీనివాస్ గౌడ్, మొకుదెబ్బ మండల అధ్యక్షుడు గోడిశాల మల్లయ్యగౌడ్, గౌడ సంఘం అధ్యక్షుడు జోరు వీరయ్య గౌడ్, కార్యదర్శి దొంతి సంతోష్ గౌడ్, గోడిశాల సురేందర్ గౌడ్, సతీష్, రంజిత్, బాబు, రాజు, సమ్మయ్య, చంద్రమౌళి, రమేష్ తదితరులు పాల్గొని నివాళులు అర్పించారు.

# సర్వాయి పాపన్న గౌడ్ విగ్రహం బహూకరిస్తా..

- హైకోర్టు సీనియర్ లాయర్ క్రిష్ణ గౌడ్



**ప్రజావాణి,ఇనుగుర్తి:** మహబూబాబాద్ జిల్లా ఇనుగుర్తి మండలం చిన్ననాగారం గ్రామానికి చెందిన గౌడ యువజన సంఘం ఇనుగుర్తి మండల అధ్యక్షులు మద్దెల సుధాకర్ గౌడ్ హైకోర్టు సీనియర్ లాయర్, మానుకోట గౌడ ముద్దుబిడ్డ నలమాస క్రిష్ణ గౌడ్ తో మంగళవారం భేటీ అయ్యారు. పాపన్న జయంతి వేడుకలను పురస్కరించుకొని జిల్లా కేంద్రం మానుకోటలో జరిగిన వేడుక అనంతరం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా సుధాకర్ గౌడ్ చిన్ననాగారంలో సర్దార్ పాపన్న గౌడ్ విగ్రహం ఏర్పాటు చేయనున్నట్లు సూచనప్రాయంగా తెలుపగా తాను సొంత ఖర్చులతో సర్వాయి పాపన్న గౌడ్ విగ్రహాన్ని డొనేట్ చేస్తానని క్రిష్ణ గౌడ్ ముందుకు వచ్చి నట్లు సుధాకర్ గౌడ్ తెలిపారు. బహుజనులతోపాటు అగ్రవర్ణాల్లోని పేదలకు మూడున్నర శతాబ్దాల క్రితమే సంక్షేమ ఫలాలను అందించి ప్రజారంజకంగా పరిపాలించిన పాపన్న గౌడ్ విగ్రహాన్ని బహుకరించడం తమ అదృష్టంగా భావిస్తున్నట్లు కృష్ణ గౌడ్ అన్నారని చెప్పారు.

# హామీలకే పరిమితమైన సర్పంచ్.. సొంత నిధులతో బోర్‌వెల్ మోటార్ ఏర్పాటు చేసిన 1వ వార్డు సభ్యుడు



**సంగారెడ్డి ప్రజావాణి ప్రతినిధి ఆగస్ట్ :18** ముబారక్‌పూర్, సదాశివపేట మండలం సంగారెడ్డి జిల్లా సదాశివపేట మండలం ముబారక్‌పూర్ గ్రామంలోని 1వ వార్డులో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై సర్పంచ్ దృష్టి సారించకపోవడంతో, 1వ వార్డు సభ్యుడు తన సొంత నిధులతో బోర్‌వెల్‌కు మోటార్ ఏర్పాటు చేయించారు. 1వ వార్డులో ప్రజలకు ఇచ్చిన హామీలను సర్పంచ్ ఇప్పటివరకు అమలు చేయలేదని వార్డు సభ్యుడు ఆరోపించారు. సమస్యలను పలుమార్లు సర్పంచ్ దృష్టికి తీసుకెళ్లినప్పటికీ పరిష్కారం కాలేదని తెలిపారు. ముఖ్యంగా నీటి సమస్యతో ప్రజలు ఇబ్బందులు పడుతున్న విషయాన్ని గుర్తించి, గ్రామ ప్రజలకు తక్షణ ఉపశమనం కల్పించేందుకు తన సొంత డబ్బులతో బోర్‌వెల్ మోటార్ ఏర్పాటు చేసినట్లు చెప్పారు. ప్రజలకు ఇచ్చిన హామీలను వెంటనే నెరవేర్చి, 1వ వార్డులో పెండింగ్‌లో ఉన్న సమస్యలను పరిష్కరించాలని వార్డు సభ్యుడు కోరారు. ప్రజా సమస్యల పరిష్కారానికి స్థానిక ప్రజాప్రతినిధులు బాధ్యతగా వ్యవహరించాలని గ్రామస్థులు కోరుతున్నారు

# సమయానికి ఆన్లైన్ పనులు పూర్తి చేయాలి

- అదనపు సీడీపీవో రాజశ్రీ



**రాయికల్, ఆగస్టు 18(ప్రజావాణి):** ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న అంగన్వాడీ సేవల్లో ఎలాంటి లోపాలు ఉండకూడదనే ఉద్దేశంతో రాయికల్ పట్టణంలోని పలు కేంద్రాలను మంగళవారం అదనపు సిడిపివో రాజశ్రీ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆమె ప్రీస్కూల్ కార్యకలాపాలు, ఆన్లైన్ మరియు ఆఫ్లైన్ విధానాలను పరిశీలించారు. ఆన్లైన్లో ఉన్న సమస్యలపై అంగన్వాడీ టీచర్లలకు సరైన సూచనలు చేశారు. అనంతరం ఆమె మాట్లాడుతూ ప్రీస్కూల్ పిల్లల నమోదు శాతాన్ని మరింత పెంచాలని, పిల్లలకు నిర్ణీత సమయంలో ప్రీస్కూల్ విద్య అందించాలని సూచించారు. ప్రతి ఆన్లైన్ పనిని కూడా సమయానికి పూర్తి చేయాలని ఆదేశించారు. ఏవైనా సమస్యలు ఉంటే తమ దృష్టికి తీసుకురావాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ ఉపాధ్యాయినిలు సుజాత, రమాదేవి, రాజేశ్వరి, ఉమాదేవి, పుష్పలత తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జయంతి వేడుకలు



**ఓదెల/పెద్దపల్లి ఆగస్ట్ 18 ప్రజావాణి :** తెలంగాణ గడ్డపై వీరత్వానికి, పోరాట స్ఫూర్తికి ప్రతీకగా నిలిచిన తొలి బహుజన వీరుడు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 376వ జయంతి వేడుకలు ఓదెల మండల కేంద్రంలో గౌడ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ విగ్రహానికి పెద్దపల్లి మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ గుండేటి ఐలయ్య యాదవ్ గౌడ సంఘం సోదరులతో కలిసి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా గుండేటి ఐలయ్య యాదవ్ మాట్లాడుతూ, సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ ధైర్యం, సాహసం, అణగారిన వర్గాల కోసం ఆయన చేసిన పోరాటం నేటి తరానికి స్ఫూర్తిదాయకమని అన్నారు. పాపన్న గౌడ్ ఆశయాలను స్ఫూర్తిగా తీసుకొని సమాజ అభ్యున్నతికి ప్రతి ఒక్కరూ ఐక్యంగా కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, గౌడ సంఘం నాయకులు, యువజన నాయకులు, గ్రామ గౌడ సంఘం పెద్ద మనుషులు, మహిళలు తదితరులు పాల్గొని సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్‌కు ఘనంగా నివాళులర్పించారు.

## ముస్లిం బజార్‌లో తాగునీటి సమస్య పరిష్కారం: సర్పంచ్ రామకోటిరెడ్డికి కృతజ్ఞతలు



**చింతలపాలెం ఆగస్టు 18 (ప్రజావాణి)** చింతలపాలెం మండల కేంద్రంలోని 1వ వార్డు ముస్లిం బజార్‌లో నెలకొన్న తాగునీటి సమస్యను గ్రామ సర్పంచ్ కందుల రామకోటిరెడ్డి పరిష్కరించారు. వార్డులోని 10 కుటుంబాల దాహార్తిని తీర్చేందుకు సుమారు ?50,000 నిధులతో కొత్త పైప్‌లైన్‌ను ఏర్పాటు చేయించారు. దీంతో స్థానిక ప్రజలు హర్షం వ్యక్తం చేస్తూ, సమస్యను సత్వరమే పరిష్కరించిన సర్పంచ్‌కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ, గ్రామ ప్రజల మౌలిక వసతుల కల్పనకు ఎల్లప్పుడూ ప్రాధాన్యత ఇస్తామని, తాగునీటి సమస్య రాకుండా చూస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ జంగాల అనంతమ్మ పుల్లయ్య, బీఆర్ఎస్ మాజీ మండల అధ్యక్షులు మోర్తాల వెంకటరెడ్డి, 6వ వార్డు సభ్యులు, సీపీఎం నాయకులు షేక్ మస్తాన్, జనగా వెంకన్న, మాజీ నీటి సంఘం చైర్మన్ పంతులు జానీ, షేక్ అబ్దుల్, రేషన్ డీలర్ షేక్ రియాజ్, జాన్ పాషా, శ్రీను, గ్రామ పంచాయతీ సిబ్బందితో పాటు వార్డు ప్రజలు, సీపీఎం, టీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

## కమలాపూర్ మండల్ లో గ్రామ కాంగ్రెస్ కమిటీ ఎన్నిక



**ప్రజావాణి ఆగస్టు 18** కమలాపూర్ మండలంలో సమావేశాలు ఈరోజు డిసిసి అధ్యక్షులు వెంకటరామిరెడ్డి గారి మరియు హుజరాబాద్ నియోజకవర్గం ఇన్చార్జి ఓడితల ప్రణయ్ బాబు గారి ఆదేశాలతో కమలాపురం మండల కాంగ్రెస్ అధ్యక్షులు వాసాల శ్రీనివాస్ అధ్యక్షతన డిసిసి నుండి నిర్మించబడిన మండల ఎన్నికల ఇన్చార్జీలు పాడి కల్పన రెడ్డి గారు కరాబ్ రాజేశ్వరరావు విజయ పర్యవేక్షకులుగా హాజరవగా మండలంలోని గోపాలపూర్ శనిగరం మదన్నపేట గునిపర్తి శ్రీరామ పల్లి అంబాల గ్రామంలో కాంగ్రెస్ గ్రామ కమిటీల కోసం సమావేశం ఏర్పాటు చేసి ఆశావాహుల పేర్లను నమోదు చేసుకోనైనది గూనిపర్తి గ్రామంలో దొడ్డి పార్టీ మధుకర్ గారిని అంబాల గ్రామంలో మాజీ సర్పంచ్ జేరిపోతుల బిక్షపతి గారిని గ్రామ శాఖ అధ్యక్షులుగా ఏకగ్రీవంగా ఎన్నుకో నైనది దొడ్డి పార్టీ మధుకర్ గారిని జేరిపోతుల బిక్షపతి గారిని అభినంది ఇట్టి కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు తవుటం రవీందర్ బాలసాని రమేష్ గౌడ్ పోడేటి బిక్షపతి తడక శ్రీకాంత్ చేరుపల్లి రామచంద్ర పుల్ల శోభన్ బాబు మార్కెట్ డైరెక్టర్ కీర్తి విజేందర్ గూడెపు మొగిలయ్య తదితరులు పాల్గొన్నారు

## మిడియా మిత్రులతో ముఖాముఖి.

- మాజీ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్



**చిలుకూరు ఆగస్టు18 (ప్రజావాణి):** కోదాడ నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్ మీడియా మిత్రులతో (జర్నలిస్టులతో) సమావేశమై నియోజకవర్గ ప్రభుత్వ పథకాలు,సమకాలీన రాజకీయ అంశాలపై ముఖాముఖి నిర్వహించారు.నియోజకవర్గంలో పెండింగ్‌లో ఉన్న అభివృద్ధి పనుల త్వరితగతిన జరిగేటట్లు,ప్రజల సమస్యలు, వాటి పరిష్కారానికి తీసుకుంటున్న చర్యలను పరిష్కరించాలని,రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాల అమలు తీరు,స్థానిక రాజకీయ పరిణామాలు, భవిష్యత్ ప్రణాళికలు సిద్ధం చేస్తున్నామని మీడియా మిత్రులతో పంచుకోవటం జరిగింది.

## ఆపదలో రక్తదానం.. అహ్మద్ బాయ్‌కు అభినందనలు





**షాద్‌నగర్ ప్రజావాణి ఆగస్టు 18:** వికారాబాద్‌కు చెందిన ఓ మహిళకు శస్త్రచికిత్స కోసం అత్యవసరంగా ఏబీ పాజిటివ్ రక్తం అవసరం కాగా, రక్తం లభించక ఇబ్బందులు ఎదురయ్యాయి. ఈ విషయం తెలుసుకున్న యువసత్తా లక్ష్మణ్ కుమార్ వెంటనే స్పందించి రక్తదాత కోసం ప్రయత్నించారు. ఫరూక్‌నగర్‌కు చెందిన అహ్మద్ బాయ్ ముందుకు వచ్చి హైదరాబాద్‌లోని సిటీజన్స్ స్పెషాలిటీ హాస్పిటల్‌కు వెళ్లి రక్తదానం చేశారు. అనంతరం మహిళకు శస్త్రచికిత్స విజయవంతంగా జరగడంతో ఆమె కుటుంబ సభ్యులు అహ్మద్ బాయ్, యువసత్తా లక్ష్మణ్ కుమార్‌కు కృతజ్ఞతలు తెలిపారు. ఇది అహ్మద్ బాయ్ 20వసారి రక్తదానం చేయడం విశేషం. ఆపద సమయంలో రక్తదానం చేసి ఎంతోమంది ప్రాణాలను కాపాడేందుకు తన వంతు సహాయం చేయడం ఆయన ప్రత్యేకతగా నిలుస్తోంది. ఈ సందర్భంగా యువసత్తా లక్ష్మణ్ కుమార్ అహ్మద్ బాయ్‌ను అభినందించి ప్రశంసా పత్రాన్ని అందజేశారు. అత్యవసర సమయాల్లో రక్తదానం చేయడం ద్వారా ప్రాణాలను కాపాడవచ్చని, ప్రతి ఒక్కరూ రక్తదానానికి ముందుకు రావాలని ఆయన పిలుపునిచ్చారు.

## నెల్లికుదురు ఎమ్మార్పీఎస్ నూతన కమిటీ



**ప్రజావాణి,నెల్లికుదురు:** మండల కేంద్రంలో పట్టణ ఎమ్మార్పీఎస్ నూతన కమిటీని హెచ్ రవి అధ్యక్షతన జరిగిన సమావేశంలో మంగళవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. దీనికి ముఖ్య అతిథులుగా హాజరైన ఎమ్మార్పీఎస్ మండల నాయకులు తూల్ల వెంకన్న, దండెంపల్లి సైదులు,హెచ్ మహేందర్ ల సమక్షంలో కమిటీని ఎంపిక చేశారు.గ్రామ కమిటీ అధ్యక్షులుగా హెచ్ సుమన్,ఉపాధ్యక్షులుగా హెచ్ యాకయ్య, ఎం.నాగయ్య కోశాధికారిగా హెచ్.కృష్ణమూర్తి అధికార ప్రతినిధిగా హెచ్.చేతన్ కుమార్,సెక్రటరీగా హెచ్. యాకయ్య,కార్యదర్శిగా మచ్చ వెంకన్న, సలహాదారులుగా హెచ్.పెద్ద శీను,హెచ్.అశ్విన్ కుమార్ లను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా నూతన అధ్యక్షులు సుమన్ మాట్లాడుతూ తమపై నమ్మకం ఉంచి అధ్యక్షునిగా ఎన్నుకున్నందుకు నాయకులకు గ్రామస్తులకు కృతజ్ఞతలు తెలిపారు. అందరి సలహాలు సూచనలతో మాదిగల హక్కులు రిజర్వేషన్ల కోసం పోరాడుతామని తెలిపారు.

# వ్యసన రహిత సమాజ నిర్మాణానికి ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలి

- బ్రాహ్మ కుమారీస్ పిలుపు
- చేవెళ్ళలోని పలు కళాశాలల్లో వ్యసన విముక్తి ప్రతిజ్ఞ పోస్టర్ ఆవిష్కరణ చేసిన బ్రహ్మ కుమారీస్
- నశా ముక్త్ భారత్ అభియాన్‌లో భాగంగా ప్రతిజ్ఞ

**రంగారెడ్డి జిల్లా ప్రతినిధి,ఆగస్టు 18 (ప్రజా వాణి)** వ్యసనాలకు ఎంత దూరం ఉంటే అంత మంచిదని బ్రహ్మకుమారీస్ నిర్వాహకులు సంతోష్ అన్నారు. రంగారెడ్డి జిల్లా చేవెళ్ళలోని ప్రభుత్వ జూనియర్ అలాగే డిగ్రీ కళాశాలల తో పాటు శ్రీ చైతన్య వివేకానంద్ కళాశాలల్లో చేవెళ్ళ బ్రాహ్మ కుమారీస్ వాళ్ళతో కలిసి వ్యసన విముక్తికి ప్రజల్లో అవగాహన కల్పించేందుకు బ్రహ్మకుమారీస్ సంస్థ ఆధ్వర్యంలో చేపట్టనున్న 10 కోట్ల వ్యసన విముక్తి ప్రతిజ్ఞల మహా ఉద్యమం పోస్టర్‌ను ఆవిష్కరించి ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా బ్రహ్మకుమారీస్ ప్రతినిధులతో కలిసి నశా ముక్త్ భారత్ అభియాన్ (వ్యసన ముక్త్ భారత్ ప్రచార)లో భాగంగా వ్యసనాల నిర్మూలనకు కట్టుబడి ఉంటామని ప్రతిజ్ఞ చేశారు. అనంతరం విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ సమాజంలో నేటి యువత వ్యసనాలకు లోనై విలువైన జీవితాన్ని కోల్పోతున్నారని ఆవేదన వ్యక్తం చేస్తూ అనేక అంశాలను



విద్యార్థులకు వివరించారు. మద్యం, మాదకద్రవ్యాలు, పొగాకు వంటి వ్యసనాలు వ్యక్తిగత ఆరోగ్యాన్ని దెబ్బతీయడంతో పాటు కుటుంబాలు, సమాజంపై తీవ్ర ప్రభావం చూపుతున్నాయని అన్నారు. ముఖ్యంగా యువత వ్యసనాలకు దూరంగా ఉంటూ ఆరోగ్యకరమైన జీవన విధానాన్ని అలవర్చుకోవాలని సూచించారు. వ్యసన రహిత సమాజ నిర్మాణానికి ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. ఇలాంటి అవగాహన కార్యక్రమాలు ప్రజల్లో చైతన్యం తీసుకురావడంతో పాటు సమాజంలో సానుకూల మార్పుకు దోహదపడతాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో






బ్రహ్మకుమారీస్ సంతోష్ కుమార్ , బాల్ రెడ్డి, తిరుపతి రెడ్డి, వేణుగోపాల్, పాండు యాదవ్, గోపాల్, భాగ్యలక్ష్మీ, శశికళ,ప్రభుత్వ , ప్రైవేటు కళాశాలల ప్రిన్సిపాళ్ళు, అలాగే అధ్యాపకులు సిబ్బంది విద్యార్థులు పాల్గొన్నారు.

# తెలంగాణ బహుజన ఆత్మగౌరవానికి, ధీరత్వానికి ప్రతికగా నిలిచిన సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్

- ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్
- సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ విగ్రహానికి నివాళులు అర్పించిన ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్.మాజీ ఎమ్మెల్యే ప్రతాపరెడ్డి

**షాద్ నగర్ ప్రజావాణి ఆగస్టు 18:** రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ ఫరూఖ్‌నగర్: తెలంగాణ బహుజన ఆత్మగౌరవానికి, ధీరత్వానికి ప్రతీకగా నిలిచిన సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జయంతి సందర్భంగా ఫరూఖ్‌నగర్ ఎంపీడీవో కార్యాలయ ప్రాంగణంలో ఉన్న ఆయన విగ్రహానికి షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు.



ఈ సందర్భంగా ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ మాట్లాడుతూ సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ ధైర్యసాహసాలు, పోరాట స్ఫూర్తి, బహుజనుల ఆత్మగౌరవం కోసం చేసిన కృషి చిరస్మరణీయమని అన్నారు. ఆయన ఆశయాలను నేటి తరం ఆదర్శంగా



తీసుకోవాలని పిలుపునిచ్చారు.. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే ప్రతాపరెడ్డి. మాజీ ఎంపీపీ శివశంకర్ గౌడ్. కొత్తూరు గోవర్ధన్ గౌడ్.తదితర కాంగ్రెస్ పార్టీ నాయకులు. గౌడ్ సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు..

# మైలార్‌దేవ్‌పల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసిన అదనపు కలెక్టర్ డాక్టర్ కిరణ్మయ్

- ఆసుపత్రికి వచ్చే ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందించాలని సిబ్బందికి సూచన

**రంగారెడ్డి జిల్లా ప్రతినిధి ఆగస్టు 18 (ప్రజా వాణి)** మైలార్‌దేవ్‌పల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసిన అదనపు కలెక్టర్ డాక్టర్ కిరణ్మయ్ రంగారెడ్డి జిల్లా అదనపు కలెక్టర్ డాక్టర్ కిరణ్మయి మంగళవారం మైలార్‌దేవ్‌పల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ తనిఖీలో జిల్లా వైద్య మరియు ఆరోగ్య అధికారి డాక్టర్ స్వర్ణ కుమారి పాల్గొన్నారు.
ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ వైద్య కేంద్రంలోని వైద్య సేవలు, రోగుల నమోదు, సిబ్బంది హాజరు, మందుల లభ్యత, ల్యాబొరేటరీ సేవలు, శుభ్రత, రికార్డుల నిర్వహణ తదితర అంశాలను పరిశీలించారు. ఆసుపత్రికి వచ్చే ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందించాలని సిబ్బందికి సూచించారు. ప్రభుత్వం అందిస్తున్న ఉచిత వైద్య సేవలు, మందులు, వివిధ ఆరోగ్య కార్యక్రమాల ప్రయోజనాలను ప్రజలకు పూర్తిస్థాయిలో అందేలా



చూడాలని అధికారులను ఆదేశించారు. రోగులతో మర్యాదగా వ్యవహరిస్తూ, వారి సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలని సూచించారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో పారిశుద్ధ్యం, బయోమెడికల్ వ్యర్థాల నిర్వహణ, అవసరమైన మందుల నిల్వ



తదితర అంశాలపై ప్రత్యేక దృష్టి సారించాలని అదనపు కలెక్టర్ సూచించారు. జిల్లా వైద్య మరియు ఆరోగ్య అధికారి డాక్టర్ స్వర్ణ కుమారి మాట్లాడుతూ, జిల్లాలోని అన్ని ప్రభుత్వ ఆరోగ్య కేంద్రాల్లో వైద్య సేవల నాణ్యతను నిరంతరం పర్యవేక్షిస్తున్నామని తెలిపారు. ప్రజలకు అందుబాటులో ఉండే విధంగా వైద్య సిబ్బంది సేవలు అందించాలని సూచించారు. ఈ ఆకస్మిక తనిఖీలో వైద్యులు, ఆరోగ్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ రాష్ట్ర PR&RD జాయింట్ కమిషనర్ శ్రీనాథ్ పలు కార్యక్రమాలపై ఆరా..







**ఆత్మకూరు,18 ఆగస్టు ( ప్రజావాణి )** ఆత్మకూరు మండలంలో ఆత్మకూర్ మండల ప్రజా పరిషత్ కార్యాలయము,పెంచికలపేట, అగ్రం పహాడ్ గ్రామపంచాయతీలను సందర్శించడం జరిగింది. ఇందులో భాగంగా పెంచికలపేటలోని ఎగితే రాజయ్య గారి పొలంలో ఒక లక్ష 18 వేల రూపాయలతో VB G RAM G నిధులతో నిర్మిస్తున్న ఫాంపాండు పనులను సందర్శించి కూలీలతో మాట్లాడడం జరిగింది ఎల్నినో ప్రభావం ఉన్న ప్రస్తుత పరిస్థితులలో పాంపాండు నిర్మాణాలు, ఇంకుడు గుంతల నిర్మాణాలు చేపట్టడం అత్యంత అవసరమని అందరూ దీనికి సహకరించాలని కోరడం జరిగింది. తదుపరి గత సంవత్సరం MGN-REGS నిధులతో మాదాసి కమల గారి పొలంలో ఒక లక్ష రూపాయల ఖర్చుతో నిర్మించినటు వంటి పాంపండును సందర్శించి అట్టి రైతుతో మాట్లాడినారు. తన పాంపాండ్ లో చేపలు పెంచుతున్న తీరును చూసి రైతును అభినందించడం జరిగింది. అందరు రైతులు కూడా వి బి జి రాంజీ ద్వారా చేపడుతున్న ఇట్టి పాంపాండ్ పనులను సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. అనంతరం తిరుమలగిరి గ్రామపంచాయతీ సమగ్ర అభివృద్ధి ప్రణాళిక డాటా నమోదు కార్యక్రమాన్ని మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో తనిఖీ చేయడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో డిపిఓ రమాకాంత్, ఎంపీడీవో శ్రీనివాస్ రెడ్డి, డిఎల్పిఓ రవిబాబు, ఎంపీఓ యోగిత, ఏపీవో రాజిరెడ్డి, పంచాయతీ కార్యదర్శి బుచ్చిరెడ్డి, ఫీల్డ్ అసిస్టెంట్ పాష తదితరులు పాల్గొన్నారు.

# టీబి ముక్త భారత్ అభియాస్ పేస్- 2 కార్యక్రమం

**ఆత్మకూరు, 18 ఆగస్టు ( ప్రజావాణి )** ఆత్మకూరు మండలంలో గ్రామపంచాయతీ నందు టీబీ ముక్త్ అభియాన్ ఫేస్ 2 ఆరోగ్య శిబిరము నందు క్షయ వ్యాధి ఎక్స్రే పరీక్షలు మరియు కంటి పరీక్షలు నిర్వహించడం జరిగినది. ఈ కార్యక్రమమునందు జిల్లా టీబీ వైద్యాధికారి డాక్టర్ ప్రదీప్ రెడ్డి గారు మాట్లాడుతూ వృద్ధులు, ధూమపానము, మద్యపానము, హెచ్ఐవి, బాడీ మాస్ ఇండెక్స్ తక్కువగా ఉన్నవారు, 14 సంవత్సరాలు పైబడిన వారందరికీ, వారి సన్నిహితులకు అందరికీ వైద్య పరీక్షలు నిర్వహించి ఎక్సరే, తెమడ పరీక్షలు, కంటి పరీక్షలు నిర్వహించి, కేఎంసి సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ కు శాంపిల్సు పంపించడం జరిగినది ఈ కార్యక్రమము నందు ఆత్మకూరు మెడికల్ ఆఫీసర్ డాక్టర్ స్పందనగారు మాట్లాడుతూ హై రిస్క్ గ్రామాల కింద మన ఆత్మకూరు ఎంపికైనందున ఈరోజు 182 మందికి టీబి పరీక్షలు 102 మందికి కంటి పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆత్మకూరు మండల ప్రజలకు సీజనల్ వ్యాధుల పట్ల జాగ్రత్తగా ఉండాలని సూచన చేశారు ఇట్టి శిబిరము నందు ఆత్మకూరు



సర్పంచ్ గారు పర్వతగిరి మహేశ్వరి, ఇన్చార్జి క్షయ వ్యాధి అధికారి డాక్టర్ ప్రదీప్ రెడ్డి గారు, డాక్టర్ స్పందన గారు, డాక్టర్ నర్సింగరావు గారు ఆప్తమిక్ ఆఫీసర్ ప్రసాద్ గారు, సి హెచ్ ఓ



లు మాధవరెడ్డి, జునేది, ఆరోగ్య పర్యవేక్షకులు రమేష్, రేడియో గ్రాఫర్స్ మహేష్, సిద్ధార్థ, సదానందం, ర్ం శ్రీనివాస్, ఏఎన్ఎం సునీత,ఆశాలు మరియు గ్రామ పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు

# పాలిటెక్నిక్ విద్యను యూనివర్సిటీ పరిధిలోకి తీసుకురావద్దు

- జీఓఎంఎస్ నెం.97ను వెంటనే ఉపసంహరించాలి: ఏఐఎస్ఎఫ్
- రంగారెడ్డి జిల్లా కలెక్టర్‌కు వినతిపత్రం అందజేసిన ఆకాష్ నాయక్

**షాద్‌నగర్ ప్రజావాణి, ఆగస్టు 18:** ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలను శక్తి--యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్సిటీ పరిధిలోకి తీసుకురావాలన్న జీఓఎంఎస్ నెం.97 నిర్ణయాన్ని తక్షణమే ఉపసంహరించుకోవాలని ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర సమితి సభ్యుడు ఆకాష్ నాయక్ డిమాండ్ చేశారు. ఈ మేరకు ఏఐఎస్ఎఫ్ రంగారెడ్డి జిల్లా నాయకులు, విద్యార్థులతో కలిసి జిల్లా కలెక్టర్ సి. నారాయణరెడ్డిని కలిసి వినతిపత్రం అందజేశారు.
ఈ సందర్భంగా ఆకాష్ నాయక్ మాట్లాడుతూ.. పాలిటెక్నిక్ కళాశాలలను పీపీపీ విధానంలో కొనసాగుతున్న యూనివర్సిటీ పరిధిలోకి తీసుకెళ్లడం వల్ల భవిష్యత్‌లో పేద, మధ్యతరగతి,



గ్రామీణ విద్యార్థులపై అధిక ఫీజుల భారం పడే ప్రమాదం ఉందన్నారు. ప్రత్యేక సాంకేతిక విద్యా వ్యవస్థ స్వతంత్రత దెబ్బతినే అవకాశం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు.



డిప్లొమా విద్యార్థుల ఉన్నత విద్య, ప్రభుత్వ ఉద్యోగ అవకాశాలపై ఎలాంటి అనిశ్చితి లేకుండా ప్రభుత్వం స్పష్టమైన విధానాన్ని రూపొందించాలని కోరారు. జీఓఎంఎస్ నెం.97ను వెంటనే ఉపసంహరించడంతో పాటు పాలిటెక్నిక్ విద్య స్వతంత్రతను కాపాడాలని డిమాండ్ చేశారు.అలాగే ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలల్లో ఖాళీగా ఉన్న అధ్యాపక

# తిరుపతి ఎయిర్ బైపాస్ రోడ్డులోని Sonovision Mobile Showroomలో సినీఫక్కీలో జరిగిన భారీ దొంగతనం కేసును కేవలం ఆరు రోజుల వ్యవధిలోనే ఛేదించిన తిరుపతి జిల్లా పోలీసులు.

- కేసును ప్రతిష్టాత్మకంగా తీసుకుని దర్యాప్తును ప్రత్యక్షంగా పర్యవేక్షించిన జిల్లా ఎస్పీ శ్రీ ఎల్. సుబ్బరాయుడు, ఐపీఎస్.'
- బంగ్లాదేశ్ సరిహద్దు మీదుగా చోరీ సొత్తును దేశం దాటించే ప్రయత్నంలో ఉన్న అంతర్రాష్ట్ర మొబైల్ చోరీ ముఠాకు చెందిన నలుగురు నిందితుల అరెస్ట్.
- సుమారు రూ.1.50 కోట్ల విలువైన 195 మొబైల్ ఫోన్లు, 5 Apple Tabs స్వాధీనం.
- తిరుపతి జిల్లా ఇంచార్జి క్రైమ్ అడిషనల్ ఎస్పీ శ్రీ ఆర్ల శ్రీనివాసులు గారి ఆధ్వర్యంలో ప్రత్యేక దర్యాప్తు బృందాల ఏర్పాటు.
- వివిధ కోణాల్లో దర్యాప్తు చేసి, ఇదే తరహా నేర చరిత్ర కలిగిన ముఠాలపై ప్రత్యేక దృష్టి సారించిన దర్యాప్తు బృందాలు.
- జార్ఖండ్, నాగ్‌పూర్ మరియు పశ్చిమ బెంగాల్ రాష్ట్రాలకు ప్రత్యేక బృందాల తరలింపు.
- ఇతర రాష్ట్రాల పోలీసు అధికారులతో సమన్వయం చేసుకుంటూ దర్యాప్తును వేగవంతం చేసిన పోలీసులు
- నిందితులు బంగ్లాదేశ్ సరిహద్దు ప్రాంతానికి చేరుకునేలోపే పశ్చిమ బెంగాల్‌లోని ఫరక్కా సమీపంలో ముగ్గురు ప్రధాన నిందితులతో పాటు ఒక రిసీవర్‌ను అదుపులోకి తీసుకున్న దర్యాప్తు బృందాలు.
- తిరుపతిలో మరో నిందితుడిని అరెస్ట్ చేసి అతని వద్ద నుంచి 20 మొబైల్ ఫోన్లు స్వాధీనం.
- దర్యాప్తు బృందాలను ప్రత్యేకంగా అభినందించి రివార్డులు అందజేసిన జిల్లా ఎస్పీ.
- భవిష్యత్తులో ఇటువంటి ఘటనలు పునరావృతం కాకుండా Vital Installations, పెద్ద వ్యాపార సంస్థలు, వాణిజ్య సముదాయాలు, దుకాణాల్లో అధునాతన భద్రతా వ్యవస్థలు ఏర్పాటు చేసుకోవాలని జిల్లా ఎస్పీ సూచన.




**తిరుపతి 18:** తిరుపతి ఎయిర్ బైపాస్ రోడ్డులోని Sono Vision Mobile Showroom నందు 08-08-2026 తేదీన తెల్లవారుజామున ఎవరికీ అనుమానం రాకుండా గోడకు రంధ్రం వేసి, కొంతమంది గుర్తుతెలియని వ్యక్తులు సినీఫక్కీలో ప్రవేశించి సుమారు రూ.1.50 కోట్ల విలువైన అత్యంత ఖరీదైన మొబైల్ ఫోన్లు మరియు ట్యాబ్‌లను దొంగతనం చేశారు. ఈ విషయాన్ని గుర్తించిన సిబ్బంది పోలీసులకు సమాచారం అందించడంతో కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు.ఈ కేసును అత్యంత ప్రతిష్టాత్మకంగా తీసుకున్న జిల్లా ఎస్పీ శ్రీ ఎల్. సుబ్బరాయుడు, ఐపీఎస్., గారు, తిరుపతి అడిషనల్ ఎస్పీ అడ్మిన్ (క్రైమ్ ఇంచార్జి) శ్రీ ఆర్ల శ్రీనివాసులు, తిరుమల అడిషనల్ ఎస్పీ శ్రీ ×. రామకృష్ణ, తిరుపతి డీఎస్పీ శ్రీ భక్తవత్సలం ఆధ్వర్యంలో ప్రత్యేక దర్యాప్తు బృందాలను ఏర్పాటు చేశారు. సంఘటనపై తిరుపతి క్రైమ్ పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.కేసు దర్యాప్తులో భాగంగా క్రైమ్ ఇన్‌స్పెక్టర్లు, జశ్రీబవం Team, Cyber Crime, Command Control సిబ్బందితో పాటు ఇతర అధికారులు మరియు సిబ్బందితో ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేశారు. సంఘటనా స్థలాన్ని క్షుణ్ణంగా పరిశీలించి, నేరం జరిగిన తీరును విశ్లేషించారు. సాంకేతిక ఆధారాలతో పాటు వివిధ కోణాల్లో దర్యాప్తు చేపట్టారు. నేరం జరిగిన తీరును బట్టి దేశంలోని మొబైల్ షోరూమ్‌లను లక్ష్యంగా చేసుకుని భారీ స్థాయిలో మొబైల్ ఫోన్లను చోరీ చేసి ఇతర దేశాలకు తరలించే ముఠాలపై ప్రత్యేకంగా దృష్టి సారించి, ఖచ్చితమైన సమాచారాన్ని సేకరించారు.ఈ తరహా నేరాలకు పాల్పడే ముఠాలు జార్ఖండ్, బిహార్, పశ్చిమ బెంగాల్ రాష్ట్రాల్లో ఉన్నట్లు గుర్తించి, వెంటనే ప్రత్యేక దర్యాప్తు బృందాలను జార్ఖండ్, నాగ్‌పూర్ మరియు పశ్చిమ బెంగాల్ రాష్ట్రాలకు పంపించారు.దర్యాప్తు బృందాలు సంబంధిత ఇతర రాష్ట్రాల పోలీసు అధికారులతో ఎప్పటికప్పుడు సమన్వయం చేసుకుంటూ ముందుకు సాగాయి. జార్ఖండ్ మరియు పశ్చిమ బెంగాల్ రాష్ట్రాల స్థానిక పోలీసుల సహకారంతో లభించిన ఖచ్చితమైన సమాచారం తో, నిందితులు చోరీ సొత్తుతో కలిసి బంగ్లాదేశ్ సరిహద్దు సమీపంలోని మాల్దా ప్రాంతానికి చేరుకుంటున్నట్లు గుర్తించారు. దీంతో పశ్చిమ బెంగాల్ రాష్ట్రంలోని ఫరక్కా సమీపంలో దర్యాప్తు బృందాలు నేరం జరిగిన ఆరు రోజులలోపే ముగ్గురు ప్రధాన నిందితులతో పాటు ఒక రిసీవర్‌ను చాకచక్యంగా అదుపులోకి తీసుకున్నాయి.వారి వద్ద నుంచి Sono Vision Electronics Showroomలో చోరీకి గురైన 175 మొబైల్ ఫోన్లు మరియు 5 ూాజూాజూాశ్రీవ ఖుఎం స్వాధీనం చేసుకున్నారు. 14-08-2026 తేదీన సంబంధిత జాంగిపూర్ మెజిస్ట్రేట్ గారి ముందు నిందితులను హాజరుపరిచి, వారిని తిరుపతి 5వ అదనపు సివిల్ జడ్జి (జూనియర్ డివిజన్) వారి ముందు హాజరుపరచేందుకు Transit Warrant పొంది, నిందితులతో పాటు చోరీకి గురైన మొబైల్ ఫోన్లు మరియు ఇతర వస్తువులను తిరుపతికి తీసుకువచ్చారు.విచారణలో నిందితుల ద్వారా లభించిన సమాచారంతో ఈ రోజు ఉదయం నిందితుల్లో ఒకరైన టోనిక్ షేక్ సోదరుడు అనికుల్ షేక్ను తిరుపతి--రేణిగుంట రోడ్డులోని నారాయణాద్రి హాస్పిటల్ సమీపంలో అరెస్ట్ చేసి, అతని వద్ద నుంచి 20 మొబైల్ ఫోన్లు స్వాధీనం చేసుకున్నారు.ఈ వివరాలను తిరుపతి జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయం నందు ఏర్పాటుచేసిన పత్రిక సమావేశంలో జిల్లా ఎస్పీ శ్రీ. ఎల్. సుబ్బరాయుడు ఐపీఎస్., గారు వివరాలను వెల్లడించారుఅత్యంత స్వల్ప వ్యవధిలో, కేవలం ఆరు రోజుల్లోనే ఈ కేసును ఛేదించడంలో కీలక పాత్ర పోషించిన తిరుపతి అడిషనల్ ఎస్పీ అడ్మిన్ (క్రైమ్ ఇంచార్జి) శ్రీ ఆర్ల శ్రీనివాసులు, తిరుమల అడిషనల్ ఎస్పీ శ్రీ I. రామకృష్ణ పర్యవేక్షణలో కేసును ఛేదించిన ఇన్‌స్పెక్టర్లు శివకుమార్ రెడ్డి, అబ్బన్న, ఎస్ఐలు నాగార్జున రెడ్డి, సుబ్బారెడ్డి, చిరంజీవి, సిబ్బంది మోహన్ కుమార్, చంద్రశేఖర్, గౌస్ ఆరిఫ్, మునిరాజు, గోపికృష్ణ మరియు మురళిలను జిల్లా ఎస్పీ గారు ప్రత్యేకంగా అభినందించి, తగిన రివార్డులను అందజేశారు.

- దర్యాప్తులో వెలుగులోకి వచ్చిన అంశాలు

ముద్దాయిలు జార్ఖండ్ రాష్ట్రంలోని సాహెబ్‌గంజ్ జిల్లాలోని పలు ప్రాంతాలకు చెందినవారని, ఒక ముఠాగా ఏర్పడి ఇదే తరహా నేరాలకు పాల్పడుతున్నారని దర్యాప్తులో వెల్లడైంది.
ఈ ముఠాలోని సభ్యులు ముఖ్యంగా పెద్ద మొబైల్ షాపులను లక్ష్యంగా చేసుకుని దొంగతనాలకు పాల్పడుతున్నారు. చోరీ చేసిన వెంటనే పశ్చిమ బెంగాల్ రాష్ట్రంలోని తమ పరిచయస్తుల ద్వారా మాల్దా సమీపంలోని ప్రాంతాలకు తరలించి, అక్కడి నుంచి బంగ్లాదేశ్, నేపాల్ దేశాలకు చోరీ సొత్తును తరలిస్తున్నట్లు దర్యాప్తులో వెల్లడైంది.
ఈ కేసులో ప్రధాన నిందితుడైన Alam Shaik, వయస్సు 49 సంవత్సరాలు, Pairapur, Sahebganj District,



Jharkhand Stateపై జార్ఖండ్, మహారాష్ట్ర, మధ్యప్రదేశ్, ఉత్తరప్రదేశ్ మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల్లో సుమారు 12 కేసులు ఉన్నట్లు గుర్తించారు. ముఖ్యంగా ఉత్తరప్రదేశ్ రాష్ట్రంలో అతనిపై Gangsters and Anti-Social Activities (Prevention) Aిc కింద కేసు నమోదు కాగా, సుమారు రెండు సంవత్సరాల పాటు జైలులో ఉన్నట్లు దర్యాప్తులో వెల్లడైంది. ప్రస్తుతం కూడా ఉత్తరప్రదేశ్, మధ్యప్రదేశ్ పోలీసులకు చిక్కకుండా తప్పించుకుని తిరుగుతున్నట్లు గుర్తించారు.
ఈ గ్యాంగ్‌ను అరెస్ట్ చేయడం ద్వారా ఆంధ్రప్రదేశ్‌తో పాటు ఇతర రాష్ట్రాల్లో ఇదే తరహాలో మొబైల్ షాపులను లక్ష్యంగా చేసుకుని దొంగతనాలకు పాల్పడేందుకు వారు రూపొందించిన ప్రణాళికలను అడ్డుకున్నట్లు పోలీసులు తెలిపారు.

**- వ్యాపార సంస్థల యజమానులకు జిల్లా ఎస్పీ సూచనలు.**

ఈ సందర్భంగా తిరుపతి జిల్లా ఎస్పీ గారు తిరుపతి నగరంలోని అన్ని నగల దుకాణాలు, పెద్ద వ్యాపార సంస్థలు, వాణిజ్య సముదాయాలు మరియు ఇతర దుకాణాల యజమానులు తమ వ్యాపార ప్రాంగణాల్లో అధునాతన Alarming Systemతో కూడిన Motion Detection Camerasను ఏర్పాటు చేసుకోవాలని సూచించారు.అదేవిధంగా, దుకాణాలు మరియు వ్యాపార సంస్థల భద్రతను మరింత పటిష్టం చేసేందుకు ప్రైవేట్ సెక్యూరిటీ సిబ్బందిని నియమించుకోవడంతో పాటు, దొంగతనాలు మరియు ఇతర అవాంఛనీయ ఘటనలు జరగకుండా ముందస్తు నివారణ చర్యలు చేపట్టాలని కోరారు.

అరెస్టు కాబడిన ముద్దాయిల వివరాలు

1. ఆలమ్ షేక్, వయస్సు 49 సంవత్సరాలు, తండ్రి పేరు మంతు షేక్, ఉత్తర్ పియర్పూర్, పియర్పూర్ పోస్టు, సాహెబ్‌గంజ్ జిల్లా, జార్ఖండ్ రాష్ట్రం.
2. ఎం.డి. బసీరుద్దీన్ షేక్, వయస్సు 66 సంవత్సరాలు, తండ్రి పేరు ఆజాద్ అలీ, పియర్పూర్, సాహెబ్‌గంజ్ జిల్లా, జార్ఖండ్ రాష్ట్రం.
3. టోనిక్ షేక్, వయస్సు 32 సంవత్సరాలు, తండ్రి పేరు నసీరుద్దీన్ షేక్, ఖట్టి టోలా, ఉత్తర్ పాల్సాచి పోస్టు, సాహెబ్‌గంజ్ జిల్లా, జార్ఖండ్ రాష్ట్రం.
4. ఎం.డి. అష్మోల్ హక్ ఏ సోహెల్, వయస్సు 34 సంవత్సరాలు, తండ్రి పేరు డి. అసనూల్ హక్ (Late), ఫరక్కా బ్యారేజ్ ప్రాజెక్ట్, ముర్షిదాబాద్, పశ్చిమ బెంగాల్ రాష్ట్రం. (Receiver)
5. అనికుల్ షేక్, వయస్సు సుమారు 26 సంవత్సరాలు, తండ్రి పేరు నసీరుద్దీన్ షేక్, జాఫర్ తోలా, ఉత్తర్ పాల్సాచి, సాహెబ్‌గంజ్ జిల్లా, జార్ఖండ్ రాష్ట్రం.

# సంగారెడ్డిలో పాస్‌పోర్ట్ సేవా కేంద్రం ఏర్పాటుకు అడుగులు

- యువజన సంఘాల సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మెట్టుశ్రీధర్




Dr. Pemmasani Chandra Sekhar
Minister of State for Communications and Rural Development, Government of India
Dear Shri Raghunandan Rao Madhavaneni Ji,
I am in receipt of your D.O. letter No. Lr.No.753/MP-MEDAK dated 12.08.2026 regarding upgradation of Sangareddy Head Post Office to a Model Post Office with a specialized Parcel Handling Unit and Post Office Passport Seva Kendra (POPSK).
Above matter has been referred to the concerned Department.
With regards.
Yours sincerely,
ISSUED
(Dr. Pemmasani Chandra Sekhar)
Shri Raghunandan Rao Madhavaneni,
Hon'ble Member of Parliament (Lok Sabha),
Ranga Reddy District, Hyderabad, Telangana – 500032.

**పటాన్చెరువు,ఆగస్టు18 (ప్రజావాణి):** సంగారెడ్డి ప్రధాన తపాలా కార్యాలయాన్ని ఆదర్శ తపాలా కార్యాలయంగా ఆధునీకరించడంతో పాటు ప్రత్యేక పార్సెల్ నిర్వహణ విభాగం, పాస్‌పోర్ట్ సేవా కేంద్రం ఏర్పాటు చేయాలన్న ప్రతిపాదనపై కేంద్ర సమాచార, గ్రామీణాభివృద్ధి శాఖ సహాయ మంత్రి డా. పెమ్మసాని చంద్రశేఖర్ స్పందించి సంబంధిత శాఖకు పంపడం శుభపరిణామమని యువజన సంఘాల సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మెట్టుశ్రీధర్ అన్నారు.యువజన సంఘాల సమితి రాష్ట్ర అధ్యక్షుడు కూన వేణు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మెట్టుశ్రీధర్ సంయుక్తంగా మాట్లాడుతూ.. సంగారెడ్డిలో పాస్‌పోర్ట్ సేవా కేంద్రం ఏర్పాటు చేయాలన్న ప్రజల డిమాండ్‌పై గతంలో ప్రజలు, విద్యార్థులు, యువత నుంచి సంతకాల సేకరణ కార్యక్రమం నిర్వహించినట్లు తెలిపారు. ఈ అంశంపై స్పందించిన కేంద్ర మంత్రి డా. పెమ్మసాని చంద్రశేఖర్‌కు, చొరవ తీసుకున్న మెదక్ ఎంపీ మాధవనేని రఘునందన్ రావుకు యువజన సంఘాల సమితి తరఫున మెట్టుశ్రీధర్ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.సంగారెడ్డిలో పాస్‌పోర్ట్ సేవా కేంద్రం ఏర్పాటైతే జిల్లాలోని విద్యార్థులు, విదేశాలకు వెళ్లే యువతతో పాటు సాధారణ ప్రజలకు ఎంతో ప్రయోజనం కలుగుతుందని అన్నారు. పాస్‌పోర్ట్ సేవల కోసం హైదరాబాద్‌కు వెళ్లాల్సిన అవసరం తగ్గి, స్థానికంగానే సేవలు పొందే అవకాశం కలుగుతుందని పేర్కొన్నారు.

# విధుల్లో చేరిన సూపర్ వైజర్ పద్మ



**ప్రజావాణి న్యూస్.లక్షెట్టిపేట, ఆగష్టు 18:** పట్టణంలోని ఐసీడీఎస్ అంగన్వాడీ సెక్టార్ 1 కు ఇటీవల బదిలీపై వచ్చిన సూపర్ వైజర్ పద్మ విధుల్లో చేరారు. ఈ సందర్భంగా మున్సిపాలిటీ పరిధి లోని నీరజ రాణి సెంటర్ లో సూపర్ వైజర్ పద్మకు అంగన్వాడీ టీచర్స్ ఘనంగా స్వాగతం పలికి,సన్మానం చేశారు.అనంతరం నూతన సూపర్ వైజర్ పద్మ మాట్లాడుతూ ప్రభుత్వ మార్గదర్శకాలకనుగుణంగా టీచర్స్, సిబ్బంది పరస్పర సహకారంతో అంగన్వాడీ సెంటర్ లలో మంచి ఫలితాలు వచ్చేందుకు కృషి చేస్తామని తెలిపారు. విధుల్లో అప్రమత్తంగా ఉండాలని, నిర్లక్ష్యం వహించరాదని సూచించారు. ఈ కార్యక్రమంలో టీచర్స్ జ్యోతి, శంకరమ్మ, లక్ష్మి, రాధిక, నీరజరాణి, దుర్గ, కృష్ణవేణి,శాంత, రాజమణి, లత, విజయలక్ష్మి, సుగుణ తదితరులు పాల్గొన్నారు.

# కేసీఆర్ పథకాలు యథావిధిగా కొనసాగించాలని ధర్నా

దామరంచ గ్రామంలో బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో కేసీఆర్ ప్రభుత్వం అమలు చేసిన ప్రజా సంక్షేమ పథకాలను యథావిధిగా కొనసాగించాలని డిమాండ్ చేస్తూ ధర్నా కార్యక్రమం నిర్వహించనున్నారు.దామరంచ గ్రామ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు సయ్యద్ ఆదం పటేల్ ఆధ్వర్యంలో చేపట్టనున్న



ఈ ధర్నాలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, వార్డు సభ్యులు, పార్టీ పెద్దలు, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొననున్నారు.స్థలం: బాన్సువాడ--బీర్కూర్ ప్రధాన రహదారి, దామరంచ గ్రామం.ప్రజా సంక్షేమ పథకాల పరిరక్షణ కోసం నిర్వహిస్తున్న ఈ ధర్నా కార్యక్రమాన్ని విజయవంతం చేయడానికి పార్టీ నాయకులు, కార్యకర్తలు, వార్డు సభ్యులు, ప్రజలు పెద్ద సంఖ్యలో హాజరుకావాలని నిర్వాహకులు కోరారు.

# పాపన్న విగ్రహావిష్కరణకు హాజరైన గుట్టయ్య గౌడ్



**ప్రజావాణి,నెల్లికుదురు:** సర్దార్ సర్వాయి పాపన్న జయంతి పురస్కరించుకొని హైదరాబాదు ట్యాంక్ బండ్ మీద మంగళవారం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేతుల మీదుగా పాపన్న విగ్రహం ఆవిష్కరించిన వేడుకకు నెల్లికుదురు మండలం నైనాల గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నేత మాజీ ఎంపీటీసీ పెరుమాండ్ల గుట్టయ్య గౌడ్ హాజరయ్యారు. ఈ సందర్భంగా గుట్టయ్య గౌడ్ మాట్లాడుతూ నవాబు రాజులైన నియంతల నుంచి తెలంగాణలోని గోల్కొండ ప్రాంతాన్ని కాపాడిన సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ విగ్రహం ఏర్పాటు చేయడం ఎంతో గర్వకారణమన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి మహనీయుల పట్ల ఉన్న గౌరవభావం చిత్తశుద్ధి పాపన్న విగ్రహం ఏర్పాటుతో మరోసారి నిరూపితమైందని తెలిపారు.

# మరమ్మత్తు పనులను త్వరితగతిన పూర్తి చేయండి

- మార్కెట్ యార్డ్ చైర్ పర్సన్ బల్లా పల్లవి సిబ్బందికి ఆదేశం

**అనంతపురం బ్యూరో ఆగస్టు 18 మన ప్రజా వాణి** 



అనంతపురం నగర సమీపంలో ఉన్న మార్కెట్ యార్డ్ వద్ద శనివారం రాత్రి లారీ ఢీకొనడంతో క్యాటిల్ మార్కెట్ సమీపంలోని గోడ కూలిపోయి, గేట్ పడిపోయింది. గేట్‌ను వెంటనే పునర్నిర్మించి అందుబాటులోకి తీసుకురావాలని మార్కెట్ యార్డ్ చైర్ పర్సన్ బల్లా పల్లవి ఆదేశించడం జరిగింది. అలాగే షెడ్ సమీపంలోని పైపులకు వేసిన కాంక్రీట్ పగిలిపోవడంతో, వాటి స్థానంలో స్టీల్ పైపులు ఏర్పాటు చేసి, పటిష్టంగా కాంక్రీట్ వేయాలని సంబంధిత సిబ్బందికి చైర్ పర్సన్ బల్లా పల్లవి ఆదేశించడం జరిగింది.

బుధవారం ,
ఆగస్టు 19, 2026
మన సమగ్ర ప్రజావాణి తెలుగు దైలీ



# పలాస మినీ స్టేడియం పనులు త్వరగా పూర్తిచేయాలి

● శాప్ చైర్మన్ రవి నాయుడును కోరిన ఎమ్మెల్యే గౌతు శిరీష



**పలాస, ప్రజావాణి ప్రతినిధి** పలాస నియోజకవర్గ అభివృద్ధిలో భాగంగా క్రీడా మౌలిక వసతులపై ప్రత్యేక దృష్టి సారించిన పలాస ఎమ్మెల్యే శ్రీమతి గౌతు శిరీష శాప్ చైర్మన్ రవి నాయుడును కలిశారు. ఈ సందర్భంగా పలాసలో 2019లో ప్రారంభమైన మినీ స్టేడియం నిర్మాణ పనులు ఇప్పటికీ పూర్తికాక అసంపూర్తిగా ఉండిపోవడంపై ఆమె చర్చించారు.మినీ స్టేడియం నిర్మాణం పూర్తయితే పలాస ప్రాంతంలోని క్రీడాకారులకు, యువతకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని ఎమ్మెల్యే తెలిపారు. ప్రస్తుతం అసంపూర్తిగా ఉన్న పనులను త్వరితగతిన పూర్తి చేసేందుకు శాప్ ద్వారా అవసరమైన నిధులు మంజూరు చేసి, పనులు వేగంగా పూర్తయ్యేలా చర్యలు తీసుకోవాలని శాప్ చైర్మన్ రవి నాయుడును కోరారు.పలాస ప్రాంతంలో క్రీడలకు మరింత ప్రోత్సాహం కల్పించడంతో పాటు యువతకు మెరుగైన క్రీడా సదుపాయాలు అందుబాటులోకి తీసుకురావడమే లక్ష్యంగా ప్రభుత్వం తరపున కృషి చేస్తున్నట్లు ఎమ్మెల్యే గౌతు శిరీష పేర్కొన్నారు.

## ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్ ని కలిసిన అనంతపురం ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ నూతన ఎమ్మెల్సీ దళవాయి రమాదేవి



**అనంత పురం బ్యూరో ఆగస్టు 18 ప్రజా వాణి** విజయవాడలోని అసెంబ్లీ ప్రాంగణంలో తెలుగుదేశం పార్టీ జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్, ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్ ని అనంతపురం శాసనసభ్యులు దగ్గుపాటి ప్రసాద్ గారు, గవర్నర్ కోటాలో నూతనంగా ఎమ్మెల్సీగా ఎన్నికైన దలవాయి రమాదేవి మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా తనకు ఎమ్మెల్సీగా అవకాశం కల్పించిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కి, మంత్రి నారా లోకేష్ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు కి, అనంతపురం ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ కి దలవాయి రమాదేవి టీడీపీ బీసీ సెల్ రాష్ట్ర అధికార ప్రతినిధి దలవాయి వెంకటనారాయణ ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. తనపై నమ్మకం ఉంచి ఎమ్మెల్సీగా అవకాశం కల్పించిన పార్టీ అధినాయకత్వానికి కృతజ్ఞతలు తెలియజేశారు. అనంతపురం నియోజకవర్గంలోని టిడిపి క్లస్టర్ ఇంచార్జ్, వడ్డెర సామాజిక వర్గానికి చెందిన దలవాయి రమాదేవి గారికి ఎమ్మెల్సీగా అవకాశం కల్పించడంపై ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ హర్షం వ్యక్తం చేశారు

## విస్తృత స్థాయి కార్యవర్గ సమావేశం లో పాల్గొన్న బిజెపి నేత అంకాల్ రెడ్డి





**అనంత పురం ఆగస్టు 18 ప్రజా వాణి** విశాఖపట్టణం లోని వైజాగ్ కన్వెన్షన్ లో విస్తృతస్థాయి రాష్ట్ర కార్యవర్గ సమావేశం జరిగింది.ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా జాతీయ అధ్యక్షులు నితిన్ నబీన్ పాల్గొన్నారు.ఈ కార్యక్రమానికి రాష్ట్ర నలుమూల ల నుండి రాష్ట్ర పదాధికారులు,మండల అధ్యక్షులు పాల్గొన్నారు.ఈ కార్యక్రమానికి అనంతపురం జిల్లా తాడిపత్రి నుండి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కార్యవర్గ ప్రత్యేక ఆహ్వానితులు జంగం రెడ్డి అంకాలు రెడ్డి , రాష్ట్ర లీగల్ సెల్ కన్వీనర్ పీవీ ప్రతాప రెడ్డి ,రాష్ట్ర అధికార ప్రతినిధి డి.వెంకటేశ్వర రెడ్డి ,జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం.ఆంజనేయులు తాడిపత్రి రూరల్ అధ్యక్షులు బి వి శేషానంద రెడ్డి పట్టణ అధ్యక్షులు చెన్నా రంగనాయకులు యాడికి మండల అధ్యక్షులు పి గంగాధర్ పాల్గొన్నారు.

## కార్మికుల, ప్రజా సమస్యలను తక్షణమే పరిష్కరించాలి: ఏఐటీయూసీ, సీపీఐ డిమాండ్

● శ్రీశైలం మండలం తహసీల్దార్ కార్యాలయం ఎదుట భారీ ర్యాలీ, మహాధర్నా



**శ్రీశైలం ప్రాజెక్ట్ / సున్నిపెంట ఆగస్టు 18( ప్రజావాణి):**ఏఐటీయూసీ రాష్ట్రవ్యాప్త పిలుపులో భాగంగా కార్మికుల హక్కుల సాధన, స్థానిక ప్రజా సమస్యల పరిష్కారం కొరకు సున్నిపెంటలోని స్వామిరెడ్డి భవనం నుండి తహసీల్దార్ కార్యాలయం వరకు 25 ఆటోలతో భారీ ర్యాలీ నిర్వహించి, అనంతరం తహసీల్దార్ వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా ఏఐటీయూసీ ప్రధాన కార్యదర్శి కె. నాగిరెడ్డి, అధ్యక్షుడు డి. ఓబులయ్య, సీపీఐ కార్యదర్శి పులి రాజు మాట్లాడుతూ... కార్మికులకు నెలకు కనీస వేతనం రూ. 26,000/- చెల్లించాలని, అంగన్వాడీ, ఆశా, మధ్యాహ్న భోజన కార్మికులకు ఉద్యోగ భద్రత కల్పించాలని, ఆటో, హమాలీలకు ప్రత్యేక బోర్డు ఏర్పాటు చేసి, భవన నిర్మాణ కార్మికుల 46 వేల పెండింగ్ క్లెయిమ్‌లను వెంటనే పరిష్కరించాలని, 4 లేబర్ కోడ్లను రద్దు చేయాలని డిమాండ్ చేశారు.అలాగే స్థానిక సమస్యలపై వారు మాట్లాడుతూ... సున్నిపెంట ప్రభుత్వ ఆసుపత్రిలో రాత్రి సమయాల్లో ఎవరైనా ప్రమాదవశాత్తు గాయపడినా లేదా తీవ్ర అనారోగ్యానికి గురై ఎమర్జెన్సీలో వెళ్లినా డ్యూటీ డాక్టర్లు అందుబాటులో ఉండటం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. సిబ్బంది ఫోన్ చేసి చెబితే తప్ప డాక్టర్ రాని దుస్థితి ఉందని, ఈ లోపు రోగి ప్రాణానికి ఏదైనా అపాయం జరిగితే ఎవరు బాధ్యత వహిస్తారని ప్రశ్నిస్తూ, రాత్రి వేళల్లో 24 గంటలూ డాక్టర్లను అందుబాటులో ఉంచాలని డిమాండ్ చేశారు. రెండు తెలుగు రాష్ట్రాల దాహార్తిని తీర్చే శ్రీశైలం ప్రాజెక్ట్ పక్కనే ఉన్నా సున్నిపెంటలో 20 ఏళ్లుగా తాగునీటి సమస్య ఉందని, 15 రోజులకు ఒకసారి కూడా మంచినీళ్లు రావడం లేదని, ఈ సమస్యను వెంటనే పరిష్కరించాలన్నారు. ప్రభుత్వ ఉద్యోగులకు పీఆర్సీ కమిషన్ నియమించి రిపోర్ట్ వచ్చేదాకా 30% ఐఆర్ ఇవ్వాలని, రిటైర్డ్ ఉద్యోగుల పీఆర్సీ బకాయిలు విడుదల చేయాలని, సున్నిపెంటలో మెయిన్ రోడ్లతో పాటు నిలిచిపోయిన డ్రైనేజీ కాలువల నిర్మాణాన్ని వెంటనే పూర్తి చేయాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ, సీపీఐ ముఖ్య నాయకులతో పాటు ఆటో, భవన నిర్మాణ, హమాలీ, అంగన్వాడీ, ఆశా, మధ్యాహ్న భోజన కార్మికులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు

# పలాస లో అత్యంత ప్రమాదకరమైన భారీ శ్వేత నాగు దర్శనము

● శ్వేత నాగుపామును బంధించిన స్నేక్ క్యాచర్.. ఓంకార్ త్యాడి

**పలాస ప్రజావాణి ప్రతినిధి** శ్రీకాకుళం జిల్లాలోని పలాస కాశీబుగ్గ మున్సిపాలిటీ పరిధిలో గల అన్నపూర్ణ ఆశ్రమం వీధి శివ జ్యోతి ఇంటి సమీపాన అత్యంత ప్రమాదకరమైన భారీ శ్వేతనాగు దర్శనము ఇచ్చింది దీంతో కాశిబుగ్గ చిన్న బ్రాహ్మణ వీధికి చెందిన స్నేక్ క్యాచర్ ఓంకార్ త్యాడి తన నైపుణ్యంతో చాకచక్యంగా మంగళవారం మధ్యాహ్నం పట్టుకున్నారు.. గత కొద్ది రోజులుగా ఎలుకల కోసం తిష్ట వేసిన ఆ శ్వేత నాగు పరిసర ప్రాంతాల్లో సంచరిస్తూ భయభ్రాంతులకు గురిచేస్తుంది.. స్నేక్ క్యాచర్ ఓంకార్ త్యాడి ఇటీవల పలాస రైల్వే స్టేషన్,టి టి ఈ కార్యాలయం వద్ద అలాగే పలాస కాశీబుగ్గ మున్సిపాలిటీ పలు ప్రాంతాల్లో వందలాది పాములను పట్టుకొని అడవుల్లో విడిచి పెడుతూ పలువురు ప్రశంసలు అందుకుంటున్నారు. ఈస్టన్ గార్డ్ వైల్డ్ లైన్ సొసైటీలో సభ్యునిగా అటవీ శాఖకు అనుబంధంగా ఈయన సేవలు అందిస్తున్నారు.. ఈయన చేసిన సేవలు ఆ సొసైటీలో



నమోదు అవుతూ ఉన్నాయి. ఈనెల 14వ తేదీతో ఆయన సర్వీసు పూర్తి అవుతుండడంతో దాన్ని మళ్లీ రెన్యువల్ చేసుకునేందుకు పలాస కాశీబుగ్గ మున్సిపల్ కమిషనర్,ఆర్డిఓ అప్పలరాజు ఈయన సేవలను పొడిగించవలసిన అవసరము ఎంతైనా



ఉన్నదని ఈ ప్రాంత ప్రజలు కోరుకుంటున్నారు. ఓంకార్ త్యాడి నిరుద్యోగి ఉంటూనే అనేక సేవా కార్యక్రమాలు ఉచితంగా అంది స్తున్నాం పట్ల జంతు ప్రేమికుల సంఘ సభ్యులు హనుమంతు మురళీమోహన్, లలిత కళారంజిని అధ్యక్ష కార్యదర్శులు, అలాగే ఉద్దాన సాహితీ సంస్కృతిక, సమస్త సభ్యులు త్యాడి కృషిని కొనియాడుతూ సోషల్ మీడియాలో ప్రశంసలు కురిపించారు...

# నోటీసులు అందుకున్న ఓటర్లందరూ తప్పనిసరిగా విచారణకు హాజరు కావాలి

■ కేటాయించిన తేదీన సరైన రికార్డులతో హాజరు కాకపోతే, సంబంధిత వ్యక్తులు ఓటు హక్కును కోల్పోతారు..

■ నోటీసులు అందుకున్న ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా తగిన ధ్రువీకరణ పత్రాలతో హాజరుకావాలి

■ జిల్లా కలెక్టర్ జిల్లా ఎన్నికల అధికారి ఓ.ఆనంద్..

**అనంతపురం బ్యూరో ఆగస్టు 18 ప్రజా వాణి** ఎస్ఐఆర్ (స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్) కార్యక్రమంలో భాగంగా నోటీసులు అందుకున్న ఓటర్లందరూ తప్పనిసరిగా విచారణకు హాజరు కావాలని జిల్లా కలెక్టర్ మరియు జిల్లా ఎన్నికల అధికారి ఓ.ఆనంద్ పేర్కొన్నారు. కేటాయించిన తేదీన సరైన రికార్డులతో హాజరు కాకపోతే, సంబంధిత వ్యక్తులు ఓటు హక్కును కోల్పోతారన్నారు. నోటీసులు అందుకున్న ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా తగిన ధ్రువీకరణ పత్రాలతో హాజరుకావాలన్నారు .ఎస్ఐఆర్ (స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్) కార్యక్రమంలో భాగంగా 31.07.2026న డ్రాఫ్ట్ పబ్లికేషన్ చేయడం చేయగా, 31.07.2026 నుండి 30.08.2026 వరకు క్లెయిమ్ అభ్యంతరాలను దాఖలు చేయడానికి కాలపరిమితి ఉండగా,



31.07.2026 నుండి 28.09.2026 వరకు నోటీసు దశ/క్లెయిమ్‌లు మరియు అభ్యంతరాల పరిష్కారం చేయడం, 03.10.2026న చివరి ప్రచురణ ఉంటుందని తెలిపారు. ఇందులో ఈఆర్ఓ ఏఈఆర్ఓ కార్యాలయం నుండి నోటీసులు అందుకున్న ఓటర్లందరూ తప్పనిసరిగా విచారణకు హాజరు కావాలని, నోటీసు పొందిన ఓటర్లు నిర్ణీత తేదీన తగిన సరైన ఆధారాలు తీసుకొని కార్యాలయానికి వెళ్లి సమర్పించాల్సి ఉంటుందని, లేకపోతే ఓటు హక్కు ఉండదన్నారు. ఈ విషయాన్ని ప్రతి ఒక్క ఓటర్లు గమనించాలన్నారు.నోటీసులు అందుకున్న ఓటర్లు తీసుకురావాల్సిన ఏదేని పత్రాల జాబితా.. - 1. కేంద్ర ప్రభుత్వం / రాష్ట్ర ప్రభుత్వం / ప్రభుత్వ రంగ సంస్థలలో పనిచేసే రెగ్యులర్ ఉద్యోగి / పింఛనుదారునికి జారీ చేయబడిన ఏదైనా గుర్తింపు కార్డు / పింఛను చెల్లింపు ఉత్తర్వు.- 2. 01.07. 1987కు ముందు ప్రభుత్వం / స్థానిక అధికార యంత్రాంగం / బ్యాంకులు /పోస్టాఫీసు / ఎల్ఐసి/ ప్రభుత్వ రంగ సంస్థల ద్వారా భారతదేశంలో జారీ చేయబడిన ఏదైనా గుర్తింపు కార్డు / ధృవీకరణ పత్రం/డాక్యుమెంట్.-3. సమర్థ అధికార యంత్రాంగం ద్వారా జారీ చేయబడిన జనన ధృవీకరణ పత్రం- 4. పాస్‌పోర్ట్.- 5. గుర్తింపు పొందిన బోర్డులు / విశ్వవిద్యాలయాల ద్వారా జారీ చేయబడిన మెట్రిక్యులేషన్/ విద్యా ధృవీకరణ పత్రం- 6. రాష్ట్ర సమర్థ అధికార యంత్రాంగం ద్వారా జారీ చేయబడిన శాశ్వత నివాస ధృవీకరణ పత్రం. 7. అటవీ హక్కుల ధృవీకరణ పత్రం.- 8. సమర్థ అధికార యంత్రాంగం ద్వారా జారీ చేయబడిన ఓబిసి / ఎస్.సి/ ఎస్ టి లేదా ఏదైనా కుల ధృవీకరణ పత్రం,- 9. జాతీయ పౌర పట్టిక (ఎక్కడైతే ఉందో అక్కడ).10. ఏదైనా చట్టబద్ధమైన / పరిపాలనా నిబంధనల క్రింద ప్రభుత్వ అధికారులచే నిర్వహించబడే కుటుంబ రిజిస్టర్..- 11. ప్రభుత్వం ద్వారా జారీ చేయబడిన ఏదైనా భూమి / ఇంటి కేటాయింపు ధృవీకరణ పత్రం.12. ఆధార్ కోసం, 09.09.2025 తేదీ గల లేఖ నెం. 23/2025-ERS/Vol.II ద్వారా జారీ చేయబడిన కమిషన్ ఆదేశాలు (అనుబంధం. II) వర్తిస్తాయి. ఈ రకమైన పత్రాలను నోటీసులు అందుకున్న ఓటర్లు తీసుకురావచ్చు..

# పలాస జంట పట్టణాల్లో నిబంధనలు పాటించని ప్రైవేట్ ఆసుపత్రులు ?

■ ఆసుపత్రి చెందిన వారిదే ముందులు షాపులు?

■ మందులు కంపెనీలు తో అర్థిక ఒప్పందాలు కుదుర్చుకున్న కొందరు డాక్టర్లు?

■ దీనిపై జోక్యం చేసుకోనీ అధికారులు

**పలాస ప్రజావాణి ప్రతినిధి** దేవుడా నా కుటుంబాన్ని అన్ని విధాలుగా కాపాడాలని కుటుంబ సభ్యులు అందరూ దేవున్ని మొక్కు తున్నారు.కనపడని దేవున్ని నమ్మకం తో మొక్కలు మొక్కే వరమని భక్తులు వాపోతున్నారు. ఇందులో భాగంగా దేవుని కి ప్రతి రూపము ఉండే డాక్టర్లు లో కొంత మంది ధనార్జనే ధ్యేయంగా ఉన్నారని పలువురు అభిప్రాయాలు వ్యక్తం చేస్తున్నారు. పలాస జంట పట్టణాల్లో ఈ ఇటీవల పెరుగుతున్న ప్రైవేట్ ఆసుపత్రులు నిబంధనలు అమలు చేయడం లేదు అని పలువురు అభిప్రాయాలు వ్యక్తం చేస్తున్నారు. ఇక్కడ కూర్చుంటే,ఫ్యాన్ వేస్తే ఫీజులు అక్రమంగా వసూళ్లు చేస్తున్నారని వినియోగదారులు వాపోతున్నారు.వైద్యము కోసం వెళితే రకరకాల పరీక్షల పేరుతో భారీగా ఆర్థిక దోపిడి జరుగుతుంది అని ఇక్కడ చర్చ జరుగుతుంది.సాధారణ డెలివరీ ను కూడా ఆపరేషన్లు చేసి ధనము సంపాదించడానికి అదేపనిగా కొందరు డాక్టర్లు ఉన్నారని పలువురు అభిప్రాయాలు వ్యక్తం చేస్తున్నారు .ప్రైవేట్ ఆసుపత్రులు ప్రభుత్వ నిబంధనలు, ఫీజుల నియంత్రణ మరియు పేదలకు ఉచిత వైద్యం అందించడంలో విఫలమవుతున్నాయని,




సరైన పర్యవేక్షణ లేకపోవడం వల్ల నిబంధనల ఉల్లంఘనలు సర్వసాధారణంగా జరుగుతున్నాయని విమర్శలున్నాయి. నిబంధన ల ఉల్లంఘనల ప్రధాన సమస్యలు ఇలా ఉన్నాయి.వైద్య పరీక్షలు, ఐసీయూ ఛార్జీలు మరియు ఆపరేషన్ ఖర్చుల్లో స్పష్టత లేకపోవడం ఉచిత పడకల నిరాకరణ: రాయితీలు పొందిన ఆసుపత్రులు పేదలు కేటాయించాల్సిన ఉచిత బెడ్లను కేటాయించకపోవడం. ఫిర్యాదుల విభాగాలు లేకపోవడం: రోగుల హక్కులను కాపాడేందుకు సరైన గ్రీవెన్స్ సెల్స్ పనిచేయకపోవడం,జిస్ట్రేషన్ లోపాలు: కొన్ని ఆసుపత్రులు, క్లినిక్‌లు సరైన అనుమతులు, రికార్డులు లేకుండా నడవడం.తీసుకోవాల్సిన చర్యలు బాధితులు జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి ,లేదా రాష్ట్ర ఆరోగ్య శాఖకు ఫిర్యాదు చేయవచ్చు.క్లినికల్ ఎస్టాబ్లిష్మెంట్ చట్టాలను కఠినంగా అమలు చేయాలని ప్రజలు, సంఘాలు కోరుతున్నాయి.







## లోక కళ్యాణం కోసం నందీశ్వరస్వామికి విశేషపూజ



**నంద్యాల జిల్లా శ్రీశైలం ఆగస్టు 18 (ప్రజావాణి)**లోక కళ్యాణం కోసం దేవస్థానం ఆలయప్రాంగణంలోని నందీశ్వర స్వామికి (శనగల బసవన్న స్వామివారికి) విశేషార్చనలను నిర్వహించనున్నది.ప్రతి మంగళవారం మరియు త్రయోదశి రోజున దేవస్థానసేవగా (సర్కారీసేవగా) ఈ కైంకర్యం జరిపించబడుతోంది. ప్రదోషకాలంలో అనగా సాయంసంధ్యాసమయంలో ఈ విశేషపూజలు నిర్వహించడం జరుగుతోంది.ఈ విశేషార్చనలో ముందుగా లోకక్షేమాన్ని కాంక్షిస్తూ దేశం శాంతిసౌభాగ్యాలతో విలసిల్లాలని, ప్రకృతి వైపరీత్యాలు సంభవించకుండా సకాలంలో తగినంత వర్షాలు కురిసి, పంటలు బాగా పండాలని, పాడి సమృద్ధిగా ఉండాలని, జనులకు ఆయురారోగ్యాలు కలిగి వారికి అకాలమరణాలు రాకుండా ఉండాలని, దేశంలో అగ్నిప్రమాదాలు, వాహన ప్రమాదాలు మొదలైనవి జరగకుండా ఉండాలని, జనులందరూ సుఖశాంతులతో ఉండాలంటూ అర్చకస్వాములు, వేదపండితులు సంకల్పాన్ని చెప్పడం జరుగుతుంది.అనంతరం కార్యక్రమం నిర్విఘ్నంగా జరిగేందుకుమహాగణపతిపూజను జరిపించబడుతుంది.ఆ తరువాత నందీశ్వరస్వామికి శాస్త్రోక్తంగా పంచామృతాలతోనూ, ఫలోదకాలతో హరిద్రోదకం, కుంకుమోదకం, గంధోదకం, భస్మోదకం, రుద్రాక్షోదకం, బిల్వోదకం, పుష్పోదకం, సువర్ణోదకం మరియు మల్లికాగుండంలోని శుద్ధజలంతో అభిషేకం నిర్వహిస్తారు. తరువాత నందీశ్వరస్వామికి అన్నాభిషేకం నిర్వహించబడుతుంది.వృషభసూక్తం మొదలైన వేదమంత్రాలతో శాస్త్రోక్తంగా ఈ విశేషాభిషేకాన్ని చేయడం జరుగుతుంది. తరువాత నందీశ్వరస్వామివారికి నూతనవస్త్ర సమర్పణ, విశేషపుష్పార్చనలను చేస్తారు.అనంతరం నానబెట్టిన శనగలను నందీశ్వరస్వామికి సమర్పించడం జరుగుతుంది.చివరగా స్వామికి నివేదన సమర్పించబడుతుంది.

# ఒకే కులం ఒకే సంఘం ఉద్యమానికి పెరుగుతున్న ఆదరణ

- కులం పేరు చెప్పుకొని కుల సంఘంతో పదవులు అనుభవించడం ఎంతవరకు సమంజసం

**అనంతపురం బ్యూరో ఆగస్టు 18 మన ప్రజా వాణి** కురుబ కుల ఐక్యత, అభివృద్ధి, ఆత్మగౌరవమే లక్ష్యంగా యువత చేపట్టిన లి"ఒక కులం --ఒకే సంఘం"లి ఉద్యమానికి రోజురోజుకు మద్దతు పెరుగుతోందని కురుబ యువజన నాయకులు తెలిపారు. గత అనేక సంవత్సరాలుగా సంఘం పేరుతో కొందరు వ్యక్తులు పదవులను అంటిపెట్టుకుని కొనసాగడం వల్ల కుల అభివృద్ధికి ఆశించిన స్థాయిలో ప్రయోజనం చేకూరలేదని వారు ఆవేదన వ్యక్తం చేశారు. గత 40 సంవత్సరాలుగా కురుబ సంఘం పేరుతో వివిధ పదవుల్లో కొనసాగుతున్న నాయకులు, ఇకపై ప్రజాస్వామ్య పద్ధతిలో ఎన్నికలకు సిద్ధం కావాలని యువజన నాయకులు డిమాండ్ చేశారు. కురుబ కులస్తులందరికీ అవకాశం కల్పించి, పారదర్శకంగా ఓటింగ్ నిర్వహించి, ప్రజల మద్దతుతో ఎన్నికైన వారికే సంఘం పదవులు దక్కాలని వారు స్పష్టం చేశారు. పదవులు ఎవరి సొత్తు కావు.. ప్రజల తీర్పే అంతిమంఅని యువత పేర్కొంది. ఒక వ్యక్తి లేదా కొందరు వ్యక్తులు మాత్రమే సంవత్సరాల తరబడి పదవుల్లో కొనసాగడం కంటే, కులస్తుల అభిప్రాయం మేరకు ఎన్నికలు నిర్వహించడం ద్వారా నిజమైన నాయకత్వం వెలుగులోకి వస్తుందని తెలిపారు. ప్రజాస్వామ్యంలో ఓటు హక్కుకు అత్యంత ప్రాధాన్యత ఉందని, అదే విధానాన్ని కురుబ సంఘం ఎన్నికల్లో కూడా అమలు చేయాలని కోరారు. మాకు వ్యక్తిగత పదవులు ముఖ్యంకావని, ఎవరికీ వ్యతిరేకంగా ఈ ఉద్యమం చేపట్టలేదని యువజన నాయకులు స్పష్టం చేశారు. కురుబ కులానికి ఐక్యమైన, బలమైన, ప్రజాస్వామ్యబద్ధమైన ఒకే సంఘం ఉండాలన్నదే మా ప్రధాన నినాదంలిలి అని పేర్కొన్నారు. పదవుల కోసం పోటీ పడటం కంటే, కుల ప్రయోజనాల కోసం అందరూ కలిసి పనిచేయాల్సిన సమయం వచ్చిందన్నారు. కురుబ కులస్తులు ఎదుర్కొంటున్న విద్య, ఉపాధి, ఆర్థికాభివృద్ధి, యువత ప్రోత్సాహం, రాజకీయ ప్రాతినిధ్యం, సామాజిక గుర్తింపు వంటి అనేక సమస్యలపై సంఘం దృష్టి సారించాలని తెలిపారు. కేవలం ప్రకటనలు చేయడం, సమావేశాలు నిర్వహించడం మాత్రమే కాకుండా క్షేత్రస్థాయిలో కులస్తుల సమస్యలను తెలుసుకొని పరిష్కారానికి కృషి చేయాలని కోరారు. ఈ నేపథ్యంలో అనంతపురం ఉమ్మడి జిల్లాలోని వివిధ నియోజకవర్గాలు, మండలాలు, గ్రామాల్లో ఉన్న కురుబ కులస్తులను కలిసి వారి అభిప్రాయాలను తెలుసుకుంటున్నట్లు యువజన నాయకులు తెలిపారు. కుల పెద్దలు, మేధావులు, ఉద్యోగులు, వ్యాపారవేత్తలు, యువత మరియు ప్రజాప్రతినిధుల సహకారంతో సంఘాన్ని మరింత బలోపేతం చేయడానికి కార్యాచరణ రూపొందిస్తున్నామని పేర్కొన్నారు. "ఒక కులం -- ఒకే సంఘం"లిఅనేది కేవలం నినాదం మాత్రమే కాదని, భవిష్యత్ తరాల కోసం బలమైన కురుబ సమాజాన్ని నిర్మించాలనే సంకల్పమని తెలిపారు. విభేదాలు, వ్యక్తిగత ప్రయోజనాలు, పదవుల పోటీని పక్కనపెట్టి కుల ఐక్యత కోసం అందరూ ఒకే వేదికపైకి రావాలని పిలుపునిచ్చారు. సంఘంలో పారదర్శకత ఉండాలని, సభ్యత్వ నమోదు పద్ధతిని సక్రమంగా నిర్వహించాలని, అర్హులైన సభ్యులందరికీ ఓటు హక్కు కల్పించాలని డిమాండ్ చేశారు. ముందుగా సంఘానికి స్పష్టమైన బైలాస్ రూపొందించి, సభ్యత్వం, పదవీకాలం, ఎన్నికల విధానం, బాధ్యతలు వంటి అంశాలను ప్రజాస్వామ్యబద్ధంగా నిర్ణయించాలని సూచించారు.
ఓటింగ్ పద్ధతి ద్వారా కురుబ సంఘం ఎన్నికలు నిర్వహించేందుకు అవసరమైన పూర్తి కార్యాచరణ ప్రణాళికను రూపొందిస్తామని యువజన నాయకులు తెలిపారు. ఎన్నికలు నిష్పక్షపాతంగా, పారదర్శకంగా జరగడానికి కుల పెద్దలు మేధావులతో కలిసి చర్చించి నిర్ణయాలు తీసుకుంటామని పేర్కొన్నారు. కురుబ కుల ఐక్యత కోసం యువత చేస్తున్న ఈ ప్రయత్నానికి ప్రతి కురుబ కుటుంబం, కుల పెద్దలు, నాయకులు మరియు మేధావులు సహకరించాలని విజ్ఞప్తి చేశారు. పదవుల కంటే కులం గొప్పది.. వ్యక్తుల కంటే ఐక్యత గొప్పది.. మనందరి లక్ష్యం కురుబ సమాజ అభివృద్ధి కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర, జిల్లా స్థాయి కురుబ యువజన నాయకులు పాల్గొని, కురుబ సంఘం ఎన్నికలను ప్రజాస్వామ్య పద్ధతిలో నిర్వహించేందుకు తమవంతు పూర్తి సహకారం అందిస్తామని తెలిపారు. త్వరలో దీనిపై కుల పెద్దలు, మేధావులు యువతతో విస్తృత స్థాయి సమావేశం నిర్వహించి తదుపరి కార్యాచరణను ప్రకటిస్తామని రాష్ట్ర కురుబ యువజన సంఘం నాయకులు వసికేరి రమేష్, బండి పరశురాం, బుల్లె లింగప్రసాద్, తు ప్పటి హరీష్, దేవర గుడి వేణు, బండి విశ్వనాథ్ పామల్ల రాజా, దండు కేశవ్ ,బండి శ్రీనాథ్, బుల్లె వేద హర్షిత , జాన గాని కార్తీక్ తెలియజేశారు.

# అర్ధరాత్రి పోలీసుల తనిఖీలు.. పట్టుబడ్డ అక్రమ గ్రానైట్

- అనుమతులు, బిల్లులు లేకుండా తరలిస్తున్న ఈచర్ వాహనం స్వాధీనం



**పెనుమూరు (ప్రజావాణి ప్రతినిధి)ఆగస్టు 18** చిత్తూరు జిల్లా పెనుమూరు మండలంలో అక్రమంగా గ్రానైట్ శ్లాబ్‌లను తరలిస్తున్న ఈచర్ వాహనాన్ని పోలీసులు పట్టుకున్నారు. మైన్స్ అండ్ జియాలజీ, జీఎస్టీ, ఆర్టీవో శాఖల అధికారులకు తదుపరి చర్యల నిమిత్తం వాహనంతో పాటు గ్రానైట్‌ను అప్పగించారు. పెనుమూరు పోలీస్ స్టేషన్ ఎస్సై తమ సిబ్బందితో కలిసి మంగళవారం రాత్రి సుమారు 2 గంటల సమయంలో చిత్తూరు--పెనుమూరు రహదారిలోని మఠంపల్లి క్రాస్ వద్ద వాహన తనిఖీలు నిర్వహిస్తున్నారు. ఈ క్రమంలో అనుమానాస్పదంగా వచ్చిన ఈచర్ వాహనం AP03 TK 1740ను ఆపి తనిఖీ చేశారు. వాహనంలో గ్రానైట్ శ్లాబ్‌లు ఉన్నట్లు గుర్తించిన పోలీసులు డ్రైవర్‌ను విచారించారు. పెనుమూరు మండలంలోని కలవగుంట గ్రామం నుంచి తమిళనాడులోని చెన్నూరుకు గ్రానైట్ శ్లాబ్‌లను తరలిస్తున్నట్లు డ్రైవర్ వెల్లడించినట్లు పోలీసులు తెలిపారు. అయితే గ్రానైట్ రవాణాకు సంబంధించిన అనుమతులు, బిల్లులు చూపించాలని కోరగా సరైన పత్రాలు సమర్పించలేకపోయాడు. దీంతో అనుమతులు, బిల్లులు లేకుండా గ్రానైట్‌ను అక్రమంగా తరలిస్తున్నట్లు గుర్తించిన పోలీసులు వాహనంతో పాటు గ్రానైట్ శ్లాబ్‌లను స్వాధీనం చేసుకున్నారు. తదుపరి చట్టపరమైన చర్యల కోసం మైన్స్ అండ్ జియాలజీ శాఖ, జీఎస్టీ, ఆర్టీవో అధికారులకు అప్పగించారు. అక్రమ ఖనిజ రవాణాకు పాల్పడే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్సై హెచ్చరించారు. అక్రమ రవాణాను అరికట్టేందుకు పెనుమూరు మండలంలో వాహన తనిఖీలను మరింత ముమ్మరం చేస్తామని తెలిపారు.

# షెడ్యూల్డ్ ప్రాంత ఉద్యోగ రక్షణ చట్టం చట్టబద్ధంగా సాధ్యమే: NCST
## నోటీసులతో స్పష్టం చేసిన ఆదివాసీ సంక్షేమ పరిషత్ (ఏ ఎస్ పి)

**ప్రజావాణి ప్రతినిధిఎటపాక, ఆగస్టు 18:**పోలవరం జిల్లా చింతూరు డివిజన్ ఎటపాక మండలం గతంలో జీవో నంబర్ 3 రద్దు కావడం వల్ల ఏజెన్సీ ప్రాంతాల్లోని ఆదివాసీ యువతకు తీవ్ర అన్యాయం జరిగిందని, కేవలం ఒక కార్యనిర్వాహక ఉత్తర్వు (జీవో) రూపంలో ఉండటం వల్లే అది న్యాయస్థానాల్లో నిలబడలేకపోయిందని ఆదివాసీ సంక్షేమ పరిషత్ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కుంజా శ్రీను తెలిపారు. ప్రభుత్వాలు రాజ్యాంగబద్ధంగా ప్రత్యేక శాసన సభ చట్టం రూపంలో తీసుకువస్తే సుప్రీంకోర్టు కూడా దీని జోలికి వచ్చే అవకాశం ఉండదని స్పష్టం చేశారు. రాష్ట్రవ్యాప్తంగా కాకుండా కేవలం 4.6 శాతం మాత్రమే ఉన్న ఐదో షెడ్యూల్డ్ ప్రాంతాల్లో స్థానిక ఆదివాసీలకు 100% ఉద్యోగ అవకాశాలు కల్పించేందుకు "షెడ్యూల్డ్ ఏరియాస్ ట్రైబల్ ఎంప్లాయ్మెంట్ ప్రొటెక్షన్ యాక్ట్"ను తీసుకురావడం కోసం జాతీయ షెడ్యూల్డ్ తెగల కమిషన్ (ఎం సి ఎస్ టి) ను ఆశ్రయించగా, కమిషన్ సానుకూలంగా స్పందించి రాష్ట్ర ప్రభుత్వానికి స్పష్టమైన నోటీసులు జారీ చేసిందని వెల్లడించారు. రాజ్యాంగంలోని ఆర్టికల్ 254(2) ప్రకారం రాష్ట్ర అసెంబ్లీలో ప్రత్యేక చట్టం చేసి, రాష్ట్రపతి ఆమోదం పొందితే ఏజెన్సీ ప్రాంతాల్లో 100% ఉద్యోగ రిజర్వేషన్లు చట్టబద్ధంగా



అమలు చేయడం పూర్తిగా సాధ్యమవుతుందని శ్రీను గుర్తుచేశారు. దీనికి తోడు రాజ్యాంగం కల్పించిన ఐదో షెడ్యూల్డ్ గ్యారంటీలు, ఆర్టికల్ 350రూా, డేబర్ కమిషన్, భూరియా కమిటీ సిఫార్సులు, ూజుూూ చట్టం మరియు విద్యా హక్కు చట్టం (=ఱజు) వంటి రాజ్యాంగ పరిరక్షణలన్నీ స్థానిక గిరిజనులకు ప్రాధాన్యత ఇవ్వాలని స్పష్టంగా పేర్కొంటున్నాయని తెలిపారు. వీటన్నింటి ఆధారంగా రూపొందించిన పిటిషన్ పై స్పందించిన ఎన్సీఎస్టీ, తగిన చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి(సి ఎస్) మరియు గిరిజన సంక్షేమ శాఖ ముఖ్య కార్యదర్శిలను ఆదేశించినట్లు వివరించారు. రాష్ట్ర ప్రభుత్వం ఇకనైనా హామీల పేరుతో కాలయాపన చేయడం మానుకోవాలని, కమిషన్ జారీ చేసిన ఆదేశాలకు అనుగుణంగా తక్షణమే డ్రాఫ్ట్ బిల్లును తయారు చేసి, ట్రైబల్ అడ్వైజరీ కౌన్సిల్ (టిఎసి) ఆమోదంతో అసెంబ్లీ సమావేశాల్లోనే చట్టం చేయాలని డిమాండ్ చేశారు. కేంద్రం నుంచి రాజ్యాంగబద్ధమైన ఆమోదం తెప్పించే అన్ని అవకాశాలు ఉన్నందున, ఏజెన్సీ ఆదివాసి యువత భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని ప్రభుత్వం గట్టి నిబద్ధతతో ఈ ప్రత్యేక ఉద్యోగ రక్షణ చట్టాన్ని ఆమోదించాలని ఆదివాసీ సంక్షేమ పరిషత్ తరఫున డిమాండ్ చేశారు.

# దలవాయి రమాదేవి కి టిడిపిలో పెద్దపీట

- గవర్నర్ కోటలో ఎమ్మెల్సీగా ఎన్నికైన రమాదేవి
- సామాన్య కార్యకర్త నుంచి పార్టీలో వివిధ హోదాలలో పనిచేసిన వైనం



**అనంత పురం బ్యూరో ఆగస్టు 18 ప్రజా వాణి** అనంతపురం నగరానికి చెందిన దలవాయి రమాదేవికి గవర్నర్ కోటాలో ఎమ్మెల్సీ పదవి దక్కింది . ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు రమాదేవికి ఎమ్మెల్సీ కేటాయించాలని గవర్నర్కు ప్రతిపాదనలు పంపారు. ఈ నేపథ్యంలో రమాదేవి కు ఎమ్మెల్సీ పదవిని కన్ఫామ్ చేయడం జరిగింది. గత వారం రోజుల నుండి వడ్డెర కులస్తులకు ఎమ్మెల్సీ ఇవ్వాలని గట్టిగా ప్రయత్నించారు. అనంతపురం జిల్లా నుంచి వడ్డెర్ల దేవల మురళి, వడ్డే వెంకట్, తోపాటు పదిమంది దాకా పోటీలో ఉన్నారు. ఈ నేపథ్యంలో దాల్వాయి వెంకటనారాయణ , ఆయన సతీమణి రమాదేవి ఎమ్మెల్సీ రేసులో ఉన్నారు. ఈ నేపథ్యంలో రమాదేవికి ఎమ్మెల్సీ పదవి వరించింది. సామాన్య కార్యకర్త నుంచి రమాదేవి పార్టీలో వివిధ హోదాల్లో పనిచేస్తూ ఉన్నారు. అనంతపురం పార్లమెంట్ నుంచి అంగన్వాడి అధ్యక్షురాలుగా పనిచేస్తున్నారు. తెలుగుదేశం పార్టీలో బిసి, ఎస్సీ ఎస్టి లకు పెద్దపీట వేస్తోంది. బీసీ అంటే బ్యాక్వర్డ్ క్యాస్ట్ కాదని బ్యాక్ బోనని నిరూపిస్తోంది. రమాదేవి భర్త వెంకట నారాయణ పార్టీలో వివిధ హోదాలలో పని చేశారు. 2021 సంవత్సరంలో దలవాయి వెంకటనారాయణ 47 డివిజన్ నుంచి కార్పొరేటర్ గా పోటీ చేశారు. తక్కువ మెజార్టీతో ఓడిపోయారు. 2022 సంవత్సరంలో వెంకటనారాయణ బీసీ సెల్ రాష్ట్ర అధికార ప్రతినిధిగా ఉంటూ యాక్టివ్గా పార్టీకి పనిచేయడంతో టిడిపి గుర్తించి రమాదేవికి అవకాశం కల్పించారు. సిన్సియర్గా పనిచేస్తున్న వెంకటనారాయణకు టిడిపి మంచి గుర్తింపు ఇస్తున్నారు. రమాదేవి పార్టీ కోసం సిన్సియర్గా పనిచేస్తోంది. అనంతపురం నగరంలో ఎన్నో సేవా కార్యక్రమాలు చేస్తున్నారు. రమాదేవి పార్టీ ఆర్గనైజర్ గా ఉంటూ ప్రతిపక్షంలో ఉన్నప్పుడు వారి కుటుంబం ఎంతో చక్కగా పనిచేస్తుండటంతో ఎమ్మెల్సీ పదవి ఇచ్చారని తెలుస్తోంది. వెంకటనారాయణ ఎన్నో ఉద్యమాలలో పాల్గొనడంతో భర్తను అనుసరించి ఆయన చేస్తున్న పనులకు ఇన్స్పైర్ అయ్యి ఆమె కూడా ఆయన నడిచిన బాటలో వెళ్తూ పార్టీ బలోపేతం కోసం కృషి చేస్తూ ముందుకు వెళ్తున్నారు. అనంతపురం నగరంలో పేదలకు ఇంటి పట్టాలు లేకపోవడంతో అధికారులతో మాట్లాడి ఆమె ఇంటి పట్టాలు ఇప్పించినట్లు తెలుస్తోంది.

# నిబంధనలు పాటించని ప్రైవేటు స్లీపర్ బస్సులు

- నిత్య ప్రమాదమాలు జరుగుతున్న అధికారులు చర్యలు తీసుకోరా ?
- ద్విచక్ర వాహనాలు పై అధిక శాతం అపరాధము రుసుము వసూళ్లు చేస్తున్నారూ.
- నిబంధనలు పాటించని స్లీపర్ బస్సులపై అధికారులు చర్యలు నామ మాత్రమే..
- అసెంబ్లీ లో మంగళ వారం చర్చ జరుగుతుంది..













**పలాస ప్రజావాణి ప్రతినిధి** ప్రభుత్వ నిబంధనలు అమలు చేయకుండా స్లీపర్ లగ్జరీ బస్సులు యాజమానులు నడుపుతున్నారని ఇక్కడ ప్రజలు చర్చ జరుగుతుంది. నిత్యము ద్విచక్ర వాహనాలు నడిపే వారిపై వేల సంఖ్యలో అపరాధ సమస్యలు చేస్తున్న ఆర్టీవో అధికారులు అక్రమంగా నడుపుతున్న స్లీపర్ బస్సులపై అధికారులు పట్టించుకోవడం లేదని విమర్శలు ఉన్నాయి.
ఇదే అంశంపై మంగళవారం జరిగిన అసెంబ్లీ సమావేశాల్లో చర్చకు రావడము చర్చ జరుగుతుంది. ఇందులో భాగంగా
స్లీపర్? బస్సులపై కేంద్రం కసరత్తు – ఇకపై టైప్? అప్రూవల్ ఉన్న వాటికే రిజిస్ట్రేషన్! ఉండాలి. అలాగే స్లీపర్? బస్సులకు కొత్త మార్గదర్శకాలను తీసుకొచ్చేందుకు సిద్ధమవుతున్న కేంద్రం – కఠిన నిబంధనల రూపకల్పనకు కసరత్తు – ప్రయాణికుల భద్రత, ప్రమాదాల నివారణే లక్ష్యంగా కొత్త నిబంధనలు
ఈ మధ్య కాలంలో దూర ప్రయాణాలు చేసేవారు స్లీపర్? బస్సులకే ఎక్కువగా ప్రాధాన్యత చూపుతున్నారు. దీంతో స్లీపర్? బస్సుల సంఖ్య భారీగా పెరుగుతోంది. దీన్ని ఆసరాగా తీసుకొని పలు కంపెనీలు ఇష్టారాజ్యంగా బెర్తులు ఏర్పాటు చేసి రోడ్డెక్కిస్తున్నాయి. సీటర్? బస్సులనే స్లీపర్‌గా మార్చి ప్రయాణికుల ప్రాణాలతో చెలగాటం ఆడుతున్నాయి. ఇటీవల కాలంలో స్లీపర్ బస్సుల ప్రమాదాలు పెరుగుతుండడం, ప్రాణనష్టం అధికంగా ఉండటంతో కేంద్ర ఉపరితల రవాణాశాఖ ఈ సమస్యపై దృష్టి సారించింది. దేశవ్యాప్తంగా స్లీపర్ బస్సులకు కొత్త మార్గదర్శకాలను తీసుకొచ్చేందుకు సిద్ధమవుతోంది. దీనిపై కేంద్రం రాష్ట్రాల అభిప్రాయాలను కోరుతోంది. రాష్ట్రం నుంచి వెయ్యికి పైనే బస్సులు : సీటర్?తో పోలిస్తే స్లీపర్? బస్సులు ప్రమాదానికి గురైనప్పుడు ప్రమాద తీవ్రత అధికంగా ఉంటోంది. సీటర్?లో అయితే వెంటనే సీట్లోంచి లేచి బయటకు వెళ్లే ప్రయత్నం చేయొచ్చు. స్లీపర్?లో రెండు బెర్తులు కలిసే ఉన్నందువల్ల ఒక ప్రయాణికుడు దిగిన తర్వాత గానీ మరొకరు దిగలేరు. అంతేకాదు దీనికి తోడు కొందరు యజమానులు కూర్చునేందుకు వీలుగా తయారైన బస్సులను స్లీపర్లుగా ఉండాలని ఇక్కడ ప్రజలు కోరుతున్నారు. అధికారులు జోక్యం చేసుకొని ఇక్కడ ప్రజలకు న్యాయం చేయాలని ఇక్కడ ప్రజలు కోరుతున్నారు.
ప్రైవేట్ సూపర్ బస్సుల్లో ప్రమాదాలకు కారణాలు ఇలా ఉన్నాయి..
ప్రస్తుతము తిరుగుతున్న. బస్సుల్లో 50 శాతం పైగా స్లీపర్ ఏసీ బస్సులే ఉన్నాయి. వీటిలో అగ్ని ప్రమాదాలను జరిగితే నేరుగా ప్రయాణీకులు పై ప్రభావం చూపుతున్నాయి. ప్రమాదము జరిగితే రెండు నిమిషాలే కీలకమని చెప్పక తప్పదు. ఇప్పటి కైన ఉన్నత అధికారులు జోక్యం చేసుకొని ప్రైవేట్ బస్సులు పై అధికారులు చర్యలు తీసుకోవాలని ఇక్కడ ప్రజలు కోరుతున్నారు.

# ట్రాఫిక్ నిబంధనలు ప్రతి ఒక్కరూ పాటించాలి

- ఆర్ టీ ఓ అధికారి సుశీల్ చౌహాన్
- చేవెళ్ల టూర్స్ అండ్ ట్రావెల్స్ ఓనర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో
- ట్రాఫిక్ సేఫ్టీ అండ్ ట్రాఫిక్ అవేర్నెస్ ప్రోగ్రాం పై జిల్లా స్థాయి సదస్సు




**రంగారెడ్డి జిల్లా ప్రతినిధి ఆగస్టు 18 (ప్రజా వాణి)** అట్లాస్ మినీ ఫంక్షన్ హాల్ వికారాబాద్ రోడ్డు చేవెళ్లలో చేవెళ్ల టూర్స్ అండ్ ట్రావెల్స్ ఓనర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ట్రాఫిక్ సేఫ్టీ అండ్ ట్రాఫిక్ అవేర్నెస్ ప్రోగ్రాం పై జిల్లా స్థాయి సదస్సు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సుశీల్ చౌహాన్ , చేవెళ్ల ఎస్ఐ శిరీష , శ్వేతా, సాదిక్ లు పాల్గొన్నారు. తెలంగాణ టూర్స్ అండ్ ట్రావెల్ అసోసియేషన్ తరఫునుంచి వెంకటేష్ మరియు బాల్ రెడ్డి లతో పాటుగా పి. సురేష్ కుమార్ పి గోవర్ధన్ రెడ్డి ప్రభాకర్ దిలీప్ వరకుమార్ కృష్ణ ప్రణయ్ శ్రీకాంత్ సత్తిరెడ్డి కరుణాకర్ తదితరులు పాల్గొన్నారు. అలాగే చేవెళ్ల ఓనర్స్ నూతన కమిటీ కూడా ఎన్నుకోవడం జరిగింది. అధ్యక్షుడిగా కనకమామిడి శ్రీనివాసరెడ్డి ,వైస్ వైస్ ప్రెసిడెంట్ గా డి శ్రీనివాస్ రెడ్డి, కార్యదర్శిగా శ్రీశైలం గౌడ్ జాయింట్ కార్యదర్శిగా రాజేందర్ గౌడ్ కోశాధికారిగా రవీందర్, లను ఎన్నుకున్నారు. డి ఆంజనేయులు శీను విజయ్ పాల్గొన్నారు.

Printed, Published and Owned by RAYINIPATLA KUMARASWAMY, Printed at RAMANI WEB OFFSET PRINTERS, Auto Nagar, Bommakal, Karimnagar, Editor : RAYINIPATLA KUMARASWAMY, MANAPRAJAVAANI BROAD CASTING AND PUBLICATIONS, Ankireddypally, Thanggellapally, Rajanna Sircilla, TELANGANA-505405. RNI NO:TGTEL/25/A5443 Contact No : 9440032006. MAIL ID : Kumaraswamyrayinipatla@gmail.com